


# మనసులో మాట

KANCHARLA


సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 217: ఆదివారం 5 ఏప్రిల్ 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## అమరావతి నిర్మాణం
# చారిత్రక బాధ్యత



### రూ. 57,821 కోట్ల పనులకు గ్రీన్ ఛానెల్

- సమీక్షలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- వర్షాకాలం ముందే కీలక లక్ష్యాల పూర్తికి ఆదేశం

రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం నారా చంద్రబాబు నాయుడు క్యాంప్ కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రూ.57,821 కోట్ల విలువైన వివిధ పనులు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్, ఎల్పీఎస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి కీలక భవనాల నిర్మాణం కొనసాగుతోందన్నారు. గతంలో నిలిచిపోయిన పనుల సమస్యలను పరిష్కరించి తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు.

**అమరావతి, ఏప్రిల్ 4 (మనసులో మాట):** రాజధాని అమరావతి నిర్మాణ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీయే, ఏడీసీ అధికారులు మరియు నిర్మాణ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. రాజధాని నిర్మాణం అనేది కేవలం ఒక సాధారణ కాంట్రాక్ట్ పని కాదని, ఇది చరిత్రలో నిలిచిపోయే ప్రాజెక్ట్ అని, దీన్ని ఒక చారిత్రక బాధ్యతగా భావించాలని ఆయన అధికారులకు, ప్రతినిధులకు సూచించారు.

మిగతా 2 లో

## పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం

షెడ్యూల్ ప్రకారం వంటకాలు

పెనమలూరు స్కూల్‌ను తనిఖీ చేసిన మంత్రి కొల్లు

03





# స్త్రీ శక్తికి దన్నుగా
## 'పది సూత్రాల ప్రణాళిక'

- శిశు సంరక్షణలో పితృ భాగస్వామ్యం..
- 12 నెలల పేరెంట్ హుడ్ లీవ్
- వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి, ఏప్రిల్ 4 (సమయం న్యూస్):** మహిళల సాధికారతకు దన్నుగా రాష్ట్ర ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికను రూపొందించినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ వెల్లడించారు. సామాజిక, ఆర్థిక పరిమితులతో వివక్షకు గురవుతున్న మహిళలకు సాధికారత కల్పించి రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం పెంచడమే ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యమని తెలిపారు. జనాభా స్థిరీకరణకు దోహదపడే నూతన విధానంలో భాగంగా మహిళల పాత్రను గుర్తిస్తూ ఈ పథకాన్ని ప్రతిపాదించినట్లు మంత్రి పేర్కొన్నారు.

మిగతా 2లో


## అమరావతి రాజధానిగా
# ఏపీ కొత్త మ్యాప్

28 జిల్లాలతో సరికొత్త ముఖచిత్రం

అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తింపు

2





## పదో తరగతి విద్యార్థులకు
# గుడ్‌న్యూస్

- ఫలితాల్లో 7 మార్కుల పెంపు!
- ప్రశ్నాపత్రాల్లో తప్పుల గుర్తింపు..
- విద్యార్థులకు నష్టం జరగకుండా ఎస్ఎస్‌సీ బోర్డు కీలక నిర్ణయం

2

## ఆందోళన కలిగిస్తున్న
# గ్యాస్ కొరత

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

2

## జగన్‌ను చూసి ప్రజలు
# చీదరించుకుంటున్నారు




- అమరావతికి ఆమోదించాక ఓర్వలేక మావిగన్ అంటూ వ్యాఖ్యలా
- ఇక జగన్ రాజకీయ జీవితం ముగిసినట్లే
- టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి

వైసీపీని ఏపీ ప్రజలు చీదరించుకున్నారని.. ఓడిపోయిన తర్వాత రాష్ట్రంపై జగన్ ద్వేషం పెంచుకున్నారని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. పార్లమంట్ ఉభయసభల్లో అమరావతి బిల్లుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆమోదం తెలిపారని.. దాన్ని ఓర్వలేక జగన్ 'మావిగన్' అని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

## ఒంటిమిట్టలో నేత్రపర్వంగా చక్రస్నానం

3



## అమరావతి పేరుతో
# ప్రజలపై భారం




3

భారం కాకూడదన్నదే జగన్ ఆలోచన

చంద్రబాబు పదేపదే అబద్ధాలతో మోసం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల



4

# ఉగ్రకుట్ర భగ్నం

నలుగురు ఉగ్రవాదుల అరెస్టు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# పదో తరగతి విద్యార్థులకు గుడ్‌న్యూస్

## ఫలితాల్లో 7 మార్కుల పెంపు!.. ప్రశ్నాపత్రాల్లో తప్పుల గుర్తింపు..

**అమరావతి, ఏప్రిల్ 4 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ పదో తరగతి విద్యార్థులకు రాష్ట్ర విద్యాశాఖ, ఎస్ఎస్‌సీ బోర్డు భారీ ఊరటనిచ్చింది. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో కొన్ని ప్రశ్నల్లో దొర్లిన తప్పులు, అస్పష్టత కారణంగా విద్యార్థులకు అదనంగా 7 మార్కులు కలపాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ప్రిన్సిపల్ వాల్యుయేషన్ సూచనలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులకు బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్ఎస్‌సీ బోర్డు ఆదేశాల ప్రకారం, వాల్యుయేషన్ ప్రక్రియలో భాగంగా హిందీ సబ్జెక్టుకు 2 మార్కులు, ఇంగ్లీష్ సబ్జెక్టుకు 5 మార్కులను అదనంగా కలపనున్నారు. మొత్తం మూడు ప్రశ్నల్లో అస్పష్టత ఉన్నట్లు నిపుణుల కమిటీ నిర్ధారించింది. ఈ ప్రశ్నలకు సమాధానాలు రాసే ప్రయత్నం చేసిన ప్రతి విద్యార్థికి ఈ గ్రేస్ మార్కులు లభిస్తాయి. ప్రశ్నాపత్రాల్లో పొరపాట్ల వల్ల విద్యార్థులు నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సానుకూల నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఈ అదనపు మార్కుల కలయికతో ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉందని విద్యావేత్తలు భావిస్తున్నారు. మార్కుల పెంపుపై బోర్డు తీసుకున్న నిర్ణయం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మే నెలలో విడుదలయ్యే తుది ఫలితాల్లో ఈ మార్పులు ప్రతిబింబించనున్నాయి.

# అమరావతి రాజధానిగా ఏపీ కొత్త మ్యాప్ విడుదల

## 28 జిల్లాలతో సరికొత్త ముఖచిత్రం




**అమరావతి, ఏప్రిల్4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయించకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు. దీంతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వాహణ శాఖ ఈ మ్యాప్‌ను విడుదల చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం.. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో జిల్లాల వారీగా సహాయక చర్యలు చేపట్టడానికి స్పష్టమైన భౌగోళిక సమాచారం ఉండటమే. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సరిహద్దుల విషయంలో ఉన్న సందిగ్ధతను ఈ మ్యాప్ తొలగించనుంది.

# మానవత్వం చాటుకున్న మంత్రి

**విజయవాడ, ఏప్రిల్ 4 (మనసులో మాట):** విజయవాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధ దంపతులకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సత్వర సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. పిన్నమనేని సిద్ధార్థ కాలేజ్ సమీపంలోని ఫ్లైఓవర్ వద్ద బైక్‌పై వెళ్తున్న వృద్ధ దంపతులను లారీ ఢీకొట్టింది. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న మంత్రి ఘటనను గమనించి వెంటనే స్పందించారు. తక్షణమే తన కాన్వాయ్‌ను ఆపించి, ప్రమాద బాధితులను దగ్గరుండి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం విజయవాడ ప్రభుత్వాసుపత్రి సిబ్బందితో మాట్లాడిన మంత్రి, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మంత్రి చూపిన సమయస్ఫూర్తి, మానవత్వంపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.



# అమరావతి నిర్మాణం.. ఒక చారిత్రక బాధ్యత



**అమరావతి, ఏప్రిల్ 4 (మనసులో మాట):** రాజధాని అమరావతి నిర్మాణ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీయే, ఏడీసీ అధికారులు మరియు నిర్మాణ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. రాజధాని నిర్మాణం అనేది కేవలం ఒక సాధారణ కాంట్రాక్ట్ పని కాదని, ఇది చరిత్రలో నిలిచిపోయే ప్రాజెక్ట్ అని, దీన్ని ఒక చారిత్రక బాధ్యతగా భావించాలని ఆయన అధికారులకు, ప్రతినిధులకు సూచించారు.

### రూ. 50,943 కోట్ల పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభం

ప్రస్తుతం అమరావతిలో రూ. 57,821 కోట్ల విలువైన పనులకు గాను, ఇప్పటికే రూ. 50,943 కోట్ల విలువైన పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ప్రతిష్ఠాత్మక భవనాలతో పాటు హౌసింగ్, ట్రంక్ రోడ్లు, ఎల్పీఎస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని, అయితే లక్ష్యాలను చేరుకోవడానికి మ్యాన్‌పవర్, యంత్రాల వినియోగాన్ని మరింత పెంచాలని సీఎం ఆదేశించారు. వారానికి రూ. 941 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉందని ఆయన లక్ష్యాన్ని నిర్దేశించారు. రాజధాని నిర్మాణ పనులను లక్ష్యాల మేరకు సకాలంలో పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణాన్ని సాధారణ కాంట్రాక్ట్ పనిగా కాకుండా చారిత్రక బాధ్యతగా భావించాలని సీఎం సూచించారు. వర్షాకాలానికి ముందే ముఖ్య పనులను పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యతతో పాటు ఖర్చు నియంత్రణపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతికత వినియోగంతో రాజధానిని ఫ్యూచర్ సిటీగా తీర్చిదిద్దాలని సూచించారు. ఎలాంటి అడ్డంకులు తలెత్తినా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

### అగ్నిప్రమాదాలపై అసంతృప్తి

ఇటీవల రాజధాని ప్రాంతంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాల పట్ల ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ సామాగ్రి రక్షణ బాధ్యత పూర్తిగా కాంట్రాక్ట్ సంస్థలదేనని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఎలాంటి అడ్డంకులు లేకుండా 'గ్రీన్ ఛానెల్' ద్వారా నిరంతరంగా అందుబాటులో ఉంచాలని కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి ప్రధానితో ప్రారంభోత్సవం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

### మాచర్ల ఘటనపై సీఎం ఆగ్రహం

పల్నాడు జిల్లా మాచర్లలో పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఒక మహిళా ఉద్యోగినిపై జరిగిన అత్యాచారయత్నం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. మహిళా ఉద్యోగిని ఇంట్లోకి చొరబడి దుండగుడు సాగించిన ఈ దారుణంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ప్రస్తుతం బాధితురాలు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ కేసు దర్యాప్తు కోసం అదనపు ఎస్పీ నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. బాధిత మహిళకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.

# స్త్రీ శక్తికి దన్నుగా 'పది సూత్రాల ప్రణాళిక'

## శిశు సంరక్షణలో పితృ భాగస్వామ్యం.. 12 నెలల పేరెంట్ హుడ్ లీవ్

## వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి, ఏప్రిల్ 4 మనసులో మాట:** మహిళల సాధికారతకు దన్నుగా రాష్ట్ర ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికను రూపొందించినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌వెల్లడించారు. సామాజిక, ఆర్థిక పరిమితులతో వివక్షకు గురవుతున్న మహిళలకు సాధికారత కల్పించి రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం పెంచడమే ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యమని తెలిపారు. జనాభా స్థిరీకరణకు దోహదపడే నూతన విధానంలో భాగంగా మహిళల పాత్రను గుర్తిస్తూ ఈ పథకాన్ని ప్రతిపాదించినట్లు మంత్రి పేర్కొన్నారు. గర్భధారణ, శిశు సంరక్షణను మహిళ హక్కుగా గుర్తించి వారి జీవితంలోని అన్ని దశల్లో ప్రభుత్వ అండ ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మహిళలకు సమగ్ర ఆరోగ్య రక్షణ, సంతాన ప్రాప్తి హక్కు సాధన, ఆర్థిక స్వావలంబనకు అడ్డంకుల తొలగింపు, శిశు సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం పెంపు వంటి అంశాలు ఈ ప్రణాళికలో ముఖ్యంగా ఉన్నాయి. పని చేసే మహిళలకు అనుకూల వాతావరణం కల్పించేందుకు 50 మందికి పైగా ఉద్యోగులున్న ప్రతి సంస్థలో శిశు సంరక్షణ కేంద్రాలు (క్రెచ్‌లు) ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పట్టణాల్లో ప్రతి లక్ష జనాభాకు ఒక వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పితృ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రస్తుతం అమలులో ఉన్న 180 రోజుల ప్రసూతి సెలవులను 12 నెలల పేరెంట్హుడ్ లీవ్‌గా మార్చి తల్లిదండ్రులిద్దరూ వినియోగించుకునేలా చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 12 లక్షల కుటుంబాలు సంతాన సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో, వారికి ఉచిత సంతానోత్పత్తి సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి సంవత్సరం 50 వేల కుటుంబాలకు ఈ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ దిశగా 'మాతృత్వ' పథకం కింద రిప్రొడక్టివ్ హెల్త్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పిన్న వయస్సులో గర్భధారణ, పోషకాహార లోపం, అధిక సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించేందుకు లక్ష్యాలు నిర్దేశించారు. ప్రస్తుతం 70 శాతం వరకు ఉన్న కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ఐదేళ్లలో 50 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 68 శాతం ఉన్న సిజేరియన్ రేటును 40 శాతానికి తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

### కేర్ ఎకానమీ - ఉపాధి అవకాశాలు

'కేర్ సర్వీసెస్' రంగాన్ని అభివృద్ధి చేసి మహిళలకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రతి సంవత్సరం 5,000 మంది శిశు, వృద్ధాప్య సంరక్షణ సిబ్బందిని తయారు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం మహిళల వర్క్ ఫోర్స్ పార్టిసిపేషన్ 31 శాతమే ఉందని, దీన్ని 61 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్ర ఆర్థిక వృద్ధి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. మహిళలకు అనుకూలంగా సడలింపు పనివేళలు, వర్క్ ఫ్రం హోమ్ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మహిళల ఆరోగ్యం, ఉపాధి, సామాజిక సమానత్వం ద్వారా పూర్తి సాధికారత సాధిస్తే జనాభా స్థిరీకరణలో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని మంత్రి స్పష్టం చేశారు.



# జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి

## మంత్రి కొల్లు రవీంద్ర హామీ

**అమరావతి, ఏప్రిల్ 4:** వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేసి తీరుతామని ఆంధప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మత్స్యకారుల జీవితాలు బాగుపడకుండా వైసీపీ కుట్రలు చేస్తోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ నేతలు ఏం చేసినా సరే ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేస్తామన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ మోహన్ రెడ్డి వరకూ మత్స్యకారుల జీవితాలతో ఆటలాడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. నాడు తీరప్రాంత భూములను వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాల్పులు జరిపి మరీ బలవంతంగా లాక్కుంటే.. జీవో 217తో జగన్ మత్స్యకారుల పొట్టకొట్టాడని మంత్రి కొల్లు ఆరోపించారు. తాజాగా పెట్టుబడుల్ని అడ్డుకుంటూ మత్స్యకారుల మధ్య చిచ్చుపెట్టేలా వైసీపీ కుయుక్తులు పన్నుతోందని మండిపడ్డారు. పరిశ్రమలు వచ్చి తీరప్రాంత ప్రజలు బాగుపడటం చూడలేమన్నట్లు ఆ పార్టీ నేతల తీరు ఉందని మంత్రి ఆగ్రహించారు. పొరుగు రాష్ట్రాల బోట్లను కూటమి ప్రభుత్వం అడ్డుకునేందుకు కృషి చేస్తుంటే.. కుట్రపూరితంగా మత్స్యకారులను రెచ్చగొట్టే పనిలో ఆ పార్టీ ఉందని నిప్పులు చెరిగారు. ఏపీలోని మత్స్యకారుల కోసం ఎలాంటి సాయం చేసేందుకైనా కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి కొల్లు హామీ ఇచ్చారు.

# ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత

## సంక్షోభంతో హోటల్ పరిశ్రమ కుదేలు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

**పల్నాడు, ఏప్రిల్ 4:** దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు గ్యాస్ సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని విమర్శించారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు




కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మా గ్యాస్-మా హక్కు' నినాదంతో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొదటిగా రాజమండ్రిలో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# ఒంటిమిట్టలో నేత్రపర్వంగా చక్రస్నానం

**ఒంటిమిట్ట, ఏప్రిల్ 4 :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# అమరావతిపై తీర్మానం శాశ్వతం కాదు

**సకాలంలో పూర్తి చేయకపోతే ఆలోచిస్తాం**

**బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు**



**అమరావతి, ఏప్రిల్ 4 :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అమరావతి రాజధాని అంశంపై మరోసారి చర్చనీయాంశంగా మారేలా వైసీపీ నేత బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై తీర్మానం చేసినంత మాత్రాన అది శాశ్వతం కాదని, అసలు నిర్మాణం పూర్తి కావడం ద్వారానే రాజధాని స్థిరపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని, ఆ పేరుతో జరిగే అవినీతికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు. అమరావతి మాకు ప్రయారిటీ కాదు. అది మాకు శాసన రాజధాని మాత్రమే. అలాంటప్పుడు మేమెందుకు రూ.లక్షా పదివేల కోట్లు ఖర్చు చేస్తాం? అమరావతి పనులు వేగంగా పూర్తి చేయాలి. సీఎం చంద్రబాబు అమరావతిని జాప్యం చేస్తే మేం ఇంకో ఆలోచన చేస్తాం అని బొత్స అన్నారు.రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, అమరావతి అంశం చుట్టూనే ప్రభుత్వం, మీడియా తిరుగుతోందని బొత్స విమర్శించారు. ప్రజల అసలు సమస్యలను పక్కన పెట్టి ఒకే అంశంపై దృష్టి సారించడం దురదృష్టకరమని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, మామిడి పండ్లలో కూడా కల్తీ జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణం విషయానికి వస్తే, గతంలో టీడీపీ ప్రభుత్వంలో కేవలం 5 శాతం పనులే పూర్తయ్యాయని బొత్స పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటిపోయినా పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు అమరావతిపై ఎంత ఖర్చు చేశారు, ఎంత ఫిజికల్‌గా పనులు జరిగాయి, ఎంత మొత్తాన్ని అడ్వాన్స్‌లుగా ఇచ్చారు అనే వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అమరావతి నిర్మాణ వ్యయం మొదట లక్ష 16 వేల కోట్లుగా అంచనా వేయగా, ఇప్పుడు అది రెండు లక్షల కోట్లకు పెరిగిందని ఆయన చెప్పారు. నిర్మాణ వ్యయాల్లో భారీ పెరుగుదలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మించిన భవనాలను పూర్తి చేసి ఎందుకు కేటాయింపులు చేయలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ, పార్లమెంట్‌లో అమరావతిపై చూపిన శ్రద్ధను ప్రత్యేక హోదా సాధనపై ఎందుకు చూపలేదని ప్రశ్నించారు బొత్స. ప్రత్యేక హోదా వస్తే ముంబై స్థాయి నగరాలు, అనేక అభివృద్ధి కేంద్రాలు రాష్ట్రంలో ఏర్పడే అవకాశముందని అన్నారు. అమరావతిని ఆపేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేసిన బొత్స, ప్రభుత్వం ముందుగా నిర్మాణ పనులను పూర్తి చేసి తరువాతే ప్రకటనలు చేయాలని సూచించారు. కేవలం పేర్లు పెట్టడం లేదా ప్రకటనలు చేయడం ద్వారా అభివృద్ధి సాధ్యం కాదని విమర్శించారు. మొత్తంగా అమరావతి అంశంలో రాజకీయ విమర్శలు ముదురుతున్న నేపథ్యంలో, బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసే అవకాశముంది.

# టీటీడీ ఛైర్మన్‌ను తొలగించాలి



**తిరుపతి, ఏప్రిల్ 4:** టీటీడీ ఛైర్మన్ నుంచి బీఆర్ నాయుడిని తొలగించాలని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిను తొలగించాలంటూ నిరసన చేపట్టారు. అప్పలా యగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కరుణాకర్‌రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ నాయుడు వచ్చాక అనేక వివాదాలు, అపశ్రుతులు జరిగాయని.. తిరుమల ప్రతిష్టకు భంగం కలిగేలా బీఆర్ నాయుడు వ్యవహరించారన్న భూమన.. బీఆర్ నాయుడిని తొలగించకపోతే మరింత ఉధృతంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఆర్కే రోజా మాట్లాడుతూ.. బీఆర్ నాయుడిని టీటీడీ ఛైర్మన్‌గా కొనసాగించడం చంద్రబాబు చేతగానితనం అంటూ మండిపడ్డారు. లడ్డూ గురించి చంద్రబాబు పచ్చి అబద్ధాలు మాట్లాడారని దుయ్యబట్టారు. మహిళను 30 ఏళ్లుగా బీఆర్ నాయుడు చిత్రహింసలకు గురిచేశాడు. సీఎం చంద్రబాబు, నారా లోకేష్ వ్యక్తిగత విషయాలు బీఆర్ నాయుడు బయటపెడతారని భయపడుతున్నారా అని నిలదీసారు.

# జగన్‌ను చూసి ఛీదరించుకుంటున్నారు

- అమరావతికి ఆమోదించాక ఓర్వలేక మావిగన్ అంటూ వ్యాఖ్యలా
- ఇక జగన్ రాజకీయ జీవితం ముగిసినట్లే
- టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి



తిరుపతి, ఏప్రిల్ 4: వైసీపీని ఏపీ ప్రజలు ఛీదరించుకున్నారని.. ఓడిపోయిన తర్వాత రాష్ట్రంపై జగన్ ద్వేషం పెంచుకున్నారని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. పార్లమంట్ ఉభయసభల్లో అమరావతి బిల్లుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆమోదం తెలిపారని.. దాన్ని ఓర్వలేక జగన్ 'మావిగన్' అని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే రాజధాని అది అమరావతి అని తేల్చిచెప్పారు. మళ్లీ జగన్ అధికారంలోకి వచ్చేది లేదు.. చూసేది లేదన్నారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చేది ఒక కల మాత్రమే అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఒక కామెడీ యాక్టర్‌గా మిగిలిపోయారని.. ఆ వీడియోలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. మాజీ సీఎం అపరిచితుడిగా మారిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఓ విధంగా.. ఓడిపోయిన తర్వాత మరో విధంగా ఉండే వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు గెలుపు ఓటములు సర్వసాధారణమన్నారు. బంగారు పంటలు పండే భూములను రైతులు.. రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. అలాంటి రైతుల కళ్లల్లో కన్నీళ్లు పెట్టించి జైల్లో వేసి జగన్ రాక్షసానందం పొందారని విమర్శించారు. ఏపీని అభివృద్ధి ప్రదేశ్‌గా ఎన్డీఏ కూటమి ముందుకు తీసుకెళ్తోందని భాను ప్రకాశ్ వెల్లడించారు. ప్రజలు 2024లో ఓటు అనే గన్ ఆయుధంతో వైసీపీని పేల్చితే.. 164 సీట్లలో పిట్టలుగా లేచిపోయారని.. కేవలం 11 సీట్లు మాత్రం వచ్చాయని అన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు11 సీట్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రశాంత వాతావరణంలో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ చేష్టలను ఏపీ ప్రజలు ఛీదరించుకుంటున్నారని భానుప్రకాశ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో వెళుతోందన్నారు. 2019లో వైసీపీ ఏపీని అప్పుల ప్రదేశ్‌గా మార్చిందని భాను ప్రకాశ్ విరుచుకుపడ్డారు. జగన్, వైసీపీకి ఏపీ ప్రజలు విడాకులు ఇచ్చారన్నారు. అమరావతి రైతుల శాపం జగన్‌కు తగిలిందన్నారు. ఏపీలో వైసీపీ ఫ్యాన్ తిరగదని.. కామెడీలతో జగన్ శేష జీవితం పూర్తవుతుందని అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డికి చేతనైతే జగన్ చేతిలో భగవద్గీత పెట్టాలని సవాల్ విసిరారు. ఇంట్లో దేవాలయాల సెట్లు వేసుకుని.. కనీసం తీర్థం కూడా తీసుకోరంటూ జగన్‌పై భాను ప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం

- షెడ్యూల్ ప్రకారం వంటకాలు
- పెనమలూరు స్కూల్‌ను తనిఖీ చేసిన మంత్రి కొల్లు



**మచిలీపట్నం, ఏప్రిల్ 4:** మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు చాలా సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆకుకూరలు, పప్పు కూరలు ఏ రోజు ఏమి వడ్డించాలో ఓ షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు భోజనంతో పాటు ఒక గుడ్డు కూడా విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతో భోజనం పెట్టి విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకున్నారని విమర్శించారు. పెనమలూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి టీచర్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో లావు బియ్యంతో భోజనం వడ్డించేవారని, ప్రస్తుతం సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నారని మంత్రికి విద్యార్థులు చెప్పారు. ఆ తర్వాత విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా భోజనాలు పెడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు మంచినీరు కూడా అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని కుట్రలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీతో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గతంతో పోలిస్తే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య 100 శాతం పెరిగిందని చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి విద్యార్థులతో భోజనం చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నెలలో ఒక్కసారైనా ప్రజా ప్రతినిధులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు.

# అమరావతికి కాదు.. ఆ బిల్లుకే మా వ్యతిరేకత

**ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పష్టీకరణ**

**రాజ్యసభలో మా గొంతు నొక్కారు**

**స్క్వేర్ ఫీట్‌కు రూ. 14 వేల ఖర్చుతో ప్రజాధనం లూటీ!**



**న్యూఢిల్లీ:** రాజధాని అమరావతికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, అయితే ప్రస్తుతం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులోని నిబంధనలను మాత్రమే తాము వ్యతిరేకిస్తున్నామని ఆ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా తమ పార్టీ ఎంపీల గొంతు నొక్కే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. తమకు కేటాయించిన సమయం కంటే తక్కువ ఇచ్చి, మైక్ కట్ చేయడంపై రాజ్యసభ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. రాజ్యసభలో తమకు ఏడుగురు ఎంపీలు ఉన్నారని, నిబంధనల ప్రకారం 20 నిమిషాల సమయం ఇవ్వాల్సి ఉండగా కేవలం 5 నిమిషాలు మాత్రమే ఇచ్చారని వైవీ సుబ్బారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. తమకంటే తక్కువ మంది ఎంపీలున్న బీఆర్ఎస్, టీడీపీ వంటి పార్టీలకు ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఆయన తప్పుబట్టారు. తాము చెప్పదలచుకున్న అంశాలను పూర్తిస్థాయిలో వివరించనీయలేదని, దీనిపై ఉపరాష్ట్రపతి సానుకూలంగా స్పందించి తమ మిగిలిన ప్రసంగాన్ని రికార్డుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. రాజధాని నిర్మాణం పేరుతో అమరావతిలో భారీ ఎత్తున అవినీతి, దోపిడీ జరుగుతోందని వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్క్వేర్ ఫీట్ నిర్మాణానికి రూ. 14 వేలు ఖర్చు చేయడం ప్రజాధనాన్ని లూటీ చేయడమేనని విమర్శించారు. 29 వేల మంది రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో బిల్లులో స్పష్టత ఇవ్వాలని తాము డిమాండ్ చేశామన్నారు. అలాగే, రాజ్యసభ నిబంధనలకు విరుద్ధంగా గ్యాలరీలో ఉన్న టీడీపీ నేతలను టీవీల్లో చూపించడం, వారి ఫోటోలు పత్రికల్లో రావడంపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. రాజధాని అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ అక్రమాలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# అమరావతి పేరుతో ప్రజలపై భారం

**భారం కాకూడదన్నదే జగన్ ఆలోచన**

**చంద్రబాబు పదేపదే అబద్ధాలతో మోసం**

**వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల**

**అమరావతి, ఏప్రిల్ 4:** అమరావతిపై ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు పదేపదే చెప్పిన అబద్ధాలే చెబుతున్నారని విమర్శించారు. అమరావతి రాజధాని అంశంపై తాడేపల్లిలో సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'వికేంద్రీకరణను మూడు ముక్కలాట అని ఎగతాళి చేశారు. ఇన్నాళ్లు అమరావతికి చట్టబద్ధత లేదా? ఇప్పటికే రాష్ట్రంపై చంద్రబాబు మోయలేని భారం మోపారు. అమరావతిని పూనకం వచ్చినట్లు రీస్టార్ట్ చేశారు. రాజధానిని పేకముక్కలతో పోల్చి వెటకారాలాడారు. ప్రజలపై భారంలేని గ్రోత్ ఇంజిన్ కావాలన్నది జగన్ ప్రతిపాదన. రాజధాని గురించి తొలుత ఆలోచన చేసినప్పుడు ప్రభుత్వ భూమి 30వేల ఎకరాలు ఉండాలన్నారు. సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చేవారికి అందుబాటులో ఉండాలన్నది అప్పుడు ఆయన ఆలోచన. దీనికోసం చేసే ప్రయత్నం ప్రభుత్వం మీద బరువు కాకూడదన్నది జగన్ ఆలోచన. దాన్ని దృష్టిలో పెట్టుకునే 30 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నచోట రాజధాని పెట్టమన్నారు. చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి రాజధాని ప్రాంతంలో దారుణమైన దోపిడీ, అవినీతి జరిగింది' అన్నారు. మా ప్రభుత్వంలో ఆ వ్యవహారాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఏ అవకాశం వచ్చినా దోపిడీ చేయడం అన్నది చంద్రబాబుకు అలవాటు. ఎన్ని విధాల పిండుకుని సంపాదించాలో చంద్రబాబుకు తెలుసు. అవసరంలేని, ఎక్కడాలేని రేట్లు పెట్టి, అందమైన పేర్లతో కాంట్రాక్టులు ఇచ్చి, దోపిడీ చేస్తున్నారు. మోటారు పెట్టి నీటిని తోడినట్టు, ప్రజల సొమ్మును రాజధాని పేరుమీద లాగేస్తున్నారు' అని అన్నారు. ఏపీలో చంద్రబాబు పట్టించుకోని సిటీలు ఎన్నో ఉన్నాయి. పార్లమెంట్ సాక్షిగా రేణుకా చౌదరి కమ్మరావతి అన్నారు. రాజధాని నిర్మాణ ఖర్చు ప్రజల మీద పడకూడదన్నదే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన. రాజధాని ప్రాంతంలో చంద్రబాబు సొంత ఇల్లు కట్టుకోలేదు. వైఎస్ జగన్ ఇల్లు, పార్టీ కేంద్ర కార్యాలయం ఇక్కడే కట్టుకున్నారు' అని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోపిడీ కోసమే అమరావతిని వాడుకుంటున్నాని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'మేము అమరావతిపై కులముద్ర వేయలేదు. రూ.2 లక్షల కోట్ల అప్పులతో సాధ్యంకాని అమరావతిపై... సంబరాలు చేయాలని ఇతర ప్రాంతాలకు చెప్పడం అన్యాయం. అమరావతి సంబరాల పిలుపును ప్రజలు తిరస్కరించారు. అధికారులకు, ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోలేదు.మట్టి, నీళ్లు ఇచ్చి నెత్తిమీద చేయిపెట్టారని ప్రధాని మోదీని చంద్రబాబే అన్నారు. జగన్ చెప్పిన దాంట్లో వాస్తవికతను కనిపిస్తుంది. చంద్రబాబు ప్రణాళికతో అసలు రాజధాని వస్తుందా?' అని ప్రశ్నించారు. అప్పుల ద్వారా నిర్మాణాలు, పైగా కంపెనీలకు జీఎస్టీ రాయితీలు. రూపాయి ఖర్చు చేసి, 10 పైసలు ఆదాయాన్ని, ఆదాయం అంటారా? అని అన్నారు. ఆ పది పైసలు కూడా కాంట్రాక్టర్లకు రాయితీలకు పోతుంది. అసలు చంద్రబాబు ఏ ఎకనామిక్స్ చదివాడో అర్థం కావడంలేదు. ఇంతచేసి చంద్రబాబు కట్టేది 7 బిల్డింగులు. అమరావతిలో 99 పైసలకు ఎందుకు భూములు ఇవ్వడంలేదు? అమరావతిలో ప్రభుత్వానికి వచ్చే భూములు ఎప్పుడు అమ్ముతారు? హైదరాబాద్‌లో ఉన్నంత రేటు రావడానికి ఎంత సమయం పడుతుంది? చంద్రబాబువి ప్రజలను మోసం చేసే మాటలే' అని అన్నారు.

మనసులో మాట – KANCHARLA – సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి!

రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రమాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి సాధ్యం కాగలదు.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక



# భారీ ఉగ్రకుట్ర భగ్నం

నలుగురు ఉగ్రవాదుల అరెస్టు..



**ఢిల్లీ:** దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లావత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాప్లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై బీఎన్ఎస్, ఉపా చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కర పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ప్లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

# కేరళలో ఎల్‌డీఎఫ్‌కు ఉద్వాసన

- బీజేపీ విజయం ఖాయం
- దక్షిణాది రాష్ట్రాల సీట్ల తగ్గింపుపై జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**తిరువనంతపురం:** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ (ఎన్డీఏ) అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువల్ల మున్సిపాలిటీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో కూడా నిజం లేదని స్పష్టం చేశారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు.

## మోదీ గ్యారెంటీ..

ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ధి పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. సబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**బావిలోకి దూసుకెళ్లిన కారు**

**ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి**



**ముంబై, ఏప్రిల్ 4:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేనకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# ట్రంప్ నియంత్రణలో మోదీ

- ఆయన నియంత్రణలో పినరయి
- రాహుల్ గాంధీ విసుర్లు



**ఇడుక్కి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియంత్రణలో ఉన్నారని, అత్యంత అవమైనకరమైన విషయం ఏమిటంటే ట్రంప్‌ను 'సర్' అని ఆయన పిలుస్తారని చెప్పారు. మోదీ ఇంకా బ్రిటిష్ కాలంలో ఉన్నానని అనుకుంటున్నారని విమర్శించారు. మోదీని ట్రంప్ నియంత్రిస్తున్నట్టే పినరయి విజయన్‌ను మోదీ నియంత్రిస్తున్నారని అన్నారు. కేరళంలోని ఇడుక్కిలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ, బీజేపీతో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కుమ్మక్కయిందని ఆరోపించారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్, లెఫ్ట్ ఫ్రంట్ మధ్య సంబంధాలను ఇవాళ ప్రతి ఒక్కరూ చూడొచ్చు. లెఫ్ట్ ఫ్రంట్‌లో సిద్ధాంతాల కోసం ఎళ్లతరబడి పనిచేసిన అవకాశవాదులు కాని కొందరు ఇప్పుడు తమను పార్టీ వంచించిందని ఆవేదన చెందుతున్నారు' అని రాహుల్ తెలిపారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్‌తో కుమ్మక్కయినందునే ఎల్‌డీఎఫ్ తన వామపక్ష భావజాలాన్ని కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ఎప్పుడూ సైద్ధాంతిక ప్రత్యర్థిగా ఎల్‌డీఎఫ్‌తో పోరాడేదని, ఇప్పుడు ఎల్డీఎఫ్ మారిపోయిందని, ఎల్‌డీఎఫ్‌లో 'లెఫ్ట్' అనేదే లేదని, ఎన్నికల తర్వాత అందులో ఏదీ మిగలదని అన్నారు. కేరళలోని ప్రభుత్వాన్ని ఒక చీకటి శక్తి ప్రభావితం చేస్తోందని, అది రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజలపై దాడి చేస్తోందని పరోక్షంగా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి మోదీ ఏ రాష్ట్రానికి వెళ్లిగా మతం, ఆలయాలు గురించి మాట్లాడతారని, కేరళ అంశాల విషయానికి వచ్చేసరికి మాత్రం పెదవి విప్పరని శబరిమల బంగారం కేసును ప్రస్తావిస్తూ అన్నారు. ఎల్‌డీఎఫ్‌కు హెల్ప్ చేయాలని ఆయన అనుకోవడమే అందుకు కారణమని వివరించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పోరాడుతున్నందున తనపై చాలా కేసులు పెట్టారని, ఇంటరాగేట్ చేశారని, అయినా కూడా తాను వెనుదీయలేదని చెప్పారు. మోదీ ప్రతిరోజూ తనపై విమర్శల దాడి చేస్తారని, కానీ కేరళ సీఎం గురించి కానీ, ఆయన కుటుంబం గురించి కానీ ఒక్క మాట మాట్లాడరని అన్నారు. జాతీయ అంశాలపై మోదీని ఎల్డీఎఫ్ ఎప్పుడూ సవాలు చేయకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. ఏప్రిల్ 9న కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# హర్మ్యూజ్ దాటిన 'గ్రీన్ శాన్వీ'.. : స్పందించిన ఇరాన్

**ఢిల్లీ:** గల్ఫ్ నుంచి ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరిన మరో నౌక 'గ్రీన్ శాన్వీ'.. హర్మ్యూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. మరికొన్ని రోజుల్లో ఇక్కడికి చేరుకోనుంది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందించింది. భారత్‌తో స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. "ఎల్పీజీ నౌక 'గ్రీన్ శాన్వీ' విజయవంతంగా హర్మ్యూజ్ జలసంధిని దాటింది. భారత దౌత్యానికి ఇది మరో విజయం" అని గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ పోస్టు చేశారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందిస్తూ.. "శతాబ్దాల క్రితం మా ప్రాంతం నుంచి వచ్చిన వారికి భారత్, ముఖ్యంగా గుజరాత్.. సాదరంగా స్వాగతం పలికాయి. మా చరిత్రలో ఇవి విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఈ సుదీర్ఘ నాగరిక అనుబంధాన్ని పునాదిగా చేసుకుని.. స్నేహం, సహకార సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నాం" అని తెలిపింది. 'గ్రీన్ శాన్వీ' సహా ఇప్పటివరకు భారత్ జెండాతో కూడిన ఎనిమిది ఇంధన నౌకలు హర్మ్యూజ్ జలసంధిని దాటాయి. ఇంకా 15కుపైగా నౌకలు ఆ ప్రాంతంలో చిక్కుకుపోయాయి. ప్రస్తుతానికి భారత జెండా కలిగిన నౌకలను స్వదేశానికి తీసుకురావడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గాల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఇటీవల మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.



మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

ఆదివారం 5 ఏప్రిల్ 2026






# ఉమ్మడి గుంటూరు జిల్లాలో..

# ఎస్టాబ్లిష్ అవుతోన్న కేంద్రమంత్రి


# పెమ్మసాని..!!





- జిల్లా శాసన నేతగా నాడు కోడెల..నేడు పెమ్మసాని
- రోజురోజు ఎస్టాబ్లిష్ అవుతోన్న కేంద్ర మంత్రి
- మరో క్రతువుకు శ్రీకారం చుడుతోన్న టిడిపి
- పెమ్మసాని నాయకత్వంపై చంద్రబాబు,లోకేష్ నమ్మకం
- వైసిపి అధినేత జగన్‌పై పెమ్మసాని దూకుడు
- చంద్రబాబుపై ఈగ వాలిన రియాక్టు అవుతోన్న నేత

GUNTUR DISTRICT REVENUE DIVISIONS




**అమరావతి, పొలిటికల్ బ్యూరో**
**(మనసులో మాట)**

రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానున్న మూడు నుంచి ఆరు మాసాల వ్యవధిలో పాలక టిడిపిలో మార్పులు జరగవచ్చున్న ప్రచారం రాజధాని సర్కిల్లో జోరుగా సాగుతోంది.దీనికి తోడు అమరావతికి చట్టబద్దత తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది.అమరావతి చట్టబద్దత విషయంలో జరిగిన చర్చలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఎంతో భావోద్వేగంతో మాట్లడిని విధానం ఇటు పార్టీలోనే అటు ప్రజల్లో మైలేజి తెచ్చిపెట్టింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో శాసన నేతగా పెమ్మసాని ఎదుగుతున్నారు. ఒకప్పుడు ఉమ్మడి గుంటూరు జిల్లాలో కనుసైగతో శాసించే నేతగా డాక్టర్ కోడెల శివప్రసాద్ ఉన్నారు. ఆ తరువాత ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉమ్మడి జిల్లాను శాసించారు.అప్పటి సీనియర్లలో యరపతినేని శ్రీనివాసరావు కూడా జిల్లాను శాసించిన నేతగా ఎదిగారు.అయితే జిల్లాల విభజన తరువాత అంతటి నాయకులు ఇప్పుడు కనిపించడం లేదు. ఎవరికి వారు ఆయా నియోజకవర్గాలకు,జిల్లాకు పరిమితమయ్యారు. ఉమ్మడి జిల్లాను శాసించే నేతలుగా ఇప్పుడు ఎవరు కనిపించడం లేదు. ఉన్న వారిలో అప్పుడప్పుడు యరపతినేని శ్రీనివాసరావు మాత్రమే స్పందిస్తున్నారు. ప్రతిపక్ష నేతల విమర్శలకు ఘాటుగా సమాధానం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో మారుతోన్న రాజకీయాల పరంపరలో పెమ్మసాని దూకుడుగా వెళుతున్నారు. జిల్లాలో అభివృద్ధి పనుల విషయంలోనే కాకుండా పార్టీ అభివృద్ధి, జగన్ విమర్శలకు ఘాటుగా సమాధానాలు, చంద్రబాబుపై ఈగ వాలితే సహించలేని నేతగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎస్టాబ్లిస్ అవుతున్నారు. ఇటీవల చంద్రబాబును ఉద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలకు పెమ్మసాని ఘాటుగా సమాధానం ఇస్తూనే మేము కూడా అనగలం కాకపోతే సంస్కారం అడ్డొస్తుంది అన్న వ్యాఖ్యలు పార్టీ కేడర్ మదిలో నిలిచిపోయాయని చెప్పవచ్చు.

**టిడిపి మరో క్రతువుకు శ్రీకారం:**

అమరావతికి చట్టబద్దత వచ్చుఇనందుకు రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతోన్న నేపథ్యంలో టిడిపి మరో క్రతువుకు తెరతీయాలని భావిస్తోంది. ఇప్పటికే అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ వాటిని విజయవంతంగా నిర్వహించారు. అదే విధంగా పార్టీ బలోపేత చేయడంలో నిమగ్నమైన లోకేష్ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ఇందులో భాగంగా, రాష్ట్రంలో 28 జిల్లాలలో అధ్యక్షులను నిమమించారు. అదే విధంగా నామినేటెడ్ పదవులతో పాటుగా, పార్టీ అనుబంద విభాగాలను సైతం పూర్తి చేశారు. ఈతరుణంలో 13 ఉమ్మడి జిల్లాలోలకు ఒక నేతను ఎస్టాబ్లిష్ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీకి వెన్నుదన్నుగా ఉండి ఆర్థికంగా ఆదుకునే నేతలను రంగంలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. అదే విధంగా వైసిపి అధినేతకు ధీటుగా సమాధానం చెప్పడంతోపాటుగా ఉమ్మడి జిల్లాలో అందరితో సాన్నిహిత్యం ఉన్న నేతలను ఆయా ఉమ్మడి జిల్లా శాసన నేతగా ఎంచుకోవాలని భావిస్తున్నాట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా అన్నీ జిల్లాలలోని నేతలను క్షున్నంగా పరిశీలన చేసిన తరువాత వారిని రంగంలోకి దించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తిగా క్లీన్ నేతలను ఉమ్మడి జిల్లాల బాధ్యతలను అప్పజెప్పే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**జగన్ 'మావిగన' ను పట్టించుకోవాల్సిన అవసరం లేదు:**

వైసిపి అధినేత జగన్ చెపుతోన్న మావిగన్ విషయాన్ని అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని టిడిపి అధిష్టానం పార్టీ కేడర్‌కు దిశా నిర్దేశం చేస్తుంది. రానున్న 6 మాసాల కాలంలో రాజకీయ వాతావరణంలో జరుగబోతోన్న విషయాలను ముందుగానే కేడర్‌కు చెబితే జనాల్లోకి వెళ్ళే అవకాశం ఉందని దానిని అంచెలవారీగా చెప్పాలని భావిస్తున్నారు.కూటమి విచ్చన్నం కావడానికి వైసిపి వ్యూహాత్మకంగా ముందుకు వెళుతోందని దానిని ఊహాత్మకంగా తిప్పికొట్టాలని కేడర్‌కు సూచిస్తోంది.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# ప్రజలకు ఇచ్చిన హామీని విస్మరిస్తున్న చెట్టినాడు పరిశ్రమ

- డి ఏవి సెంట్రల్ సిలబస్ ను తీసి వేస్తున్న యాజమాన్యం
- సెంట్రల్ సిలబస్ కావాలని పట్టుబడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- సెంట్రల్ సిలబస్ కాదంటే ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్న జడ్పిటిసి

**దాచేపల్లి, ఏప్రిల్ 4 ( మనసులో మాట)..** పరిశ్రమ స్థాపన సమయంలో ఈ ప్రాంత పిల్లలకు చక్కటి విద్యను అందిస్తామని హామీ ఇచ్చిన పరిశ్రమ దారులు ఇప్పుడు విస్మరిస్తున్నారని జెడ్పి దాచేపల్లి జడ్పిటిసి మూలగుండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి అన్నారు. 2007 -2008లో దాచేపల్లి మండలం తంగడ గ్రామంలో భవ్య సిమెంట్స్ పరిశ్రమను నెలకొల్పారు. పరిశ్రమ నెలకొల్పకముందు రైతుల భూములు సేకరించేటప్పుడు ఈ ప్రాంత అభివృద్ధికి మా పరిశ్రమ దోహద పడుతుందన్నారు. గ్రామంలో రహదారులు, దేవాలయాలకు ఆర్థిక సహకారం, మంచి విద్యను అందించేందుకు పరిశ్రమలో సెంట్రల్ సిలబస్ తో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని చెప్పింది. అదేవిధంగా ఏర్పాటు చేసింది. సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యనభ్యసించిన విద్యార్థులు అనేకమంది ఉన్నత స్థానాలకు వెళ్లారని జడ్పిటిసి తెలియజేశారు. అయితే రెండు సంవత్సరాల క్రితం భవ్య సిమెంట్ పరిశ్రమలు కొనుగోలు చేసింది. అప్పటినుంచి పాఠశాలల సక్రమంగా పట్టించుకోవడం లేదన్నారు. చివరకు సిపిఎస్ ని ఎత్తివేస్తున్నామని చిట్టినాడు యాజమాన్యం తెలియజేసింది. ఆగ్రహించిన గ్రామ ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రులు పరిశ్రమ మేనేజ్మెంట్ నిలదీసింది. మీరు చెప్పిన విధానం సరిగా లేదని వాదించారు. ఇప్పటివరకు సెంటర్ సిలబస్ చదువుతున్న విద్యార్థులు వెంటనే రాష్ట్ర సిలబస్ చదవాలంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలని జడ్పిటిసి అన్నారు. వెంటనే రాష్ట్ర సిలబస్ ప్రయత్నాలను విలవించే విరమించాలని, ఆందోళన తీవ్రతరం చేయాల్సి వస్తుందని జెడ్పిటిసి మూలగుండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. అభివృద్ధి అంటే భావితరాలకు భవిష్యత్తును అందించాలి కానీ, కక్షపూరితంగా వ్యవహరించ కూడదని ఆయన ఈ సందర్భంగా పరిశ్రమ దారులకు సూచించారు. రాష్ట్ర సిలబస్ తేవాలనుకున్న పరిశ్రమ దారుల ప్రయత్నాలను విరమించాలని జడ్పిటిసి విజ్ఞప్తి చేశారు.

# టీటీడీ చైర్మన్‌ను తొలగించాలని డిమాండ్

**సూళ్ళూరుపేటలో వైసీపీ శ్రేణుల ప్రత్యేక పూజలు**




సూళ్ళూరుపేట: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల పవిత్రతను కాపాడాలని మరియు ఆ క్షేత్ర ప్రతిష్టకు భంగం కలగకుండా చూడాలని కోరుతూ తిరుపతి జిల్లా సూళ్ళూరుపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పార్క్ స్ట్రీట్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక నిరసన కార్యక్రమానికి వైసీపీ మండల అధ్యక్షుడు అల్లూరు అనిల్ రెడ్డి నాయకత్వం వహించారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని స్వామివారికి మొక్కులు చెల్లించి, ప్రస్తుత పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అల్లూరు అనిల్ రెడ్డి మాట్లాడుతూ, టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు వ్యవహారశైలిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది భక్తుల నమ్మకానికి నిలయమైన తిరుమల ప్రతిష్టకు భంగం కలిగించేలా చైర్మన్ చర్యలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం లేదా వ్యక్తిగత కారణాల వల్ల ఆలయ పవిత్రతను పణంగా పెట్టడం సరికాదని, ఆయన తక్షణమే పదవి నుంచి వైదొలగాలని లేదా ప్రభుత్వం ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంలో జోక్యం చేసుకుని, రాజకీయాలకు అతీతంగా తిరుమల పవిత్రతను కాపాడే దిశగా సరైన మరియు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తుల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్ళూరుపేట నియోజకవర్గంలోని పలువురు కీలక వైసీపీ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ

# తారు రోడ్డు పోశారు
# రోడ్డు అంచుల వెంట మట్టి మరిచారు

## - ఇదేనా కాంట్రాక్టర్ పనితీరు...

**పల్నాడు, ఏప్రిల్ 4,( మనసులో మాట)..** రాష్ట్ర ప్రభుత్వం రహదారుల కోసం కోట్ల రూపాయలు హెచ్చించి ప్రజా రవాణా వ్యవస్థ కొరకు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. నిబంధన ప్రకారం రోడ్డు నిర్మిస్తామని దక్కించుకున్న కాంట్రాక్టర్లు కొందరు నిబంధనలు మరచి పనులు చేస్తున్నారు. తారు రోడ్డుకు ఇరువైపులా రోడ్డు పాడైపోకుండా, వాహనదారుల కు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు



మట్టిని తోలించి రోలర్ తో గట్టిపరచటం కాంట్రాక్టర్ బాధ్యత. కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేపట్టే సమయంలో ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షిస్తూ నాణ్యత తో కూడిన పనులు చేయించాల్సి ఉంటుంది. కొన్నిచోట్ల కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిబంధనలను గాలికి వదిలేసి రహదారి అంచులకు గ్రావెల్ పోయకుండా మమా అనిపిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు నేటికీ గుర్తించకపోవడం వెనుక ఆంతర్య మేమిటనేది ప్రజల్లో ప్రశ్నార్థకంగా మారింది. రోడ్డు అంచుల వెంట మట్టి పోయకపోవడంతో వాహనదారులు ప్రయాణ సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి రోడ్డు కిందకు దిగవలసి వస్తుంది. వాహనాన్ని రోడ్డు ఎక్కించాలంటే ద్విచక్ర వాహనదారులకు ప్రాణ సంఖటంగా మారింది. బెల్లంకొండ మండలంలోని న్యూ చిట్యాల గ్రామం నుండి పాపాయపాలెం గ్రామ శివారు వరకు 9 కిలోమీటర్లు మేర గత సంవత్సరం ఏప్రిల్ మే నెలలో నూతన తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి సుమారు 4 నుంచి 5 నెలలో తారు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశారు.ఆ నాటి నుండి నేటి వరకు సుమారు 10 నెలలు కావస్తున్నా న్యూ చిట్యాల నుండి మాచాయపాలెం గ్రామ శివారు బ్రహ్మంగారి మఠం వరకు నేటికీ తారు రోడ్డు అంచులకు మట్టి తోలక పోవటం కోసమెరుపు. తారు రోడ్ అంచులు పగుళ్లు వచ్చి విరిగిపోతున్నాయని మండల ప్రజలు వాపోతున్నారు. కాంట్రాక్టర్ కు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ యా గ్రామాల ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎంఏఎం లా కాలేజీలో న్యాయదేవత విగ్రహ ఆవిష్కరణ

**పల్నాడు, ఏప్రిల్ 4,( మనసులో మాట):** నరసరావుపేట:స్థానిక ఎంఏఎం లా కాలేజీలో న్యాయదేవత విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దాసరి సూర్య ప్రకాష్ రావు విచ్చేశారు. కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన



న్యాయదేవత విగ్రహాన్ని ప్రొఫెసర్ సూర్య ప్రకాష్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయ విద్యార్థులు సామాజిక బాధ్యతతో, నైతిక విలువలతో కూడిన వృత్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఎంఏఎం గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్యార్థులకు అత్యుత్తమ వసతులు, నాణ్యమైన విద్యను అందించటం తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. శ్రమయే వ జయతే” అనే సూత్రాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దని సూచించారు. కష్టపడే తత్వం ఉంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయం సాధించవచ్చని, ముఖ్యంగా లా వృత్తిలో మొదట్లో ఎదురయ్యే ఇబ్బందులను తట్టుకుని ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం లా రంగంలో మొదటి తరానికి చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారని, సీనియర్ల ఆధిపత్యం వల్ల అవకాశాలు తక్కువగా ఉంటాయని చెప్పారు. అలాంటి సమయంలోనే మన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని, మనలోని శక్తిని బయటకు తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఆయన మూడు ముఖ్య సూచనలు చేశారు. టెక్నాలజీతో వృత్తిని ముందుకు నడిపించాలి. ఒకే లా విభాగంలో ప్రత్యేక నైపుణ్యం సంపాదించాలి. క్లయింట్ సెంట్రిక్ దృక్పథంతో పనిచేయాలి. అలాగే “సహనం చేదుగా ఉంటుంది, దాని ఫలితం తీయగా ఉంటుంది” అనే మంత్రాన్ని ఎప్పటికీ గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొని ప్రసంగించారు. జె.సి. లా కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినేని సుధాకర్ బాబు మాట్లాడుతూ న్యాయ విద్యలో వస్తున్న మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ లా & చైర్మన్ డాక్టర్ ఎస్. విజయలక్ష్మి న్యాయ వ్యవస్థలో మహిళల పాత్ర మరియు విద్యా ప్రమాణాల గురించి వివరించారు. ఏ.సి. కాలేజ్ ఆఫ్ లా, మెంబర్ ఆఫ్ లీగల్ స్టడీస్ డాక్టర్ గురవయ్య విద్యార్థులకు చట్టంపై ఉండాల్సిన అవగాహన గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ నరసరావుపేట బార్ కౌన్సిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి వి సుబ్బారావు అధ్యాపకులు, విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం అతిథులను కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినటువంటి లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కందుల వీర బ్రహ్మం ని కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చెరువులు నింపాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**పల్నాడు, ఏప్రిల్ 4, (మనసులో మాట):** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలోని ఏ వార్డులోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటమే మన ప్రాధాన్యత అని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. పట్టణ ప్రజల అవసరాల నిమిత్తం ముందస్తు



చర్యగా చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం నాడు ఎమ్మెల్యే మున్సిపల్ డి.ఈ తో కలిసి నకరికల్లు సమీపంలోని చెరువును మరియు శాంతి నగర్ వద్ద ఉన్న చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కూడా పరిశీలించడం జరిగింది. పూర్తిస్థాయిలో నీటి సామర్థ్యాన్ని నింపి ఆగస్టు వరకు రెండు పుట్ల నీటిని అందిస్తామని తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరిగేలోపే పట్టణానికి నీటిని అందించే ప్రధాన వనరులైన చెరువులను నింపడం ద్వారా ప్రజలకు నీటి కష్టాలు తప్పించవచ్చని పేర్కొన్నారు. ఎక్కడా సాంకేతిక లోపాలు తలెత్తకుండా,పంపింగ్ వ్యవస్థను సిద్ధం చేసి నీటి నిల్వలను పెంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ డి.ఈ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవి ,మడక ప్రసాద్ , వేముల పాండు మరియు నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి






**పిడుగురాళ్ల ఏప్రిల్ 4 ( మనసులో మాట)..** విద్యార్థుల భవిష్యత్తు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పిడుగురాళ్ల పట్టణ ప్రముఖ వైద్యులు అన్నం నాగ మల్లికార్జున రావు అన్నారు. యు టి ఎఫ్ పిడుగురాళ్ల ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతుల శనివారం మధ్యాహ్నం స్థానిక మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రారంభించారు. ఎంపీ జడ్పిహెచ్ఎస్ కార్యక్రమంనకు యుటిఎఫ్ పిడుగురాళ్ల మండల ప్రధాన కార్యదర్శి కే వి ఎస్ ఎన్ . ప్రసాద్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో ఓగూరి నాగేశ్వరరావు,వాగ్దేవి విద్యా సంస్థలు ప్రిన్సిపాల్,& డైరెక్టర్, యుటిఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి జి విజయ సారధి, ప్రధానోపాధ్యాయులు కె మల్లికార్జున రావు, గౌరవాధ్యక్షులు ఎస్.కె . ఖాసిం పీరా, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు జెవిడి నాయక్, జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరావు,రాష్ట్ర సౌహార్ధ ప్రతినిధి ఎస్ కె జమాల్,సీనియర్ నాయకులు,ఏ రవి చంద్ర శేఖర్, గోసు.ప్రసాద్, ఎం వి సాంబశివరావు, ఎస్.కె .బాజీ , నాగయ్య, జాకబ్, మరియదాస్,. రోశయ్య, అరుణ జ్యోతి. సుల్తానా,పార్వతి, తదితరులు యుటిఎఫ్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ తరగతులు ఈనెల నాలుగో తేదీ నుంచి 24 వరకు ప్రతీ రోజు మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతాయన్నారు.




# టీటీడీ చైర్మన్ పదవి నుంచి బిఆర్ నాయుడుని వెంటనే తొలగించాలి

- టిటిడి పవిత్రత కన్నా కూటమి ప్రభుత్వానికి తమ పబ్లిసిట్టే మక్కువ
- సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి




**సత్తెనపల్లి. ఏప్రిల్ 4,( మనసులో మాట):** హిందువులు పరమ పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిలో ఉంటూ అసాంఘిక కార్యక్రమాలు, అనుచితమైన వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న బిఆర్. నాయుడుని వెంటనే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి డిమాండ్ చేశారు. సత్తెనపల్లి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగేలా, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారన్నారు. బి.ఆర్ నాయుడును వెంటనే టిటిడి చైర్మన్ పదవి నుంచి తొలగించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు టీవీ5 ఛానల్ లో కూటమి ప్రభుత్వపు పబ్లిసిటీ కోసమే బిఆర్. నాయుడుని ఇంకా కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వానికి టీటీడీ ప్రతిష్ట కన్నా తమ పార్టీ పబ్లిసిటే ముఖ్యమన్నారు. ఇప్పటికైనా టిటిడి పదవి నుంచి బీఆర్. నాయుడుని తొలగించి, ఓ మంచి వ్యక్తికి టిటిడి చైర్మన్ పదవిని కట్టబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్దుర్తి టిడిపి కార్యాలయంలో సంబరాలు



**మాచర్ల, ఏప్రిల్ 4 ( మనసులో మాట )..** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత చూపించిన ఎన్డీఏ ప్రభుత్వానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి టిడిపి కార్యాలయంలో శనివారం సంబరాలు నిర్వహించారు. ఎవరికి ఇష్టం వచ్చిన విధంగా వాళ్ళు రాజధాని మార్చుకోవటానికి పట్ల బ్రహ్మారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. జగన్ చేస్తున్న చర్యలు వినటానికి అసహ్యంగా ఉన్నాయన్నారు. మావిగని పేరుతో మళ్లీ కొత్త డ్రామా కి జగన్ శ్రీకారం చుట్టారని వీటిని ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు పై చర్యలు తీసుకోవాలి

## - వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**మాచర్ల, ఏప్రిల్ 4 ( మనసులో మాట)..** టిటిడి చైర్మన్ డియర్ నాయుడు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పవిత్రమైన పుణ్యక్షేత్రానికి చైర్మన్ గా ఉన్న బిఆర్ నాయుడు అసాంఘిక కార్యపల కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. తన స్వార్థ రాజకీయాల కోసం, కోసం టీవీ 5న అడ్డుపెట్టుకున్న చంద్రబాబు అధికారం వచ్చిన తర్వాత బీర్ నాయుడుని చైర్మన్ గా నియమించారన్నారు. అయితే ఎంత ఉన్నత పదవిలో ఉన్న బిఆర్ నాయుడు తన బుద్ధి మరువలేదన్నారు. ఇలాంటి వ్యక్తులు పవిత్ర దేవస్థానంలో ఉండకూడదన్నారు. తొలగించాలని రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమంతో

# ముఖ్య అంశాలను ప్రజలకు వివరించాలి : కొణతాల రామకృష్ణ

**అనకాపల్లి నియోజకవర్గానికి 2026-27 ఆర్థిక సంవత్సరానికి 559.11 కోట్లు కేటాయింపు :అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ**



**అనకావల్లి ప్రతినిధి , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమం ద్వారా, బడ్జెట్ లోని అంశాలను ప్రజలకు చేరవేయలన్నద్దే ముఖ్య ఉద్దేశ్యమని మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం అనకాపల్లి నియోజకవర్గం ప్రభుత్వ అధికారులతో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్థాయి బడ్జెట్ అవుట్‌రీచ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ ఈ ఆర్థిక 2026-27 సంవత్సరానికి అనకాపల్లి నియోజకవర్గానికి మొత్తం 559.11 కోట్లు రూపాయలు కేటాయించ బడిందన్నారు. మండలాల వారీగా అనకాపల్లి 420.39 కోట్లు రూపాయలు, కశింకోట 138.72 కోట్లు రూపాయలు కేటాయించడం జరిగింది. ఇది గ్రామీణ అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందనడానికి నిదర్శనమన్నారు. విభాగాల వారీగా పరిశీలిస్తే, పోలవరం ప్రాజెక్టు 206.74 కోట్లు రూపాయలు , ప్రజా రవాణా కు 103.19 కోట్లు రూపాయలు , గ్రామీణ అభివృద్ధికి 61.81 కోట్లు రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపులు ప్రజల ప్రాథమిక అవసరాలపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచడం, ప్రజలకు బడ్జెట్ ప్రయోజనాలు నేరుగా చేరేలా చేయడం, ఈ కేటాయింపులు గ్రామీణ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చినట్లు సూచిస్తున్నాయన్నారు. కాగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్లాగ్‌షిప్ పథకాలలో ఎన్టీఆర్ భరోసా, తల్లి కి వందనం, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్ల సేవలో, దీపం-2, స్త్రీ శక్తి వంటి పథకాలకు గణనీయమైన నిధులు కేటాయించబడినాయన్నారు. ఇవి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం లో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.

**సూపర్ సిక్స్" పథకాలు**

ఎన్టీఆర్ భరోసా - 170 కోట్లు తో సామాజిక భద్రత పెంపు, తల్లికి వందనం 43 కోట్లు తో మహిళల సంక్షేమం, అన్నదాత సుఖీభవ - 32 కోట్లుతో రైతులకు ఆర్థిక మద్దతు, దీపం-2 - 16 కోట్లు తో గృహ అవసరాల మెరుగుదల, స్త్రీ శక్తి (ఉచిత బస్సు ప్రయాణం) - 3 కోట్లు తో మహిళల ప్రయాణ సౌలభ్యం, ఆటో డ్రైవర్ల సేవలు - 3 కోట్లు తో ఆర్థిక పరం గా ప్రయోజనం కల్గుతుందన్నారు. ఇదిలావుంటే అనకాపల్లి నియోజకవర్గం 6157 కోట్ల జివిఎ తో జిల్లాలో 15.8 శాతం వాటాను కలిగి ఉంది. ముఖ్యంగా పశుసంవర్ధక రంగం, తయారీ రంగం మరియు రియల్ ఎస్టేట్ రంగాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. వీటన్నిటి తో కలిపి ఆర్థిక వ్యవస్థలో సుమారు 46 శాతం వాటాను ఏర్పరుస్తాయన్నారు.

**ఆర్థిక పనితీరు ( జివిఎ)**

మొత్తం జివిఎ - 6157 కోట్లు రూపాయలు. జిల్లాలో అనకాపల్లి నియోజకవర్గం వాటా - 15.8 శాతం, ప్రధాన రంగాలు గా వ్యవసాయ రంగం జివిఎ - 1350 కోట్లు, పరిశ్రమల రంగం జివిఎ - 2043 కోట్లు, సేవల రంగం జివిఎ - 2765 కోట్లు, పశుసంవర్ధక రంగం - 18.1 శాతం, తయారీ రంగం - 15.8 శాతం, రియల్ ఎస్టేట్ రంగం - 12.4 శాతం, అలాగే వ్యవసాయ రంగంలో కెపిఐ లక్ష్యాలను మించి సాధించడం జరిగింది. ఇది రైతుల శ్రమ, ప్రభుత్వ మద్దతుకు నిదర్శనమన్నారు. "సూపర్ సిక్స్" పథకాల ద్వారా ప్రజలకు నేరుగా ఆర్థిక ప్రయోజనాలు అందుతున్నాయి, ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు ప్రజల జీవన భద్రతను పెంచుతున్నాయన్నారు. మొత్తంగా చూస్తే, ఈ బడ్జెట్ సమగ్ర అభివృద్ధి, సంక్షేమం,ఆర్థిక పురోగతిని లక్ష్యంగా పెట్టుకొని రూపొందించ బడిందన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే, అనకాపల్లి నియోజకవర్గం రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఎమ్మెల్యే రామకృష్ణ ఆశాభావం వ్యక్తపరిచారు. అలాగే ఈ ఏడాది 3,92,000 కోట్లతో మన రాష్ట్ర బడ్జెట్ ఆమోదం తీసుకోవడం జరిగింది. ఈ బడ్జెట్ లో ప్రపోర్షన్ అంటే అత్యధిక ప్రాధాన్యం సోషల్ వెల్ఫేర్ ప్రోగ్రాం. ఎడ్యుకేషన్ కి టాప్ ప్రైయారిటీ లో ఎడ్యుకేషన్ చూడొచ్చు. ఎడ్యుకేషన్ సుమారు 32 వేల కోట్లు ఖర్చు పెట్టారు. ప్రావిజ్ చేపించాం అందులో 32 కోట్లు, అదే విధంగా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ రూరల్ డెవలప్మెంట్ కి సుమారు గా 23000 కోట్లు, అలాగే హెల్త్, మెడికల్ అండ్ హెల్త్ కి 19000 కోట్లు. అంటే రాష్ట్రం తాలూకు ప్రయారిటీస్, ఫిఫ్త్ ప్రయారిటీ వాటర్ రిసోర్సెస్, ఇరిగేషన్ అండ్ వాటర్ రిసోర్సెస్. అంటే ఈ ఐదు టాప్ ప్రయారిటీలో పెట్టుకున్నటువంటి కార్యక్రమమన్నారు. దీని కి ఎస్సీ ఎడ్యుకేషన్ ప్లస్ మెడికల్ అండ్. ప్లస్ మెడికల్ అండ్ హెల్త్, పంచాయతీరాజ్, ఇరిగేషన్. ఈ ఐదు సెక్టార్స్ ఈ ప్రభుత్వానికి మేజర్ సెక్టార్స్. ఈ ఐదు పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లో బాగా చూపించ వలసిన అవసరం ఉందన్నారు. వీటితోపాటు అగ్రికల్చర్ అవుట్పుట్ పెంచాలి, వాల్యూ ఎడిషన్ చేయాలి, అగ్రికల్చర్, సర్వీస్ సెక్టార్స్ లాస్ట్ క్యాన్సిల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు . అంతకంటే ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ పెంచాల్సిన అవసరం ఉందని, తద్వారా పాడి సంపద పెరుగుతుందన్నారు. అలాగే విద్యావ్యవస్థలో స్కూలుకు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచాలని, ప్రతి పంచాయతీ విద్యుత్, మంచినీరు పంపించేలా సుదాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ సమిష్టిగా కృషి చేస్తే 247 విజన్ రీచ్ అవుతామని ఎమ్మెల్యే రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి ఆర్డీఓ అయేషా, నియోజ కవర్గం లోని అన్ని శాఖల ఆదికారులు పాల్గొన్నారు.



# మిషన్ హార్టి విజన్

**మొక్కలు నాటుటకు జూన్ నాటికి భూములు సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** జిల్లాలో ఉద్యాన సాగును విస్తరించేందుకు ప్రత్యేకంగా రూపొందించి, ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ హార్టి విజన్ కార్యక్రమంలో భాగంగా రెండవ విడత లక్ష్యం 7260 ఎకరాలలో మొక్కలు నాటుటకు జూన్ నాటికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. మిషన్ హార్టి విజన్ కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయం నుండి ఉద్యానవన శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మండలం వారీగా నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్ష నిర్వహిస్తూ జూన్ నాటికి మొక్కలు నాటుటకు భూములను సిద్ధం చేయాలని తెలిపారు. హోప్ (హార్టికల్చర్ ట్రాన్స్ఫర్మేషన్ ఫర్ ప్రోస్పెరిటి అండ్ ఎంపవర్మెంట్) పేరిట రూపొందించిన ఈ ప్రణాళిక క్రింద జిల్లాలో కూరగాయలు, ఆకుకూరలు, కొబ్బరి, ఆయిల్ పామ్, డ్రాగన్ ఫ్రూట్ తదితర ఉద్యాన పంటలను, అంతర్ పంటలను సాగు చేయడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఖరీఫ్ (2026-27) లో 7260 ఎకరాలలో ఉద్యాన సాగు లక్ష్యం గా నిర్ణయించగా ప్రస్తుతం 2714 మంది రైతులకు చెందిన 6037 ఎకరాలు భూమిని గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన భూమిని కూడా గుర్తించి సిద్ధం చేయాలని తెలిపారు. యిప్పటివరకు 275 బ్లాక్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, తరువాత గుర్తిస్తున్న భూమిని కూడా బ్లాకుల వారీగా సిద్ధం చేయాలని, ప్రతి బ్లాక్ లో కనీసం ఐదు ఎకరాలకు తక్కువ లేకుండా భూమి ఉండాలని తెలిపారు. నీరు, కరెంటు అందుబాటులో లేని భూములు, నీరు సదుపాయం ఉండి కరెంటు లేని భూములు వివరాలు ప్రత్యేకంగా తెలియజేయాలని, ప్రస్తుతం కరెంటు అందుబాటులో గల భూములకు 180 మీటర్ల దూరంలో కొత్త బ్లాకులు ఉండేటట్లు చూడాలన్నారు. తద్వారా అదనపు ఖర్చు లేకుండా రైతులకు కరెంటు సదుపాయం కల్పించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి చిట్టిబాబు,వ్యవసాయ శాఖ అధికారి వి టి రామారావ, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ఫాణి, వ్యవసాయ, ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో

# నిర్లక్ష్యం తో మూడు రోజుల పసికందు మృతి

**- ఎన్టీఆర్ హస్పెటల్ ఎదుట వైఎస్ఆర్సీపి అధ్వర్యంలో ధర్నా**

**- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్న వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ డిమాండ్**

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో నిర్లక్ష్యం తోనే మూడు రోజుల పసికందు మృతి చెందడం జరిగిందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సీపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. శనివారం అనకాపల్లి ఎన్టీఆర్ హస్పెటల్ ఎదుట వైఎస్ఆర్సీపి అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సీపి అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ వైద్యాలయంలో చోటుచేసుకున్న పసికందు మృతి ఘటన అత్యంత దురదృష్టకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లల వార్డులో సరైన వైద్య సదుపాయాలు, వైద్యుల లభ్యత లేకపోవడం వల్ల మూడు రోజులు పసికందు మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఇది పూర్తిగా వైద్యుల కొరత మరియు ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని ఆరోపించారు. ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మృతిచెందిన పసికందు కుటుంబానికి న్యాయం చేయాలని,అవసరమైన పరిహారం అందించాలని కూడా కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను వెంటనే భర్తీ చేసి,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టీ సత్యవతి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి మలసాల కుమార్ రాజా, రాష్ట్ర కార్యదర్శి పాయక రావుపేట నియోజకవర్గం పరిశీలకులు దంతులూరి దిలీప్ కుమార్, వైఎస్ఆర్సీపీ మండలం పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్లు ఎంపీపీలు, జడ్పిటిసిలు,వార్డు అధ్యక్షులు, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు,కశింకోట గ్రామ ప్రజలు,బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

# 119వ జయంతి వేడుకలు : కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** నేడు భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాల వివరాలను ఆయన వెల్లడించారు. ఏప్రిల్ 5వ ఉదయం 9 గంటలకు, పార్వతీపురం మెయిన్ రోడ్డులోని సౌందర్య థియేటర్ జంక్షన్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు షెడ్యూల్డ్ కులాల నాయకులచే పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్ హాల్ నందు జయంతి ఉత్సవాలు నిర్వహించబడతాయని చెప్పారు. ఈ వేడుకలకు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు

## రోలుగుంట తహసిల్దార్‌గా వేముల శివకుమార్ బాధ్యతలు స్వీకరణ



**రోలుగుంట , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండల తహసిల్దార్ నాగమ్మ క్లర్క్ అధికారం విషయంలో చోటుచేసుకున్న డిసిప్లినరీ చర్యల కారణంగా బాధ్యతల నుంచి తప్పుకున్నారు. దీనితో వేముల శివకుమార్‌ను తాత్కాలిక ఎఫ్ఏసీ తహసిల్దార్‌గా నియమించారు. శనివారం ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రోలుగుంట మండలంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు, పత్తాదారు పాస్‌బుక్స్ జారీ, రెవెన్యూ సేవలను త్వరితగతిన పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## శాస్త్ర సాంకేతిక రంగాలపై

# అవగాహనకు 'సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్' : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** జిల్లాలోని విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తిని, అవగాహనను పెంచే లక్ష్యంతో 'సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్ - 2026' ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్ - 2026 పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, సీతంపేట ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని గుర్తుచేశారు. విద్యార్థులలో నూతన ఆవిష్కరణల పట్ల జిజ్ఞాసను పెంపొందించేందుకు ఇటువంటి విజ్ఞాన యాత్రలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ అంతర్రాష్ట్ర విజ్ఞాన యాత్ర ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఏప్రిల్ 16, 17 తేదీల్లో రెండు రోజుల పాటు సాగుతుందన్నారు.విద్యార్థులకు ప్రయోగాత్మక అభ్యాస అనుభవాన్ని అందించడం, అధునాతన పరికరాలు ,సాంకేతికతపై అవగాహన కల్పించడం, ,శాస్త్రవేత్తలు, నిపుణులతో ముఖాముఖి చర్చించే అవకాశం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అలాగే సైన్స్ యొక్క వాస్తవ ప్రపంచ అనువర్తనాలను వివరించడంతో పాటు విద్యార్థులలో జట్టుకృషి మరియు సమష్టి తత్వాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొని శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పి.మురళీ ధర్, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎ.విజయశాంతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధతపై టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా ఆధ్వర్యంలో

# గాజువాకలో భారీ బైక్ ర్యాలీ



**గాజువాక , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలిపిన నేపథ్యంలో గాజువాక జంక్షన్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని జై అమరావతి నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత లభించడం ఐదుకోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి దక్కిన చారిత్రాత్మక గౌరవమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అచంచల సంకల్పం, దూరదృష్టి నాయకత్వంతోనే అమరావతి శాశ్వత రాజధానిగా స్థిరపడిందన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా ప్రజల ఆకాంక్షలను గౌరవించిన నాయకుడు చంద్రబాబు నని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం, కేంద్ర ప్రభుత్వం చూపిన సహకారం వల్లే అమరావతికి చట్టబద్ధత లభించిందని, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ మద్దతు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా నిలిచిందని తెలిపారు. కూటమి ఐక్యతతో సాధించిన చారిత్రాత్మక విజయమిదని పల్లా పేర్కొన్నారు. గత వైసీపీ పాలనపై తీవ్రంగా విమర్శిస్తూ, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టిన జగన్ రెడ్డి ఇప్పటికీ మారలేదని పల్లా గారు మండిపడ్డారు. "మావిగన్" అంటూ మళ్లీ కొత్త డ్రామాలకు తెరలేపుతూ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో మోసపూరిత రాజకీయాలు ఇక ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాకుండా, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని పల్లా పేర్కొన్నారు. రైతుల త్యాగాలు, ప్రజల దీర్ఘకాలిక పోరాటం ఫలితంగా ఈ రోజు సాధ్యమైందని తెలిపారు. ఇప్పుడు అమరావతి దేశంలోనే అగ్రగామి రాజధానిగా, ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ భారీ బైక్ ర్యాలీ ద్వారా గాజువాక ప్రజలు అమరావతిపై తమ నమ్మకాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని ఘనంగా వ్యక్తం చేశారని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

## ఈ నెల 8న డౌనూరు వారపు సంత 'ఆశీలు' బహిరంగ వేలం



**కొయ్యూరు , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** కొయ్యూరు మండలంలోని డౌనూరు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి శుక్రవారం జరిగే వారపు సంత ఆశీలు (సుంకం) వసూలు హక్కుల కోసం ఈ నెల 8వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రేష్మ తెలిపారు. ఈ వేలం పాట ఉదయం 11 గంటలకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో కొయ్యూరు మండల అభివృద్ధి అధికారి, మండల ఉప అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వేలంలో పాల్గొనే పాటదారులు రూ. 5,000 ధరావత్తు నగదు రూపంలో చెల్లించాలని, అలాగే 2026 సంవత్సరానికి సంబంధించి రూ. 30,000 పైబడిన విలువ గల మోతుబరి సర్టిఫికెట్ సమర్పించాలని సూచించారు. ఒకవేళ మోతుబరి సర్టిఫికెట్ లేని పక్షంలో అదనంగా మరో రూ. 5,000 ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ పాట కాలపరిమితి 1-4-2026 నుండి 31-3-2027 వరకు మాత్రమే ఉంటుందని, హెచ్చు పాట పాడుకున్న వ్యక్తి తక్షణమే పాట మొత్తంలో 1/4 వంతు సొమ్ము చెల్లించడంతో పాటు, సొంత ఖర్చులతో అగ్రిమెంట్ రాసి ఇవ్వాలని స్పష్టం చేశారు.పంచాయతీ నిర్ణయించిన ఆశీలు రేట్ల ప్రకారమే వసూళ్లు చేపట్టాలని, పంచాయతీ ఆస్తులకు ఎటువంటి నష్టం చేకూర్చకూడదని కార్యదర్శి తెలిపారు. గతంలో బకాయిలు ఉన్న గుత్తేదారులు ఈ వేలంలో పాల్గొనేందుకు అనర్హులని, ఒకవేళ పాల్గొనాలంటే పాత బకాయిలు చెల్లించి అనుమతి పత్రం పొందాలని తెలిపారు. పంచాయతీ ఆశించిన మద్దతు ధర రాకపోతే పాటను నిలిపివేసి మరో పర్యాయం నిర్వహించే అధికారం పంచాయతీకి ఉంటుందని ఆమె ఈ ప్రకటన ద్వారా వెల్లడించారు.

## పెదబయలు మండలంలో ప్రత్యేక అధికారులు

**పెదబయలు , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** మండలంలోని 23 పంచాయతీల పాలవర్గాల పదవీ కాలం ముగియడంతో దీంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. వీరు బాధ్యతలు చేపట్టారు.

కిముడుపల్లి, వనభంగి, సీత గుంట పంచాయితీల ప్రత్యేక అధికారిగా తహశీల్దార్ వంజంగి త్రినా ధరావు నాయుడు, అరడ కోట, లక్ష్మీపేట, సీకరి పంచాయితీలకు ఎంపీడీవో ఎస్.డి. శ్యామసుందర్, అడుగులపుట్టు, గలగండ, గంపరాయి పంచాయతీలకు మండల విద్యాశాఖ అధికారి కొమ్ము కృష్ణమూ ర్తిని యమితులయ్యారు. గిన్నెలకోట, ఇంజరీ, కుంతుర్ల పంచాయ తీలకు మండల విద్యాశాఖ అధి కారి-2 గుమ్మ పుష్పజోసెఫ్, బొండాపల్లి, గుల్లెలు, పర్రెడా పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో ఎం. స త్యప్రసాద్, బొంగరం, లింగేటి, పెదకోడపల్లి పంచాయితీలకు మండ ల ప్రజాపరిషత్ పరిపాలన అధికారి ఎల్.పూర్ణయ్యను నియమించింది. గోమంగి, జామిగూడ, కొరవంగి, రూఢకోట పంచాయతీల ప్రత్యేక అధికారిగా సీడీపీవో జె. స్రవంతిని ప్రభుత్వం నియమిం చింది. కొత్తగా ఎన్నికలు జరిగి పాలకవర్గాలు కొలువుదీరే వరకు ఈ ప్రత్యేక అధికారుల ద్వారానే పాలన కొనసాగుతుంది

## సర్పంచ్ లక్ష్మీకాంతం చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు



**అచ్యుతాపురం , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** అచ్యుతాపురం హరిపాలెం గ్రామ సర్పంచ్ మర్రిశెట్టి లక్ష్మీకాంతం అకాల మరణం పట్ల మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శనివారం హరిపాలెం గ్రామంలో పర్యటించిన ఆయన, లక్ష్మీకాంతం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శంకరరావు, ఎంపీపీ కోన బుజ్జి, జడ్పీటీసీ లాలం రాంబాబు, మునగపాక మండల పార్టీ అధ్యక్షుడు అచ్చినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైన టిటిడి చైర్మన్ పదవిని అపవిత్రం చేసిన బి.ఆర్.నాయుడు ను తొలగించాలి



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** నైతిక విలవలు లేని టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు ని వెంటనే ఆ పదవి నుండి తొలగించి టీటీడీ పవిత్రత ను కాపాడాలి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షిత్ రాజు, మాజీ డిప్యూటీ సి.ఎం , పాముల పుష్పశ్రీవాణి డిమాండ్ చేసారు. శనివారం కురుపాం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద మీడియా సమావేశం లో మాట్లాడి తమ నిరసన తెలియజేసారు. ముందుగా మండల నాయకులు కార్యకర్తలతో కలిసి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పుష్పశ్రీవాణి మాట్లాడుతూ ప్రపంచంలోనే పసిద్ధ దేవస్థానం లో ఒకటిగా తిరుపతి శ్రీ వెంకటేశ్వర దేవా లయం ఉందని అన్నారు. సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వ రుడే కొలువై ఉన్న దేవాలయం గా, కోరిన కోర్కెలు తీర్చే దేవుడి గా, ఆపద్భాం దవుడుగా కొట్లాది భక్తుల హ్రుదయాలలో విశ్వా సం, భక్తి భావన ఎప్పటికీ పదిలంగా ఉందన్నారు. దేశ విదేశాల్లో కుడా తిరుపతి దేవస్థానం యొక్క విశిష్టత,ప్రాచుర్యం చెందడం తోనే విదేశీయులు కుడా లక్షలాది మంది భక్తులు శ్రీవారి దర్శనం చేయడమే కాకుండా సేవలు అందిస్తున్నారని అన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన దేవస్థానం చైర్మన్ పదవి కుడా ఎంతో విలువైనదని అన్నారు. ప్రభుత్వాలు కుడా, ఆ చైర్మన్ పదవి ఒక హోదా పదవి అనే కోణం లో కాకుండా అన్ని రకాల పరిశీలన చేసి నిష్కలంక మైన వ్యక్తికీ ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. బాధ్యత తీసుకున్న వ్యక్తి కుడా తనకు రాజకీయంగా వచ్చే ఒక పదవిలా కాకుండా ప్రపంచ స్థాయి లో ఉన్న కోట్లాదిమంది శ్రీ వెంకటేశ్వరుడి భక్తుల మనోభావాలుకు దెబ్బ తగలకుండా అత్యంత నిష్టతో భక్తి శ్రద్దలతో పని చేయాలన్నరు. కానీ నేడు ఉన్న చైర్మన్ బి.ఆర్.నాయుడు నైతిక విలువలు పాటించకుండా వ్యవహరించి, కొట్లాదిమంది భక్తుల మనోభావాలకు గాయపర్చారని, టి టి డి దేవస్థానం కు అపవిత్రాన్ని చేశారన్నారు.అందుకే తామంతా పార్టీపరంగా కాకుండా శ్రీ వెంకటేశ్వరుని భక్తుల తరపున ఆ కళంక వ్యక్తి ని ప్రభుత్వం వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పవిత్రతను కాపాడే లక్షణాలు ఉన్న వేరొక వ్యక్తిని నియమించాలని కోరుతున్నట్లు శత్రుచర్ల పరీక్షిత్ రాజు తెలిపారు. కురుపాం నియోజక వర్గం లో గల అన్ని మండలాల నుండి నాయకులు ,కార్యకర్తలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వెలుగు వివోఏ కుటుంబాన్ని ఆదుకున్న సిబ్బంది



**అచ్యుతాపురం , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** అచ్యుతాపురం మండలం ఖాజీపాలెం గ్రామానికి చెందిన వెలుగు డిపార్ట్మెంట్ లో వి ఓ ఏ గా పనిచేస్తూ గత నెల 25వ తేదీన హఠాత్ మరణం చెందిన కూనిశెట్టి రేణుక కుటుంబానికి డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న వివోఏలు, సీసీలు, ఏపిఎం లు కలిసి ఎటువంటి ఆధారం లేని ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం పెద్ద ఎత్తున విరాళాలు సహకరించారు. ఆ రకంగా సేకరించిన రూ.2,22,600/- ఈరోజు ఖాజీపాలెం లో జరిగిన పెద్దకర్మ కు హాజరైన డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీమతి సచిదేవి ఇతర వెలుగు అధికారులు, వివో ఏ ల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షురాలు సిహెచ్ రూపా దేవి, జిల్లా గౌరవాధ్యక్షులు వివి శ్రీనివాసరావు తో కలిసి ఆ మొత్తాన్ని ఆ కుటుంబానికి అంద జేశారు. వివోఏ రేణుక సుదీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడటం, ఆమె భర్త నరాలు చచ్చిపడి మంచానికే పరిమితం కావటం, ఒక పాప బాబు చిన్న వయసుకులే కావటంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం వెలుగు వివోఏలు, అధికారులు మానవత్వంతో ఆ కుటుంబానికి సహాయం చేయాలని విరాళాలు సేకరించి అందజేశారు. ఈ సందర్భంగా వివో ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సిహెచ్ రూపా దేవి మాట్లాడుతూ వివోఏ లు గా అత్యంత పని ఒత్తిడితో పనిచేయడంతో పాటు ప్రమాదవశాత్తు మారనిచిన ఆ కుటుంబానికి దిక్కు లేకుండా అయిపోతుందని, కనీసం ప్రమాద బీమా సౌకర్యం కూడా లేదని, ప్రభుత్వం వివోఏలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఎల సంగం జిల్లా కార్యదర్శి కె వెంకటలక్ష్మి, మండల నాయకులు రమణ, లావణ్య, శాంతి, దేవి, రమణ సిఐటియు మండల కన్వీనర్ కె సోమునాయుడు తదితరులు ఈ సంతాప కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లార్వా ప్రభావిత ప్రదేశాలను గుర్తించి డ్రైడే నిర్వహించాలి : జిల్లా ఎన్.సి.డి అధికారి డా. జగన్ మోహన్



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** దోమల లార్వా ప్రభావిత ప్రదేశాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టడమే లక్ష్యంగా డ్రైడే నిర్వహించాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. నిడగల్లు లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. గ్రామంలో ఎక్కడెక్కడా నీరు నిల్వ ఉంటుందో,అందుకు గల కారణాలు, ఇంతవరకు వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్ లో దోమల లార్వా ప్రభావిత ఎన్ని ప్రదేశాలను అప్లోడ్ చేశారు, వాటిపై నివారణ చర్యలు వివరాలపై పంచాయతీ సెక్రటరీ , వైద్య సిబ్బందిని ఆరా తీశారు. దోమల లార్వా ప్రభావిత నీటి నిల్వ ప్రదేశాన్ని ఆయన దగ్గరుండి సిబ్బంది తో వి.సి.హెచ్ యాప్ లో అప్లోడ్ చేయించారు. వెంటనే నివారణ చర్యలు చేపడతామని అధికారికి సెక్రటరీ తెలిపారు.జిల్లా కలెక్టర్ గారు ప్రవేశ పెట్టిన 'మా ఊరికి మలేరియా వచ్చింది' కార్యక్రమం సత్ఫలితాలనిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అందరూ డ్రైడే పాటించి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని, డ్రైడే జీవన శైలిలో ఒక అలవాటుగా మారాలని పేర్కొన్నారు. టీకా కార్యక్రమం పరిశీలన గ్రామంలో సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డా టి. జగన్ మోహనరావు తనిఖీ చేశారు. ఎంత మంది పిల్లలకు టీకా షెడ్యూలు చేశారు, వేయాల్సిన టీకా,గడువు తేదీలు,యువిన్ పోర్టల్, టీకా కార్డుల్లో నమోదు తీరు వివరాలపై పరిశీలించారు. వేసవి లో పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిం చారు. అనంతరం అక్కడ ఆరోగ్య కేంద్రంలో దీర్ఘకాలిక రోగులతో మాట్లాడి మందులు వేసుకుంటున్న విధానం, ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ సెక్రటరీ కె. ధనలక్ష్మి , ఏఎన్ఎం ఈ. సావిత్రి, అంగన్వాడీ టీచర్ టి. జయలక్ష్మి , వైద్య, సచివా లయ మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## శభాష్ తల్లీ...మీ పోరాటం స్ఫూర్తి దాయకం : ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**గూడెం / సీలేరు , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** శభాష్ తల్లీ మీ పోరాటం ఆదివాసీలకు స్ఫూర్తి దాయకమని అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం దొడ్డ వరం ఆదివాసీ మహిళలను అభినందించారు. పాడేరులో జరిగిన ఆదివాసీ సత్యగ్రహ్ యాత్రలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం దొడ్డవరం ఆదివాసీ మహిళల ను పలకరించి గత సంవత్సర కాలంగా మీరు చేస్తున్నా పోరాటం, గిరిజనేతరుడు కడుతున్న ఇల్లును కూల్చుడం సోషల్ మీడియాలో చూసానని, ఆదివాసీ చట్టాలు అధికారు లు సక్రమంగా అమలు చేయకపోతే ఆదివాసీలే అమలు చేసుకొంటా రని, రక్షించుకొంటారని, అక్రమంగా నిర్మిస్తున్న ఇంటిని మీరు కూల్చకపోతే మేమే కూల్చుతామని అధికారులకు చెప్పి మరి కూల్చివేయడం మీ పోరాట పటిమకు నిదర్శనమని, అక్రమ నిర్మాణాలు జరిగే మిగతా చోట్ల కూడా ఆదివాసీలు మీలాగా చైతన్యం కావాలని, సంవత్సర కాలంగా అధికారులు చుట్టూ తిరుగుతుంటే అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని,చట్టంలో ఉన్నది అమలు చేయడానికి ఎందుకంతా నిర్లక్ష్యమని అన్నారు.అక్రమ నిర్మాణం కూల్చినందుకు మా పైనా కేసులు పెడతామని భయపెడుతున్నారని మహిళలు ఎమ్మెల్యేతో అంటే ఆదివాసీ సమాజం చూస్తూ ఊరుకోదని,మీకు అండగా ఉంటుందని,భయపడవద్దని ఆదివాసీ సమాజానికి మీరు ఆదర్శమని ఎమ్మెల్యే అన్నారు.

## రెవిన్యూ వసూళ్లలో లక్ష్యాలు చేరుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**
**- రెవెన్యూ వసూళ్ల లక్ష్యాల సాధనపై జిల్లా కలెక్టర్ సమీక్ష**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** రెవిన్యూ వసూళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను అదేశించారు. జిల్లాలో వివిధ శాఖల రెవెన్యూ వసూళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి శనివారం కలెక్టర్ ఛాంబర్లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, గనులు మరియు భూగర్భ శాఖ, రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ, అటవీ శాఖలు శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన వసూళ్లు, పురోగతి శాతం, లోటుపాట్లపై సమగ్రంగా చర్చించారు. రెవిన్యూ వసూళ్లలో లక్ష్యం చేరుకోని శాఖలు వసూళ్లు పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ లోటు ఉన్న శాఖలు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి మిగిలిన నెలల్లో లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాణిజ్య పన్నులశాఖకు సంబందించి జిల్లా లో కార్యకలాపాలు నిర్వహించే పరిశ్రమలు, సంస్థల కార్యాలయాలు జిల్లా లోనే రిజిస్ట్రేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకు సంబందించి అన్ రిజిస్టర్ కార్యకలాపాలు నిరోదించాలని, అనధికార లే అవుట్ లకు నోటీసులు జారీ చేయాలన్నారు. కొత్తవలస, తెర్లం రిజిస్టర్ కార్యాలయంలలో రిజిస్ట్రేషన్ లు తగ్గటం పై విచారణ చేయాలన్నారు. అన్ని శాఖ లు రెవిన్యూ వసూళ్ల లో రోజువారీ పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వీర్యం చేసే స్మార్ట్ కిచెన్లను రద్దు చేయాలి

**- ఏప్రిల్-8న జిల్లా వ్యాప్తంగా ఎంఈఓ ఆఫీసుల వద్ద ఆందోళనలను జయప్రదం చేయండి**
**- సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు పిలుపు**



**మునగపాక , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** గత 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకాన్ని ఎటువంటి లాభాపేక్ష లేకుండా పేద పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలలో వండి పెడుతున్న వంటలమ్మ ల పొట్టకొట్టి ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని పథకంలో పనిచేస్తున్న కార్మికులందరూ వ్యతిరేకించి ఏప్రిల్ 8న జిల్లా వ్యాప్తంగా ఎంఈఓ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మునగపాకమండలంలో నాగులాపల్లి హైస్కూల్లో ఈ కరపత్రాన్ని ఆవిష్కరించి పలు స్కూళ్లలో పర్యటించి కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్ర బిజెపి, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు "స్మార్ట్ కిచెన్" పేరుతో ఒకే చోట వండి స్కూళ్లకు క్యారేజీలు పంపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ స్మార్ట్ కిచెన్ల వలన వేలాది మంది వంట కార్మికులకు ఉపాధి పోతుంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం సెంట్రల్ కిచెన్ పేరుతో అక్షయపాత్ర, ఇస్కాన్, నవ ప్రయాస వంటి సంస్థలకు కట్టబెడితే సిఐటియు ఆధ్వర్యంలో నాటి విద్యాశాఖా మంత్రి గంటా । శ్రీనివాసరావు ఇల్లు ముట్టడించాం. నియోజకవర్గాల్లో వంటశాలలు కూలగొట్టడం జరిగింది. దీనితో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రభుత్వం ఇచ్చే మెనూ చార్జీలు చాలకపోయినా సమయానికి బిల్లులు రాకపోయినా అప్పులు చేసి పిల్లలకి వండి పెట్టాలని వేడివేడిగా ఆహారం అందిస్తున్నారు. సంవత్సరాలు తరబడి జీతాలు పెరగలేదు, అయినా మధ్యాహ్నం భోజన పథకాన్ని నిర్వహిస్తున్నారు. కేంద్ర బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని, ప్రైవేట్ పరం చేయాలని ప్రతి మండలంలో రెండు స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఒక్కొక్క స్మార్ట్ కిచెన్కి ప్రభుత్వమే స్థలం ఇస్తుంది. నిర్మాణానికి 55 లక్షలు ఖర్చు చేస్తుంది. వంటపాత్రలు, అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. వీరికి మాత్రం వంట షెడ్లు, పాత్రలకి నిధులు ఖర్చు చేయడం లేదు. అక్షయపాత్ర, ఇస్కాన్ వంటి సంస్థలు పిల్లలకు పౌష్టికాహారం కలిగించే కోడుగుడ్డుని పెట్టరు, ఉల్లిపాయలు వాడరు. మధ్యాహ్న భోజన పథకం వలన చదువుకునే పిల్లల సంఖ్య పెరిగిందని, డ్రాపౌట్స్ తగ్గాయని, బాలికలలో చదువుకున్న వారి సంఖ్య పెరిగిందని ప్రభుత్వమే చెబుతోంది. అటువంటిది పేదలకు విద్యను దూరం చేయాలనే చూస్తున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రైవేటుపరం చేయాలని చూస్తున్నాయి. రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెబుతూనే స్మార్ట్ కిచెన్ పేరుతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వేలాది మంది వంట కార్మికుల ఉపాధి పోగొడుతున్నారు. వంట కార్మికుల ఉపాధి రక్షణ కోసం, స్మార్ట్ కిచెన్ కు వ్యతిరేకంగా ఏప్రెల్ -8న ఎం.ఇ.ఓ. ఆఫీసుల వద్ద ఆందోళనలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచారు. కరపత్రాల ఆవిష్కరణలో త్రిలక్ష్మి , వెంకటలక్ష్మి, బీబీ, నారాయణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలి



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు ను వెంటనే విధులనుండి తొలగించాలని నగరంలో టీటీడీ కల్యాణ మండపం, వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ డిప్యూటీ స్పీకర్, సీ.ఈ.సీ సభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి సూచనలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం శాసనసభ నియోజకవర్గం ఆధ్వర్యంలో నగరంలో టీటీడీ కళ్యాణ మండపం నందు ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఆవరణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతొ కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి పట్టణ అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియమించిన వ్యక్తి టీటీడీ చైర్మన్ వంటి ఉన్నతమైన బాధ్యతకు ఎంతవరకు అర్హుడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదలు తిరుపతి లడ్డుపై, వైసిపి పై లేనిపోని ఆరోపణలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధిపై పట్ల అంకితభావంతో పనిచేయటం లేదని ఆరోపించారు. చంద్రబాబు నియమించిన వ్యక్తి బి.ఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ బాధ్యతకు ఎంతవరకు అర్హుడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు ను ప్రశ్నించారు. టీటీడీ చైర్మన్ బాధ్యతల నుండి బీ.ఆర్ నాయుడు ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ ఉపాధ్యక్షులు రెడ్డి గురుమూర్తి, అవనాపు లక్ష్మణరావు, వైసిపి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు పిన్నింటి కలావతి, అచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు , బోడ సింగ్ ఈశ్వరరావు, జామాన శీను, బట్ట తమ్మయ్య కుమార్, చెప్పా ప్రసాద్, రౌతు భాస్కర్ రెడ్డి, దువ్వ శీను, గూండావీరభద్రయ్య, నామాల సర్వేశ్వరరావు,పిన్నింటి సూర్య నారాయణ, పిలక శీను,వైసీపీ సీనియర్ నాయకుల పాల్గొన్నారు.

## అమరావతికి ఆప్ మద్దతు : ఆప్ జిల్లా కన్వీనర్ డాక్టర్ పైల



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** ఆంధ్ర రాష్ట్ర రాజధాని నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కన్వీనర్,న్యాయవాది,జెవివి రాష్ట్ర కోశాధికారి డాక్టర్ పైల రమేష్ రాజు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను గౌరవిస్తూ, ప్రజాధనాన్ని వృధా చేయకూడదని లక్ష్యంతో ఆమ్ ఆద్మీ పార్టీ అమరావతిని రాజధానిగా తీర్చిదిద్దేందుకు సంఘీభావం తెలియజేస్తుందని చెప్పారు. కేంద్రంలో భాగస్వామిగా ఉన్న టిడిపి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అమరావతిని ఈ మూడేళ్లలో సంపూర్ణంగా నిర్మించాలని,పాలనలో నిరంతర స్థిరత్వం ఉండాలని డాక్టర్ పైల రమేష్ రాజు ఆకాంక్షించారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## ఇప్పుడు చెత్త ఇచ్చి నిత్యవసర సరుకులు తీసుకువెళ్లండి



**కోటవురట్ల , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** స్వచ్ఛ రథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.శనివారం సుంకపూర్ లో స్వచ్ఛ రథంపై అవగాహన కల్పించారు. అట్టపెట్టెలు, చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత ఇనుప వస్తువులు, తదితర పొడి చెత్తను స్వచ్ఛ రథానికి అందజేసి అవసరమైన నిత్యవసర సరుకులను తీసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇది రోజుకు ఒక గ్రామంలో తిరుగుతుందన్నారు. గ్రామాల పరిశుభ్రతకు ఇది దోహదపడుతుందన్నారు. పారిశుధ్యం పరిశుభ్రతకు ప్రాధాన్యత: గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో చంద్రశేఖర్ ఆదేశించారు. తంగేడు గ్రామంలో నిర్వహించిన పారిశుధ్యం – పరిశుభ్రత స్పెషల్ డ్రైవ్లో ఎంపీడీవో పాల్గొన్నారు. గ్రామాల పరిశుభ్రతే లక్ష్యం గా పనిచేయాలని సూచించారు. సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించి ఎరువుగా మార్చాల న్నారు.ఈ ఎరువును విక్రయించడం ద్వారా పంచా యతీలకు ఆదాయం సమకూర్చుకోవచ్చు నన్నారు. పంచాయతీ అధికారులు ఈ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. క్లాప్ మిత్రలు రోజు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలన్నారు. కార్యక్ర మంలో గ్రామ కార్యదర్శి రఘురాం పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి గా ఉభయ సభల్లో ఆమోదం పొందడం హర్షణీయం

**- తిరుమల తిరుపతి**

**శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న టిడిపి నేతలు**



**మునగపాక , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతి రాజధానిగా లోక్ సభ, రాజ్యసభలోను ఆమోదిస్తూ తీర్మానించడం ఎంతో అభినందనీయమని, ఈ బిల్లు ఆమోదం పొందడం తో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు పూర్తి స్థాయిలో ఆ భగవంతుడు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందని అనకాపల్లి ఆవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నేత రాష్ట్ర గవరకార్పొరేషన్ చైర్మన్ మ ల్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం పాడేరులో ఘనంగా రన్ ఫర్ జీసస్




**పాడేరు (టౌన్ ) , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ ను పురస్కరించుకుని దేశ రక్షణ, శాంతి, క్రైస్తవుల ఐక్యత లక్ష్యంగా ఆరాధన టివి ఛానల్ పిలుపు మేరకు అల్లూరి జిల్లా, పాడేరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ లు, యుసివైఎ, కర్మేల్ టీం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రం పాడేరులో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. భారత దేశ రక్షణ, క్రైస్తవుల ఐక్యత భావాలతో మెలగాలన్న మంచి ఉద్దేశంతో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 9 గంటలకు తలారిసింగి వద్ద ర్యాలీ ప్రారంభమై మెయిన్ రోడ్డు గుండా సుంద్రుపుట్టు జంక్షన్ వద్ద అగాపే చర్చ్ వరకు చేరుకుంది. గీతాలాపనలు చేస్తూ ఆయా కూడళ్లలో ఆగి యేసు జనన, మరణ, పునరుద్దానమును గూర్చి పాస్టర్లు ప్రసంగిస్తూ ఈ రన్ ఫర్ జీసస్ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో బిషప్.సిహెచ్ దైవకృప, క్రైస్తవ నాయకులు ఆర్.జాన్, కె.జోసెఫ్, టి.లక్ష్మణరావు, పాస్టర్స్ సిహెచ్.బుచ్చియ్య, పి.జాన్ ఫ్రెడరిక్, వైవై రత్నం, జి.తిమోతి, వి.మోసెస్, ఎస్.సాల్మన్, ఎం.డానియల్, వి.మత్స్య రాజు, వి.ఇజ్రాయెల్ రాజు, బి.యోబు, యుసివైఎ ప్రతినిధులు బి.ఎలీషా, కె.సత్యారావు, ఎస్.కళ్యాణం, ఆర్.అరుణ్, కె.శ్యామ్ సుజిత్, ఎం.స్టీవెన్ శ్రీనివాస్, డి.రవికుమార్, జాన్ వెస్లీ, వివిధ సంఘాల పాస్టర్లు, పెద్ద ఎత్తున విశ్వాసులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు రాజీనామా చేసేంత వరకు వైఎస్ఆర్సిపి పోరాటం ఆగదు : కరణం ధర్మశ్రీ



**అచ్యుతాపురం , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** బీఆర్ నాయుడు రాజీనామా చేసే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం ఆగదు: మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ హెచ్చరిక రాంబిల్లి, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవికి బి.ఆర్. నాయుడు తక్షణమే రాజీనామా చేయాలని, అప్పటివరకు ప్రభుత్వంపై తమ ఒత్తిడి కొనసాగుతుందని ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, శనివారం రాంబిల్లి మండలంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కరణం ధర్మశ్రీ కూటమి ప్రభుత్వంపై మరియు టీటీడీ చైర్మన్‌పై నిప్పులు చెరిగారు. ధర్మ శ్రీ మీడియా తో మాట్లాడుతూ: నైతికత లేని వ్యక్తికి పదవా?: "టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడుకు సంబంధించిన అసాంఘిక, అనైతిక చర్యల వీడియోలు వెలుగులోకి వచ్చినా ఆయన ఇంకా పదవిలో కొనసాగడం సిగ్గుచేటు. కోట్లాది మంది భక్తులు ఆరాధించే వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పదవిలో ఉండేవారు ఎంత నిష్టగా ఉండాలి? అటువంటి పవిత్ర పదవికి బీఆర్ నాయుడు మాయని మచ్చగా మారారు." చంద్రబాబు సమాధానం చెప్పాలి: "నాయుడి అసభ్యకర వీడియోలు బయటకు వచ్చి నెల రోజులు గడుస్తున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు స్పందించడం లేదు? ఆయనతో రాజీనామా చేయించకపోవడానికి కారణం ఏమిటి? ఇది చంద్రబాబు వైఫల్యమా లేక ఆయన మాటను బీఆర్ నాయుడు ఖాతరు చేయడం లేదా?" అని ప్రశ్నించారు. నిరంతర పోరాటం: "బీఆర్ నాయుడును పదవి నుండి తొలగించే వరకు లేదా ఆయన రాజీనామా చేసే వరకు వైఎస్సార్‌సీపీ తరపున ఒత్తిడి కొనసాగిస్తూనే ఉంటాం. భక్తుల మనోభావాలతో ఆడుకుంటే సహించేది లేదు." భారీగా తరలివచ్చిన నాయకులు:ఈ నిరసన కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ ఏకగ్రీవంగా "బీఆర్ నాయుడు రాజీనామా చేయాలి" అంటూ నినదించారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారి నామలతో శత వీణావాదన నీరాజనం

**- 100 మంది మహిళా వీణా కళాకారులు ప్రదర్శన**
**- కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానములో అపూర్వ ఘట్టం**



**విశాఖ సిటీ , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** ఉత్తరాంధ్ర కల్పవల్లి విశాఖ శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానములో అపూర్వ ఘట్టం చోటు చేసుకుంది. అమ్మవారికి అత్యంత ప్రీతి కరమైన "వీణవాదన" సేవ అత్యంత వైభవముగా ఇటీవల నిర్వహించారు.సుమారు 100 మంది మహిళా వీణా కళాకారులు అమ్మవారి నామములలో వీణావాదనం చేశారు.ఈ కార్యక్రమాన్ని కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం డిప్యూటీ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శోభా రాణి అమ్మవారి వీణా నీరాజనం వీణావాదన సేవా కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి



ప్రారంభించారు.సింహశైల సేవా సంఘం నిర్వాహకులు ఎన్.హరి లక్ష్మి సారథ్యంలో వీణవాదన నారీమణులు ,వీణ వైదుష్య శిరోమణులు సుమారు వంద మంది పాల్గొని వీణావాదన నీరాజనం సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఈవో కే. శోభారాణి మాట్లాడుతూ శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానములో మంగళవారం సాయంత్రం గంట వరకు అమ్మవారికి అత్యంత ప్రీతి కరమైన "వీణవాదన" సేవ నిర్వహించినట్లు తెలిపారు. అమ్మవారి నామములలో వీణావాద శ్రావ్య ప్రీతాయై నమః అని కూడా ఉందన్నారు.

## రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు పర్యటన

**- అడవివరంలో ఎంజెపి స్కూల్,కాలేజ్ వసతి గృహాల్లో తనిఖీ**



**విశాఖ సిటీ , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు శ్రీ బి కాంతారావు విశాఖపట్నం జిల్లాలో అడవివరంలో ఉన్న ఎంజెపి స్కూల్ మరియు కాలేజ్ వసతి గృహాలను శుక్రవారం సందర్శించడం జరిగింది. ఇటీవల ప్రచురిత మైన గురుకులంలో ఎలుకలు శీర్షిక ఆధారంగా ఈ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎలుకలు కరిచాయని చెప్తున్నటువంటి విద్యార్థులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. సంబంధిత ఏఎన్ఎం వారితో మాట్లాడి ఘటనకు కారణాలు తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతము కాకుండా చూడాలని హెచ్చరించారు. అనంతరం విద్యార్థుల గదులు సౌకర్యాలు పరిశీలిం చారు. స్టాక్ రికార్డులు పరిశీలించగా అందులో దొర్లినటువంటి తప్పులను వివరణ అడిగారు. రికార్డు ల నిర్వహణ సక్రమంగా లేని కారణంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మెస్ పరిశీలిస్తూ పిల్లలకి ఇవ్వాల్సిన మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్ తో మాట్లాడుతూ కాంట్రాక్టర్ తో సమన్వయం చేసుకుని సకాలంలో కాయగూరలన్నీ సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు. పిల్లలతో ముచ్చటించి వారి బాగోగులు తెలుసుకున్నారు.

## రేణుక చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు రాజకీయ ప్రముఖులు



**అచ్యుతాపురం , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** అచ్యుతాపురం మండలం కాజీపాలెం గ్రామానికి చెందిన వీఓఏ కూనిశెట్టి రేణుక ఇటీవల అకాల మరణం చెందడం పట్ల మండలంలోని రాజకీయ నేతలు మరియు ప్రజా ప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో రేణుక చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు దేశంశెట్టి శంకరరావు, ఎంపీపీ కోన బుజ్జి, మరియు జడ్పీటీసీ రాంబాబు మాట్లాడుతూ.. రేణుక విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో పనిచేశారని, ఆమె మరణం ఆ కుటుంబానికే కాకుండా గ్రామానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం రేణుక భర్త నానాజీని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.నాయకుల ఉదారత – ఆర్థిక భరోసా మృతురాలి కుటుంబానికి అండగా ఉండేందుకు పలువురు నేతలు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు పంపిన 25,000/- నగదునువారితరపునప్రతినిధులుఅందజేశారు.మండల పార్టీ అధ్యక్షుడు దేశంశెట్టి శంకరరావు 10,000/- అందజేశారు.జడ్పీటీసీ రాంబాబు 5,000/- ఆర్థిక సాయం అందజేశారు.మొత్తం 40,000/- ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి, భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పిల్ల నరసింగరావు, మామిడి శ్రీను, స్థానిక గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టీనేజ్ ప్రెగ్నెన్సీని నివారిద్దాం : అల్లు సత్యనారాయణ



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** టీనేజ్ ప్రెగ్నెన్సీ నివారణే మనందరి బాధ్యతని జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ తోట కనకదుర్గ ఆధ్వర్యంలో పార్వతీపురం, బెలగాంలో గురువారం వేదాంత జూనియర్ కాలేజ్ లో అవగాహన కార్యక్రమం 185 మంది విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో టీనేజ్ ప్రెగ్నెన్సీ ఒక ఆందోళనకర సమస్యగా మారుతోందన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సులో గర్భధారణ జరగడం వలన బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని చెప్పారు. చిన్న వయస్సులో గర్భధారణ వల్ల తల్లి మరియు శిశువుకు ఆరోగ్యపరమైన ప్రమాదాలు పెరుగుతాయని, అలాగే చదువు మధ్యలో ఆగిపోవడం, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రభుత్వం బాల్య వివాహాల నివారణకు, బాలల హక్కుల పరిరక్షణకు పలు చట్టాలు అమలు చేస్తోంది. 18 సంవత్సరాల లోపు వివాహం చేయడం చట్టపరంగా నేరం. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే గ్రామ అధికారులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుని బాధ్యత అని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ పిల్లలపై శ్రద్ధ వహించి, ప్రతి అమ్మాయి కనీసము డిగ్రీ కంప్లీట్ చెయ్యాలని కోరారు. యువతక ఆరోగ్యంపై, విద్యపై మరియు జీవిత విలువలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. లీగల్ ఆఫీసర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ గృహ హింస చట్టం2005, వరకట్న వేధింపులు చట్టం1986, పని ప్రదేశాల్లో మహిళ అసభ్యకర చట్టం2013, మహిళలు ఫొటోస్ మార్ఫిడి చిత్రాలు చేయడం మరియు పోక్సో చట్టం2012 గురించి వివరించారు. చైల్డ్ లైన్ , చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 గూర్చి చెప్పడం జరిగింది. పిఓ ఎన్ఐసి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్య మరియు పౌష్టికాహారం తీసుకోవాలని, ముస్తాబు వ్యక్తిగత పరిశుభ్రత , ఫ్యామిలీ పరిశుభ్రంగా ఉంచాలని ఆరోగ్యం వంతంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వేదాంత జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లోకేశ్వర రావు జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ జి తవిటి నాయుడు, సోషల్ వర్కర్ పైడిపినాయుడు తదితరులు పాల్గొన్నారు. 1850మంది విద్యార్థులుతో బాల్య వివాహాలు కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.



## స్వర్గీయ టెక్కలి సూర్యనారాయణమ్మకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్



**మునగపాక , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** మునగపాక మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురామ్ మాతృమూర్తి టెక్కలి సూర్యనారాయణమ్మ ఇటీవలే మృతి చెందారు. ఆమె దినకర్మ సందర్భంగా ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, మునగపాక మండలం టిడిపి మాజీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నేత దాడి ముసిలి నాయుడు, ఆడారి గణేష్, ముల్లేటి ఆనంద్, మొల్లేటి భోగేశ్వరరావు, మూర్తి, ఎలక రవి, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు సూరిశెట్టి అప్పలనాయుడు, సహాయ కార్యదర్శి కారుకొండ కాశి, కొరపాటి రాజశేఖర్ పరశురాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాటి పెద్దల అడుగుజాడల్లోనే నేటి కార్యకర్తలు పయనించాలి

**- ప్రజాసేవ పరమాదిగా భావించాలి దిశా నిర్దేశం చేసిన నాయకులు**
**- అనకాపల్లిలో పండిట్ దీన్ దయాల్ ప్రశిక్షణ తరగతులు**



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, హెడ్గేవార్, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, వాజ్ పేయి,అద్వానీ పార్టీ పెద్దలు చూపిన మార్గంలోనే పయనించాలని బిజెపి ముఖ్య నాయకులకు పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, సీనియర్ నాయకులు పుట్ట గంగయ్య పిలుపు నిచ్చారు. మండల అధ్యక్షుడు వాయుబోయిన నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ శిక్షణ తరగతులు అనకాపల్లి మండలంలోని ముఖ్య నేతలతో నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, పుట్ట గంగయ్య పాల్గొని మాట్లాడుతూ సుసంపన్నమైన భారత్ దేశాన్ని బ్రిటిష్, విదేశీ ముస్లిం రాజులు దేశాన్ని దోచుకొని సర్వ నాశనం చేశారన్నారు. స్వాతంత్రం అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు ,భారతీయులకు రాజకీయ పార్టీ స్థాపించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, దేశ ప్రజల కోరిక మేరకు జనసంఘ ను స్థాపించడం జరిగిందని, అది నేటి భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రపంచంలో ఎవరు తీసుకురాని అద్భుతమైన పథకాలను ప్రవేశ పెట్టారు.

క్షేత్రస్థాయిలో సామాన్య భారతీయులకు అందేటట్టు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వ రావు, సీనియర్ నాయకులు గొంతిన భక్త సాయిరాం, వుడా రమేష్, కొణతాల రాజాబాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి వారికి పార్టీ నిర్దేశించిన అంశాలకు సంబంధించి నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొలమరశెట్టి నాగేశ్వరరావు,పట్టాభి ప్రసాద్, డాక్టర్ రత్న భరత్, బొడ్డేడ భాస్కరరావు, కర్రి రామకృష్ణ, సం తోషి మాత దేవస్థానం చైర్మన్ మారిశెట్టి భాస్కరరావు, గేదెల స్వరూప్, రాపేటి సంతోష్, గుండా అయ్యప్పశెట్టి, సంతో షి సుబ్బలక్ష్మి, కె.వి ప్రభాకర్, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రాజాన శ్రీరాములు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు



**అచ్యుతాపురం , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** అచ్చుతాపురం మండలం చిప్పాడ గ్రామపంచాయతీ పరిధిలో చిన తాళ్ళదిబ్బ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ సర్పంచ్ రాజన శ్రీరా ములు సంస్మరణ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , మండల పార్టీ అధ్యక్షులు పీలా తులసీరామ్ పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాజాన రాము నాయుడు,లాలం రమణ,ధర్మిరెడ్డి నాయుడు బాబు, లాలం నాగేశ్వరావు,కాంద్రేగుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపి నేత కు కన్నీటి వీడ్కోలు



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** ఎస్. రాయవరం మండలం ఒమ్మవరం గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్సార్సీపి నాయుకుడు జి. సత్తిబాబు అనారోగ్యం తో మృతిచెందారు .కొన్ని నెలలుగా అనారోగ్యంతో భాదపడ్తూ స్వర్గస్తులైన సత్తి బాబుకు గ్రామస్తులు శనివారం కన్నీటివీడ్కోలు పలికారు. మాజీశాసన సభ్యుడు కంబాలజోగులు, మండలవైఎస్సార్సీపి నాయుకులు, తాజామాజీ సర్పంచ్ పాపారావుతోపాటు పలువురు గ్రామస్తులు ఆయన మృతదేహం కుపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

దిగ్విజయంగా నాలుగేండ్లు పూర్తి చేసుకున్న సందర్బంగా

## ఎంవిపి ఎసిఇలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ




**విశాఖ / ఎంవిపి కాలని , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** మానవ దేహంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న ఎండోక్రైనాలజీ (అంతఃస్రావ గ్రంధుల) విభాగ సంరక్షణలో దిగ్విజయంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని అయిదో సంవత్సరంలో అడిగిడుతోన్న శుభ సందర్భంగా ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మంచి రాయితీలతో మెగా హెల్త్ క్యాంపును నిర్వహిస్తున్నా మని ఎంవిపి కాలని సెక్టార్ 10 అడ్వాన్స్ సెంటర్ ఫర్ ఎండోక్రైనాలజీ(ఎసిఇ)సంస్థ అధినేత డాక్టర్ కె.వి.రవితేజ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో రోగులకు తక్కువ ధరకే ముందస్తు రోగ నిర్ధారణ, ఆరోగ్య సంరక్షణ, మధుమేహం, ఊబకాయం, థైరాయిడ్, పోలి సిస్టిక్ ఓవరీ సింద్రోమ్ తదితర హార్మోన్ల సంబంధిత రుగ్మతలకు సమగ్ర చికిత్సను అందిస్తా మన్నారు. తమ సంస్థ నెలకొల్పిన నుంచి ఇంతవరకు ప్రతి నెల రెండో శనివారం మెగా హెల్త్ క్యాంపులు దిగ్విజయంగా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ విధంగా మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం ద్వారా వేలాది మంది రోగులకు స్వస్థత చేకూర్చే సదవకాశం తమకు లభించిం దన్నారు. తమపై అపరిమితమైన నమ్మకముంచి ఈ రకమైన శ్రేష్టమైన వైద్య సేవ చేసే అవకాశం కల్పించిన తమ సిబ్బంది, మిత్రులు, శ్రేయోభి లాషులకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు.

## టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడును వెంటనే పదవి నుంచి తొలగించాలి

ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు



**పాడేరు (టౌన్) , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గల శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయం ఆవరణంలో పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఆధ్వర్యంలో టి టి డి చైర్మన్ బి.ఆర్ నాయుడు ను తొలగించాలని ప్ల కార్డు లు ప ట్టుకుని వైసీపీ శ్రేణుల నిరసన చెప్పటారు. ఈ సంద ర్బంగా వారు మీడియాతో మాట్లాడుతూ పరాయి మహిళతో బి.ఆర్.నాయుడు అసభ్యకరం గా ప్రవర్తిం చినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనను వెనకేసుకుని రావడం సిగ్గుచేటని విమర్శించారు. తిరుమల దేవస్థానం చైర్మన్ పదవికి బి ఆర్ నాయుడు అపవిత్రం చేశారంటూ వారు మండిపడ్డారు .చైర్మన్ పదవి నుండి తక్షణమే ఆయనను తొలగించాలంటూ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి గిరిజనుల ఓట్లే కావాలా..గిరిజనుల సమస్యలు పట్టవా




**శృంగవరపుకోట , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** విజయనగరం జిల్లా శృంగవ రపు కోట మండల పరిషత్ కార్యాలయం వద్ద రేగ పుణ్యగిరి గిరిజన , గ్రామస్తులు ధర్నా నిర్వహిం చారు.. శృంగవ రపు కోటలోని పుణ్యగిరి నుండి రేగ పుణ్యగిరి వరకు రోడ్డు కావాలని గిరిజనులు ఎస్ కోట ఎంపీడీవో కార్యాలయం నందు బైఠాయించారు.. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గాడి అప్పారావు మాట్లాడుతూ ఎస్ కోట లోని పుణ్యగిరి నుండి రేగ పుణ్యగిరి కి రోడ్డు వేయడానికి గతంలోనే 4 కోట్ల 50 లక్షలు ప్రభుత్వం శాంక్షన్ చేసిందని అయినా సరే ఇంతవరకు రోడ్డు వేయలేదని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమని చెప్పారు.. రోడ్డు పనులు నిలిచిపోవడంతో గిరిజన ప్రజలు రాకపోకలు సాగించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా ఈ మధ్యకాలంలో ఒక గిరిజన మహిళ సరైన రోడ్డు రవాణా సౌకర్యం లేకపోవడం వలన సకాలంలో వైద్యం అందక చనిపోయిందని తెలియజేశారు ..ఈ సందర్భంగా రేగ పుణ్యగిరి లో నివాసం ఉంటున్న గిరిజనులు మాట్లాడుతూ మాకు తప్పనిసరిగా రోడ్డు వేయా లని, రోడ్డు నిర్మాణం జరుగుతుందని ఖచ్చితమైన హామీ ఇచ్చే వరకు తాము మండల పరిషత్ కార్యాలయం నుండి కదిలేదే లేదని గిరిజనులు హెచ్చరించారు.. అవసరమైతే ప్రభుత్వం నుండి ఖచ్చితమైన హామీ ఇచ్చేంతవరకు ఇక్కడే వంటావార్పు చేసుకుంటామని, ఎన్ని రోజులైనా ఇక్కడే ఉంటామని, ప్రభుత్వం మా గిరిజన సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే మా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆగ్రహం వెలిబుచ్చారు.. రేగ పుణ్యగిరికి రోడ్డు మాత్రమే కాకుండా అంగ న్వాడి స్కూలు, వైద్య సదుపాయం కూడా తప్పనిసరిగా కావాలని అప్పుడే మా జీవితాల్లో వెలుగు వస్తుందని రే గ పుణ్యగిరి గిరిజను లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గాడి అప్పారావు తో పాటు, సిపిఎం పార్టీ సభ్యుడు సిదారి అర్జున్.. గె మ్మల రేవతి, గె మ్మల స్వప్న, రేగ పుణ్యగిరి గిరిజనులు మరియు సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గిరిజనుల గొప్ప నాయకుడు కిడారి

- ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నాం: రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు (టౌన్ ) , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని కిడారి ఘాట్ వద్ద మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కీ.శే. కిడారి సర్వేశ్వరరావు 54వ జయంతి సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కీ.శే. కిడారి సర్వేశ్వరరావు గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. గిరిజనుల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి అభ్యున్నతికి కట్టుబడి పనిచేసిన నాయకుడని పేర్కొన్నారు. ప్రజా సేవలో ఉంటూనే ప్రాణాలు కోల్పోయిన ఆయన త్యాగం చిరస్మరణీయమని అన్నారు.కిడారి సర్వేశ్వరరావు ఆశయ సాధన కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఆయన లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదని, కానీ ఆయన చూపిన మార్గంలో నడుస్తూ గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయడం ద్వారా నిజమైన నివాళి అర్పించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్



ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అడికటియ తిరుపతిరావు, మాజీ అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, గూడా సర్పంచ్ జ్ఞానప్రకాష్ సరోజ, రూడకోట సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపీటీసీ కొమ్ము రమ, లక్ష్మిపేట సర్పంచ్ లకే అశోక్, గన్నేరుపుట్ సర్పంచ్ కృష్ణారావు, చీకుమద్దుల సర్పంచ్ బొంజన్న దొర, మాజీ ఎంపీపీ ఉమా మహేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బొంజు బాబు, మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, దుంబ్రిగుడ మండల అధ్యక్షుడు ఆనంద్, కనీస వేతనాల డైరెక్టర్ తుడుము సుబ్బారావు, మాజీ ఎంపీపీ కొర్ర దాన్నేరావు, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ నరంజి ప్రసాద్, సామల బాబూజీ, అరకు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి మండ్యాగురు స్వామి, మాజీ సర్పంచులు రామ లింగం, వంతల పూర్ణ, వెంకటరావు, సూరిబాబు, టీడీపీ యువ నాయకులు త్రినాథ్ మహేష్, మహేశ్వరి ద్రౌపతి, రమేష్ రామలింగం,అప్పలనాయుడు, మురళి తది తరు లు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి



**పాడేరు ( టౌన్ ) , ఏప్రిల్ 04 (మనసులో మా ట) :** ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుండి విడిపోయి పదేళ్లు పూర్తవుతున్న గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాజధాని ఎక్కడో తెలియని అయోమయం లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం శాశ్వత రాజధాని అమరావతి నగరంగా తీర్చిదిద్దిందని అన్నారు. ఈ తరుణంలో శాశ్వత రాజధాని అమరావతి చట్టబద్ధత చేసేందుకు రాష్ట్ర అసెంబ్లీలో కేంద్ర పార్లమెంట్ లోక్సభలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదం పొందడం గర్వించదగ్గ విషయ మని అన్నారు. శాశ్వత రాజధాని కొరకు రైతులు చేసిన పోరాట ఫలితమే అమరావతి అని అన్నారు. ఒకటే రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం అమరావతి అద్భుత నగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ యువ నాయ కుడు నారా లోకేష్ సంకల్పంతో అమరావతి నగరాన్ని రాష్ట్ర రాజధానిగా ప్రపంచ దేశాలకు సాటి చెప్పేలా తీర్చిదిద్ద నున్నారని అన్నారు. గత ప్రభుత్వ అరాచక పాలనలో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసే ప్రయత్నం చేశారని అమరావతి రైతుల పోరాటంతో కూటమి ప్రభుత్వం ఏర్పడి రాష్ట్ర అభివృద్ధితో పాటు రాజధాని నిర్మాణానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం పట్టణ పురవీధులలో ఆనందో త్సవంగా బైక్ ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి..ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాల్లో ప్రారంభించాలి

- టెలి కాన్ఫరెన్స్ లో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** జిల్లాలో ఎక్కడా తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తాగు నీటి వనరుల వద్ద నీరు కలుషితం కాకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని తెలిపారు. శనివారం గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి పనుల పై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. తాగునీటి సమస్య పై పలు పత్రికల్లో వెలువడుతున్న వార్తల పై స్పందించి, వెంటనే క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైపులైన్లు లీకేజీలు లేకుండా చూడాలని, ప్రతి గ్రామం లో మండల స్థాయి అధికారులు వేసవి ప్రణాళిక పై దృష్టి పెట్టాలని అన్నారు. ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరగడానికి వేసవి కాలం అనుకూలమని ,అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభం కావాలని సూచించారు. ఈ టీసీ లో జిల్లా పరిషత్ సిఈఓ సత్యనారాయణ, ఆర్.డబ్ల్యూఎస్ఎస్.ఈ కవిత, డి.పిఓ మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో క్యాన్సర్ ఆసుపత్రి అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలి : భీశెట్టి బాబ్జి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** విజయనగరం జిల్లా, పార్వతీ పురం మన్యం జిల్లాల్లో పెరుగుతున్న క్యాన్సర్ బాధితుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుని విజయనగరం జిల్లాలో వెంటనే ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చెయ్యాలని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ప్రభుత్వాన్ని కోరారు ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా మాతృభూమి సేవా సంఘం,మెడికవర్ క్యాన్సర్ ఆసుపత్రి విశాఖపట్నం సంయుక్తంగా శనివారం గురజాడ గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలో ని విపరీతంగా క్యాన్సర్ రోగులు పెరిగిపోయారని రోగులకు సరైన వైద్యం అందక,విశాఖపట్నం వెళ్లి ముందులు కొనుక్కోలేక ఆర్థికంగా లేని పరిస్థితి లో వైద్యం చేయుంచుకోలేక చనిపోతు న్నారని వారు చనిపోయిన తరువాత వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల తో రోడ్డున పడుతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు,గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి జి.జి.హెచ్.ని మెడికల్ కళాశాలకు తరలించి ఆ స్థానంలో క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వానికి అనేక వినతులు అందచేసామని, జిల్లా పౌర వేదిక,జిల్లా క్యాన్సర్ ఆసుపత్రి సాధన సమితి ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లా లోని ఎమ్మెల్యేలు, మంత్రి, ఎంపీ రాష్ట్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకువచ్చి జిల్లా కి ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చెయ్యాలని భీశెట్టి కోరారు,ఈ సమావేశంలో ప్రముఖ కన్సల్టెంట్ రేడియే షన్ అంకాలజిస్ట్ డాక్టర్ వెంకట సాంబశివ రావు, మాతృ భూమి సేవాసంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు,చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు జాగరపు ఈశ్వర ప్రసాద్,అమ్మా సేవా సమితి దుక్క శేఖర్, బి.వెంకట రమణ, టి. ప్రసాద్ పట్నాయక్,రవ్వా వెంకటేశ్, ప్రవల్లికా తదితరులు పాల్గొన్నారు

## తిరుమల పవిత్రతకు విఘాతం.!

- టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడిని వెంటనే తొలగించాలి
- వైసీపీ నేత బడ్డుకొండ అప్పలనాయుడు ఘాటు విమర్శలు
- మొయిదలో భారీ ఆందోళన



**నెల్లిమర్ల , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** కోట్లాది మంది భక్తుల ఆరాధ్యదైవమైన వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల పవిత్రతను మంటగలుపుతూ, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వ యకర్త బడ్డుకొండ అప్పలనాయుడు డిమాండ్ చేశారు. శనివారం మొయిద గ్రామంలో ఎమ్మెల్సీ సురేష్ బాబుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందుగా గ్రామం లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించిన అనంతరం, నాయ కులు, కార్య కర్తలతో కలిసి బి.ఆర్. నాయుడికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడి రాసలీలల వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. మహిళలకు అన్యాయం జరిగితే సహించేది లేదు" అని గంభీరంగా మాట్లాడే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఇప్పుడు ఈ అశ్లీల ప్రవర్తనపై ఎందుకు స్పందించడం లేదని ఎద్దేవా చేశారు. బి.ఆర్. నాయుడిని తొలగిస్తే తన అక్రమాలను ఎక్కడ బయటపెడతారో అన్న భయం తోనే చంద్రబాబు ఆయనను వెనుకేసుకొస్తున్నారని, ఒంటిమిట్ట కల్యాణం వంటి పవిత్ర కార్యక్రమాలకు కూడా ఆయనను వెంటబెట్టుకుని వెళ్లడం దారుణమని మండిపడ్డారు. తిరుమల అనేది కేవలం ఒక పర్యాటక కేంద్రం కాదు, అది కోట్లాది మంది విశ్వాసానికి ప్రతీక. అటువంటి పవిత్ర స్థలంలో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించడం నీతిమాలిన చర్య అని ఇలాంటి వ్యక్తులను స్వామివారు ఎప్పటికీ క్షమించరన్నారు. రామతీర్థం గిరిప్రదక్షిణ రహదారి గురించి గొప్పలు చెప్పుకుం టున్న స్థానిక ఎమ్మెల్యే లోకం మాధవి ఆలయ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని బడ్డుకొండ డిమాండ్ చేశారు. గతంలో తాము, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి కలిసి ఆలయ అభివృద్ధికి కోట్లాది రూ పాయలు మంజూరు చేయించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, వైసీపీ మండల అధ్యక్షులు గదల సన్యాసి నాయుడు , వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, వైసీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు బడ్డుకొండ ప్రదీప్ నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు, మాజీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నాయకులు గిరిబాబు, కోట్ల పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భూ అక్రమణకు గ్రామస్తులు యత్నం..రక్షణ కల్పించాలంటూ అధికారులుకు వినతి



**ఎస్.రాయవరం , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** ఎస్. రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ని కొవ్వూరి సుబ్బరాజు అనే సాధువ్రాసిన వీలు నామా ద్వారా నాకు దాఖలుపడిన భూమిలో అదే గ్రామానిచెందిన సుమారు 70మంది వ్యక్తులు అక్రమంగా అయిదు ట్రాక్టర్లుతో మా భూమి లో చొరబడి భూఅక్రమణకు పాల్పడి తమ కుటుంబంపై అక్రమదాడులుకు పాల్పడ్డారని గెడ్డపాలెం గ్రామానికి చెందిన కర్రి సుబ్బన్న, ఆయన కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు. ఈవిషయం పై శనివారం అడ్డురోడ్డులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం లో కర్రి సుబ్బన్న కుటంట సభ్యులు తమ అవేదన వ్యక్తం చేసారు. 1971 నుండి కొవ్వూరు సుబ్బరాజుఅనేవ్యక్తి కి ఎటువంటివివాహం, కుటుంబం లేనందున ఆయనకు సపరిచర్యలుచేస్తూ,ఆయన బాగోగులు చూసుకుంటూ,ఆయన కుచెందిన సర్వేనెంబరు 207 లోని సుమారునాలుగు ఎకరాలభూమిని సాగు చేసుకుంటున్నట్లు సుబ్బన్న తెలిపారు. సుబ్బరాజుకు వివాహం కానందున ఆయనకు వారసులులేరని ఆయ న అనారోగ్యకారణం తో 2025మార్చి31 నవిశాఖ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మరణించి నట్లు తెలి పారు. ఆయన బాగోగలు చూడటంతో పాటు నాకుటుంబానికి అండగా నిలిచిన సుబ్బరాజుతనపేరున ఉన్న భూమిని కర్రిసుబ్బన్న అనే తనకు చెందేందుకు వీలుగా ఆయన మరణానికి అయిదురోజులు ముందుగా తన పేరున వీలునామా వ్రాసారన్నారు. సదరు భూమిపైకన్నుపడిన మండలతెలుగుదేశంపార్టీ మాజీఅధ్యక్షుడు తన్నీరు ఎరకయ్య కుటుంబసభ్యులుతో పాటు దుబాసి సత్యనారాయణ కుటుంబ సభ్యులు గ్రామంలోని కొంతమందివ్యక్తులుతోకలిసి అయిదు ట్రాక్టర్లుతో అక్రమంగాతనభూమిని దున్ని, నాపంటను నాశనం చేసారని, అడ్డుకున్న తన భార్య, పిల్లలునుదుర్భా షలాడారని తెలిపారు. ఈ విషయమై పోలీసులుకు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోలేనందున న్యాయంకోసం పాత్రికేయులును ఆశ్రయిం చవలిసి వచ్చిందన్నారు. పోలీసులు సైతం ఒకమంత్రి పేరు చెప్పి తనను భయపిస్తున్నారంటూ సుబ్బన్నతెలిపారు. దీనిపై కోర్టులో కేసుఉన్నందున కోర్టుఆదేశాలు అమలు చేయాలని ఆయన తన కుటుంబసభ్యులుతో కలిసి విజ్ఞప్తి చేసారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రి కుమారులు గాయాలపాలు



**శ్రీకాకుళం , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** ఇచ్ఛాపురంలో ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రి కుమారులు గాయాలపాలయ్యారు. శనివారం ఉదయం ఇచ్ఛాపురంలోని రామిరెడ్డి పెట్రోల్ బంక్ సమీపంలో కార్ డ్రైవర్ అతి వేగంతో బైకును ఢీ కొట్టగా బైక్ పై ఉన్న కవిటి గ్రామానికి చెందిన ఉమాకాంత బెహరా ,తండ్రి లక్ష్మణ బెహరాల తల, కాళ్ల భాగాలకు బలమైన గాయాలయి. వారిని హుటాహుటిన ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించామని హెడ్ కానిస్టేబుల్ రావు తెలిపారు. ఘటన పై ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఒకరోజు రిలే దీక్ష



**పాడేరు (టౌన్ ) , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గల పాడేరు ఐటిడిఏ ఎదుట బి టి ఏ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిలే దీక్ష చేపట్టారు. 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియామకం చెయాలనీ, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, నాలుగు పీఆర్సీలు అమలు చేయాలని, సమస్యల పరిష్కారం కోరుతూ బిటీఏ ఆధ్వర్యంలో దసలవారీగా ఆందోళన చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నేడు రిలే దీక్ష చేపట్టామని అన్నారు .తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో చలో సెక్రటేరియట్ నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక నేత వీరుయాదవ్ మృతి



**అనకావల్లి ప్రతినిధి , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరుయాదవ్ అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. గతంలో ఆయన ప్రమాదానికి గురయ్యారు. తీవ్రంగా గాయపడిన కొద్ది రోజులుగా చికిత్స పొందుతున్నారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న నివాసంలో ఆయన చివరి శ్వాస విడిచారు. దివ్యాం గుల హక్కుల జాతియ వేదిక స్థాపించి వికలాంగుల హక్కుల కోసం తుది వరకు పోరాటం చేశారు. దివ్యాంగులకు సేవ చేసి ఎంతో మంది అభిమానుల ను సంపాదించు కున్నారు. వీరుయాదవ్ కు సోదరి, ఇద్దరు మేనకోడలు మాత్రమే ఉన్నారు. ఆయన మరణ వార్తతో అభిమానుల్లో విషాద ఛాయలు అలము కున్నాయి. చివరిసారి చూపు కోసం పలువురు అయన నివాసానికి చేరుకున్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం బ్రెయిలీ జయంతి రోజున అనే కార్యక్రమాలు వికలాంగులతో కలిసి నిర్వహిం చేవారు. సమస్య ఉందంటూ వికలాంగులు వీరు యాదవ్ వద్దకు వస్తే తప్పకుండా సహాయం చేసే వారు. వికలాంగుల సమస్యల కోసం మంద కృష్ణ మాదిగను అనకాపల్లి తీసుకు వచ్చిన ఘనత ఆయ నకు ఉంది. వికలాంగులు సమస్యలు ఎదుర్కొంటే వారి తరఫున పోరాటం చేసేవారు. వికలాం గులు తరపున అధికారులకు సమస్యలు నివేదించేవారు. శారదా నది ఒడ్డున ఆయన అంత్యక్రియలు జరిగాయి, ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు ), ఆస్క ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ బాలబాబు, ఎస్డి గ్రూప్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్, జనసేన నాయకులు చదరం నాగేశ్వరరావు, బాలు, కనీశెట్టి సురేష్ బాబు, అధికసంఖ్యలో సిపిఎం, బిఎస్పి, సిపిఐ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మునగపాక తహసిల్దార్ గా పివి రత్నం



**మునగపాక , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** మునగపాక తహసీల్దారుగా ఇప్పటివరకు పనిచేసిన సత్యనారాయణ రాంబిల్లి మండలానికి బదిలీ కాగా, ఆయన స్థానంలో మునగపాక తాసిల్దారిగా పివి రత్నం శనివారం బాధ్యతల స్వీకరించారు. ఈయన ఇప్పటివరకు విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో పనిచేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రత్నం మాట్లాడుతూ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికి అప్పటికే పరిష్కారం చేస్తానని భరోసా పలికారు.

## ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న సోమేశ్ కుమార్ కి పోరాటానికి మద్దతు తెలిపిన జికెవిది మండల పీసా బాడీ సభ్యులు



**గూడెం / సీలేరు , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** తెలిపిన గూడెం కొత్త వీధి మండలం,రింతాడ పంచాయతీ గ్రామంలో గిరిజనేతరులు గ్రామ కంఠ భూమిని అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న వారిపై మాజీ ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ అధికారులకు ఫిర్యాదు చేయగా స్థానిక వీఆర్వో తో పాటు వెళ్లి నిలుపుదల చేయగా ఆ విషయంపై అడ్డుపడుతున్న ఉప సర్పంచ్ గిరిజనేతరులు నుంచి ప్రాణహాని ఉందని గురువారం మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని స్పందించిన పీసా మండల బాడీ అధ్యక్షులు కొర్ర బలరాం, ఉపాధ్యక్షులు సిహెచ్ భూపతి, కార్యదర్శి గబులంగి గణేష్, ప్రధాన కార్యదర్శి మాధురి చంటిబాబు, కోశాధికారి లకె రామచంద్ర రావు ,నిర్వహణ సభ్యులు బాలరాజు మరియు ఆర్ వి నగర్ పీసా ఉపాధ్యక్షులు పి నీలకంఠం,రింతాడ పంచాయతీ చెందిన పీసా ఉపాధ్యక్షులు సోమేల మురళి, సాగిన భీమేశ్వర పడాల్, కంకిపాటి రమేష్, కిలో సింహాచలం, పీసా కార్యదర్శులు సాకెరి రాజేష్ కుమార్,గెమ్మెల మల్లేష్, తగ్గి సోమరాజు తదితర పీసా బృందం తో పాటు వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నారాయణరావు పాల్గొని సంఘీభావం తెలిపారు. భారత రాజ్యాంగంలో ఆదివాసులకు కల్పించిన ప్రత్యేక హక్కులు చట్టాల కోసం పోరాడుతున్న ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ పై ఇలా జరగడం తీవ్రంగా ఖండిస్తూ ఆయనకు మద్దతుగా నిలుస్తామని, ఆదివాసి హక్కులు చట్టాలు కాపాడుకుంటామని పీసా మండల బాడీ సభ్యుల బృందం మరియు స్థానిక పీసా సభ్యులు బృందం తెలిపారు. అనంతరం అక్రమ కట్టడాలు చేపడుతున్న స్థలాలను పరిశీలించారు. 1/70 భూ బదలాయింపు చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా చేపడుతున్న ఈ కట్టడాలను అధికారులకు స్పందించి వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, బంగారయ్య, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ విధానం ఒక 'సంత'పాలెం..రికార్డుల్లో తప్పులు తడకలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** "భూమి తన చుట్టూ తాను తిరుగుతూ, రెవిన్యూ చుట్టూ (రెవిన్యూ శాఖ) తిరుగును అని ఇక న్యూ..సిలబస్ రాయాల్సివస్తుంది. ఏళ్ళ తరబడి సర్వేలు జరుగుతున్నా సామాన్యుని ముఖ్యంగా వ్యవసాయం చేసుకుంటూ.. వచ్చి, రాని ఆదాయంతో బతుకులు ఈడుస్తున్న వారి పరిస్థితి మాత్రం కాలం గడుస్తున్నా, తరాలు మారినా..వారి రాతలు మారటం లేదు. పోరాడి..పోరాడి..లేదా చట్టం చుట్టూ ఉన్న కంచెల్లో చిక్కుకుని బితుకుబితుకు మంటూ జీవనం సాగిస్తూనే ఉన్నాడు. అలాంటి దౌర్భాగ్యస్థితి జిల్లాలోని కొత్తవలస మండలం సంతపాలెం రైతులు ఎదుర్కొంటున్నారు. 1980 నుంచి అంటే సుమారు మూడు దశాబ్దాలు కావొస్తున్నా అక్కడ రైతులకు భూమిసాగు హక్కులు లేవు. దెండేటి అర్జున, దెండేటి చిన్నయ్య అనే దశితరైతుల సమస్య అలాగే వుంది. సర్వే నెంబరు 2-3-2-14, 2-16 భూమికి రెవినూ శాఖ డి పట్టా భూమి ఇచ్చింది. వారి సర్వే నెంబర్లో (2-ఒన్.పి) లో సుమారు ఏ.1.40 ఎకరాలు అలాగే 2లో ( 1.40 ) ఎకరాలు సర్వే నెంబర్ (8పి) ఒక సెంటు భూమిలో జీడి , ఆకేసు మొక్కల సాగు చేస్తున్నా రని తెలిపారు. ఎం.డి.ఆర్ ప్రకారం 2వ సర్వే నెంబరు లో 4 8.5 2, 8లో 8.49 పట్టాదారుని పేరున వుంది. అయిత్తే మన సర్వే వాళ్ళు పెద్ద మేధావు లుగా...రీ-సర్వేలో కొన్నింటిని మాత్రమే ఉంచారు. 2È1లో 1.66 సెంట్లులో రైతు కూడా ఉన్నాడు. మరికాస్త లోతుగా వెళ్తే 5.14 ఎకరాలు రెవిన్యూ రికార్డులో చిన్నయ్య అనే రైతు పేరుమీదే ఉంది. ఇప్పటికీ అది సాగులోనే ఉంది. అయితే ఇక్కడ గ్రామ రికార్డుల్లో మాత్రం ఉండవు. గ్రామ రెవిన్యూలో పరిశీలిస్తే అక్కడ కనీసం ఎఫ్సిఒ, డిఆర్ రిజిస్టర్ ,కనీసం డి. పట్టా రికార్డులు కూడా దొరకవు. తహసిల్దార్ కార్యాలయంలో తప్పుల తడకగా అక్కడ లేని వారి పేర్లు ఆ విస్తీర్ణంలో ఉండటం, సదరు రైతులను ఆశ్చర్యానికి గురిచేసింది. మొదట్నించి రైతుల దగ్గర శిస్తులు వసూలు చేస్తూ..అడంగళ్లో(1396)నెంబర్లో ఉన్నా వేరొకరి పేరున ఆ భూమి మారటంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. చాలాసార్లు రోడ్డునపడి వారికి న్యాయంగా రావలసిన సాగుహక్కు విస్తీర్ణం కోసం పోరాటం చేశారు. అయినా.. అంతమాత్రానికే స్పందిస్తే అది రెవిన్యూశాఖ అనిపించుకోదని అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఏళ్ళు గడుస్తున్నా విచారణల పేరుతో రైతులని కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారుకానీ, సమస్య పరిష్కారం కాలేదు. ఈ మేరకు వారు ఇంకా పోరాడుతూనే ఉన్నారు.

## మునగపాక తాత్కాలిక ఎంపీపీ ఎన్నికల్లో గందరగోళం

### - అరుపులు కేకలతో దద్దరిల్లిన ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం



**మునగపాక , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** మునగపాక ఎంపీపీగా పని చేసిన ఎం జయమ్మ గతంలో ఎంపీటీసీ సభ్యులకు ఎవరికి చెప్ప చేయకుండా జనసేన పార్టీలోకి వెళ్లిపోయిందని, తర్వాత ఎవరితో చెప్పకుండా మళ్లీ వైఎస్సార్సీపీలోకి జాయిన్ అయిందని, ఆమె నడవడిక బాగాలేదని గతంలో ఆమెపై 11 మంది ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఎంపీపీ తో పాటు ఇద్దరు వైస్ ఎంపీపీ లపై కూడా అవిశ్వాసం పెట్టారు. అయితే జిల్లా పరిషత్ సీఈఓ ఆదేశాల మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో తాత్కాలిక ఎంపీపీ నీ ప్రపోజల్ చేయాలని ఎంపీడీవో సమావేశంలో ముందుగా తెలియపరిచారు. నిబంధనలను ప్రభుత్వ ఆదేశాలను ముందుగా వివరించారు. అయితే ఉమ్మలాడ గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు మొల్లేటి కృష్ణవేణిని తాత్కాలిక ఎంపీపీగా ప్రపోజల్ చేస్తున్నట్టు మునగపాక టు ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి రమణ ప్రతిపాదించగా మిగిలిన ఎంపీటీసీ సభ్యులు బొగడ కుర్తి గణేష్, కాండ్రేగుల కిరణ్, మల్ల కాశి సురేష్, మద్దాల వీరు నాయుడు, బొడ్డేడ హైమా, సరగడం అప్పలనస, ఇళ్ల శిరీష, ఆనందపురం ఎంపీటీసీ 11 మంది ఎంపీటీసీ సభ్యులు కృష్ణవేణి ఎంపీపీగా కొనసాగాలని సమర్థించారు. అయితే జనసేన పార్టీలోకి వెళ్లిన వైస్ ఎంపీపీ చెందాడ దేవి, నాగవరం ఎంపీటీసీ శ్రీనివాసరావు కృష్ణవేణికి వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో గందరగోళం చోటుచేసుకుంది, చెందాడ దేవి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఎంపీపీ రాజీనామా చేయకపోవడంతో ప్రభుత్వం నుండి ఆర్డర్ వచ్చే వరకు ఆమె కొనసాగాలని, తాత్కాలికంగా అనే మాటకు మాకు అర్థం తెలియట్లేదు అని, మేము రాజీనామా చేస్తేనే కదా అంటూ ఆమె ఎంపీడీవో తో వాస్వాదానికి దిగింది.

అయితే ఇప్పుడు ప్రపోజల్ చేసిన వ్యక్తి ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చేవరకు తాత్కాలిక ఎంపీపీగా కొనసాగడానికి వీలు లేదని చెందాడ దేవి ఎంపీడీవో ఉషారాణికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇక్కడ సమావేశంలో చేసిన తీర్మానాన్ని జిల్లా పరిషత్ సీఈఓ కి పంపించడం జరుగుతుందని, అక్కడినుండి ఆదేశాలు వచ్చిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ సభ్యులు నేటి నుండే తాత్కాలిక ఎంపీపీగా కొనసాగాలని పట్టు పెట్టి మొల్లేటి కృష్ణవేణిని సమావేశ మందిరంవేదిక మీద కూర్చోబెట్టి వైసీపీ ఎంపీటీసీ సభ్యులు అంతా ఆమెకు పూలమాలవేసి సత్కరించారు. దీంతో రెచ్చిపోయిన చింతాడ దేవి ప్రభుత్వం ఆదేశాలు వచ్చేవరకు కృష్ణవేణిని తాత్కాలిక ఎంపీపీగా కూర్చోబెడితే మీపై ప్రభుత్వం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని చెందాడ దేవి హెచ్చరించారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం నడుచుకుంటానని ఈరోజు జరిగిన సమావేశం తీర్మానాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి అటు నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటానని ఎంపీడీవో ఉషారాణి బదులిచ్చారు.

## సాంప్రదాయ రీతిలో సీతా రాములకు పుష్పయాగం..పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



**మునగపాక , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** మండలంలో గల మునగపాక పంచాయతీ వీధిలో గల పురాతన సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సీతారాములకు పుష్ప యాగం ఘనంగా నిర్వహించారు. అర్చకులు రేజేటి సత్య నారాయణ నాని, రేజేటి రాంబాబు ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పుష్ప యాగ కార్యక్రమాన్ని కనులారా తిలకించారు. పలు రకాల పుష్పాలు , పండ్లు స్వామివారికి



నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మునగపాక స్వరత రంగిని కళాకారులు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు భక్తులను విశేషంగా అలరించాయి. ఈ పుష్ప యాగ కార్యక్రమాన్ని తిలకించడానికి గ్రామం నుండి పెద్ద ఎత్తున భక్తులు భక్తులు తరలివచ్చారు. వారందరికీ పూజార్లు తీర్థప్రసాదాలు అందజేశారు.

## మునగపాక తాత్కాలిక ఎంపీపీగా మొల్లేటి కృష్ణవేణి

### కృష్ణవేణిని సత్కరిస్తున్న వైసీపీ నేతలు



**మునగపాక , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** మునగపాక ఎంపీపీగా మొల్లేటి కృష్ణవేణిని ఎంపీటీసీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మేరకు మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు దంపతులను వైసీపీ నేతలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, మునగపాక ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి రాము, బొగడకుర్తి గణేష్, టి సిరసపల్లి ఎంపీటీసీ సభ్యుడు మద్దాల వీరు నాయుడు, తోటాడ ఎంపీటీసీ సభ్యురాలు కాండ్రేగుల వెంకటలక్ష్మి, తిమ్మరాజుపేట ఎంపీటీసీ సభ్యురాలు శరగడం అప్పల నరసమ్మ, అరబుపాలెం ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డేడ హైమ, చూచుకొండ ఎంపీటీసీ సభ్యులు కాండ్రేగుల కిరణ్, రాజుపేట ఎంపీటీసీ సభ్యురాలు ఇల్లా శిరీష, మొల్లేటి కృష్ణవేణి ఘనంగా సత్కరించారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



**గాజువాక , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** జీవీఎంసీ పరిధి 65వ వార్డు భానోజీ తోట వాంబే కోలనీ గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో అంగరంగ వైభవంగా ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ సేవకులు ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథులకు మాట్లాడుతూ ప్రతి వారం నిర్వహించే ప్రసాద వితరణ భక్తుల సహాయ సహకారాలు నిర్వహించడం జరుగుతుందని రేపు ఉదయం అధ్యాత్మిక శిక్షణా తరగతులు ప్రారంభం అవుతాయని నిర్వాహకులు తెలియజేశారు. ఈ వేసవి సెలవులలో 6సంవత్సరాలనుండి 18సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సనాతన ధర్మం పై అవగాహనా కలిపించాలానే లక్షంతో విష్ణుసహస్ర నామం, భగవత గీత, రామాయణం, పెద్దలు, గురువులపై భక్తి బావాలతో ఎలా మెలగాలి, మంత్ర ధ్యానం, విలువులతో కూడిన విద్య వంటి అంశాలపై ఏప్రిల్ 5 నుండి 45రోజులు పాటు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నేర్పడం జరుగుతుందని తెలిపారు. ఈ తరగతులు ఉచితంగా అందించడమే కాకుండా పిల్లలకు రుచికరమైన అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పేరు. ముఖ్య అతిధులు మాట్లాడుతూఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంఅన్నప్రసాద వితరణలో మేము కూడా పాల్గొనడం మా అదృష్టమని వెంకటేశ్వర స్వామి అనుగ్రహం అందరి పై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో విజయ నాయక్, పెంటకోట రాజు , రుకుమంద్ర రావు, గొరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి, పప్పల ఆదిలక్ష్మి, పూడి శాంతి, కె.జానకి, జుత్తుల లక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన మహిళా ఉద్యోగిని వేధించిన వారిపై చర్యలు తీసుకోవాలి : అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### - ఆస్పత్రిలో బాధితురాలుని పరామర్శిస్తున్న ప్రజా సంఘ నాయకులు



**పాడేరు రూరల్ , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండలం దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న గర్సింగి సచివాలయం ఆరోగ్య కార్యకర్త గుజేలి రాజ్యలక్ష్మిని అదే కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజు కులం పేరుతో దూషిస్తూ, మానసికంగా మరియు శారీరకంగా వేధింపులకు గురిచేసిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ వేధింపులు తట్టుకోలేక రాజ్యలక్ష్మి శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో ఆత్మహత్య ప్రయత్నం చేయగా, కుటుంబ సభ్యులు వెంటనే గమనించి పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలిసిన యూనియన్ నాయకులు రాధాకృష్ణ, లింగేరి సుందర్ రావు, శెట్టి నాగరాజు ఆసుపత్రికి చేరుకుని ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, పుష్పరాజు తనను అసభ్యకరంగా మాట్లాడటం, బూతు మాటలు ఉపయోగించడం, "మీ ఎస్టీ కొండవాళ్లకు ఉద్యోగాలు అవసరం లేదు" అంటూ అవమానించడం తరచుగా జరిగేదని వాపోయింది. అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తనకు ప్రాణహాని ఉందనే భయంతో ఈ దుస్థితికి చేరుకున్నానని ఆమె కన్నీరుమున్నీరుగా వెల్లడించింది. నాయకులు మాట్లాడుతూ, బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, పుష్పరాజును వెంటనే అరెస్టు చేసి ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే, అతనిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. లేనిపక్షంలో గిరిజన సంఘాలతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు శెట్టి నాగరాజు, రాధాకృష్ణ, లింగేరి సుందర్ రావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి జిల్లా పర్యటన

**పార్వతీపురం, ఏప్రిల్ 04 (మనసులో మాట) :** రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి వర్యులు బి.సి.జనార్ధన్ రెడ్డి ఈ నెల 5వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలతో పాటు శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 5వ తేదీ ఉదయం 10:30 గంటలకు మంత్రివర్యులు పార్వతీపురంకు చేరుకుంటారని అన్నారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు పార్వతీపురంనుండి భోగాపురంకు బయలుదేరి వెళతారని అయన ఆ ప్రకటనలో వివరించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## జాతీయ రత్న అవార్డు అందుకున్న పీవీఎం నాగజ్యోతి



**రోలుగుంట , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** శ్రీ దాసరి నారాయణ రావు కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయం ఏసీ ఆడిటోరియంలో నిర్వహించిన నటరత్న డాక్టర్ నందమూరి తారక రామారావు జాతీయ రత్న అవార్డు కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు, అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ శ్రీమతి పి.వి.ఎం. నాగజ్యోతి "జాతీయ రత్న ఉగాది పురస్కారం" అందుకున్నారు. రోలుగుంట జడ్పీహెచ్ హైస్కూల్లో ఆంగ్లం ఉపాధ్యాయినిగా పనిచేస్తూ విద్యా రంగంలో విశేష సేవలు, పవర్ లిఫ్టింగ్‌లో అంతర్జాతీయ స్థాయి ప్రదర్శన ఈ రెండు కారణాలతో ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అంద జేశారు. కార్యక్రమానికి సినీ నిర్మాత శ్రీ పైడా కృష్ణ ప్రసాద్, నటుడు దర్శకుడు ప్రసన్నకుమార్, దర్శకుడు దుగ్గివలస దివాకర్, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, నిర్మాత బాలాజీ నాగలింగం తదితరులు హాజరై నాగజ్యోతిని అభినందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, కళాభూషణ్ అవార్డు గ్రహీత పి.ఏ. భాస్కరరావు సమన్వయంతో కార్యక్రమం నిర్వహించబడింది. ప్రముఖులు మాట్లాడుతూ విద్యా రంగం, క్రీడా రంగాల్లో నాగజ్యోతి సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

## అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న జబర్దస్త్ హైపర్ ఆది



**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లోని నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శనివారం జబర్దస్త్ ప్రముఖ హాస్య నటుడు హైపర్ ఆది అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారి రాష్ట్ర జాతర మహోత్సవాలు జరుగుతు న్నాయి. దీనిలో భాగంగా ప్రముఖ సినీనటుడు హైపర్ ఆది అమ్మవారికి ప్రత్యేక పూజల నిర్వహించారు. అనంతరం ఆది కి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, బిఎస్ ఎంకె జోగినాయుడు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్ర వరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల బకాయిలు రూ.7వేలు కోట్లు విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం

- ఏపీ ఎన్.జి.ఓ నెల్లిమర్ల తాలూకు యూనిట్ అధ్యక్షులు ధనుంజయ్ కృతజ్ఞతలు



**నెల్లిమర్ల , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఉన్న బకాయిల్లో మెడికల్ రియంబర్స్మెంట్ గ్రూప్ ఇన్సూరెన్స్, జిపిఎఫ్ తదితర బిల్స్ బకాయిలు రూ. 7000 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఏపీ ఎన్ జీ ఓ నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్షులు ధనుంజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ధనుంజయ్, మోహన్ విలేకరులతో మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు సరెండర్ లీవ్ బకాయిలు కూడా త్వరితగతులు విడుదలయ్యేలా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల శ్రేయస్సు పై నిరంతరం పోరాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు సాగర్, ప్రధాన కార్యదర్శి రమణ బకాయిలు విడుదల చేయించడం పట్ల ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి వాసుదేవరావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ తవుడు మాధవి, నారాయణ రావు, సురేష్, చందన, మహిత తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు








## — ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో —
# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**● గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న కంచర్ల మీడియా గ్రూప్స్ అధినేత కంచర్ల అచ్యుతరావు గారి కుమారుడు కంచర్ల సాయి కృష్ణ పార్ధు**

**విశాఖపట్నం , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** విశాఖపట్నంలో ఈరోజు సాయంత్రం 6 గంటలకు ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ రాసిన స్టూడెంట్స్ కు గ్రాడ్యుయేషన్ పట్టా అందజేయడం జరిగింది. ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో కంచర్ల మీడియా గ్రూప్ అధినేత కంచర్ల అచ్యుతరావు గారి కుమారుడు కంచర్ల సాయి కృష్ణ పార్ధు గ్రాడ్యుయేషన్ పట్టా అందుకోవడం జరిగింది.. అలాగే ఈ ఫంక్షన్ కి స్టూడెంట్స్



ఏ కాకుండా తల్లిదండ్రులు కూడా హాజరై చాలా విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

## సమస్యల పరిష్కారంలో సర్పంచ్ కృషి అభినందనీయం

**పంచాయతీ అభివృద్ధిలో సర్పంచ్ రమణమ్మ సేవలు మరువలేనివి : ఎంపీటీసీ వనుము పద్మ, ట్రైకార్ మాజీ డైరెక్టర్ లోవరాజు**

**చింతపల్లి , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** గడిచిన ఐదేళ్ల కాలంలో కిటుముల పంచాయతీ సర్పంచ్‌గా గెమ్మెల రమణమ్మ అందించిన సుపరిపాలన అభినందనీయమని ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు వనుము పద్మ కొనియాడారు. పదవీ కాలం విజయవంతంగా ముగిసిన సందర్భంగా శనివారం చింతపల్లిలో సర్పంచ్ రమణమ్మను ఎంపీటీసీ పద్మ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు ఘనంగా సత్కరించారు. దుశ్శాలువాలు కప్పి, పూలమాలలతో ఆమెను గౌరవించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పద్మ మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైకాపా పాలనలో మునుపెన్నడూ లేని విధంగా కిటుముల పంచాయతీ అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి సిమెంటు రహదారుల నిర్మాణం, ప్రజల చిరకాల వాంఛ అయిన తాగునీటి సమస్య పరిష్కారానికి రమణమ్మ ప్రత్యేక చొరవ చూపి అధిక నిధులు కేటాయించారని గుర్తుచేశారు. కేవలం నిధులు వెచ్చించడమే కాకుండా, చేపట్టిన ప్రతి పనిలోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఆమె పర్యవేక్షించడం గర్వకారణమన్నారు. ట్రైకార్ మాజీ డైరెక్టర్, వైకాపా నేత సుర్ల లోవరాజు మాట్లాడుతూ.. రమణమ్మ మహిళ



అయినప్పటికీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. మారుమూల గ్రామాల్లో సైతం పర్యటించి, వ్యక్తిగతంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించడంలో ఆమె ముందున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ఆమె చేసిన కృషి ఫలితంగానే నేడు ప్రజల నుంచి ఈ స్థాయిలో ఆదరణ లభిస్తోందని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు వనము పోతురాజు, వార్డు సభ్యులు రాధాకృష్ణ, సుందర్, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు సన్యాసిరావు, పంచాయతీ కార్యదర్శి జగదీష్, యువజన విభాగం అధ్యక్షుడు పండుతో పాటు పలువురు కూటమి నాయకులు, పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఐఏఎస అధికారి శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా అధ్యక్షతన డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్. నెం.03, బీసీ సంక్షేమ (ఎఫ్) శాఖ, ఫిబ్రవరి 19 వతేదీ మేరకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా అధ్యక్షతన ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు బీసీ సంక్షేమ శాఖ సంచాలకులు డా. ఏ. నాగార్జున తెలిపారు.స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లు మరియు వారి వెనుకబాటుతనంపై అనుభవాధారిత పరిశోధన నిర్వహించేందుకు ఈ కమిషన్ ఏర్పాటైందని, సుప్రీంకోర్టు సూచించిన ట్రిపుల్ టెస్ట్ నిబంధనలకు అనుగుణంగా ఈ కమిషన్ పనిచేస్తుందని తెలిపారు.ఈ నేపథ్యంలో సంబంధిత అంశాలపై అవగాహన కలిగిన వ్యక్తులు, సంస్థలు తమ మెమోరాండాలు/వినతిపత్రాలను వాస్తవ ఆధారాలతో సమర్పించవచ్చని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం, 1వ అంతస్తు, మొఘల్రాజపురం, విజయవాడ లో గల డెడికేటెడ్ కమిషన్ కార్యాలయం లో కార్యాలయ పని దినాల్లో ఉదయం 10.00 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ప్రత్యక్షంగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా 30-04-2026 లోపు పంపించవచ్చునని తెలిపారు.ఇమెయిల్ ద్వారా apbcdedicatedcommission2026@gmail.com కు పంపించాలని సమర్పణలు పూర్తి వివరాలు, ధృవీకరణ పత్రాలతో ఉండాలని, గడువు తర్వాత వచ్చినవి సాధారణంగా పరిగణనలోకి తీసుకోబడవని స్పష్టం చేశారు.

## ఏప్రిల్ 6 బిజేపి 47వ స్థానిక దినోత్సవం సందర్భంగా
## మన ఊరు మన జెండా నిర్వహించాలి - రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

**గాజువాక , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** గాజువాక పాతకర్నవానిపాలెం శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో ఆదివారం జరగనున్న బిజేపి చినగంట్యాడ మండలం కార్యశాలకు ముఖ్య అతిథిగా రమ్మని రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి విశాఖ విమానాశ్రయానికి వెల్లి ఆహ్వానం పలికిన బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు, జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు , కార్యదర్శి బొత్స సురేష్, రవిరాజు తదితరులు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యశాలు ఆదివారం గాజువాక నియోజకవర్గంలో కొత్తగాజువాక, చినగంట్యాడ,నాతయ్యపాలెం మొత్తం మూడు చోట్ల జరగనున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ,పార్టీ సిద్ధాంతాలను,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అవసరమైన అవగాహన ఇటువంటి కార్యశాల ద్వారా పార్టీలో చేరిన నూతన కార్యకర్తలకు వక్తలు తెలియజేస్తారని అన్నారు. అదేవిధంగా ఏప్రిల్ ఆరవ



తేదీ భారతీయ జనతా పార్టీ స్థాపించిన రోజు సందర్భంగా నియోజకవర్గంలో ప్రతి వార్డులో మన ఊరు మన జెండా కార్యక్రమం ద్వారా కనీసం రెండు జెండాలు చొప్పున ఎగురవేయాలని రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ సూచించారని తెలిపారు. బిజేపి 47వ స్థాపక దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.





**విశాఖ నగరం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం శనివారం తులసి దళఅర్చన అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ పూజ సేవలో ఇద్దరు ఉభయ దాతలు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు : విశాఖ సిటీ , ఏప్రిల్ 04 (మనసులో మాట)**

## బి.ఆర్ నాయుడు ను టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించాలి

**తిరుమల పవిత్ర ను కాపాడాలి : బొడ్డేడ ప్రసాద్ డిమాండ్**

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు తిరుమల పవిత్రతను కాపాడేందుకు బి.ఆర్.నాయుడు ని వెంటనే టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో అనకాపల్లి దేవుని గుమ్మం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథులు గా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజ కవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు, నర్సీపట్నం నియోజ కవర్గం పరిశీలకులు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి,రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి మలసాల కుమార్ రాజా, రాష్ట్ర కార్యదర్శి పాయక రావుపేట నియోజకవర్గం పరిశీలకులు దంతులూరి దిలీప్ కుమార్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ తిరుమల పవిత్రత ను కాపాడాలని,టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన వివాదాస్పద ఘటనలు,ఆరోపణలు దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.




తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక అని,అలాంటి పవిత్ర సంస్థకు నాయకత్వం వహించే వ్యక్తి పై వస్తున్న ఆరోపణలు భక్తుల మనోభావా లను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన ఘటనలు, వివాదాలు తిరుమల క్షేత్ర గౌరవాన్ని దిగజార్చేలా ఉన్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో బీఆర్ నాయుడు ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ప్రసాద్ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వంటి పవిత్ర సంస్థకు చైర్మన్‌గా ఉన్న వ్యక్తి ప్రవర్తన ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయ కూడదని, కానీ ప్రస్తుత పరిస్థితులు భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి,బీఆర్ నాయుడు ని టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించి,ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు. తిరుమల పవిత్రత,భక్తుల విశ్వాసం కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని,దీనిపై రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్లు, ఎంపీపీలు,జడ్పిటిసిలు,వార్డు అధ్యక్షులు, వివిధ అనుబంధ విభాగాలఅధ్యక్షులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసం నడుమ వైసిపి సర్పంచులకు ఆత్మీయంగా సత్కరించిన అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**అరకులోయ , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** ఇటీవల పదవి కాలం పూర్తి చేసుకున్న అరకులోయ నియోజకవర్గం చెందిన సర్పంచులకు అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో గల స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అరకులోయ నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచుల పదవి కాలం పూర్తయిన సందర్భంలో భాగంగాలిమాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అరకులోయ పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు చింతలపూడి వెంకటరమణ, అరకులోయ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బాణాల శ్రీనివాస్,ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,శాసన మండలి సభ్యులు కుంభా రవిబాబు,రాష్ట్ర ఎస్టి సెల్ మహిళ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,అరకులోయ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ లతో అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కలిసి ప్రశంసా పత్రాలను అందజేసి,దుస్సాలువతో సన్మానించి,అభినందనలు తెలియజేశారు. సన్మాన కార్యక్రమానికిముందుగా రెండు రోజుల క్రితం ములియాపుట్టు గ్రామ పంచాయతీ సర్పంచ్ సుబ్బారి చంటమ్మ మృతికి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని,రాబోయే ఎన్నికల్లో మరో మారు విజయ దుంభి మోగించాలని కోరారు. త్వరలోనే పదవి విం´మణ చేసిన సర్పంచులతోపలుపార్టీపదవులు నియమిస్తామని తెలిపారు.ఈ



కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య,ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టి సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్, వైసీపీ అల్లూరి సీతా రామరాజు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవి ప్రసాద్,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్,వైసీపీ అరకులోయ నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ పాంగి విజయ్,పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచులు, ఎంపీపీలు,ఎంపీటీసీలు, జిల్లా, మండల, పంచాయితీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయాల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..అందుతున్న సేవలపై నేరుగా ప్రజలకే ఫోన్

**శ్రీకాకుళం , ఏప్రిల్ 04 (మనసులో మాట) :** ప్రభుత్వ సేవలు ప్రజలకు పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా అందాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. శనివారం పాతపట్నం పర్యటనలో భాగంగా ఆయన పాతపట్నం సచివాలయం-1ను ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయంలోకి ప్రవేశించిన వెంటనే సిబ్బంది హాజరు పట్టీని స్వాధీనం చేసుకున్న కలెక్టర్, ఉద్యోగుల హాజరును స్వయంగా పరిశీలించారు. కొందరు సిబ్బంది ఫీల్డ్ డ్యూటీలో ఉన్నట్లు తెలుసుకున్న ఆయన, వారి కదలికలను ధ్రువీకరించేందుకు మూమెంట్ రిజిస్టర్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయానికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ వినూత్నంగా స్పందించారు. ఇటీవల పి జి ఆర్ ఎస్ ద్వారా పరిష్కరించబడిన రెండు దరఖాస్తులను యాదృచ్ఛికంగా ఎంచుకుని, నేరుగా ఆ దరఖాస్తుదారులకు ఫోన్ చేశారు. వారికి అందిన సేవల నాణ్యత, సిబ్బంది స్పందనపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు తమ సమస్యలు సకాలంలో పరిష్కారమయ్యాయని, సచివాలయ



సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలపడంతో కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. సచివాలయం పనితీరుపై సానుకూలత వ్యక్తం చేసిన కలెక్టర్, ప్రజల సమస్యల పట్ల ఇదే విధమైన అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రతి దరఖాస్తును బాధ్యతగా స్వీకరించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అంతర్జాతీయ ప్రమాణాలతో నేరాలను అదుపు చేసేందుకు

# ఏటా రూ 100 కోట్లు కేటాయించడం శుభపరిణామం



- దాతలు సహాకారంతో పోలీసు స్టేషన్లకు రూ 70 లక్షలతో 7 వాహనాలు ఒకేరోజు అందించడం చారిత్రాత్మకం
- ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్ సారధ్యంలో దాతలు సహాకారంతో 7 వాహనాలు అందించడం స్ఫూర్తిదాయకం
- జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




**ఏలూరు ఏప్రిల్ 4 (మనసులో మాట) ..** ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్, చిర్రి బాలరాజు, ఏలూరు రేంజి ఐజి జి.వి.జి.అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, ఎపి వడ్డి కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏపియస్ఆర్టీసీ విజయవాడ-2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించి, ఏడు పోలీసు స్టేషన్లకు వాహనాలను అందించారు.
జిల్లాలో ఏడు పోలీసు స్టేషన్లకు వాహనాలు అందించిన దాతలను మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టరు, ఏలూరు రేంజి ఐజి, జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానిశీచారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో నేరాలను తగ్గించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఏటా రూ 100 కోట్లు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. దాతలు సహాకారంతో జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లకు 7 వాహనాలు ఒకేరోజు అందించడం మంచి రికార్డు అని, అందులో 6 వాహనాలు ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, 1 వాహనం చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సారధ్యంలో దాతలు సహాకారంతో అందించడం మసందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. నేరాలు జరగకుండా ముందు జాగ్రతలు తీసుకోవడం ప్రతి ఒక్కరూ సమాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. దాతలు సహాకారంతో ఏలూరు జిల్లాకు ఇప్పటివరకు 19 వాహనాలు దాతలు అందించడం భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదని మన రాష్ట్రంలో ఏలూరు జిల్లా జరగడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఏలూరు జిల్లాలో జాతీయ రహదార్లు ఎక్కువగా ఉన్నాయని, పోలీసు పెట్రోలింగు వాహనాలు చాలా అవసరం అని రాష్ట్రప్రభుత్వం తరపున వాహనాలు వచ్చేలా కృషిచేస్తానని అన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు సారధ్యంలో ఒకేరోజు 6 వాహనాలు, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ 1 వాహనం సమకూర్చడం అందించడం అభినందనీయం, ఆదర్శనీయం అన్నారు. మొత్తం 7 వాహనాలకు రూ 70 లక్షలు రూపాయలు దాతలు అందించడం అద్భుతమని అన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ సారధ్యంలో ఏలూరు జిల్లా అన్ని రంగాల్లో మంచి ప్రగతిని సాధిస్తున్నారని ఈ సందర్భంగా ఇరువురిని మంత్రి అభినందించారు. ఈ మధ్య మా నియోజకవర్గంలో ఒక దొంగతనం జరిగిందని ఫిర్యాదు చెయ్యగా దొంగఇంటికి దొంగకన్నా ముందుగా పోలీసులు వచ్చారని ఆ దొంగ ఆశ్చర్యపోయాడని అన్నారు. లక్నో రాష్ట్రం నుండి దొంగలు వచ్చి ఈ ప్రాంతంలో దొంగతనం చేశారని, పోలీసులు ఆ రాష్ట్రం వెళ్ళి వస్తువులను, సొమ్మును కొద్ది రోజుల్లోనే రికవరీలు చేసి, బాధితులకు అందించి పోలీసులు శభాష్ అనిపిస్తుకున్నారని అన్నారు.



# తిరుమల పవిత్రతను కాపాడండి

- టీటీడీ చైర్మన్ పదవి నుండి బీఆర్ నాయుడిని తొలగించాలి
- బాలాజీపేట జంక్షన్ వద్ద వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన ఆధ్వర్యంలో నిరసన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** తిరుమల తిరుపతి దేవస్థానాల పవిత్రతను కాపాడాలని, టీటీడీ చైర్మన్ పదవి నుంచి బీఆర్ నాయుడిని వెంటనే తొలగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున డిమాండు చేశారు. శనివారం తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం స్థానిక బాలాజీపేట సెంటర్ వద్ద తూర్పు గోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ అధ్యక్షతన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వ్యవహార శైలిపై ఆయనను వెంటనే టీటీడీ చైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండు చేస్తూ వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
గ్రామంలోని కనకదుర్గమ్మ ఆలయంలో కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన వ్యవహార శైలితో టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్నాడని, ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ నాయుడిని టీటీడీ చైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించి టీటీడీ పవిత్రతను కాపాడాలని వైఎస్ఆర్సీపీ నాయకుల డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు గోందేశీ శ్రీనివాసరెడ్డి, నక్కా రాజబాబు, గిరిజాల బాబు, మింది నాగేంద్ర, డబ్బింగ్ రమేష్, బొప్పన సుబ్బారావు, చెరుకూరి సత్యనారాయణ, పెయ్యల రాజేష్, చాప రాజా, చింతపర్తి రాంబాబు, పుచ్చ గోవింద్ రెడ్డి, బొమ్మ శీను, పగడం లక్ష్మణరావు, దేవులపల్లి సరిత రాణి, సయ్యద్ రుఖియా, వెలగల కళ్యాణి రెడ్డి, పట్టపగలు వెంకట లక్ష్మి, పసుపులేటి దేవి, కోమిరిశెట్టి ధనమ్మ, పుచ్చ ప్రసన్న, సద్గుణ రామారెడ్డి, చొల్లంగి సత్యగిరి, దాసరి ధర్మ, ఓదూరి రామకృష్ణ, అయినవిల్లి వెంకటేశ్వరరావు, మోత పావన మూర్తి, చిలుకూరి రామకృష్ణ, పున్నమ్మరాజు వీరాజు, కంభం సుబ్బారెడ్డి, దాకే శ్రీను, పరిమళ నాని, పరిమళ బాబీ, కోటిపల్లి రవి, బీధం రాజు, చీరా రాజు, నాగిరెడ్డి మోహన్, తోడేటి రాజా, తోడేటి రాహుల్, సర్కార్ బాషా, కోల్లి వెంకటరత్నం, మరదాపు శేఖర్, శిరసపల్లి శంకరరావు, దారపు రామకృష్ణా రెడ్డి, కదలి రాంబాబు, కొల్లి నానీబాబు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ తో వర్మ భేటీ..

**పిఠాపురం (మనసులో మాట) ఏప్రిల్ 4 :** కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.యన్. వర్మ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. కలెక్టరేట్‌లో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, స్థానిక సమస్యలపై ఈ సందర్భంగా చర్చించారు. నూతన కలెక్టర్ నాయకత్వంలో జిల్లా ప్రగతి పథంలో పయనిస్తుందని వర్మ ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# జలధార ప్రాజెక్టుతో చెరువుల పునరుద్ధరణ

- వర్షాకాలానికి 100 శాతం నీటి నిల్వ లక్ష్యం - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** జలధార ప్రాజెక్టు ప్రతిపాదిత పనులలో భాగంగా శనివారం కోరుకొండ మండలం రాజవరం గ్రామ చెరువును జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జలధార కార్యక్రమం ద్వారా జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల పునరుద్ధరణతో పాటు వాటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జలధార కార్యక్రమానికి సంబంధించి జి.ఓ.ఎంఎస్ నెం.10 ను 04 ఏప్రిల్ 2026న జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఏప్రిల్ 6న ప్రారంభించనున్నారని తెలిపారు. జిల్లాలో భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత అనే లక్ష్యంతో ఈ నెల 6 నుండి జూలై 14 వరకు 100 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 850 మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉండగా, వాటిలో 42 ప్రాంతాలలో చెయిన్ లింక్ విధానంలో సుమారు 300 పైగా చెరువులను అనుసంధానం చేసి నీటిని సమర్థంగా వినియోగించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా మిగిలిన సుమారు 550 చెరువులను విడివిడిగా నీటితో నింపేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి వివరించారు. దీని ద్వారా భూగర్భ జలాల మట్టాన్ని గణనీయంగా పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్షాకాలం నాటికి జిల్లాలోని అన్ని చెరువులు 100 శాతం నీటితో నిండేలా చర్యలు తీసుకోవాలని, అందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జలవనరుల శాఖ, డ్వామా, భూగర్భ జల శాఖల సమన్వయంతో పనులు చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో పంచాయతీ రాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ గ్రామ స్థాయిలో పనులను గుర్తించి వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, శాస్త్రీయ పద్ధతుల్లో ట్యాంకుల మ్యాపింగ్, జలసంబంధ విశ్లేషణ, యాక్షన్ ప్లాన్ రూపకల్పన, అమలు మరియు పర్యవేక్షణ చర్యలను చేపడతామని తెలిపారు. ఏపీ డబ్ల్యూఆర్ఐఎంఎస్ ఆధారంగా ఉపగ్రహ చిత్రాలతో ట్యాంకుల అనుసంధానం, నీటి వినియోగ విశ్లేషణ చేపట్టనున్నట్లు చెప్పారు. నీటి వినియోగదారుల సంఘాల భాగస్వామ్యంతో నీటి బడ్జెట్ తయారీ, సూక్ష్మ నీటిపారుదల పద్ధతుల అమలు, చెక్ డ్యామ్‌లు, వ్యవసాయ చెరువుల నిర్మాణం వంటి చర్యలు చేపట్టి నీటి సంరక్షణను బలోపేతం చేస్తామని తెలిపారు. పర్యటన నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు చైన్ లింక్ చెరువులు నీటితో అనుసంధానం చెయ్యాల్సి వాటిపై మ్యాప్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల అధికారి వై శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ డీఈ పురుషోత్తం దొర, ఏఈ జగదీష్ లు, వాటర్ యూజర్ అసోసియేషన్ చెరువు అధ్యక్షుడు ఎం విజయకుమార్, ఇంచార్జి తహసీల్దార్, స్థానిక నాయకులు ఎం శ్రీనివాస్, ఏ ప్రదీప్, ఏ సురేష్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లాలో జెసి నిశాంతి సేవలు మరవలేనివి -కలెక్టర్







**అమలాపురం(మనసులోమాట) ఏప్రిల్ 4:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ గా టి నిషాశీతి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తనదైన శైలిలో పలు కార్య క్రమాలను విజయవంతం గా నిర్వహించి యోగాంధ్ర ద్వారా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు, ఈ ఆఫీస్, మీ కోసం కార్యక్రమాలను రాష్ట్రస్థాయిలో ముందం జలో నిలుపుతూ జిల్లాపై చెరగని ముద్ర వేశారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ గా టి నిశాంతి పదోన్నతి పొంది, అల్లూరి సీతారామరాజు జిల్లాకు కలెక్టర్‌గా వెళ్తున్న సందర్భంగా ఆమెకు జిల్లా యంత్రాంగం వీడ్కోలు సభను నిర్వహించి ఆమె జిల్లాకు అందించిన విశేషమైన సేవలను గురించి పలువురు ప్రశం సించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారంలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిశాంతి చూపిన చొరవ అమోఘమనీ, క్లిష్టమైన సమయాల్లో కూడా శాంతియుతంగా ఉంటూ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ఆమె ప్రత్యేకతని జిల్లాస్థాయి అధికారుల పట్ల ఆమె చూపించే గౌరవం, సిబ్బందికి ఇచ్చే మార్గదర్శకత్వం అందరికీ ఆదర్శనీయమని ప్రశంసనీయ మన్నారు. ఈ రోజు మన జిల్లాకు ఇది ఒక విధంగా గర్వకారణం, మరో విధంగా కొంచెం వెలితిగా అనిపించే సందర్భమని మన జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి తన అద్భుతమైన పనితీరుతో పదోన్నతి పొంది, ఏ ఎస్ ఆర్ జిల్లాకు జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టడానికి వెళ్తున్నారన్నారు. సుమారు 21 నెలలు జాయింట్ కలెక్టర్ గా జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు ముఖ్యం గా రెవెన్యూ విషయాల్లో, భూ సమస్య ల పరిష్కారం లో మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె చూపిన చొరవ అమోఘమన్నారు. రెవెన్యూ క్రీడలు రెవిన్యూ క్విజ్ పోటీలు, రెవెన్యూ కేర్ ఓపెన్ హౌస్ కార్యక్రమాలు ప్రారంభించి తనదైన ముద్ర వేశారన్నారు. తీర ప్రాంతం లో వాతావరణ పరిస్థితులను అంచనా వేసేందుకు రాడారు వ్యవస్థ ఏర్పాటుకు ఆమె కృషి చేశారని త్వరలో రాడార్ కేంద్రం రానున్నదని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్గా నాకు పరిపాలనలో ఆమె నమ్మ కమైన బలంతో కుడిభుజం లా నిలిచారన్నారు. క్షేత్రస్థాయిలో సమస్య ఏదైనా, ఆమె ఉన్నారనే ధైర్యం నాకు ఉండేదన్నా రు. జాయింట్ కలెక్టర్ పదోన్నతి పొంది జిల్లా కలెక్టర్‌గా వెళ్లడం మనం దరికీ గర్వకారణమన్నారు. ఒక పరిపాలనా అధికారికి ఉండాల్సిన సహనం, చాక చక్యం ప్రజల పట్ల మమకారం కలగలిసిన వ్యక్తిత్వం ఆమెదన్నారు. రెవెన్యూ పౌరసరఫరాల యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడంలో ఆమె చపిన చొరవ అసాధారణమ ని ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను, 'రీ-సర్వే' కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా భావించి శరవే గంగా నిర్వహి స్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హు లైన ప్రతి ఒక్కరికీ చేరాలనే లక్ష్యంతో ఆమె పగలు, రాత్రి శ్రమించారన్నారు. ముఖ్యంగా పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ గృహనిర్మాణ పథకాల్లో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను తన మేధ స్సుతో అధిగమించి, మీకోసం రీ సర్వే వంటి ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో మన జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ జాయింట్ కలెక్టరు చేయని విధంగా ఎన్నో వినూత్న కార్యక్ర మాలు చేపడుతూ శభాష్ అనిపించుకుంటూ ప్రజల మన్ననలు చూర గొన్నా రన్నారు. రెవెన్యూ తో పాటు వివిధ సంక్షేమ శాఖలు కార్యకలాపాలలో కీలక నిర్ణయాలు తీసుకుం టూ అధికారులకు ఆమె దిక్సూచిగా వ్యవహరించా రన్నారు రెవెన్యూ పరిపాలన రీ సర్వే పౌరసరఫరా లు ధాన్యం కొనుగోలు అంశాలలో అంకితభావం జవాబుదారితనంతో వ్యవహరిస్తూ జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపారన్నారు.
ఈ జిల్లాను విడిచి వెళ్తున్నా, ఆమె వేసిన అభివృద్ధి ముద్ర ఇక్కడే ఉంటుందన్నారు ఒక కలెక్టర్‌గా మీరు వెళ్లే జిల్లాలో కూడా ఇదే తరహా అంకితభావంతో పని చేసి, ఆ జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తారని నాకు నమ్మ కం ఉందన్నారు. ఆమె భవిష్యత్తు ప్రయాణం మరింత సుఖమయంగా, విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించా రు. పదోన్నతి అనేది ఆమె నిరంతర కృషికి లభించిన గుర్తింపని మీరు వెళ్లే ఏ ఎస్ ఆర్ జిల్లా మీ నాయకత్వం లో మరిన్ని విజయాలు సాధించాలని మన స్ఫూర్తి గా కోరుకుంటున్నాన న్నారు. మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఆమెకు నా హృద యపూ ర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియ జేశారు.
పదోన్నతి పొంది జిల్లా కలెక్టర్‌గా వెళ్తున్నానన్న సంతోషం ఒకవైపు ఉన్నా, ఇంతకాలం నన్ను ఒక కుటుంబ సభ్యురాలుగా ఆదరించారని పదోన్నతి పై జిల్లా కలెక్టర్గా వెళుతున్న నిశాంతి అన్నారు. అనంతరం నిశాంతి మాట్లాడుతూ క్లిష్ట సమయాల్లో కలెక్టర్ మహేష్ కుమార్ చూపిన శాంతి, సమస్యలను పరి ష్కరించే వారి శైలి నుండి నేను ఎంతో నేర్చుకున్నానన్నారు. ఈ రోజు నేను జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేప ట్టడానికి సిద్ధంగా ఉన్నానం టే, దానికి వారు నాకు ఇచ్చిన స్వేచ్ఛ, నేర్పిన అనుభవమే కారణమ న్నారు. జిల్లాలో నేను సాధించిన విజయాలన్నీ నా ఒక్కడివి కావనీ మనందరి టీమ్ వర్క్ అన్నారు. రీ-సర్వే పనుల సమయంలోనూ, భూ సమస్యల పరిష్కారం లోనూ తహసీల్దార్లు, ఆర్డీవోలు కింది స్థాయి సిబ్బంది చూపిన అంకిత భావం అసాధారణమన్నా రు పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీలో ఆశిం చిన ఫలితాలు సాధించ డానికి క్షేత్రస్థాయిలో సిబ్బంది చేసిన కృషే మూలమన్నారు. జిల్లా ప్రజల నుండి నాకు అపారమైన గౌరవం దక్కిందని "మీకోసం " వంటి కార్యక్రమాల్లో వారి కళ్లల్లో చూసిన ఆశ, సమస్య పరిష్కారమైన ప్పుడు వారి ముఖాల్లో కనిపించిన నవ్వు నాలో ఎప్పుడూ ఒక కొత్త ఉత్సాహాన్ని నింపేవ న్నారు. ప్రజలకు సేవ చేయడం కంటే గొప్ప తృప్తి ఏదీలేదని స్థానికంగానేను అనుభవ పూర్వకంగా తెలుసుకున్నానన్నారు. నేను ఇక్కడి నుండి వెళ్తు న్నాననీ కానీ ఇక్కడి జ్ఞాపకాలను, ఇక్కడ నేర్చుకున్న అనుభవాన్ని నా వెంట తీసుకువెళ్తున్నా నన్నారు. ఒక అధికారిగా ఏ జిల్లాలో ఉన్నా, ప్రజల శ్రేయస్సే పరమావధిగా పనిచేస్తానని అందరికీ మాట ఇస్తున్నానన్నారు.
నన్ను ఇంతగా గౌరవించి, అభినందించిన మీ అంద రికీ మరోసారి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. భవిష్యత్తులో కూడా మ నందరం ఇదే స్ఫూర్తితో ప్రజా సేవలో కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి మమ్మీ, భాగ్యవతి, జిల్లాస్థాయి అధికారులు డిఎస్ఓ ఉదయభాస్కర్ ఆర్టీవో డి శ్రీనివాసరావు, ఏవో కాశీ విశ్వేశ్వరరావు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులను పరిశీలించిన కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** పేద, మధ్య తరగతి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కమ్యూనిటీ హాల్ నందు వసతులను కల్పించాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. శనివారం ఉదయం ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో ఆయన పర్యటించారు. 18వ వార్డు కొండా వారి వీధిలో రూ.10 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అత్యంత నాణ్యతతో పనులను చేపట్టాలని సూచించారు. వీలైనంత త్వరగా భవనాన్ని వినియోగంలోకి తీసుకురావలసిందిగా ఆదేశించారు. ఆయన వెంట ఈఈ మాధవి, ఎంహెచ్ఓ వినూత్న, ఇతర సిబ్బంది ఉన్నారు.

# శాటిలైట్ సిటీ ఉన్నత పాఠశాలలో కల్చరల్ అండ్ స్పోర్ట్స్ వీక్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** జిల్లా సమగ్ర శిక్ష కల్చరల్ అండ్ స్పోర్ట్స్ వీక్- 2026 కార్యక్రమంలో భాగంగా స్థానిక శాటిలైట్ సిటీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కోకో, కబాడీ వాలీబాల్, క్రికెట్, చెస్ పోటీలను నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. అదే విధంగా కల్చరల్ విభాగంలో కూచిపూడి, సోలో, గ్రూప్ డాన్స్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయిని ప్రశాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ఎంసీ చైర్మన్ గెద్దాడ కృష్ణ, వైస్ చైర్మన్ వెలుగుబంటి దుర్గారావు, జిడ్డు శ్రీనివాస్, స్టాఫ్ సెక్రటరీ డీ రాముడు, మహిళా ప్రతినిధి వ్యాయామ ఉపాధ్యాయురాలు జీ ఉమారాణి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, వీరబాబు, సునీల్, ఆంటోనీ, శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



## ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి దోహదపడుతున్న ప్రజా దర్బార్

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎంత గానో దోహదపడుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం కాకినాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కొండబాబు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించి బాధితుల నుండి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించడం వలన ప్రజల సమస్యలు తక్షణ పరిష్కారానికి వీలు కలుగుతుందని, ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరిగే అవసరం లేకుండా తక్షణమే వాటి పరిష్కారానికి వీలు కలుగుతుందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డివిజన్ ఇన్చార్జులు ఎన్డీఏ కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ కుటుంబ సభ్యుల పూజలు...



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** కరప మండలం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సతీమణి, వారి ఇద్దరు పిల్లలు, అలాగే సుభాష్ తల్లి తండ్రి కాశీ వారాహికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరప మండలం కొరుపల్లిలో ఉన్న అమ్మవారి ఆలయానికి శనివారం విచ్చేసారు. తాము ఓ మంచి కార్యక్రమం జరగాలని కోరుకోవడంతో ఆ కార్యక్రమం జరిగిందని అందుకోసమే ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు మంత్రి సుభాష్ తండ్రి సత్యం తెలిపారు .ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబు, అర్చకులు చెరుకూరి సుబ్బన్న వారికి శేష వస్త్రాలు, ప్రసాదంతో పాటు పట్టుచీర బహుకరించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు

## గోదావరి బాలోత్సవం ఆధ్వర్యంలో.. 6న కెరియర్ గైడెన్స్ అవగాహనా సదస్సు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** 'గోదావరి బాలోత్సవం' ఆధ్వర్యంలో ఈ నెల 6 వ తేదీ ఉదయం 10 గంటలకు తాడితోట జంక్షన్ లో గల సంహిత కన్వెన్షన్ హాల్ ( సంహిత డిగ్రీ కాలేజీ ) లో కెరియర్ గైడెన్స్ పై జిల్లా స్థాయి అవగాహనా సదస్సు జరుగుతుందని బాలోత్సవం ఆర్గనైజింగ్ సెక్రటరీ పీ తులసి తెలియజేశారు. ఈ అవగాహనా సదస్సుకు ప్రముఖ విద్యావేత్త, ఇప్పటికే అనేక రకాల కాంపిటేటివ్ పరీక్షలకు వేల మందికి శిక్షణను ఇచ్చిన మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ముఖ్య వక్తగా హాజరయ్యి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పిస్తారని ఆమె తెలిపారు. ఈ మేరకు తులసి ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో తరువాత ఏమి చదవాలి, ఏ గ్రూపు తీసుకోవాలి, ఏ రంగంలో తమ కెరియర్ను సెట్ చేసుకోవాలి అనే అంశాలలో అవగాహన కల్పించడం కోసం ఈ అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. కేవలం బైపీసీ, ఎంపీసీ లేదా ఇంజనీరింగ్, మెడిసిన్, ఐఐటీ, జేఈఈ వంటి కొన్నింటి గురించి మాత్రమే ఆలోచిస్తున్నారని, ఇవి మాత్రమే కాక ఇంకా అనేక రకాల గ్రూపులు, వృత్తి విద్యా కోర్సులు ఉన్నాయని, విభిన్నమైన రంగాలలో మన అభిరుచులకు తగ్గట్టు మన కెరియర్ను సెట్ చేసుకునే అవకాశాలు ఉన్నాయని ఆమె అన్నారు. వీటన్నింటి పట్ల తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఈ అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు తప్పకుండా ఉపయోగించుకోవాలని తులసి కోరారు.

## టీటీడీ చైర్మన్ పదవి నుంచి బిఆర్ నాయుడిని తొలగించండి..

**- వైఎస్ఆర్ సీపీ వివిధ విభాగాల నాయకుల డిమాండు**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** హిందువుల అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ పదవి విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రాజకీయ సామాజిక వర్గాల్లో తీవ్ర దుమారం లేపిన తరుణంలో అవినీతి ఆరోపణలు, మచ్చలేని వ్యక్తులను మాత్రమే ఆ పవిత్ర బాధ్యతలు అప్పగించాలని వైఎస్ఆర్ సీపీ వివిధ విభాగాల నాయకులు డిమాండు చేశారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎంపీ, వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్, వైసీపీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి గంగాధర రావు ఆధ్వర్యంలో స్థానిక కంబాల చెరువు సమీపంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక గాంధీ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వాసంశెట్టి గంగాధరరావు మాట్లాడుతూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఒక మహిళతో అసభ్యకరంగా వ్యవహరించిన తీరు చాలా అభ్యంతరకరమన్నారు. అలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని ఇంతకాలం పదవిలో కొనసాగించడం శోచనీయమన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి వున్న తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిలో ఆయనను ఇంకా కొనసాగించడంపై అనేక అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల పవిత్రతను కాపాడాల్సింది పోయి అటువంటి వ్యక్తిపై విచారణ చేయాలని, వాస్తవ విషయాలు ప్రజలకు తెలియచెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చైర్మన్ పదవిలో ఉన్న బీఆర్ నాయుడుని తక్షణమే తొలగించాలని, ఆధ్యాత్మిక కేంద్రమైన టీటీడీ బోర్డులో నైతిక విలువలు ఉన్న వారికే చోటు కల్పించాలని డిమాండు చేశారు. భక్తుల మనోభావాలు గౌరవించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వివాదాస్పద ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ నాయుడిని తక్షణమే చైర్మన్ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని, ఆయన వ్యవహారాలు, వ్యాపారాలపై విచారణ చేయాలని డిమాండు చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా భక్తి భావం కలిగిన వ్యక్తులకే ఈ పీఠం అప్పగించి, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న విషయాలు, ఆధారాలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలన్నారు. వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుర్రం గౌతమ్, మాజీ కార్పొరేటర్, వైఎస్ఆర్సీపీ మహిళా అధ్యక్షురాలు పోలు విజయలక్ష్మి, యువజన విభాగం సిటీ అధ్యక్షుడు బిల్డర్ చిన్న, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఆరే చిన్ని, వైయస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు సప్పా ఆదినారాయణ, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి వట్టికూటి కృష్ణవేణి, రాష్ట్ర ఎస్సీ నాయకుడు దాసి వెంకట్రావు, డివిజన్ ఇన్చార్జ్ నల్లమిల్లి సత్తిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్, వైఎస్ఆర్టీయూసీ సిటీ ప్రెసిడెంట్ డీ గౌరీ శంకర్, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, బీసీ నాయకుడు మార్గాని సురేష్, వార్డు ప్రెసిడెంట్ ఎస్ సత్తిరాజు, రేగుళ్ళబళ్ళ శ్రీధర్, చవ్వాకుల రంగనాథ్, మైనార్టీ సెల్ నాయకులు గౌస్, ఖాన్, కటకం చిన్న, వంగల మహాలక్ష్మి, కట్టా వెంకటేష్, తిరగాటి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కొనుగోలు పేరుతో మోసం

**- వృద్ధుడిపై దాడి చేసి బంగారం దోచుకున్న నలుగురు అరెస్టు**
**- కేసు దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను వినియోగించి నిందితులను గుర్తించిన బొమ్మూరు పోలీసులు**
**- మీడియాకు వివరాలు వెల్లడించిన బొమ్మూరు ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** గత నెల 18న సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో హుకుంపేట కు చెందిన బంటు బాబూరావు తన యాక్టివా స్కూటర్ పై హుకుంపేట సెంటర్ నుండి ఇంటికి వెళ్ళుచుండగా వెనుకవైపు నుంచి ఊరు, పేరు, తెలియని సుమారు 30 సంవత్సరాల వయస్సు గల ఒక మగ ఆ సామి, ఒక ఆమె కలసి బండిపై వచ్చి, బండి ఆపి మీరు ఇల్లు అమ్మేందుకు బేరం పెట్టినారు కదా.. ఇల్లు కొనుక్కును వ్యక్తి ఆవ రోడ్లో ఉన్నారని, అతనితో బేరం మాట్లాడడానికి రావాలని నమ్మించి, ఆవరోడ్లో ని కొబ్బరి తోటలో తీసుకుని వెళ్లి, ముఖంపై కొట్టి మెడలో గల సుమారు మూడు కాసుల బంగారపు ఆంజనేయస్వామి లాకెట్ తో గల బంగారు చైను, కుడి చేతి వ్రేళ్లకు గల సుమారు ఒక కాసు బరువు గల సాయిబాబా ఉంగరం, సుమారు ఒక కాసు బంగారం వెంకటేశ్వర స్వామి ఉంగరం లాక్కుని వెళ్లిపోయారు. ఈ ఘటనపై మార్చి 19న బాధిత బంటు బాబూరావు భార్య కృష్ణ వేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా బొమ్మూరు పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కి రాబడిన సమాచారం పై తూర్పు గోదావరి జిల్లా, సౌత్ జోన్ డీఎస్పీ ఎస్ భవ్య కిశోర్ పర్యవేక్షణలో, క్రైమ్ డీఎస్పీ సుభాష్ సూచనల మేరకు ఇన్స్పెక్టర్ ఆయన సిబ్బంది తో కలసి పై కేసులో దోపిడీకి పాల్పడిన నేరస్తుల పై సాంకేతిక పరిజ్ఞానాన్ని వుపయోగించి నేరస్తులను గుర్తించి, వారి కదలికల పై నిఘా ఉంచారు. ఈ నెల 3న మధ్యాహ్నం బొమ్మూరు కరెంట్ ఆఫీస్ వద్దకు నేరము చేసేందుకు రాగా వారిని అరెస్టు చేశారు. ఈ కేసులో బలవంతంగా లాక్కుని పోయిన బంగారు వస్తువులను స్వాదీన చేసుకున్నారు. గరగ శివ కృష్ణ (పిప్పర గ్రామం-గణపవరము మండలం), జాలపర్తి మేరి అలియాస్ బేబీ (కోరుమామిడి గ్రామం-నిడదవోలు మండలం), జవ్వాది శ్రీను (పిప్పర గ్రామం - గణపవరము మండలం), మావెల్ల సాయి లోకేష్ (పిప్పర గ్రామం-గణపవరము మండలం) లను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 19.94 గ్రాముల బంగారు చైను, 4.72 గ్రాముల బంగారు ఆంజనేయ స్వామి లాకెట్, 7.851 గ్రాముల బంగారు సాయిబాబా ఉంగరము, 4.727 గ్రాముల బంగారు వెంకన్న బాబు ఉంగరము స్వాధీనం చేసుకున్నారు. అలాగే నేరాలు చేసేందుకు ఉపయోగించిన యూనికార్న్ మోటార్ సైకిల్, గ్లామర్ మోటార్ సైకిల్, 4 సెల్ ఫోన్స్ ను స్వాధీనం చేసుకున్నట్టు ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు. ముద్దాయిలు అరెస్టు సమయములో ఇచ్చిన ఒప్పుకోలు ప్రకారము బొమ్మూరు, కొత్తపేట, రామచంద్రాపురం, పామర్రు, అయినవిల్లి, అనపర్తి, రాజమండ్రి 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరధిలో మరో 7 కేసులలో దోపిడీలకు పాల్పడినట్లు, అలా దొంగిలిశీచిన బంగారు వస్తువులను తాడేపల్లిగూడెంకు చెందిన గురజాడ ఆనంద్ కుమార్ అనే వ్యక్తికి అమ్ముతున్నట్లు తెలియజేశారు. అరెస్ట్ చేసిన ముద్దాయిలను శనివారం రాజమహేంద్రవరం 6వ ఏజేఎఫ్సీఎం కోర్టులో హాజరు పర్చనున్నట్టు తెలిపారు.

## కల్తీ పాలపై కట్టుదిట్టమైన చర్యలు

**- ప్రజల భాగస్వామ్యంతో నియంత్రణకు చర్యలు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** జిల్లాలో కల్తీ పాల ఘటనల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ, ఫుడ్ సేఫ్టీ విభాగాలు సంయుక్తంగా విస్తృత చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పశు సంవర్ధక అధికారి టీ శ్రీనివాస రావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కే సుప్రియ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 705 పాల నమూనాలను పరీక్షించగా, అందులో 15 నమూనాల్లో కల్తీ ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. వాటిలో 1 యూరియా, 8 డిటర్జెంట్, 2 మాల్టోడెక్ట్రిన్, 5 నాణ్యత ప్రమాణాలకు తగ్గని నమూనాలు ఉన్నట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తులపై ఆహార భద్రతా చట్టాన్ని అనుసరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22 నుండి జిల్లాలో ర్యాండమ్గా రాపిడ్ టెస్టులు నిర్వహిస్తూ కల్తీ పాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి వారం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ర్యాండమ్ గా రాపిడ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పాలు ఉత్పత్తి, సరఫరా, మార్కెటింగ్, ఇంటింటికి విక్రయాలు చేసే వారందరూ తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని స్పష్టం చేశారు. ఇందు కోసం స్థానిక పశు సంవర్ధక శాఖ లేదా సచివాలయ సిబ్బందిని సంప్రదించి తమ వివరాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాలు, అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న వారిని గుర్తించి, వారి పేర్లు నమోదు చేయించుకునేలా అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. ఇంటి వద్దనే లేదా విడిగా పాలు కొనుగోలు చేస్తున్న ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో కల్తీ పాల వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## నెల్లూరు బాలల చేత సర్కస్ - పట్టించుకోని అధికారులు



**ముమ్మిడివరం( మనసులో మాట) ఏప్రిల్ 4.** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమని చెప్పుకున్నప్పటికీ పేదల బ్రతుకుల్లో ఆ వెలుగు కనిపించకపోవడంతో తమ పిల్లలను చదువుకు బదులు సర్కస్ వంటి విన్యాసాలు చేయిస్తూ పొట్టకూటికోసం నెల్లూరు నుండి అంబేద్కర్ కోసం జిల్లాలో విన్యాసాలు చేస్తున్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్ళ పసుపులంక అంబేద్కర్ సెంటర్లో అమలాపురం కు చెందిన ఒక వ్యక్తి నెల్లూరు జిల్లా నుండి పలు కుటుంబాలను గ్రామాల్లో చిన్నపిల్లల చేత ప్రోగ్రామ్స్ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రోగ్రాం పై నిర్వాహకులను ప్రశ్నించడంతో చిన్నపిల్లలను ఈ ప్రోగ్రాం లో వినియోగించడం లేదని బొకాయించారు. ఈ వ్యవహారంపై స్థానిక ఎస్సై రవీంద్రబాబు కి సమాచారం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 15000 రూపాయలు వేస్తున్నప్పటికీ, పేద కుటుంబాలు వలస బాట పట్టడం తప్పడం లేదు. ప్రభుత్వ అధికారులు ఇటువంటి బాధితులు పట్ల బాధ్యత తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సర్వత్ర విమర్శిస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు జనగణన , కుల గణన చేస్తున్న తరుణంలో ఇతర జిల్లాల నుండి పేద కార్మికులు, కళాకారులు బాలలను రోడ్లపై విన్యాసాలు చేయిస్తూ బ్రతుకుతెరువు కోసం ప్రజల మధ్య ప్రాధేయపడడం ఎంతవరకు సమంజసమని పలువురు సామాజిక కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తీరును తీవ్రంగా ఖండిస్తున్నారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా డిజె సౌండ్ లు పెట్టి బాలల చేత ప్రోగ్రామ్స్ చేయించడానికి కారకలేని వారిపై చర్యలు తీసుకోవాలని సర్వత్ర డిమాండ్ చేస్తున్నారు.



## రాజధాని అమరావతి గా శాసనం చేయడం ఒక చరిత్ర

**- మాజీ కార్పొరేటర్ మాటూరి రంగారావు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ పార్లమెంట్ లో శాసనం చేయడం ముదావహం అని, ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని మాజీ కార్పొరేటర్ మాటూరి రంగారావు అన్నారు. స్థానిక సిటీ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ వీక్ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. విద్యార్థులకు అమరావతి రాజధాని.. అంశం పై పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రముఖుల వేష ధారణలతో అలరించారు. స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్స్ లో విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులు ఈ బాల సుంకయ్య, కేఎస్ డీవీ ప్రసాద్, ఉషా పద్మశ్రీ, వెంకట లక్ష్మి, అనంత లక్ష్మి, మౌనిక లను ప్రధానోపాధ్యాయులు పీ దుర్గా ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ గౌరీ శంకర్, డీ లక్ష్మీ నారాయణ, కే నాని బాబు, శ్రీ బాల, రాజేశ్వరి పాల్గొన్నారు.

## వేడుకగా నారాయణ విద్యార్థుల గ్రాడ్యుయేషన్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** నారాయణ ఆర్జేడీ-ఎన్ సీఎస్ అయ్యప్ప నగర్ బ్రాంచ్ లో ఈ -కిడ్జ్, ఈ-ఛాంప్స్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ ప్రిన్సిపాల్ నీరజ హాజరయ్యారు. అలాగే ఆర్ అండ్ డీ విభాగాధిపతులు సుస్మిత, మోహిని, బ్రాంచ్ ప్రిన్సిపాల్ సునీత సాగర్ కార్యక్రమాన్ని రూపొందిచారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి అతిథులు ప్రసంగించారు. విద్యలో మార్పు, ఆధునిక బోధనా పద్ధతులు, జ్ఞాన ప్రాముఖ్యతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కో ఆర్డినేటర్ హరిత, మాధురి విద్యా కార్యక్రమంపై వివరించి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల కట్టుబాటును వివరించారు. కార్యక్రమం విజయవంతంలో వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు సంపూర్ణ సహకారం అందించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం పట్ల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని అభినందనలను వ్యక్తం చేశారు. బ్రాంచ్ ప్రిన్సిపాల్ తల్లిదండ్రుల నిరంతర, సంపూర్ణ సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహనా సదస్సు

**- సీఐ వెంకటేశ్వరరావు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** కడియం మండలం మురమండ గ్రామంలో బస్టాండు వద్దనున్న అభయాంజనేయ ఆటో యూనియన్ సభ్యులకు సీఐ వెంకటేశ్వరరావు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే జరినామాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని అన్నారు. మారిన మోటార్ వాహనాల చట్టం ప్రకారం కఠిన శిక్షలు భారీ జరినామాలతో ఉన్నాయని, డ్రైవర్లు ఎప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించాలని, వాహనానికి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలన్నారు. ఎస్సై నాగ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పరిమితికి మించి వాహనంలో ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, ఏదైనా ప్రమాదం జరిగితే బాధితులు డ్రైవర్ పైనే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ప్రమాద బాధ్యత డ్రైవరే వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. డ్రైవరు ఎల్లప్పుడు మోటార్ వాహనాలు చట్టం నిబంధనలను తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యర్రంశెట్టి వీరబాబు, బొప్పన లోవరాజు, బూరా సత్యనారాయణ, ఏఎస్ఐ చుక్కల వెంకటరమణ, పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## జేగురుపాడు ప్రజా ప్రతినిధులకు సత్కారం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** అయిదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న కడియం మండలం జేగురుపాడు గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని శనివారం ఘనంగా సత్కరించారు. పంచాయతీ అభివృద్ధి అధికారి ఏ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్, ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, వార్డు సభ్యులను, అలాగే పదవులలో కొనసాగుతున్న ఎంపీటీసీలు నాగిరెడ్డి సూర్య రామకృష్ణ, ఆకుల సుధాకర్ లను శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమ అయిదేళ్ళ పదవీ కాలంలో గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించామన్నారు. పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, డ్రెయిన్లు, పార్కులు, భవనాలు, శ్మశానవాటికలు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో విశేష కృషి చేశామన్నారు. ఇందుకు పాలకవర్గం, గ్రామ స్తులు, అధికారుల సహకారం మరువలేనిదన్నారు. అలాగే ఆ పంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఎంపీడీవో (జీఎస్డబ్ల్యూఎస్) శ్యాం ప్రసాద్ ను వీరందరూ స్వాగతం పలికి గ్రామాన్ని మరింత అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు. అందుకు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జగ్గంపేటలో వైభవంగా పైడితల్లి,మహాలక్ష్మి ఆలయ ప్రారంభోత్సవం

**- హాజరైన తుమ్మలపల్లి రమేష్**

**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 4..** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి, శ్రీ మహాలక్ష్మి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, తుమ్మలపల్లి రమేష్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు గవర సుధాకర్, బుజ్జి, మాదారపు వీరబాబు, మండపాక పాపన్నదొర, రేవూరి శ్రీనివాస్, గోకేడ పండు, వంశీ, ఆలయ కమిటీ వారు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## రామవరంలో రోడ్డు ప్రమాదం

- స్కూటీని ఢీకొట్టిన లారీ
- తీవ్ర గాయలైన వ్యక్తి
- చికిత్స పొందుతూ మృతి



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 4..** జగ్గంపేట పద్మనాభ నగర్ కు చెందిన రాయి ప్రకాష్ చక్రవర్తి లారీ డ్రైవర్ గా పనిచేస్తూ అతనకి ఒక కుమారుడు ఒక కుమార్తె భార్య ఉన్నట్లు లారీ యూనియన్ ఆఫీస్ కి వెళ్లి తిరిగి స్కూటీపై రామవరంలో యూటర్న్ తీసుకుని ఇంటికి వస్తుండగా మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో వైజాగ్ నుండి రాజమండ్రి వైపు వెళ్ళుచున్న ఏపీ 39 టి 8889 లారీ స్పీడుగా జాగ్రత్తగా వెళ్ళుచు స్కూటీపై వెళ్లుచున్న రాయి ప్రకాష్ చక్రవర్తిని గుద్ది ఆగకుండా వెళ్ళిపోయినట్లు దెబ్బలతో ఉన్న రాయి ప్రకాష్ చక్రవర్తిని జగ్గంపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో జాయిన్ చేయగా చనిపోయినట్లు ఈ విషయమై అతను భార్య నాగజ్యోతి పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ ఇవ్వగా దానిపై జగ్గంపేట ఎస్. ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో పోస్ట్ మార్టం అనంతరం రక్త బంధువులకు బాడీ ని అప్పగించడం అయినది.

## అమరావతి చట్టబద్ధతకు దీపాలతో మద్దతు...



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** అమరావతి రాజధానికి చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక విజయమని పేర్కొంటూ కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు తమ నివాసంలో ఇంటి ముందూ, దేవుని చిత్రపటాల ముందు దీపాలు వెలిగించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా అమరావతి అభివృద్ధికి తమ పూర్తి మద్దతు, ప్రజల మద్దతు ఉంటుందని, రాష్ట్ర భవిష్యత్తుకు ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# జగ్గంపేటలో రన్ ఫర్ జీసస్




**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 4..** జగ్గంపేట నియోజవర్గంలో ఈస్టర్ పండుగ సందర్భంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత బేయేర్షెబా ప్రార్థన మందిరం నుండి ర్యాలీ మొదలు పెట్టి జగ్గంపేట పుర వీధుల గుండా గోకవరం రోడ్డుకు చేరుకున్నారు. ఈ సంధర్భంగా కుండ జాన్ వెస్లీ మాట్లాడుతూ ఏసుక్రీస్తు శిలువ పొందిన మూడవ రోజు పునరుత్థానం చెందడం జరిగిందని ఆ రోజును ఈస్టర్ పండుగగా క్రైస్తవులు జరుపుకోవడం జరుగుతుందన్నారు. యేసు ప్రాణం పెట్టాడు కాబట్టి మనం జీవించగలుగుతున్నామన్నారు. ప్రేమ శాంతి అహింస మార్గంలో మానవళి యావత్తు నడుచుకోవాలని ఏసుక్రీస్తు చేసిన బోధనలను ఆయన ప్రజలకు వివరించారు. ఈస్టర్ ను పురస్కరించుకుని నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పాస్టర్లు, క్రైస్తవులు, జగ్గంపేట ప్రజలు సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సంఘస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయి

**ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా నియమితులైన మానేపల్లి సూర్యనారాయణ గుప్తా ను సత్కరించిన "మార్నింగ్ కాఫీ క్లబ్"**



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 4 :** పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, 15వ సారి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా మానేపల్లి సూర్యనారాయణ గుప్తా నియమితులు కావడం హర్షించదగ్గ విషయమని మార్నింగ్ కాఫీ క్లబ్ ఫౌండర్ & కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస గుప్తా, కొత్త శ్రీనివాస్, కోట్ల నాని, పిఆర్ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. భీమవరం తాడిమళ్ళ వారి కాంప్లెక్స్ లో మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా నియమితులైన మానేపల్లి సూర్యనారాయణ గుప్తా ను సత్కరించారు. వారు మాట్లాడుతూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు మానేపల్లి సూర్యనారాయణ గుప్తా అందిస్తున్న సేవలు అద్వితీయమన్నారు.
కనగర్ల రామకృష్ణ, చవ్వా శ్రీనివాస సుబ్బారావు లు మాట్లాడుతూ ఆయన సేవలకుగాను 15వ సారి అధ్యక్షులుగా నియమితులు అయ్యారని, ఏ పనినైనా తన భుజాలపై వేసుకుని పరిష్కారం చూపే గొప్ప వ్యక్తి అని అన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కార్మూరి సత్యనారాయణ మూర్తి, బొండాడ సుబ్బారావు, మానేపల్లి వెంకన్నబాబు, బొడ్డు వాసు, బంగారు రాము, కురిశెట్టి శ్రీనివాస అప్పారావు, కొల్లేపర సుబ్బారావు, గుండు సుమూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

- పట్టణాల నుంచి గ్రామాల వరకు రోడ్లు అభివృద్ధి
- సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలకు అధిక ప్రాధాన్యత
- రూ 2 కోట్ల 89 లక్షలతో కొమరాడ - అనాకోడేరు రోడ్డు, రూ 2 కోట్ల 80 లక్షలతో మొగల్తూరు
- వెంప రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 4 :** పట్టణాల నుంచి గ్రామాల వరకు రోడ్డు అనుసంధానంపై దృష్టి పెట్టామని, అన్ని గ్రామాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం అనాకోడేరు గ్రామంలో రూ 2 కోట్ల 89 లక్షలతో భీమవరం నుంచి ఎల్ విఎన్ పురం రోడ్డు వయా కొమరాడ - అనాకోడేరు రోడ్డుకు, వెంప గ్రామంలో రూ 2 కోట్ల 80 లక్షలతో మొగల్తూరు నుంచి భీమవరం వయా వెంప రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టిందని, సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలకు అధిక ప్రాధాన్యతఇస్తున్నామన్నారు. భీమవరం నియోజకవర్గంలో నాలుగు ప్రధాన రహదారులున్నాయని, భీమవరం - ఎల్ విఎన్ పురం, భీమవరం - లోసరి, భీమవరం - మత్స్యపురి, నరసాపురం, భీమవరం - కాళీపట్నం రహదారులకు శాశ్వత పరిష్కరం చూపి సిమెంట్ రోడ్లు వేయాలన్నారు. త్వరలోనే ఈ రోడ్డ పనులను పూర్తి చేస్తామని, వెంప గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని అన్నారు. ఎఎంసి చైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయని, రహదారుల పనులకు అందరూ సహకరించాలన్నారు . కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ డైరెకర్ షబీనా బేగం, గ్రామ మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప సర్పంచ్ లు, గ్రామస్తులు, కార్పొరేషన్ డైరెకర్లు. సొసైటీ బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 4..** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలోని ఇర్రిపాక గ్రామంలో తహసీల్దార్ జె.వి.ఆర్ రమేష్ ఆధ్వర్యంలో అధికారిక రాజముద్రతో కూడిన 762 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అస్తవ్యస్త విధానంతో రీసర్వే పేరు చెప్పి ఒకరు భూమి ఒకరికి రాసి తప్పుడు తడకలుగా పాసుబుక్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన విధానాలతో మీ భూమి మీ హక్కు ద్వారా ప్రతి పేజీలో రాజముద్రతో ముద్రించడం జరిగిందన్నారు. ఇప్పుడు మీ భూమి మీ హక్కు అనే పేరుతో మీకు పాస్ బుక్ అందించడం గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి వ్యత్యాసం అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో సుమారు 70 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలకు కేటాయించడం జరిగిందన్నారు. సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించి సామాగ్రిని అందించడం జరుగుతుందన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడాలి

**బి. ఆర్. నాయుడిని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా తొలగించాలి**

**కొత్తపేట నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం చేపట్టిన వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి**




**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 4...** టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు రాజీనామా డిమాండ్‌తో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వైఎస్సార్సీపీ మహిళా నేతలపై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి. రావులపాలెం మండలం వైసిపి క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న ఆంజనేయస్వామి గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి నిరసన తెలియజేశారు. దాడికి పాల్పడటమే కాకుండా, బాధితులైన మహిళా నేతలపైనే తప్పుడు కేసులు పెట్టడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అని బి.ఆర్ నాయుడు చైర్మన్ అయిన తర్వాత తిరుమల తిరుపతి దేవస్థానంలో తొక్కిసలాటలు జరగరాని అనర్థాలు అన్ని జరుగుతున్నయని, సీఎం చంద్రబాబు నాయుడు తెలుసుకొని ఆయన్ని వెంటనే చైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# డ్రైనేజీ శాఖ నిర్లక్ష్యం... రైతులకు శాపం

**పెదపూడి (మనసులో మాట) ఏప్రిల్ 4;** కాకినాడ జిల్లా పెదపూడి మండలంలో డ్రైనేజీ శాఖ నిర్లక్ష్యం కాస్తా రైతుల పాలిట శాపంగా మారుతుంది. ఏటేటా విపత్తులు సంభవిస్తుంటే వ్యవసాయ సాగు నిర్వర్తించడం ఎలా అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెదపూడి, కరప మండలాలకు చెందిన కాండ్రేగుల, కూరాడ ఇరిగేషన్ డ్రైనేజీ నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీ అధికారులు కనీస నిర్వహణ కూడా చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. మొక్కుబడి తంతుగా డ్రైనేజీలో గుర్రపు డెక్క పై అప్పుడప్పుడు కెమికల్ మందు స్ప్రేయింగ్ చేయటం మినహా, గుర్రపుడెక్క, చెత్త, పూడిక తొలగించకపోవడంతో డ్రైనేజీ అత్యంత త్వరగా మారింది. వర్షాలు సంభవించినప్పుడు ఈ డ్రైనేజీ పరిధిలోనికి పంట పొలాలన్నీ ముంపుకు గురికావడం, రైతులకు ప్రభుత్వానికి నష్టం వాటిల్లటం జరుగుతోంది. ఈ డ్రైనేజీని కొన్నిచోట్ల అక్రమ రొయ్యల చెరువులో సాగు చేస్తున్న రైతులు సైతం ఆక్రమించడం, కొన్నిచోట్ల కొందరు వ్యక్తులు ఆక్రమించినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరి స్వార్థం అందరికీ శాపంగా మారుతుంది. ఇప్పటికైనా డ్రైనేజీ నిర్మాణపై అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. డ్రైనేజీ పరిస్థితి పై వివరణ కోరేందుకు ప్రయత్నించగా డ్రైనేజీ అధికారులు అందుబాటులో లేని దుస్థితి ఏర్పడింది. ప్రస్తుత వేసవిలో డ్రైనేజీ నిర్వహణ చేపట్టడం ద్వారా రానున్న ఖరీఫ్ సీజన్ లో పంట పొలాలకు రక్షణ ఏర్పడుతుందని రైతులు వివరిస్తున్నారు. అధికారులు ఏ మేరకు చర్యలు చేపడతారు వేచి చూద్దాం.

## సామర్లకోటలో ఘనంగా రన్ ఫర్ జీసస్




**సామర్లకోట (మనసులో మాట )ఏప్రిల్ 4;** సామర్లకోట లో పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఫాస్టర్ అసోసియేషన్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ ర్యాలీని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ప్రారంభించారు. గుడ్ ఫ్రైడే రోజున యేసు సిలువ వేయబడి, మూడవరోజు మృత్యుంజయుడై తిరిగి లేచిన సందర్భంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాస్టర్లు వివరించారు. ఏసుప్రభు ప్రేమ కరుణ త్యాగం గురించి వివరిస్తూ సామర్లకోటలో రాన్ఫర్ జీసస్ కార్యక్రమం సాగి. సిబిఎం పాఠశాల వద్ద నుండి బ్రౌన్ పేట, పాత ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్, మెహర్ కాంప్లెక్స్ స్టేషన్ సెంటర్ గాంధీ బొమ్మ సెంటర్ బల్ల మార్కెట్ మీదుగా ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ చర్చ్ వరకు ర్యాలీ సాగింది. ర్యాలీలో క్రైస్తవ నినాదాలు, క్రైస్తవ గీతాలను యువత అలపించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట తెలుగుదేశం అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, పాస్టర్లు చంటి, ఆనందబాబు, రాజేష్, కుమార్, స్టీవెన్ కింగ్, జాన్, లాజరస్, సత్యానందం, మడికి సోనీ విజయ్ కుమార్, జయ బాబు సల్లూరి కళ్యాణ్ పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్, మంత్రులపై చర్యలు కోరుతూ.. సామర్లకోటలో వైఎస్ఆర్సిపి ఆందోళన




**సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 4;** సామర్లకోటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు శనివారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ సెంటర్ వద్ద పెద్దాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలు టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, కూటమి మంత్రులు నేతలపై చర్యలు చేపట్టాలని కోరుతూ ఆందోళన నిర్వహించారు. ముందుగా పాండురంగ స్వామి ఆలయంలో వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు పూజలు నిర్వహించారు. స్థానిక వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బి ఆర్ నాయుడు పై వచ్చిన అభియోగాలపై చర్యలు చేపట్టాలని, టిటిడి చైర్మన్గా నాయుడును తొలగించాలని, డ్రగ్స్ కేసులో ఎంపీపై చర్యలు చేపట్టాలని, ఒక దళితుడి పై స్పీకర్ దాడికి పాల్పడ్డారని, అక్కడ మనకు పాల్పడుతున్న కూటమి మంత్రులపై చర్యలు చేపట్టాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం ఇన్చార్జ్ దొరబాబు డిమాండ్ చేశారు. పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శాంతియుత ఆందోళన నిర్వహిస్తున్నామని, జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని దొరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు నెక్కంటి సాయి ప్రసాద్, తలారి దొరబాబు, ఇరుసుమల్ల సాయి సత్యనారాయణ, పాగా సురేష్ కుమార్, షేపెని సురేష్ బొబ్బరాడ సత్తిబాబు, మహిళ నేత షేపెని రూపా దేవి, తదితరులు పాల్గొన్నారు



## రబీ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు

# జిల్లా యంత్రాంగం సిద్ధం గా ఉంది కలెక్టర్

**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 4:** రబీ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై సహకార ,రెవెన్యూ వ్యవసాయ, పౌరసరఫ రాలు రవాణా శాఖ అధికా రులతో సమావేశం నిర్వ హించి సమీక్షించారు
రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు కొరకు 194 రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. ధాన్యం కొనుగోలుకు అవసరమైన 85, లక్షల గోనెసంచులు, 1,445 రవాణా వాహన ములు, 1940 హమాలీ లలను అందుబాటులో వుంచడం జరిగిందన్నారు
ధాన్యం కొనుగోలుకు అవసరమైన, బ్యాంకు గ్యా రంటీలు సుమారు 155.73 కోట్లు అందుబాటులో కలవన్నారు.. మిగిలిన బ్యాంకు గారంటీలు కూడా మిల్లర్ల నుండి తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల లోబడి పండించిన దాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టుకుని, శుభ్రం చేసుకుని రైతు సేవా కేంద్రాల ద్వారా తమ ధాన్యానికి మద్దతు ధర పొందవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతి గింజకూ ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర పొందేలా చూడటమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.
లైన్ డిపార్ట్మెంట్ అధికా రులు సమన్వయం తో పనిచేసి, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యం మరియు సకాలంలో చెల్లింపులు జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ పంటను విక్ర యించి మద్దతు ధర పొందాలన్నారు గత ధాన్యం కొనుగోలులో ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి, రబీ ధాన్యం కొనుగోలులో మంచి లక్ష్మాలు సాధించాలన్నారు
ఆరుగాలం శ్రమించిన రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా గిట్టుబాటు ధర పొందేలా అవగాహన కల్పించాల న్నా రు. రబీ సీజన్లో ధా న్యం కొనుగోలు ప్రక్రియను సజావు నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రా లకు వచ్చి అమ్ముకునేలా చూడాలన్నారు. వాట్సప్ గవర్నెన్స్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవా లన్నారు.నాణ్యతా ప్రమా ణాలు లోబడి ధాన్యం బాగా అరబెట్టి శుద్ధి చేసుకుని రైతు సేవా కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా సంబంధిత శాఖలు అధికారులు రైతుబందరికీ అవగాహన కల్పించాలని సూచించాడు. జిల్లాలో 1,29,913 ఎకరాలలో వరిపంట ఉండగా, సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా ఉందని, ధాన్యం కొనుగోలు టార్గె టును ప్రభుత్వానికి నివేదిం చడం జరిగిందన్నారు ఎట్టిపరిస్థితుల్లోనూ ఏ రైతు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర కన్నా
తక్కువ రేటుకి అమ్ము కోకూడదని స్పష్టం చేశారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో తగినంత సిబ్బందిని నియమించి వారికి పూర్తిస్థాయిలో శిక్షణను అందించాలని, ధాన్యం కొనుగోలు లో ఎటువంటి సమస్యలు లేకుండా రైతులకు మంచిసేవలు అందించాలని ఆదేశిం చారు. రైతు సేవా కేంద్రాల్లో ఉండవలసిన పరికరాలు సిద్ధంగా ఉండేలా చూసు కోవడంతో పాటు. రైతు సేవా కేంద్రానికి సంబంధిం చిన నాణ్య మైన గోనె సంధులు, హమాలీలు, రవాణాకు సంబంధించిన వాహనాలు, అందుబాటు లో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధి త అధికారులను అదేశించారు. ధాన్యం కొనుగోలుకు కావలసిన తగినన్ని ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.. ప్రతి కొను గోలు కేంద్రంలో తూకం యంత్రాలు, తేమ శాత పరికరాలు, క్వాలిటీ గన్ని సంచులు తదితర అవసరమైన సామగ్రి సమృద్ధిగా అందుబాటు లో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం నిల్వలు, రవాణా వాహనాలకు జీపిఎస్ సిస్టం ఉండేలా చూడాలని ఆదేశిం చారు చెల్లింపులు ప్రక్రియ వేగవంతంగా చేయాలని, ఎక్కడ ఒక చిన్న ఫిర్యాదు ఉత్పన్నం కాకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ పి శ్రీనివాస్ వ్యవసాయ అధికారి ఎన్ వి రామారావు డి సి ఓ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 10 నుండి 12 వరకు అనంతపురంలో సీపీఐ పాదయాత్ర

**- ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి మోదీ కుట్ర - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య**
**- గోడపత్రికను ఆవిష్కరించిన సీపీఐ బీకేఎంయూ నేతలు**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** పాత ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ ఈ నెల 10 నుంచి 12 వరకు అనంతపురం నుంచి నార్పల మండలం బండ్లపల్లి వరకు సిపిఐ ఆద్వర్యంలో నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని
ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని దీనిని అడ్డుకుంటామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య హెచ్చరించారు
శనివారం సాయంత్రం స్థానిక కాస్మోపాలిటిన్ క్లబ్ లో సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమలో ఆయన గోడ పత్రికను ఆవిష్కరించారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సంవత్సరానికి నాలుగు లక్షల మంది ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు రూ. 15 వేలు భృతి అందిస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. అలాగే మహిళలకు నెలకు రూ. 1500 ఖాతాలోకి జమ చేస్తామని హామీ అమలు కాలేదు అన్నారు. అర్హులైన పేదలందరికీ గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు వాగ్దానం ఇప్పటికీ నెరవేరలేదన్నారు. పట్టణాలు నగర ప్రాంతాల్లో టీడ్కో ఇల్లు నిర్మాణాలు చేపట్టినట్లు వాటిని ప్రారంభిస్తున్నట్లు కూడా ప్రచారం నిర్వహిస్తున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని పూర్తి చేసిందో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయిని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ఎన్నికలలో ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి అనేక కుట్రలు చేస్తుందన్నారు. యూపీఏ వన్ ప్రభుత్వంలో వామపక్ష పార్టీల ఎంపీల మద్దతుతో ఈ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. 2005లో అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడం వల్ల వ్యవసాయ కూలీలు, కష్టజీవులకు అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్రం తన వాటాను 60 శాతానికి తగ్గించి మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వంపై మోపడం అన్యాయమన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భారంతో సతమతమవుతున్నాయని ఇలాంటి తరుణంలో కేంద్రం ఈ నిర్ణయం వ్యవసాయ కూలీలకు అన్యాయం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్న చంద్రబాబు నాయుడు ఈ పథకం నిర్వీర్యం అవుతున్నప్పటికీ వ్యవసాయ కూలీలకు, కష్టజీవులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నప్పటికీ కనీసం మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్10-12 తేదీలలో అనంతపురం నుంచి బండ్లపల్లి వరకు పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా, జాతీయ నాయకుల కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య
బికెఎంయు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా, నిర్మల్ ,సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్.కోటేశ్వరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ఇంకా అనేక సిపిఐ ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగంధర్ సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కేశవరపు అప్పలరాజు, కార్యదర్శి పప్పు ఆదినారాయణ, ఎస్టీ యు కార్యదర్శి పి సుబ్బరాజు పి సత్యనారాయణ భవాని రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇర్రిపాకలో రైతులకు రాజముద్ర తో కూడిన పాసుపుస్తకాలు

**- పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 4..** రికార్డులు ట్యాపరింగ్ చేయకుండా బార్ కోడింగ్, ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాకలో 762 మంది రైతులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. తహసిల్దార్ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో వైసిపి నేతలు రెవెన్యూ రికార్డులను ట్యాపరింగ్ చేసి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించారని, వీటి ద్వారా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ఎగవేశారని విమర్శించారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. జగన్ ఇప్పటికీ అరాచకాలను ప్రోత్సహిస్తున్నారని, ఆయన పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల మిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. కుటమి ప్రభుత్వం రాజ ముద్ర తో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ తో పాటు భూమి హక్కుదారుడైనటువంటి రైతు ఫోటో ముద్రించి క్యూఆర్ కోడ్ ద్వారా భూమి వివరాలు తెలుసుకునే విధంగా పాస్ పుస్తకం తయారు చేయడం జరిగిందని జగన్ తన బొమ్మలతో పాస్ పుస్తకాలు ముద్రించి రాష్ట్రంలో రైతుల భూమిని తన సొంత భూమి లాగా ఫోజు కొట్టాడని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తీవ్రస్థాయిలో విమర్శించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, క్లస్టర్ ఇంచార్జి బస్వా చినబాబు, ఇర్రిపాక గ్రామ టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నాగబాబు, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోదిరెడ్ల సుబ్బారావు, జ్యోతుల సత్యమూర్తి, పంతం సత్యనారాయణ, పంతం తమ్మి రాజుబాబు, జ్యోతుల వీరభద్రరావు జగ్గంపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి మంగపతి నాయుడు బాబు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎర్రంపాలెం లో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**గండేపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 4..** గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామంలో పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యం లో శనివారం రబీ 2025-26 ధాన్యం కనుగోలు కేంద్రం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ.. కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ముఖ్య అతిథులుగా హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో రబీ సీజన్ ధాన్యం సేకరణకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. ధాన్యం కనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టామని జిల్లాలో ధాన్యం సేకరణకు 227 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల్లో పనిచేసేందుకు అవసరమైన సిబ్బందిని, యంత్ర పరికరాలను సమకూర్చడం జరిగిందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ధాన్యం కనుగోలు కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్విని చేసుకోవాలని జేసీ కోరారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యం అమ్మకంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేసిందని, రబీ సీజనులో 09 ధాన్యం కనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నా రు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలోనే తమ బ్యాంకు ఖాతాలోకి రాష్ట్ర ప్రభుత్వం సొమ్ము జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వివిధ శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి ధాన్యం కనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్. విజయ్ కుమార్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ వై.మాలకొండయ్య, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం దేవుల నాయక్, పౌరసరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, డీసీవో బి.శ్రీనివాస్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, కొత్త భైరవ కృష్ణ, అత్తులూరి నాగబాబు , జగ్గంపేట ఎడిఎ జీ.శ్రీనివాసు; జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్, గండేపల్లి మండలం తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.సత్య హరి కృష్ణ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని జె.లక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి కాళ్ళ బలరామకృష్ణ , గ్రామ సర్పంచ్ ముత్యాల దుర్గారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు జాన్ క్రిస్టోఫర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గాదెలపాలెం పంచాయతీని సందర్శించిన తహశీల్దార్ రామకృష్ణ



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 4 :** రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో పరిపాలన వ్యవహారాలలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ల ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గోకవరం మండలం గాదెలపాలెం, తంటికొండ , అచ్యుతాపురం గ్రామ పంచాయతీలకు గోకవరం తహశీల్దార్ పినిశెట్టి రామకృష్ణను స్పెషల్ ఆఫీసర్ గా నియమించారు. గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేంత వరకు స్పెషల్ ఆఫీసర్ చేతుల మీదుగానే పాలన వ్యవహారాలు జరుగుతాయి. అందులో భాగంగా శనివారం తహశీల్దార్ రామకృష్ణ గాదెలపాలెం పంచాయతీని సందర్శించి ప్రజల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ వద్ద ఎమ్మార్వో రామకృష్ణ చేతుల మీదుగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. అలాగే ఇదే కార్యాలయం వద్ద భూపతి పాలెం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము చేతుల మీదుగా పంచాయతీ కార్మికులకు చెత్త సేకరణకు రిక్షాలను అందించారు.



# వెంపలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 4 :** మండే ఎండలు, వడగాడ్పుల నేపధ్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయటం హర్షనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం వెంప గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత రామచంద్ర రాజు లతో కలిసి ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ప్రయాణికులు, పాదచారులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## డ్రైవర్స్ కాలనీ పట్టాలు రద్దు విరమించుకుని,

# మౌలిక వసతులు కల్పించాలి

**కర్నాకుల - బండారు రాజా డిమాండ్**




**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 4..** జగ్గంపేట మండలం జగ్గంపేట పంచాయతీ పరిధి డ్రైవర్స్ కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జగ్గంపేట ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు, జగ్గంపేట మాజీ ఉప సర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ 2010లో సర్వేనెంబర్ 196/2లో సుమారు 200మంది (డ్రైవర్లు, ఆశ వర్కర్లు, సెక్స్ వర్కర్లు, విలేకరు) లకు అప్పటి ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వాలు మారిన ఆ కాలనీ అభివృద్ధి చెందలేదని వారు తెలిపారు. చిన్నచిన్న పేదలు అప్పుల బాధలు పడలేక అమ్ముకోవడం జరిగిందని, అప్పట్లో ఇల్లు లేని నిరుపేదలు రూపాయి రూపాయి దాచుకొని ఆ స్థలాలు కొనుక్కోవడం జరిగిందని,ఆ కాలనీలో మౌలిక వసతులు లేక అవి ఖాళీగానే ఉండిపోయాయని వారు తెలిపారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందించి, డ్రైవర్స్ కాలనీలో ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వాళ్లందరికీ హౌసింగ్ లోన్లు ఇప్పించి, మౌలిక వసతులు కల్పించాలని, పట్టాలు రద్దు విషయంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దని మరొక్కసారి వారు కోరారు.ఈ కార్యక్రమంల రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే సతీష్, డాన్ శ్రీను, తోట వాసు, సత్తిబాబు, మణికుమారి, సుబ్బు, షేక్ బాబ్జి, భాను, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శక సేవలు అందిస్తాం

**- జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 4 :** రైతులకు అన్ని విధాల న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం వీరవాసరం మండలం తోలేరు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొంతమంది రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి, వారి భూముల వివరాలు, కౌలు సాగు పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. రైతులు అందించిన వివరాలను పట్టాదారు పాస్ పుస్తకాల్లో నమోదైన సమాచారంతో సరిపోల్చి పరిశీలించిన అనంతరం, ఐదుగురు రైతులకు స్వయంగా పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూములపై పూర్తి హక్కులు పొందేందుకు జాయింట్ ఖాతాల్లో ఉన్న భూములను విడదీసుకోవాలని రైతులకు సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి పారదర్శకంగా సేవలు అందిస్తారని తెలిపారు. రైతు సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో క్వాలిటీ ఇన్ సేటివ్ కల్చరల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్



**కోటనందూరు(మనసులో మాట)ఏప్రిల్ 6..** కాకినాడ జిల్లా, తుని లోవ కొత్తూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో క్వాలిటీ ఇన్ సేటివ్ కల్చరల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 2 రోజుల నుండి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, లాంగ్ జంప్, హై జంప్, 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్ రన్నింగ్ పోటీలు నిర్వహించినట్లు, దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొనగా 200 మంది విద్యార్థులు అన్ని రంగాలలో ప్రథమ,ద్వితీయ నైపుణ్యతను ప్రదర్శించి విజేతలుగా నిలిచారని తెలియజేశారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి బంగారం,వెండి పథకాలు మరియు మెమొంటో, ప్రశంసా పత్రాలు తలుపులమ్మ లోవ దేవస్థానం మాజీ చైర్మన్ దూలం మాణిక్యం మరియు ప్రిన్సిపల్ కనిగిరి విశ్వేశ్వరరావు అందజేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కాకినాడ జిల్లా డిసిఒ ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ టి ఎస్ అయినటువంటి జి రాజకుమారి మరియు తుని మండలం ఎంఈఓ లకు ఆయా కళాశాల నుండి వచ్చిన పిఈటిలకు ధన్యవాదాలు తెలియజేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## 11 వ రోజు రిలే నిరాహారదీక్ష కొనసాగించిన...

# జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్

**- ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కి నేటికీ అందని ఫిబ్రవరి నెల జీతం...**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద మార్చి 25వ తేదిన ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 11 వ రోజైన శనివారం కూడా నిర్వహించారు.

సిఐటియు నగర కమిటీ సభ్యుడు ముత్యాల రవిశంకర్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిజిహెచ్ లో సెక్యూరిటీ గార్డ్స్ కి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం నిర్లక్ష్యం వీడి సెక్యూరిటీ గార్డ్స్ తో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

సెక్యూరిటీ కాంట్రాక్ట్ యాజమాన్యం దిగి వచ్చేవరకు ఆందోళన కొనసాగించాలన్నారు.
సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కి ఫిబ్రవరి నెల జీతం నేటికీ అందలేదన్నారు.

దీనిపై ప్రిన్సిపాల్ వారిని సంప్రదించగా తాను బిల్లు పై సంతకం పెట్టడం జరిగిందని జీతం చెల్లించాల్సిన బాధ్యత కాంట్రాక్టు సంస్థ వారిదేనని తెలిపారన్నారు. స్థానిక ఇంచార్జ్ శ్రీనివాస్ ని వివరణ కోరగా కంపెనీ ని తెలుసుకుని వివరణ ఇస్తానని చెప్పారని, కానీ తదుపరి ఏ విధమైన స్పందన లేదన్నారు.

11 వ రోజు దీక్షల్లో సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె. భాగ్యలక్ష్మి, శేరు దుర్గ, పోతుల దేవి, లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు లతో పాటు చెక్కా ధర్మారావు, అప్పన్న, బాలరాజు, శ్రీనివాస్, రమణ, దుర్గా ప్రసాద్, సోమరాజు, ఆదినారాయణ, దీపక్ , గోవిందు, విజయ , రామకృష్ణ, భాస్కరరావు, షఫీ ఖాన్, చిలకమ్మా, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఎస్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 4..** సాధారణంగా డిగ్రీ పూర్తిచేసిన వారికి ఆయా యూనివర్సిటీల్లో స్టూడెంట్స్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి పట్టాలు ప్రధానం చేస్తారు. అప్పుడు తీయించుకున్న ఫోటోలు భద్రపర్చుకోవడం ప్రతీ ఒక్కరి జీవితంలో ఒక భాగంగా ఉండేది. కాలానుగుణంగా ఈ ఫోటోలు కనుమరుగైపోయాయి. ఈ నేపథ్యంలో విభిన్న దృక్పధంతో మండపేట పబ్లిక్ స్కూల్ చిన్నారులను పట్టభద్రుల వస్త్రాలంకరణ చేసి ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం నిర్వహించారు. కిండర్ గార్టెన్ విద్యను ముగించి ప్రాథమికవిద్యలో అడుగుపెడుతున్న యుకెజి విద్యార్థులందరికీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసారు. ఎంపీఎస్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో బుడతలు టోపీలు పెట్టి గ్రాడ్యుయేట్ దుస్తులను ధరించి ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో ఎంపిఎస్ స్కూల్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ వల్లూరి చిన్నారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఏ రంగంలో అయినా నిష్ణాతులు కావాలంటే పునాది ఎల్ కె జీ, యు.కె.జి స్థాయిలోనే పడుతుందన్నారు. సాధారణ స్థాయి విద్యార్థులను ఉత్తమశ్రేణిలో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం ప్రాథమిక విద్యలో రాటుదేలితేనే ఉన్నత విద్యాభ్యాసం తేలికవుతుందని అన్నారు. యు.కె.జి. విద్యను ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ను వారి తల్లిదండ్రుల చే అందజేశారు. అనంతరం విద్యార్థుల నృత్యప్రదర్శన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కాకినాడలోనే ఆయుర్వేద కళాశాల నిర్మాణం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే వర్మకు ఇచ్చిన భూమి రద్దు చేసే వరకు సీపీఐ పోరాటం**
**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలుపు**
**- కూటమి ప్రభుత్వం భూ మాఫియాకు పాల్పడుతోంది - మాజీ మంత్రి కన్నబాబు**
**పేదల స్థలాలకు టీడీపీ ఎసరు - మాజీ ఎంపీ వంగా గీత**
**తాజ్ హోటల్ కాదు వర్మ కళ్యాణ మండపం - ప్రముఖ న్యాయవాది జవహర్ అలీ**
**పవన్ మౌనం వీడాలి - సీపీఎం నేత దువ్వా శేషుబాబ్జీ**
**భూ కబ్జాపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని కాంగ్రెస్ వెల్లడి**





**కాకినాడ ( మనసులో మాట) ఏప్రిల్ 4..** కాకినాడ నగరం లో ప్రభుత్వం చెందిన మూడున్నర ఎకరాల స్థలాన్ని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు కానుకగా ఇవ్వడం కూటమి ప్రభుత్వం చేస్తున్న దారుణమని ఆ స్థలంలోనే ఆయుష్ మెడికల్ కళాశాల నిర్మించాలని పలువురు వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆయుర్వేద ఆసుపత్రి నిర్మించిన పక్కనే ఆ కళాశాల నిర్మించి ఆసుపత్రిని అందుబాటులో తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

శనివారం కాకినాడలోని కాస్మోపాలిటన్ క్లబ్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు అధ్యక్షతన ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని, ఆయుర్వేద ఆసుపత్రి పక్కనే మెడికల్ కళాశాల నిర్మించాలని, మాజీ ఎమ్మెల్యే వర్మకు కేటాయించిన 175 కోట్లు పైగా విలువ చేసే మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని రద్దు చేయాలంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం టూరిజం శాఖ పేరుతో ఎస్వీఎస్ఎన్ కన్స్ట్రక్షన్స్ సంస్థకి కట్టబెడుతున్నట్లు ఒక జీవోను విడుదల చేసిందన్నారు. ఇందులో ఎటువంటి పూర్తి వివరాలు లేకుండా ప్రజలను మాయ చేసే విధంగా ఈ జీవోను విడుదల చేసిందని ఆయన చెప్పారు. మూడున్నర ఎకరాల భూమిని వర్మకు తాజ్ హోటల్ పేరుతో కట్టబెట్టే విధంగాను, అక్కడ నిర్మాణం చేయనున్న మెడికల్ కళాశాలను పిఠాపురంలోని పేదల ఇళ్ల స్థలాలకు ఇచ్చిన చోట నిర్మాణం చేసేందుకు చీకటి ఒప్పందాలు జరగనున్నట్లు ఆయా పార్టీల నేతలు తెలియజేశారు. ఉన్న 5 ఎకరాల్లో ఇప్పటికి 240 మందికి పట్టాలు ఇచ్చారని మిగిలిన వారికి కూడా పట్టాలిచ్చి ఆ భూమి అక్కడ పేదలకే ఇవ్వాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే వర్మకు ప్రభుత్వ భూమి ఇస్తే మాత్రం అటు న్యాయస్థానంలోనూ ఇటు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు.

ప్రస్తుతం తరుణంలో వైద్యం పేదలకు అందడం లేదని కాకినాడకు ఆయుర్వేద కళాశాల రావడం మంచి శుభ పరిణామన్నారు. ఆయుర్వేద ఆసుపత్రి నిర్మించిన చోటే కళాశాలను కూడా నిర్మించాలని డిమాండ్ చేశారు. వైద్య నిబంధన నుంచి ఆసుపత్రి కళాశాల ఒకే చోట ఉండాలని ఆయన చెప్పారు. విశాఖలో 99 పైసలకు ఎకరానికి భూమిని శ్రామికవేత్తలకు కట్టబెడుతుందని చెప్పారు.

అమరావతిలో లక్ష ఎకరాలు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం సేకరిస్తున్నారని అక్కడ 99 పైసలకు భూమిని కేటాయించగలరని కూటమి ప్రభుత్వాన్ని, చంద్రబాబుని ఈశ్వరయ్య ప్రశ్నించారు.

వర్మకిచ్చిన భూమిని రద్దు చేయాలని లేని పక్షంలో అమరావతిలో ఈ సమస్యలపై భారీ ఎత్తున ఉద్యమాన్ని లేవదీస్తామని ఈశ్వరయ్య హెచ్చరించారు. వర్మకు భూమి జీవోలో ఎక్కడా స్పష్టంగా ప్రభుత్వం ఇవ్వలేదని అతను మాత్రం దౌర్జన్యంగా ఆ భూమిని చదును చేసుకుంటూ తన ఆధీనంలో తెచ్చుకుంటున్నాడంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు, పిసీసీ ఉపాధ్యక్షుడు మట్ట ప్రసాద్ పేర్కొన్నారు. తాజ్ హోటల్ కాకినాడలో నిర్మాణం చేస్తున్నట్టు ఎక్కడా ప్రకటించలేదని ఇది కేవలం టీడీపీ ఒక నాయకుని కోసం చేస్తున్న భూ కబ్జాని వారు ఆరోపించారు. ఈ కబ్జాపై జాతీయస్థాయిలో తమ అధిష్టానంకు ఫిర్యాదు చేయనున్నట్లు సత్యానందరావు, మట్టా ప్రసాదులు పేర్కొన్నారు.

మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబు తన పార్టీ వాళ్ళ కోసం కాకినాడలో స్థలం ఇస్తున్నాడని పిఠాపురంలో పేదలకు ఇచ్చిన స్థలంలో ఈ కళాశాల నిర్మించి పేదల నోట్లో మట్టి కొడుతు న్నాడన్నారు.

ప్రభుత్వ భూములను లేని కంపెనీలకు తన వాలు కోసం కారు చౌకగా కట్టబెడుతున్నట్లు కన్నబాబు చెప్పారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని ఈ ఉద్యమానికి వైకాపా తన వంతుగా సహకరిస్తుందన్నారు. 99 పైసలకు ఎకరం భూమిని లీదుకిస్తున్న చంద్రబాబు తన హెరిటేజ్ కంపెనీలో ఒక్క చాక్లెట్ కూడా ఆధరకు రాదని చెప్పారు.

మాజీ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ తమ హయాంలో ఆయుష్ కళాశాలకు స్థల సేకరణ కోసం కాకినాడ గర్ల్స్ పాలిటెక్నిక్ ఎంపిక చేసామన్నారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదని చెప్పారు. ఒక వ్యక్తి కోసం విలువైన భూమిని ధారాధత్తం చేయడం తగదని గీత సూచించారు. దీనిపై పోరాటం చేసేందుకు తమ వైసీపీ శ్రేణులు సహకరిస్తాయని గీత తెలిపారు. సీపీఎం సీనియర్ నేత దువ్వా శేషుబాబ్జీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భూ మాయాజాలం చేస్తోందని మండిపడ్డారు వర్మకు పవన్ కళ్యాణ్ ఎంఎల్సీ ఎంపీ రాజ్యసభ ఇవ్వలేదని దీంతో 200 కోట్లు విలువ చేసే భూమి గిఫ్ట్ ఇచ్చారని ఆరోపించారు

ప్రముఖ న్యాయవాది జవహర్ అలీ మాట్లాడుతూ కాకినాడ ప్రశాంతమైన సిటీ అని ఇక్కడ భూమి కి విలువ ఉంటుందని అలాంటి విలువైన భూములను ఒక వ్యక్తి సొంతం కోసం టూరిజం శాఖ అప్పనంగా ఇచ్చిందని ఆయన అన్నారు తాజ్ హోటల్ పేరుతో వర్మ ప్రజలను మోసం చేస్తున్నారని కాకినాడ పౌరులు ఆవేదన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆప్ నేత నరాల శివ, బిఎస్పీ నేత సుబ్రహ్మణ్యం, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగంధర్ ఐఎన్టీయూ సి చేనేత తాళ్లూరు రాజు సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, కొమరగిరి సర్పంచ్ నూకరాజు,తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ మాజీ మేయర్ ప్రసన్న సాగర్, విద్యార్థి జాక్ ఛైర్మన్స్ రాంబాబు ఎస్టీయూ రాష్ట్ర మాజీ కార్యదర్శి సుబ్బరాజు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భవాని, పద్మ, పప్పు ఆదినారాయణ పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో వేసవిలో తాగు, సాగు నీటికి యద్దడి లేకుండా ప్రణాళికాయుత చర్యలు

**- 100రోజుల యాక్షన్ ప్లాన్ జిల్లాలో సక్రమంగా అమలయ్యేలా అధికారులు కృషి చేయాలి...**
**- జిల్లాలో భూగర్భ జలాల పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలి...**
**- సాగు నీటి సంఘాల సభ్యులను సమన్వయం చేసుకుంటూ నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించేలాలి...**
**- వేసవి తాగు, సాగు నీటి సరఫరాపై నిర్వహించిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేసిన...**
**- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్..**





**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో తాగు, సాగు నీటికి ఎటువంటి యద్దడి లేకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో వేసవి కాలానికి అవసరమైన తాగు, సాగు నీరు సరఫరా, వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలు వంటి అంశాలపై శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్,రెవిన్యూ, ఇరిగేషన్, వ్యవసాయం, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జలాలు, ఎన్ఐహెచ్, పశు సంవర్ధక, ఉద్యాన, కాకినాడ నగరపాలక సంస్థ ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత తాగు, సాగు నీటి వనరుల లభ్యత, భవిష్యత్తు అవసరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా తూర్పు డెల్టా, గోదావరి డెల్టా, ఏలేశ్వరం ఆయకట్టు కింద పంటల సాగు వివరాలు, అవసరమయ్యే సాగునీరు, ప్రస్తుత నిల్వల వివరాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకీ పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో తాగు, సాగు నీటికి ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.

ఇందుకు వివిధ శాఖల అధికారులు ప్రణాళికా ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 20 సీపీడబ్ల్యూ స్కీములు ద్వారా మంచినీటి సరఫరా జరుగు తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు అన్ని మున్సిపాలిటీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అవసరాన్ని ముందే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట మరమ్మత్తులు ఇతర పనులకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

ప్రధానంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ సక్రమంగా అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. నేటి భద్రతా చర్యలు చర్యల్లో భాగంగా భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు గ్రామ, మండల స్థాయిలో ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుత రబీ సీజనులో సాగు పంటలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటివనరులను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు సాగునీటి సంఘాల సభ్యులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తాగు, సాగు నీటి వినియోగంపై జిల్లా స్థాయి అధికారులు తమ కిందిస్థాయి అధికారులు, సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేసి నిర్దిష్టమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించాలని వేసవి దృష్ట్యా వివిధ శాఖల అధికారులు సమన్వయం తో పని చేస్తూ అప్రమత్తతో వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, సాగునీటి చెరువులను నీటితో నింపాలన్నారు. రబీ సాగుకు సంబంధించి ప్రధానంగా శివారు మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి వేసవిలో పశువులకు అవసరమైన నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

ఈ సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్, జిల్లా అటవి అధికారి రామచంద్రరావు, ఇరిగేషన్ ఈఈ జి.శేషగిరిరావు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండీ మతీన్; జిల్లా మత్స్య శాఖ అధికారి కృష్ణారావు, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, కాకినాడ ఎన్ఐహెచ్ వై.శివప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సెరిల్, ఏపీఎంఐపీ పీడీ, కాకినాడ నగరపాలక సంస్థ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి పేదల పాలిట గొప్ప వరం

**- చెక్కుల పంపిణీ చేసిన కాకినాడ రూరల్ నియోజకవర్గం...**
**- కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** ప్రజారోగ్యానికి భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని, దీని ద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారికి ఆర్థికంగా గొప్ప చేయూత లభిస్తుందని కాకినాడ రూరల్ నియోజకవర్గం కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో నియోజకవర్గం లోని ముగ్గురికి లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి హయాంలో సీఎం సహాయనిది పేదలకు అందని ద్రాక్షలా ఉండేదని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరుగుతోందన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవతో పాటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు కూడా ఈ సహాయ నిధి తోడ్పాటుగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా ప్రకాష్ గౌడ్, రాష్ట్ర మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు,తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాందేవు సీతయ్య దొర, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కౌజు నెహ్రూ, గుబ్బల భాస్కరరావు, చెల్లిబోయిన సూర్యప్రకాశరావు, కాకరపల్లి చలపతిరావు, కంచుమర్తి లావణ్య,గుడాల లోవరాజు, గీసాల శ్రీనివాస్, పొదరుపు ఉమా, పిల్లి వీరభద్రరావు, సవరపు సత్తిబాబు, మార్కండేయులు, వేగుళ్ళ రామకృష్ణ, మందరపు చిట్టిబాబు, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దనాపల్లి గ్రామం నుండి ప్రారంభమైన స్వచ్ఛరథం

**- లాంచనంగా ప్రారంభించిన ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నర సింహామూర్తి (బుజ్జి)**



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 4..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో చెత్త సేకరణ స్వచ్ఛ రథాని ఏలేశ్వరం మండల పరిషత్ అద్యక్షులు గొల్లపల్లి నర సింహమూర్తి (బుజ్జి )చేతుల మీదగా ప్రారంభించారు. ఈ స్వచ్ఛ రథం ద్వారా గ్రామాలలో పొడి చెత్త సేకరణ జరుగుతుందని చెత్తను స్వచ్ఛ రథానికి అందించే వారికి దానికి తగిన విధంగా, ప్లాస్టిక్, అట్ట, ఐరన్, కాపర్, తదితర డ్రై వేస్ట్ తో దాని తుకానికి సరిపడ నిత్యావసర సరుకులను ఈ స్వచ్ఛ రథం వద్దే ఉచితంగా అందిస్తారని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ గ్రామాల పరిశుభ్రతలో పాలుపంచుకోవాలని కోరారు. గ్రామం లో పొడిచెత్త సేకరించి నిత్యవసర వస్తువులు ఇవ్వడం పట్ల విశేషాదరణ లభించింది. ఇన్చార్జ్ ఎంపీడీవో మంతెన వెంకట రామరాజు వర్మ, పంచాయతీ కార్యదర్శి ఇనుగంటి అశ్వని, సచివాలయ సిబ్బంది, హెల్త్ వర్కర్లు, ప్రజారోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు





**సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 4;** సామర్లకోట మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించి శనివారం ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టినట్లు ఎంపీడీవో హీమా మహేశ్వరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఆయా రికార్డులపై ప్రత్యేక అధికారులు సంతకాలు చేసి, బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. పి.వేమవరం, కాపవరం గ్రామపంచాయతీలకు తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు చేపట్టగా, ఎంపీడీవో హిమామహేశ్వరి మాధవపట్నం, అచ్చంపేట, చంద్రపాలెం గ్రామాలకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలుచేపట్టారు. మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ నూకరాజు పెద్ద బ్రహ్మదేవం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని అధికారులు వివరించారు

# ఆంధ్రప్రదేశ్ ముఖ్య పట్టణం అమరావతి అనుమతి పై హర్షం



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 4..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని పార్లమెంట్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఐదు కోట్ల ఆంధ్రుల కలలను నిజం చేసిన సందర్భంగా ఏలేశ్వరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు ఇంటి వద్ద దీపాలు వెలిగించి జై అమరావతి అంటూ నినాదాలు చేసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు ఏలేశ్వరం మండల తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట శ్రీధర్ ఎస్సీ సెల్ కార్యదర్శి నూక తటి ఈశ్వరుడు. నీటి సంఘం ఉపాధ్యక్షులు పెంటకోట కృష్ణ. ఎస్ఎం సుభాని. కీలు లక్ష్మణరావు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 4..** మండపేట కలువ పువ్వు సెంటర్లో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక ఆర్చనలు జరిపారు. ఆలయ అర్చకులు తొలిహారతిని సమర్పించారు. పూజల అనంతరం భక్తులకు స్వామి తిరునామం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్య నిర్వాహణాధికారి శ్రీనివాస్ ఏర్పాట్లు చేశారు. పట్టణానికి చెందిన అద్దేపల్లి గణపతిరావు రామలక్ష్మి దంపతులు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాకచర్ల వీరవెంకట సత్యనారాయణ గుప్తా, కోన ఉషాకుమారి, కె విద్యాసాగర్, పట్నాల నాగేశ్వరరావు, బి ప్రసాద్, గుమస్తా సురేంద్ర, సేవకులు పాల్గొన్నారు.

## 2026 ఖరీఫ్ సీజనులో ఉత్పత్తి శాతాన్ని పెంచేందుకు చర్యలు

- మే 15 నాటి నుంచే పంటలకు సాగునీరు విడుదల కానున్న నేపథ్యంలో ఖరీఫ్
- 2026 సీజనుకు అధికారులు ప్రణాళిక ప్రకారం సన్నద్ధం కావాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** 2026 ఖరీఫ్ సీజనులో ఉత్పత్తి శాతాన్ని పెంచే లక్ష్యంతో వ్యవసాయ అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో రానున్న ఖరీఫ్ -2026 పై శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2026- ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక, జిల్లాలో వివిధ ఆయకట్టు కింద సాగు విస్తీర్ణం, పంటల రకాలు, దిగుబడి, ప్రకృతి వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, సీసీఆర్సీ కార్డులు, రైతులకు రుణాల మంజూరు, వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ కు.. వ్యవసాయ జేడీ ఎన్.విజయ్ కుమార్ వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. మే 15 నాటి నుంచే పంటలకు సాగునీరు విడుదల చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో రానున్న ఖరీఫ్-2026 సీజనుకు అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళిక ప్రకారం సన్నద్ధం కావాలన్నారు. ఖరీఫ్ సీజనులో హెక్టర్ కి 7,125 కేజీల దిగుబడి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు గ్రామస్థాయిలోని రైతు సేవ కేంద్రం వారిగా లక్ష్యాన్ని నిర్దేశించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు సాగు విధానం, ప్రకృతి వ్యవసాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినందున ఈ అంశాలవైపు రైతులను ప్రోత్సహించేందుకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వరి సాగుతో పాటు లాభాదాయ పంటలను సాగు చేసేలా రైతులను చైతన్య చేయాలన్నారు. రైతుల అభివృద్ధికి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు జిల్లాలో పటిష్టంగా అమలయ్యేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడీఏలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యాలయాన్ని సందర్శించిన

# అనకాపల్లి జిల్లా అధికారులు



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్4:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యాలయాన్ని ఈరోజు అనకాపల్లి జిల్లా, జిల్లా రెవెన్యూ అధికారి,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సందర్శించారు. ఇటీవల కాలంలో ఈ కేంద్రం చేస్తున్న వినూత్న సేవలను గమనించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇలాంటి సెంటర్ అవసరమని పేర్కొంటూ, సమస్య వచ్చిన తర్వాత పరిష్కారం వెతకడం కాకుండా సమస్యలను ముందుగానే సమగ్రంగా నిర్వహించే విధంగా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ మోడల్‌ను అన్ని జిల్లాలు అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, అనకాపల్లి జిల్లా అధికారులు ఈరోజు అమలాపురంలో గల మైగ్రేషన్ కేంద్రాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ ద్వారా కేంద్రం యొక్క పనితీరు అక్కడ జరుగుతున్న కార్యక్రమాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. సందర్భంగా పలు అంశాలను జిల్లా అధికారులతో చర్చించారు. కేంద్రం స్థాపన ఉద్దేశ్యం నిర్వహణ విధానం సహాయక చర్యలు ఎలా కొనసాగుతున్నాయి. కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులు సమావేశాలు ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కార విధానం అవగాహన కార్యక్రమాలు సిబ్బంది సంఖ్య వారికి కేటాయించిన బాధ్యతలు టోల్ ఫ్రీ, ల్యాండ్‌లైన్, మొబైల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం విధానం మొత్తం కార్యకలాపాలపై సిబ్బందితో కలిసి విస్తృతంగా చర్చించారు. అదేవిధంగా, అభ్యర్థుల కేసుల నిర్వహణ, మెయిల్స్ మరియు లెటర్స్ ద్వారా జరిగే కమ్యూనికేషన్ విధానం గురించి కూడా అధికారులకు వివరించారు. కేంద్రం పనితీరుపై అధికారుల సందేహాలకు సమగ్ర సమాధానాలు ఇచ్చినట్లు కేంద్ర సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ తెలిపారు. ఈ సందర్శన ద్వారా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ మోడల్‌ను ఇతర జిల్లాల్లో అమలు చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడిందని రమేష్ అన్నారు.

# టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ని సస్పెండ్ చేయాలి

### - కోటనందూరులో వైసీపీ నేతల నిరసన



**కోటనందూరు (మనసులో మాట ) ఏప్రిల్ 4..** కోటనందూరు మండలం పాత కొట్టాం వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో తుని నియోజకవర్గ వైసిపి శ్రేణులు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును పదవి నుండి వెంటనే సస్పెండ్ చేయాలని కోటనందూరు మండలంలో వైసిపి నాయకులు నిరసన చేపట్టారు. శనివారం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువుల పవిత్ర ఆలయమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా ఉంటూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ కామక్రీడలకు పాల్పడుతూ హిందూ మనోభావాలను దెబ్బతీసిన అతనిని వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గతంలో బాంబు బ్లాస్టింగ్ లో వెంకటేశ్వర స్వామి దయ వల్ల బయటపడ్డాడని ప్రగల్భాలు పలుకుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, అలాంటి వెంకటేశ్వర స్వామిని అపవిత్రము చేస్తుంటే అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించామన్నారు. మహిళలను కించపరిచేలా వ్యవహరిస్తున్న ఇతనిని వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి లాలం బాబ్జి, బొంగు ఉమారావు, గొర్లి రామచంద్రరావు, తుని నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు వెలగా వెంకటకృష్ణాజి , వేముల రాజబాబు, వైస్ ఎంపీపీ కొరుప్రోలు రమణమ్మ కృష్ణ, వివర్స్ వింగ్ అధ్యక్షులు దొడ్డి బాబ్జి, జిగటాల వీరబాబు వేగి లక్ష్మీ అప్పలనాయుడు, ఎల్లపు రమణ, వైసీపీ నాయకులు సీతారామరాజు ఘర్సింగి శివలక్ష్మి దొరబాబు, లెక్కల భాస్కర్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజిఆర్ఎల్ కాలేజ్ క్యాంపస్ హైరింగ్ డ్రైవ్ 2026



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 4 :** భీమవరం సమీపంలోని కే జి ఆర్ ల్ కాలేజీలో 2026 సంవత్సరానికి సంబంధించి క్యాంపస్ హైరింగ్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఐటీ సంస్థ జియస్ యస్ ఇన్ఫర్మాటిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంధి సురేష్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచించారు. తమ సంస్థలో ఉన్న ఉద్యోగ అవకాశాలు, ఎంపిక విధానం, అవసరమైన అర్హతల గురించి వివరించారు. ఈ డ్రైవ్‌లో బి.యస్.సి., బి .కామ్ , ఎంసిఎ వంటి కోర్సులకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభను ఆధారంగా చేసుకుని ఎంపిక ప్రక్రియ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని కళాశాల అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు , సెక్రటరీ & కరెస్పాండంట్ మెంటే రామ్ మనోహర్ ,జాయింట్ సెక్రటరీ ఆరేటి ప్రకాష్ తెలియచేశారు. ఈ క్యాంపస్ డ్రైవ్ విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే ఒక మంచి అవకాశంగా నిలిచిందని పీజీ కోర్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్. తోట రామమూర్తి, డిగ్రీ ప్రిన్సిపాల్ ఇంటి రామచంద్ర మూర్తి,జీటీపీ ప్రిన్సిపాల్ సతీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కంప్యూటర్ హెడ్స్ ఐజాక్ బాబు, మోహన్ కంప్యూటర్ అధ్యాపకులు భార్గవి , ఇందిరా,శంకర్ ,సంజన, మల్లేశ్వరి దేవి ,అన్నపూర్ణేశ్వరి పాల్గొన్నారు.

## రైతులకు లొల్లలాకుల పునరుద్ధరణ కు, రూ,74 కోట్ల 20 లక్షల

# నిధులు మంజూరు కావడం శుభపరిణామం

### లొల్లలాకుల పునరుద్ధరణకు కృషి చేసిన ఎమ్మెల్యే బండారును అభినందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 4..** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతులకు లొల్లలాకుల పునరుద్ధరణ కు, రూ,74 కోట్ల 20 లక్షల నిధులు మంజూరు కావడం శుభపరిణామమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయం లో స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను భుజాలపై మోసుకుంటూ "కోనసీమ భగీరథుడు బండారు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ క్యాంప్ కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యే బండారును అభినందించారు. అనంతరం స్థానిక జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సత్కరించారు.

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, లొల్లలాకుల ప్రాజెక్ట్ ఐదు నియోజకవర్గాల పరిధిలోని రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఎల్లలేని కృషి చేశారని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత 20 నెలలుగా అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా కొనసాగుతున్నాయని, రాబోయే రోజుల్లో ఎన్డీఏ కూటమి నాయకత్వంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ఇటీవల పార్లమెంటు రాజ్యసభలో అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఆమోదించడం జరిగిందని, దీనిని ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.

ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ, లొల్లలాకుల పునరుద్ధరణకు నిధులు విడుదల చేయడంలో సహకరించిన సీ.ఎం.నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీ.ఎం.పవన్ కళ్యాణ్, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అచ్చం నాయుడు, జిల్లా మంత్రి వాసంశెట్టి సుభాష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గతంలో చంద్రబాబు నాయుడు రావులపాలెం పర్యటనకు వచ్చిన సమయంలో లొల్లలాకుల సమస్యను తన దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. ఆ సమయంలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అదేవిధంగా యువగళం పాదయాత్ర సందర్భంగా కొత్తపేట నియోజకవర్గంలోని సమస్యలను వివరించే సందర్భంలో ఆత్రేయపురం మండలంలోని లొల్లలాకుల పునరుద్ధరణ అవసరాన్ని ప్రస్తావించినట్లు తెలిపారు.

లొల్లలాకుల పునరుద్ధరణ వల్ల జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని, అదేవిధంగా అమలాపురంబొబ్బర్లంక హైవేకు కూడా ఉపయోగం కలుగుతుందని వెల్లడించారు. నిధుల మంజూరుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న అంకితభావం మరువలేనిదని, అన్నారు.

అనంతరం భారీ ర్యాలీగా నాయకులు రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్‌కు చేరుకుని కళా వెంకట్రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్‌లను నియోజకవర్గ ముఖ్య నాయకులు గజమాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి నాయకులు బాణసంచా కాలుస్తూ ఎన్డీఏ కూటమి వర్ధిల్లాలి అంటూ నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు.



## రౌతులపూడి జనసైనికులు ఆధ్వర్యంలో

# సర్వమత ప్రార్ధనలు

**రౌతులపూడి, (మనసులో మాట )ఏప్రియల్ 04:** ఇటీవలే గుండె సంబంధిత శాస్త్ర చికిత్స చేయించుకున్న ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని రౌతులపూడి జనసైనికులు ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా స్థానిక శివాలయంలో పూజారి పండుచే సూర్యకిరణ్ పేరిట అభిషేకం చేయించారు, అనంతరం స్థానిక మసీదులో హాఫీజ్ షేక్ ఖాసీం ప్రత్యేక ప్రార్థనలు చేశారు, స్థానిక చర్చిలో పాస్టర్ గంటా భాస్కర్ ఆధ్వర్యంలో సూర్య కిరణ్ పేరిట ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జనసైనికులు మాట్లాడుతూ నియోజకవర్గంలో తన మంచితనంతో జన సైనికులు మనసులో స్థానం ఏర్పరచుకున్న ఏకైక వ్యక్తి సూర్యకిరణ అని ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, మండల ఉపాధ్యక్షుడు టీ. జయ గంట, కీర్తి నాగు, కొరుప్రోలు స్వామి, మరియు రౌతులపూడి జనసైనికులు పాల్గొన్నారు.

## మండలంలోని ఆరు పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా అడ్డతీగల ఎంపీడీవో కుమార్



**రంపచోడవరం (మనసులో మాట) ఏప్రిల్ 4..** అడ్డతీగల మండలం లో 6 పంచాయతీ ల ప్రత్యేక అధికారిగా అడ్డతీగల ఎంపీడీవో కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.అడ్డతీగల, కొనలోవ, రాయపల్లి, తిమ్మాపురం, బొడ్లంక, తుంగమడుగుల ఈ ఆరు గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సంబంధిత పంచాయతీ అభివృద్ధి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, రానున్న వేసవి కాలంలో తాగు నీటికి ఎద్దడి లేకుండా రక్షిత తాగునీటి పథకాలు , చేతి పంపులు సక్రమంగా పని చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఆరు పంచాయతీల సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీలలో ప్రధాన కూడలి లో చలివేంద్రములును ఏర్పాటు చేయవలసినదిగా పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో కుమార్ ఆదేశించారు. అలాగే గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు ప్రతిరోజూ నిర్వహించి, అలాగే గ్రామ పంచాయతీలో ప్రజలకు ఏ రకమైన ఇబ్బందులు మరియు సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో ప్రజలకు ఏ సమస్య ఉన్న తనను నేరుగా సంప్రదించి తెలియజేయవలసిందిగా పంచాయతీ ప్రత్యేక అధికారి కుమార్ తెలిపారు.

## ధ్వజస్తంభ మొదటి వార్షికోత్సవ వేడుక

### - కలశాలతో తరలివచ్చిన మహిళలు



**రౌతులపూడి, (మనసులో మాట)ఏప్రియల్ 4:** మండలంలోని మల్లంపేట గ్రామంలో స్థానిక రామాలయం దగ్గర ధ్వజస్తంభం ప్రతిష్టించి సంవత్సరం అయిన సందర్భంగా స్థానిక నాయకులుశ్రీరం రెడ్డి శ్రీను ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు అధికంగా కలశాలతో తరలివచ్చి ధ్వజస్తంభానికి అభిషేకం నిర్వహించారు. పూజారి చిట్టెం భానుబాబు చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ధ్వజస్తంభం ప్రతిష్టించి సంవత్సరం అయిన సందర్భంగా ఈ మొదటి వార్షికోత్సవ వేడుక నిరసిస్తున్నామని శ్రీనివాస్ అన్నారు. ఉప సర్పంచ్ రాయపరెడ్డి కన్నబాబు, రెడ్డి రామకృష్ణ, సన్యాసి పాత్రుడు, మరియు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 4..** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా జగ్గంపేట లోని నెహ్రూ కాలనీలో జగ్గంపేట సీఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో సిబ్బందితో శనివారం తెల్లవారుజామున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.దీనిలో భాగంగా జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు,గండేపల్లి ఎస్సై యువి.శివ నాగబాబు,కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ కుమార్ సిబ్బందితో సిఐ తిరుపతిరావు నెహ్రూ కాలనీలో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ తిరుపతిరావు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు, అనుమానితుల పట్టుకోవడానికి పోలీసులు నిరంతరం కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కాలనీలో సుమారు 100 ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసి,సరైన ధ్రువపత్రాలు లేని 20 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినా, మత్తు పదార్థాలు విక్రయించినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దొంగతనాలు జరగకుండా స్థానికులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచనలు చేశారు.



# రాజధానిగా అమరావతి చట్టబద్ధత

**- పెట్టుబడులు, ఉపాధి పెరుగుతాయి**

**- టీటీడీ సభ్యుడు జ్యోతుల వెల్లడి**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధ కల్పించడంతో పెట్టుబడుదులు ఉపాధి వెలుగులో వస్తాయని తద్వారా ఎంతోమందికి ఉద్యోగాలు లభిస్తాయని టీటీడీ పాలక మండలి సభ్యుడు జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) పేర్కొన్నారు. అమరావతి రాష్ట్రానికి రాజధాని కాకుండా దుష్టశక్తులు ఈసారి ఆపలేవని పరోక్షంగా మాజీ సీఎం వైయస్ జగన్'ని ఆయన విమర్శించారు. రాజధాని అమరావతి అని లోక్ సభ, రాజ్యసభలు ఆమోదించడం పట్ల నెహ్రూ హర్షం వ్యక్తం చేశారు. శనివారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నెహ్రూ విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి పట్ల అవగాహన లేకుండా వైకాపా నేతలు అంబటి రాంబాబు, సజ్జల రామకృష్ణారెడ్డి, ఎస్వి సుబ్బారెడ్డిలు మాట్లాడుతుండడాన్ని ఆయన తప్పు పట్టారు. అమరావతి పేరు చెప్పడానికి కూడా జగన్ మనసు అంగీకరించడం లేదని ఇదే విధానాన్ని కొనసాగితే వెంట ఉన్న ఆ 11 మంది కూడా ఉండరని పేర్కొన్నారు. అమరావతి 6 కోట్ల ఆంధ్రుల రాజధాని అని 13 పార్టీల నాయకులు అంగీకరించారని చెప్పారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఆలోచన ధోరణిని మార్చుకోవాలని నెహ్రూ సూచించారు. అనంతరం టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కొవ్వొత్తులతో దీపాలు వెలిగించి అమరావతి రాజధాని అంటూ నినాదాలు చేశారు. .

ఈ సమావేశంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు), జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, సీనియర్ నాయకుడు నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ పై చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర స్వామి గుడిలో వైసీపీ నాయకులు పూజలు



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 4 :** టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడుని పదవి నుండి తప్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంచి బుద్ధిని ప్రసాదించాలని గోకవరం మండల వైఎస్ఆర్సిపి నాయకులు శనివారం వెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు నిర్వహించారు. ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ ఉన్న ఒక వీడియో పై వైసిపి నాయకులు స్పందించారు. గుడిలో పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రెస్ క్లబ్ లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గుల్లా ఏడుకొండలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నెయ్యి కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ప్రస్తుత టిటిడి చైర్మన్ ఒక మహిళతో ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై ఒక మహిళ స్వయంగా ఫిర్యాదు చేసినప్పటికీ, జనసేన స్పందించకపోవడం దారుణం అన్నారు. గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, దళితులు పై జరుగుతున్న దాడులకు బాధ్యత వహించి హోం మంత్రి అనిత రాజీనామా చేయాలన్నారు. మచిలీపట్నం నుండి గుంటూరు వరకు 110 కిలోమీటర్ల జాతీయ రహదారి ఉన్న ఈ ప్రాంతాన్ని రాజధాని ప్రాంతంగా పరిగణించాలాన్నారు. లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికీ, రాజధాని పనులు ఎప్పటికీ పూర్తి అవుతాయో తెలియని పరిస్థితిలో ఉన్నామన్నారు. పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గంలో మహిళను లాటితో కొట్టినప్పటికి ఆయన స్పందించరని, రాష్ట్రంలో దారుణమైన పరిపాలన కొనసాగుతుందన్నారు. గత వైసిపి హయంలో చిన్న ఆడియో టేప్ వచ్చిన కారణంగానే అప్పటి ఎస్ వి బి సి భక్తి ఛానెల్ చైర్మన్ పదవి నుండి పృథ్వీరాజ్ ను తొలగించి జగన్మోహన్ రెడ్డి హిందూ ధర్మం పై తనకున్న మక్కువను చాటుకున్నారని వైఎస్ఆర్సిపి గోకవరం మండల అధ్యక్షుడు పాటి రాంబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి టిటిడి చైర్మన్ పై చర్యలు తీసుకునే విధంగా బుద్ధుని ప్రసాదించాలని తాము శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుకున్నామన్నారు. ఈ సమావేశంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు

### ప్రభుత్వ సేవలపట్ల ప్రజల సంతృప్తిస్థాయి ప్రతీ 15 రోజులకు వృద్ధి కనపడేలా

# అధికారులు తమ పనితీరును మెరుగుపరచుకోవాలి

- జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలలో విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలి
- డివిజనల్ స్థాయి అధికారులు ప్రతీ నెల సంక్షేమ వసతి గృహాలను సందర్శించి సౌకర్యాలు పరిశీలించాలి
- రబీలో 3. 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి
- నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులపై స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలు తప్పనిసరిగా పరిగణనలోనికి తీసుకోవాలి
- రానున్న వేసవిలో జిల్లాలో ఎటువంటి త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి
- డబ్బులు తీసుకుని పేదల గృహాలు నిర్మాణం పూర్తిచేయని కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- ఈనెల 20వ తేదీ వరకు కాలువలకు నీటి విడుదల పొడిగింపునకు సమావేశం తీర్మానం
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తో కలిసి జిల్లా సమీక్షా సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష



**ఏలూరు, ఏప్రిల్, 4 (మనసులో మాట)..** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలపట్ల ప్రజల సంతృప్తి స్థాయి ప్రతీ 15 రోజులకు వృద్ధి కనపడేలా అధికారులు తమ పనితీరుని మెరుగుపరచుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం జిల్లా సమీక్షా సమావేశం జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా ప్రజలకు అందించే సేవలపట్ల సంతృప్తి స్థాయిని పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకువెళ్లి, ప్రజలు వాటిని సంతృప్తికరమైన రీతిలో వినియోగించుకున్నప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు. అధికారులు ఈ దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రభుత్వ సేవలపట్ల ప్రజల సంతృప్తిని తెలుసుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారన్నారు. రాబోయే జిల్లా సమీక్షా సమావేశం నాటికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ సేవల్లో ప్రజల సంతృప్తి స్థాయిని కనీసం 10 శాతం మేర మెరుగుపడేలా అధికారులు పనిచేయాలని, నిర్దేశించిన లక్ష్యాలలో వెనుకబడిన అధికారులపై చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు.


ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్లకు వెంటనే మరమ్మత్తులు పూర్తిచేయాలన్నారు. కొత్తగా మంజూరైన రోడ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రహదారులు, భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలలో డైనింగ్, ఆర్. ఓ. త్రాగునీరు యూనిట్లు, సిసి కెమెరాలు, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలు విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అందుకోసం రెండురోజుల్లోగా అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రతిపాదనలతో నివేదిక అందించాలన్నారు. జిల్లాలోని దీర్ఘకాలంగా ఒకేచోట పనిచేస్తున్న వార్డెన్స్ కారణంగా వసతిగృహాల సేవలలో సంతృప్తి స్థాయి వెనుకబడి ఉన్నామన్న ఎమ్మెల్యే ల సూచనలతో దీర్ఘకాలంగా ఒకే ప్రదేశంలో పనిచేసే వార్డెన్స్ బదిలీకి 48 గంటలలోగా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. డివిజినల్ స్థాయి అధికారులు వారిపరిధిలోని సంక్షేమ వసతి గృహాలను నెలకు ఒకసారి తప్పనిసరిగా సందర్శించి సౌకర్యాలను పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని బస్టాండ్ లలో ప్రయాణీకులకు ఆర్.ఓ ప్లాంట్ల ద్వారా త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, వేసవి దృష్ట్యా బస్టాప్ లలో కూడా త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వేసవిలో జిల్లాలోని కాలువలు, డ్రైన్లలో తూడు, పూడికతీత వంటి నిర్వహణ పనులు చేపట్టి శివారు భూములకు సైతం సాగు,త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులపై స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలు తప్పనిసరిగా పరిగణనలోనికి తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎల్.ఎల్.ఆర్. డ్రైవింగ్ లైసెన్స్ జారీ కోసం జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలో ఈనెల 15వ తేదీ నుండి ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. అదేరోజు డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రబీలో ధాన్యం రవాణాకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. రబీలో 3. 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లోని కొన్ని గ్రామాలలో 3 కిలోమీటర్లకు మించిన దూరంలో రేషన్ షాపులు ఉన్నాయని, అలాంటి ప్రాంతాలలో సబ్ రేషన్ దుకాణం ఏర్పాటును పరిశీలించారు. జిల్లాలో పనితీరులో వెనుకబడిన 45 రేషన్ దుకాణాల డీలర్లు తమ పనితీరును మెరుగుపరచుకోకపోతే వారిని తొలగించాలని మంత్రి జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారంలో విద్యుత్ శాఖాధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. వంట గ్యాస్ పంపిణీలో రాష్ట్రంలో ఏలూరు జిల్లా ముందుస్థానంలో ఉందన్నారు. ప్రతీరోజు గ్యాస్ బుకింగ్స్, అందించిన వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలిసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డబ్బులు తీసుకుని పేదల గృహాలు నిర్మాణం పూర్తిచేయని కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులు సాగు చేసే విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతాన్ని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందిం చాలన్నారు.

ప్రస్తుత వేసవిలో జిల్లాలో త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 20 వ తేది వరకు గోదావరి నుండి కాలువల ద్వారా సాగు, త్రాగు నీరు సరఫరా కు గడువును పొడిగించేలా ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించింది. ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో అదనపు సర్వీసులు ఏర్పాటుచేయాలన్నారు. ద్వారకా తిరుమలకు శని, ఆదివారాలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఆ రోజులలో అదనపు సర్వీసులు ఏర్పాటుచేయాలన్నారు. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మే నెలలో సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు నగరంలో డ్రైన్ల పూడికతీత కార్యక్రమం చేపట్టాలన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలోని వసతి గృహాలలో పేరెంట్స్ సమావేశాలు నిర్వహించి 15 రోజులల్లోగా సౌకర్యాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మాధవవరం గిరిజన సంక్షేమ వసతి గృహంలో 100 శాతం సంతృప్తికరమైన రీతిలో సేవలు అందిస్తున్నారని, అదేవిదానాన్ని అన్ని వసతి గృహాలలో పాటించేలా చూడాలన్నారు. ముసునూరు మండలంలోని రైతులకు 1000 క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా, కేవలం 125 క్వింటాళ్ల విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, రైతుల సాగువిస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని అందుకుతగిన విధంగా విత్తనాలు సరఫరా చేయాలనీ వ్యవసాయాధికారులు మంత్రి ఆదేశించారు. జిల్లాలో విద్యార్థులు, రైతులు, వివిధ ప్రైవేట్ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన సమయాలలో అదనంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటుచేయాలన్నారు. ఆర్డిఎస్ఎస్ పథకం కింద కొత్తగా విద్యుత్ స్థంబాలు ఏర్పాటుచేసే సమయంలో, పాత మెటీరియల్ ని కూడా సద్వినియోగం చేసేలా విద్యుత్ సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పగలు సమయంలో స్ట్రీట్ లైట్లు వెలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ళు కట్టేందుకు కొందమంది కాంట్రాక్టర్లు డబ్బులు తీసుకుని, నిర్మాణ పనులు పూర్తిచేయలేదని, అటువంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఇల్లు మంజూరై నిర్మాణానికి నిరాసక్తతతో ముందుకురాని లబ్ధిదారులను గుర్తించి, వారికి నోటీసులు జారీ చేసి, వాటిని రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడాలి

**- టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడును వెంటనే తొలగించాలి**

**- జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం**



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 4..** తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను మంటగలుపుతున్న ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడుని వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ మాజీ మంత్రి కాకినాడ మాజీ పార్లమెంట్ సభ్యుడు తోట నరసింహం నిరసన వ్యక్తం చేశారు. జగ్గంపేట గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ రాజగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తోట నరసింహం మీడియాతో మాట్లాడుతూ పరమ పవిత్రమైన తిరుమల క్షేత్రానికి ఛైర్మన్‌గా ఉంటూ బి.ఆర్. నాయుడు చేస్తున్న అనైతిక కార్యకలాపాలు, ఆయన వాడుతున్న భాష కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని. భక్తులు ఇంతగా ఆందోళన చెందుతున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎటువంటి చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటున్నారని టీటీడీ పవిత్రతను కాపాడాలంటే బి.ఆర్. నాయుడుని తక్షణమే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆ భగవంతుడు బి ఆర్ నాయుడుకి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వేంకటేశ్వర స్వామి భక్తుల నమ్మకాన్ని ప్రభుత్వం గౌరవించాలిలని తోట నరసింహం అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా రాష్ట్ర పబ్లిసిటీ విభాగం సెక్రటరీ రామకుర్తి జగాలు, జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్, గుర్రం మహాలక్ష్మి సాంస్కృతి విభాగం అధ్యక్షుడు పెద్దాడ రాజబాబు, కాకినాడ జిల్లా సగర సంగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి, కాకినాడ జిల్లా సెక్రటరీ వరుపుల సూరిబాబు, కాకినాడ జిల్లా రైతు విభాగం గాది కృష్ణ ,కాకినాడ జిల్లా పంచాయతీ రాజ్ విభాగం పోత్రు వీర్రాజు, కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు రావుల సురేష్ కుమార్ కాకినాడ జిల్లా ఇంటిలెక్చువల్ పాలిపురెడ్డి సత్తిబాబు, జగ్గంపేట మండలం ఉపాధ్యక్షుడు భూమాటి గణపతి, సెక్రటరీ నక్కరాజు వీరబాబు ,అప్పన్న నాగేశ్వరరావు, కూనిశెట్టి నాగలక్ష్మి, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు కాపవరపు రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొండ్రు అమృతరావ్, ఎలక్ట్రికల్ గోవిందు, పినిశెట్టి లోవ, బిందానపు పేర్రాజు పైలా చైతన్య, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# కోటనందూరులో రన్ ఫర్ జీసస్ క్రీస్తు పునరుత్థాన ప్రకటన ర్యాలీ

**కోటనందూరు (మనసులో మాట) ఏప్రిల్ 4..** కోటనందూరు లో బిషప్ పి డేవిడ్ లివింగ్స్టన్ ఆధ్వర్యంలో కోటనందూరు కాకరాపల్లి జంట గ్రామాలలో ఉన్న చర్చి సంఘ సభ్యులు, సంఘ కాపరులు కలిసి రన్ ఫర్ జీసస్ క్రీస్తు పునరుత్థాన ప్రకటన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ కాపరులు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిషప్ పి డేవిడ్ లివింగ్స్టన్ మాట్లాడుతూ ఈ లోకంలో సర్వ మానవాళి పాప ప్రక్షాళన కొరకు ఏసుక్రీస్తు శిలువులో మరణించి 3వ రోజున పునరుత్తానుడై సజీవంగా లేచినని, ఏసుప్రభువు ను నమ్ముకున్న వారికి నిత్యజీవము, పాపక్షమాపణ ఉంటుందని తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ కాపరులకు, విశ్వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బిషప్ జి గాబ్రియేలు, బ్రదర్ ఏ సి హెచ్ స్పర్జన్ రాజు, బిషప్ పరిశుద్ధ పాల్, పాస్టర్ వి ప్రసాద్, పాస్టర్ ఎన్ మధుబాబు, పాస్టర్ పి మనోహర్, పాస్టర్ పి జాన్ పాల్, పాస్టర్ పి డేవిడ్ పాల్, పాస్టర్ జి ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ గిరిబాబు ను... మర్యాద పూర్వకంగా కలిసిన సోషల్ మీడియా




**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 4..** ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి ముద్రగడ గిరిబాబును నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు గొంతిరెడ్డి సతీష్ మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షునిగా నియమించిన నేపథ్యంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంకవరం, రౌతులపూడి నాలుగు మండలాల సోషల్ మీడియా అధ్యక్షులతో కలిసి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. సోషల్ మీడియా అధ్యక్షులుగా నియమించిన నేపథ్యంలో గిరిబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత వేగవంతంగా తీసుకెళ్లి దిశగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్, రాజశేఖర్, శివ ప్రసాద్, శ్రీను, నాని తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 4..** స్వతంత్ర సమరయోధుడిగా, మహాత్మా గాంధీ తో కలిసి పనిచేసి నిమ్న వర్గాల ఉన్నతి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సొంటేని శ్రీనివాసరావు అన్నారు.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వెలగతోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తొలుత ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఉపాధ్యాయులు బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉందుర్తి వీర వెంకటరావు మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాలు కేంద్రం లో వ్యవసాయ, ఆరోగ్య, కార్మిక, హోమ్ శాఖల మంత్రిగా, ఉపప్రధానిగా కూడా పనిచేసి సమసమాజ స్థాపనకు అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిన వ్యక్తి బాబు జగ్జీవన్ రాం అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏసురాజు శ్రీహరి, సాయిబాబు, వీరభద్రరావు, జనార్దన రావు, సహదేవుడు, వీర్రాజు, స్వామినాథ్, ఆనంద్ పాల్గొన్నారు.

# గోకవరంలో ఈస్టర్ పండుగ ర్యాలీ




**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 4 :** గోకవరం మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈస్టర్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని క్రైస్తవ సంఘ సభ్యులు శనివారం క్రైస్తవ ర్యాలీ నిర్వహించారు. కృష్ణునిపాలెం ఇ హెచ్ హెచ్ చర్చి నుండి ప్రారంభమైన ఈస్టర్ పండుగ ర్యాలీ గోకవరం మెయిన్ రోడ్డు పురాతన వంతెన మీదగా ర్యాలీగా ఊరు చివర వరకు వెళ్ళీ అక్కడ నుండి మురళి నగర్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు వెళ్లారు . శాంతి, క్షమాపణ క్రీస్తు బోధనలు అని క్రైస్తవ సంఘ సభ్యులు తెలిపారు. క్రీస్తు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడే గాను, మరల సమాధి నుండి పునర్జీవం పొందిన రోజు ను ఈస్టర్ పండుగ గా ప్రపంచంలో క్రైస్తవులందరూ పండుగగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ క్రైస్తవ సంఘ సభ్యులు రెవ జుహాని హాలోనెన్, రెవ ప్రశాంత్ కుమార్ (కన్నబాబు) హాలోనెన్, ప్రసాద్ బాబు, మనోహర్, విజయ్ కుమార్, జాన్ బాబు, శామ్యూల్ జాన్, ఫిలిప్ తదితరుల పాల్గొన్నారు.



## రూర్బన్ పంచాయతీలలో ఉపాధి కొనసాగించాలి..

### - అడబాల...

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** పక్కా గ్రామీణ రోడ్లు, గ్రామాల అనుసంధానం అత్యవసర సేవల కల్పన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు ఒక కల్పతరువుగా ఊతమిస్తున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ( విబి జి రామ్ జీ) కొనసాగించడానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవ చూపాలని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ కోరారు. శనివారం రమణయ్యపేటలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుండి పంచాయతీల్లో వెలుగులు నింపేలా పలు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు సంస్కరణలు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం హర్షనీయమని అన్నారు. గ్రామ పంచాయతీలలో పట్టణ ప్రగతి సాధించాలనే లక్ష్యంతో నగరపాలక సంస్థ, పురపాలక సంఘాల తరహాలో గ్రామ పంచాయతీలలో కూడా ప్రణాళిక, ఇంజనీరింగ్, రెవెన్యూ, తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు వంటి విభాగాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలనే భావంతో పదివేలకు పైబడి జనాభా ఉండి, కోటి రూపాయలకు పైగా ఆదాయ వనరులు ఉన్న గ్రామాలను రూర్బన్ పంచాయతీలుగా గుర్తిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 359 పంచాయతీలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో చాలా పంచాయతీలలో జనాభా ఎక్కువ ఆదాయం తక్కువ అని పైగా ఇవి ఇప్పటికే నగరాలకు, పట్టణాలకు సమీపంలో ఉండటంతో హేబిటేషన్ పెరిగి పారిశుధ్య కార్మికుల సంఖ్య కూడా తదనుగుణంగా పెరగడంతో పంచాయతీలకు వచ్చే ఆదాయం అంతా జీతభత్యాలకు సరిపోతుందన్నారు .ఆయా పంచాయతీలలో ఇప్పటివరకు రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలు కలిగాయి అంటే దానికి కారణం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అని అన్నారు. వి బీ జి రామ్ జి పథకంగా పేరు మారిన ఉపాధి హామీ పథకం ఇప్పటివరకు మెటీరియల్ కాంపోనెంట్ లో 75 శాతం కేంద్రం నిధులు విడుదల చేస్తుంటే రాష్ట్రాలు 25 శాతం ఖర్చు భరించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రాలు వినియోగించే కొలది నిధులు విడుదలకు కేంద్రం ఎలాంటి పరిమితి విధించలేదని అన్నారు. దీంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగేవన్నారు. కానీ ఇటీవల కేంద్రం ఈ పథకం అమలుకు తీసుకున్న మార్పుల కారణంగా రాష్ట్రాలు మెటీరియల్ కాంపోనెంట్ లో 40 శాతం ఖర్చు భరించాల్సి ఉందన్నారు. అదేవిధంగా ఒక్కొక్క రాష్ట్రానికి నిర్దిష్ట మొత్తాన్ని కేంద్రం కేటాయించనుంది . ఆ పరిమితికి లోబడే నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. ఈ కారణాలతో రాష్ట్ర ప్రభుత్వం రూర్బన్ పంచాయతీలకు ఉపాధి హామీ పథకం నిధులు విడుదల నిలుపుదల చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు. అదేవిధంగా నగరపాలక సంస్థ, పురపాలక సంఘాలకు విలీన ప్రతిపాదన ఉన్న పంచాయతీల కు కూడా ఉపాధి నిధులు నిలుపుదల చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుందన్నారు. రూర్బన్ పంచాయతిల ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించడానికి మంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలని అడబాల కోరారు.

## ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన...
## రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్ర ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో, ఈస్టర్ పండుగ మానవాళికి ఆశ, విశ్వాసం, పునర్జన్మకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. యేసుక్రీస్తు త్యాగం, ప్రేమ, క్షమ, కరుణ వంటి గొప్ప విలువలు ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శకాలని అన్నారు. సమాజంలో శాంతి, సహనం, పరస్పర గౌరవం పెంపొందించడంలో ఈస్టర్ సందేశం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కాకినాడ జిల్లా ప్రజలందరికీ ఈస్టర్ పర్వదినం ఆనందం, ఆరోగ్యం, శాంతి, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, క్రైస్తవలందరికీ మరోమారు హృదయపూర్వక ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ను తక్షణమే తొలగించాలి

### - తాళ్లరేవు పెద వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు




**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 4:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న బీ.ఆర్. నాయుడు ను తక్షణమే టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించాలని కోరుతూ వైస్సార్సీపీ తాళ్లరేవు మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేశారు. పార్టీ మండల అధ్యక్షులు కాదా గోవిందకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పార్టీ సిఈసి సభ్యులు పితాని బాలకృష్ణ తదితరులు హాజరై వెంకటేశ్వరస్వామికి పూజలు చేశారు. ఈ సందర్భంగా పొన్నాడ మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఇద్దరూ హిందూ మతానికి ఎంతో మేలు చేస్తున్నట్లు నటిస్తూ తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. తిరుమల లడ్డూ అంశంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై గత వైసీపీ ప్రభుత్వ పెద్దలపైనా లేనిపోని విమర్శలు చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని, నిజానికి కోర్టులు కూడా ఈ అంశంలో ఎటువంటి తప్పు జరగలేదని చెబుతున్నా, నేటికి అదేపనిగా విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుత టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు లైంగిక వేధింపుల ఆరోపణల్ని పట్టించుకోకుండా దేవ దేవుడి ఆలయానికి తీవ్ర అపచారం చేస్తున్నారని విమర్శించారు. వీరికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తగిన శాస్తి చేస్తారని అన్నారు. బీ ఆర్ నాయుడు తక్షణమే పదవినుండి వైదొలగాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పార్టీ సీఈసీ సభ్యులు పితాని బాలకృష్ణ కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈసీ సభ్యురాలు కాశీ బాల ముని కుమారి, పీ. గన్నవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు చింతలపాటి శ్రీనివాసరాజు, మండల వైసీపీ అధ్యక్షుడు కాదా గోవిందుకుమార్, జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సాగర్ శామ్యూల్, కాట్రేనికోన మండల అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో మహిళ నాయకులు అభిమానులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వివిధ కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల రక్షణకు స్థానికుల సహకారం అవసరం

### - ఎస్సై ఎం మోహన్ కుమార్



**కాజులూరు (మనసులో మాట) ఏప్రిల్ 4..** మండలంలోని గ్రామాల్లో మహనీయుల విగ్రహాల రక్షణకు స్థానికులు చురుకైన పాత్ర పోషించాలని గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ సూచించారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ డి.ఎస్.పి పాటిల్ కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణచైతన్య ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో మహనీయుల విగ్రహాలను పరిశీలించి స్థానిక యువతకు పలు సూచనలు చేశారు. ప్రత్యేకంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల పరిరక్షణపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాల్లో ఉన్న విగ్రహాలు సమాజానికి మార్గదర్శకులైన మహనీయుల స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని ఆయన తెలిపారు. విగ్రహాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, ఏవైనా అనుచిత చర్యలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామస్థులు కలిసి విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, తగినంత వెలుతురు కల్పించడం వంటి భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా, యువజన సంఘాలు, స్థానిక సంస్థలు ముందుకు వచ్చి విగ్రహాల శుభ్రత, సంరక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీసు శాఖతో ప్రజలు సమన్వయం పెంచుకుంటే మాత్రమే ఇటువంటి సంఘటనలను నివారించగలమని ఎస్సై తెలిపారు. మహనీయుల విగ్రహాల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులు, స్థానిక కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్‌కు వ్యతిరేకంగా వైసీపీ నిరసనలు



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 4:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పిఠాపురం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు.స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శనివారం మాజీ ఎంపీ, పిఠాపురం వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను మసకబారుస్తూ, అశ్లీల ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుత టీటీడీ బోర్డు ఛైర్మన్ బి.ఆర్. నాయుడుకు వ్యతిరేకంగా పార్టీ నాయకులు గళమెత్తారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న తీరును నిరసిస్తూ, తొలుత పిఠాపురం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి విన్నవించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం బయట పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తూ, బి.ఆర్. నాయుడును వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మండలి సమితి సభ్యుడు గండేపల్లి బాబి సహా మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ప్రత్యేక అధికారుల బాధ్యతలు



**కాజులూరు (మనసులో మాట) మార్చి 4..** గ్రామం దేశానికి పునాది. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం సమగ్రంగా ఎదుగుతుంది. ఈ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ప్రత్యేక అధికారుల నియామకం ఒక ముఖ్యమైన అడుగు. శనివారం తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ వ్యవసాయ శాఖ అధికారి అశోక్ ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించారు. తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ పల్లిపాలెం కోలంక దుగ్గుదుర్రు బందనపూడి గ్రామాల్లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించి గా మండల వ్యవసాయ అధికారి అశోక్ అంద్రంగి చేదువాడ తనుమల్ల పెదలంక గ్రామాలకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్య సేవలు, రహదారులు వంటి ప్రాథమిక వసతులు అన్ని గ్రామాలకు సమానంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు . గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై, వారి అవసరాలను అర్థం చేసుకుని కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చే దిశగా పనిచేయాలనీ ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ చేయడం, అవినీతిని తగ్గించడం, ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం వంటి అంశాల్లో కృషి అవసరం అని తెలిపారు. గ్రామాభివృద్ధి కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదనీ ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమైనదనీ గ్రామ సభలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, యువత పాల్గొనడం ద్వారా గ్రామాలు స్వయం సమృద్ధి సాధించగలవన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, వీరబాబు, సుబ్బారాయుడు ,రవికుమార్, రవి ప్రసాద్, కోలంక సహకార సంఘం అధ్యక్షుడు వెంకట నరసింహనాయుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు బొండా కృష్ణ పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి పేదలకు వరం

### - ఎమ్మెల్యే వేగుళ్ళ..

మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 4 ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఇటీవల హాస్పటల్స్ లో వైద్యం చేయించుకుని ఆర్ధిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 86 మందికి రూ.42.14 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి . ఆ చెక్కులను శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ధిక స్థోమత లేక తప్పని పరిస్థితులలో అప్పు చేసి హాస్పటల్స్ లో వైద్యం చేయించుకుని ఆర్ధికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఈ సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ ధృక్పదానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగుళ్ళ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆర్ధిక స్థోమత లేనివారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్ధిక సహాయం అందించటం జరుగుతుందన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు, గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు

### - హాజరైన ప్రత్తిపాడు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి లంక గోపీనాథ్




**ఏలేశ్వరం మనసులో మాట ఏప్రిల్ 4..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణంలో శ్రీ అంబేద్కర్ బాలికల గురుకుల, కళాశాలలో న్యాయ, విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ సి. చంద్ర శారదా అధ్యతన శనివారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ప్రత్తిపాడు సివిల్ కోర్టు న్యాయ మూర్తి లంక గోపీనాథ్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు జూనియర్ సివిల్ కోర్టు న్యాయ మూర్తి లంక గోపీనాథ్. మాట్లాడుతూ పోక్సో చట్టం, బాల్య వివాహలు, సైబర్ నేరాలుపట్ల అవగాహన కల్పించారు. పోక్సో చట్టం ద్వారా పిల్లల హక్కుల పరిరక్షణ గురించి వివరించారు.బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు చట్టపరమైన పరిణామాలను తెలియజేశారు. అలాగే సైబర్ భద్రతపై ముఖ్యమైన చేయవలసినవి, చేయకూడనివి వాటిపై విద్యార్థులు అవగాహన కల్పించారు.ఉపాధ్యాయులు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గూర్చి వివరించి వారిలో చైతన్యము తీసుకు రావాలని న్యాయ మూర్తి తెలిపారు. అలాగే నవీన నేటి సమాజం లో విద్యార్థులు సాంకేతికతను సురక్షితంగా ఉపయోగించు కోవాలని సూచించారు. విద్యార్థులు చట్టాలను గౌరవించే బాధ్యతాయుత పౌరులుగా పరిణితి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్సి. చంద్ర శారద, ఎస్సై రామలింగేశ్వరరావు, న్యాయవాదులు బుగతా శివ, రాజాల చిట్టిబాబు, గురుకుల పాఠశాల, కళాశాల అధ్యాపకులు. అధిక సంఖ్యలో విద్యార్దినులు పాల్గోన్నారు.

# అడ్డతీగల పురవీధులలో రన్ ఫర్ జీసస్ భారీ ర్యాలీ




**రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 4..** అడ్డతీగల మండలం అడ్డతీగల లో గుడ్ ఫ్రైడే అలాగే ఈస్టర్ మధ్య రోజైన శనివారం అడ్డతీగలలో పాస్టర్స్ ఫెలోషిప్, పాస్టర్ నిస్సి కుమార్ మరియు రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్ ఆరోగ్య రాజు ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ అడ్డతీగల పురవీధులలో శనివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగింది. అడ్డతీగల నలుమూలల నుండి సంగస్తులందరూ సుమారు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని యేసు కొరకు పరిగెడదాం, ఏసి యొక్క ప్రేమ సహనం దయా గుణాలను లోకానికి ప్రకటన చేద్దాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు మండలంలో ఉన్న దైవజనులు అలాగే విశ్వాసులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేశారని పాస్టర్ నిస్సి కుమార్ తెలిపారు.

# ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి



**కపిలేశ్వరపురం (మనసులో మాట) ఏప్రిల్ 4..** భారత దేశ మాజీ ఉపప్రధాని, సంఘ సంస్కర్త బాబూ జగజ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపురం శ్రీ సర్వారాయ ఉన్నత పాఠశాల లో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా నిర్వహించిన ఈ జయంతి వేడుకల సందర్భంగా బాబూ జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయుడు వంగా శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధునిగా, అణగారిన వర్గాల నాయకునిగా, బాబూజీ గా సుపరిచుతుడైన జగజ్జీవన్ రామ్ భారత దేశ ఉపప్రధానిగా వ్యవసాయం, రక్షణ శాఖ ల మంత్రిగా వ్యవహరించడంతో పాటు ఐదు దశాబ్దాల కాలం పార్లమెంటు లో ప్రజా ప్రతినిధిగా కొనసాగి రికార్డు సృష్టించారన్నారు. సమతా యోధునిగా పేరుగాంచిన జగజ్జీవన్ రామ్ దళితులు, గ్రామీణ కార్మికుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసి చరిత్రలో గొప్ప నాయకుడిగా నిలిచిపోయారని శ్రీనివాస్ కొనియాడారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# గోదావరి నదిలో ముగ్గురు యువకులు గల్లంతు

**అంబేద్కర్ కోనసీమ జిల్లా, (మనసులో మాట) ఏప్రిల్ 4..** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక వద్ద గోదావరి నదిలో ముగ్గురు యువకులు గల్లంతు. రాజమండ్రి జాంపేటకు చెందిన నలుగురు యువకులు శనివారం సాయంత్రం బొబ్బర్లంక సమీపంలోని పిచ్చుకలంక వద్ద గోదావరి నదిలో స్నానానికి దిగారు. ప్రమాదవశాత్తు నదిలో మునిగిపోయారు. వారిలో ఒకరు సురక్షితంగా బయటపడగా ముగ్గురు గల్లంతయ్యారు. ఆత్రేయపురం ఎస్సై రాము ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఒక మృతదేహం లభ్యమైంది.

# ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పై వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్ మాదిగ ఫైర్



**అంబేద్కర్ కోనసీమ జిల్లా, (మనసులో మాట) ఏప్రిల్ 4..** ఒక దళిత (మాదిగ) కులానికి చెందిన పేద డప్పు వాయిద్యకారుని చెంప పై కొట్టి మరలా అతనిపై ఎదురు దాడికి దిగిన ఏపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీరు చాలా దుర్మార్గమైన, హేయమైన చర్య అని వైకాపా రాష్ట్ర సమాచార విభాగం అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్ మాదిగ విమర్శించారు.
రాజోలు లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ...ఆ వాయిద్యకారుడు ఏదో మీ కాలు తొక్కితే అలా చెంప మీద కొట్టినట్లు మీరు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. భారత రాజ్యాంగానికి లోబడి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా ఉన్న వ్యక్తి ఇలా ఒక దళితునిపై దాడి చేయడం, దానిని కప్పి పుచ్చుకునేందుకు మరో అబద్దం సృష్టించడం, ఆయన వ్యవహరిస్తున్న తీరు సిగ్గు చేటన్నారు. వాస్తవానికి ఆ కళాకారునికి మీకు చాలా గ్యాప్ ఉన్నట్లు వీడియో సుస్పష్టంగా కనిపిస్తుంటే ఎందుకు ఇంకా బొంకుతారని ప్రశ్నించారు. మితిమీరిన గర్వంతో దళిత,బహుజనులు పై దాడులు చేస్తే మిమ్మల్ని ఎవరు ఏమీ చేయలేరనే అహంకారమా అని ప్రశ్నించారు. దళితులు, బహుజనులు పై దాడులు చేస్తూ ఉంటే చూస్తు ఊరుకునేది లేదన్నారు. ఈ సంఘటనను పూర్తిగా ఖండిస్తున్నామని, తక్షణమే మీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి, యావత్ దళిత జాతికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మిమ్మల్ని పదవి నుంచి తీసే వరకు రాష్ట్ర వ్యాప్తంగా దళిత ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సంఘటన పై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం లో న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రిజిష్టర్ పోస్ట్ ద్వారా హైకోర్టు రిజిస్ట్రార్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

# మార్కెట్లోకి 5 కేజీల గ్యాస్ సిలిండర్..!!




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 4..** గ్యాస్ సిలిండర్ అంటే ఇప్పటివరకు 14.2 కిలోల ఇంట్లో వాడే సిలిండర్, హోటల్స్, రెస్టారెంట్ల లాంటి వ్యాపారాలకు వాడే 19 కిలోల సిలిండర్ గురించి మనందరికీ తెలుసు...!! అయితే ఇప్పుడు 5 కిలోల సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చేశాయి. ఈ మేరకు అన్ని గ్యాస్ కంపెనీలు 5 కేజీల సిలిండర్‌ను ప్రవేశపెట్టాయి. ఇటీవల గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగిన క్రమంలో కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్ పీ గ్యాస్ కంపెనీలన్నీ ఈ చిన్న సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చాయి. అద్దెఇళ్లల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, వలస కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుంది. దీని వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

**అడ్రస్ అవసరం లేదు...**

ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్ అవసరమయ్యేది. అలాగే అప్లికేషన్ ఫారంలు పూర్తి చేయాల్సి వచ్చేది. అయితే 5 కిలోల గ్యాస్ సిలిండర్ తీసుకోవాలంటే ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ సమర్పించాల్సిన అవసరమే లేదు. కేవలం ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. మీ సమీపంలోని ఏ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అయినా అప్పటికప్పుడు దీనిని తీసుకుని వెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్‌కు ముందే బుక్ చేసుకుంటే ఇంటికి రావడానికి సమయం పడుతుంది. అదే ఈ చిన్న సిలిండర్‌ను మీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి లేదా సమీపంలోని దుకాణాల్లో సులువుగా రీఫిల్లింగ్ చేసుకోవచ్చు.

**తక్కువ ధరకే..!!**

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛోటు పేరుతో 5 కేజీల సిలిండర్ లాంచ్ చేసింది. పెట్రోల్ పంపుల్, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఇండేన్ పంపిణీదారుల వద్ద దీనిని కొనుగోలు చేయవచ్చు. ఏ నగరంలో అయినా దీనిని వినియోగించుకోవచ్చు.ఇక భారత్ గ్యాస్ మినీ సిలిండర్ అయితే మీ ఇంటి వద్దకే వచ్చేస్తుంది. 1800224344 నెంబర్‌కు కాల్ చేస్తే రెండు గంటల్లోనే మీ ఇంటికి డెలివరీ చేస్తారు . అయితే రూ.25 డెలివరీ ఛార్జీ కట్టాల్సి ఉంటుంది. ఇక హెచ్ పీ గ్యాస్ అప్పు పేరుతో 5 కేజీ ల సిలిండర్ ప్రవేశపెట్టింది. పెట్రోల్ బంక్‌లు, విక్రయ కేంద్రాలు, కిరాణా దుకాణాల్లో దీనిని పొందవచ్చు.

# మాజీ సీఎం జగన్ కు అమరావతి రాజధాని అవ్వడం ఇష్టం లేదు

- వై వీ సుబ్బారెడ్డి రాష్ట్రంలో తిరిగితే ప్రజలు చీ కొడతారు...
- సజ్జల నీ ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధమా! - అంబటి నువ్వు కుల నాయకుడిగా ఫీలవ్వకు...




**కాకినాడ (మనసులో మాట ) ఏప్రిల్ 4..** వై సీ పీ నేతల పై జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఫైర్ కాకినాడ ఏప్రిల్ 4 మాజీ సీఎం జగన్ కు అమరావతి రాజధాని అవ్వడం ఇష్టం లేదని, అందుకే పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు వ్యతిరేకించారని టిటిడి బోర్డు సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మండి పడ్డారు.

శనివారం కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నేతలు పై ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ అమరావతి విషయంలో పార్లమెంట్ పాలు పార్ట్ ల నేతలు ఎంతో గుర్తుచేశారు అమరావతి రాజధాని విషయంలో జగన్ ఆ ప్రాంత రైతులు దళితులు పై కక్ష సాధింపు చర్యలు కు పాల్పడ్డారని ఆగ్రహం వెలిబుచారు. మహిళా రైతులు పై కూడా కనికరం చూపలేదన్నారు. ఆ సమయంలో చంద్రబాబు వారందరికీ వెన్ను దన్నుగా అండగా నిలిచారని గుర్తు చేశారు.

అమరావతి రాజధాని అవ్వడం వల్ల ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. హైదరాబాద్ మాదిరిగా అమరావతి అభివృద్ధి కి ఎల్లలు లేవని చెప్పారు. ప్రజామోదం, రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన అమరావతి అభివృద్ధి ను ఏ దుష్ట శక్తి అడ్డుకోలేదని అన్నారు జగన్ కు బాగా తెలివి తేటలు ఎక్కువయ్యి నట్లు ఉందని వ్యంగ్యం గా అన్నారు. వై వీ సుబ్బారెడ్డి రాజ్య సభలో రాజధానికి వ్యతిరేకంగా మాట్లాడారని, ఆయన ఆంధ్ర రాష్ట్ర రోడ్డులు పై తిరిగితే ప్రజలు అడ్డుకుంటారని చెప్పారు. అన్నీ పార్టీ లు మద్దతు గా మాట్లాడితే, ఆయన బాస్ జగన్ స్క్రిప్ట్ ప్రకారం రాజ్య సభలో మాట్లాడారని విమర్శించారు. సజ్జల రామకృష్ణ రెడ్డి నీ జీవితం గతంలో ఎలా ఉండేది.

ఇప్పుడు ఎన్ని కోట్లు సంపందించావో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఇటువంటి అవినీతి పరులు మాట్లాడితే అర్థం లేదని అన్నారు. అంబటి రాంబాబు ఏదో పెద్ద కుల నాయకుడిగా మాట్లాడుతున్నాడని, కాకినాడ జిల్లా లో కూడా ఓ కుల నాయకుడు ఉన్నాడని, అతనికి వచ్చిన పరిస్థితే రేపు రాంబాబుకు వస్తుందని, పరోక్షంగా ముద్రగడను ఉద్దేశించి అన్నారు. ఏది ఏమైనా వై సీ పీ ముఖ్య నేతలకు రాజధాని గా అమరావతి ప్రకటించడం ఇష్టం లేనట్లు ఉందని.. పిచ్చి బాగా ఎక్కువైందని చెప్పారు దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీలు, ఆంధ్ర ప్రజలు మద్దతు తో ఏర్పడిన అమరావతి అభివృద్ధి నీ ఏ శక్తి అడ్డుకోలేదని అన్నారు సమావేశంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు , టీ డీ పి జిల్లా ప్రధాన కార్యదర్శి, పెంకె శ్రీనివాస్ బాబా, నులుకుర్తి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ పదవి నుంచి బీఆర్ నాయుడుని ప్రభుత్వం బర్తరఫ్ చేయాలి

- వైసీపీ నగర శాఖల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు, నిరసన
- ఐఎన్టీయూసీ అధ్యక్షుడు, వైసీపీ కార్మిక నాయకుడు వాసంశెట్టి డిమాండు






**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 4:** ప్రపంచ హిందూ భక్తులకు ఆది దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైయున్న పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ చైర్మన్ బీఆర్ నాయుడును సీఎం చంద్రబాబు నాయుడు పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, తిరుమల పవిత్రతను, హిందూ భక్తుల మనోభావాలను కాపాడాలని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు, వైసీపీ కార్మిక నాయకుడు వాసంశెట్టి గంగాధరరావు డిమాండు చేశారు. పవిత్రమైన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా ఉంటూ అసభ్య కార్యకలాపాల్లో మునిగి తేలుతూ హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసిన చైర్మన్ నాయుడు అసభ్యకర ప్రవర్తనను నిరసిస్తూ వైసీపీ నగర విభాగాల ఆధ్వర్యంలో స్థానిక దేవి చౌక్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వాసంశెట్టి గంగాధరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్రమైన ఆది దేవుడి ప్రాంగణాన్ని అపవిత్రం చేసిన
బీఆర్ నాయుడుని క్షమించాలని, ఆ దేవదేవుడే తగిన చర్యలు తీసుకోవాలని, ఆ మేరకు కూటమి ప్రభుత్వ పెద్దలకు జ్ఞానోదయం కలిగించాలని పూజలు చేశారు. తిరుమల దేవస్థానం పవిత్రతను కాపాడాలని, పవిత్రతను దెబ్బతీసిన బీఆర్ నాయుడును బర్తరఫ్ చేయాలని, హిందూ భక్తుల మనోభావాలను కాపాడాలని, కూటమి ప్రభుత్వ పాలన సిగ్గు, సిగ్గు ప్ల కార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో వాసంశెట్టి మాట్లాడుతూ.. పవిత్రమైన ఆదిదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చైర్మన్ గా ఉంటూ అసభ్యకరమైన వీడియోలతో దొరికిపోయిన బీఆర్ నాయుడు హిందూ మనోభావాలను దెబ్బతీశాడన్నారు. ప్రత్యక్షంగా దొరికి పోయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనను పదవి నుంచి తొలగించకపోగా, ఇంకా ఆయనను కొనసాగించటం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. మంత్రి చంద్రబాబు నాయుడు ఆయన పట్ల పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని వాసంశెట్టి ఆరోపించారు. మంత్రి చంద్రబాబు నాయుడికి చిత్తశుద్ధి ఉంటే తిరుమల దేవస్థానాన్ని అపవిత్రం చేసిన బీఆర్ నాయుడును పదవి నుంచి తొలగించాలని, తొలగించక పోతే వైసీపీ శ్రేణులు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుర్రం గౌతం రామ్, మార్గాని సురేష్, రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అరే చిన్ని, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సప్ప ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధి రొక్కం త్రినాథ్, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు దూలం ప్రసాదరావు, నగర ఎస్సీ విభాగం అధ్యక్షుడు తిరగాటి దుర్గారావు, నగర మహిళా విభాగం అధ్యక్షురాలు పోలు విజయలక్ష్మి, నగర యువజన విభాగం అధ్యక్షుడు బిల్డర్ చిన్నా, వైసీపీ నాయకులు దాసి వెంకటరావు, మజ్జి అప్పారావు, దూర్వాసుల సత్యనారాయణ, నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, ఉమ యాదవ్, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి వట్టికూటి కృష్ణ వేణి, సాలా సావిత్రి, మార్గాని బుజ్జి, మార్గాని రాము, మరిశెట్టి వెంకటేశ్వరరావు, రేగుళ్ళ బాల శ్రీధర్, అన్నవరం, కట్టా వెంకటేష్, సోడదాసి సుందర్ సింగ్, నగరబోయిన శ్రీనివాస్ , కటకం చిన్నా, మహిళలు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



# దళితులపై అంత చిన్నచూపు ఎందుకు...

- జీవో నెంబర్ 5 జారీ తో దళితులకు అన్యాయం
- కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి
- గొల్లపల్లికి మద్దతుగా వెలగా, పొనుగుమట్ల ప్రచారం



**యానాం (మనసులో మాట) ఏప్రిల్ 04:** దళితుల అభ్యున్నతికి అడ్డుకట్ట వేసే విధంగా ఎన్.ఆర్.కాంగ్రెస్, బీజేపీ కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 5 ను తీసుకొచ్చిందని కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ విమర్శించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన మాట్లాడారు. జీవో నెంబర్ 5 లోని చాలా అంశాలు ఎస్సీల సంక్షేమానికి, అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆరోపించారు. దీనిపై పుదుచ్చేరి వ్యాప్తంగా దళితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. జీవో 5ను వ్యతిరేకిస్తూ దళితులు ఎంత ఆందోళన చేసినా అప్పట్లో సి.ఎం.రంగస్వామి అసలు స్పందించలేదన్నారు. జీవో 5 ను రద్దు చేయాలని, దళితుల అభివృద్ధికి వ్యతిరేకంగా ఉన్న చాలా అంశాలను తొలగించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడానికి యానాం నుంచి నాయకులు పుదుచ్చేరి వెళితే అక్కడ ముఖ్యమంత్రిని, లెఫ్టినెంట్ గవర్నర్ ను కలవకుండా ఎవరు అడ్డంకులు కల్పించారో అందరికీ తెలుసు అన్నారు. ఎస్సీల సంక్షేమానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోగా దళితులకు వ్యతిరేకంగా జీవో తీసుకొస్తే కనీసం ఖండించలేదని విమర్శించారు. దళితులను చిన్నచూపు చూసేవారు వారు దళితుల సంక్షేమానికి ఏమి చేస్తారని గొల్లపల్లి ప్రశ్నించారు. దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, పుదుచ్చేరిలో త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని, వారి సంక్షేమానికి పలు పథకాలను అమలు చేసేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. శనివారం
ఎలిపే గార్డెన్, మదర్ థెరిసా నగర్, చంద్రశేఖర్ కాలనీ, రాజరాజేశ్వరి నగర్, యుకేవి నగర్, భీమ్ నగర్, గణపతినగర్ గ్రామాల్లో గొల్లపల్లి ఎన్నికల ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే గొల్లపల్లి సతీమణి లక్ష్మీ స్నేహ బెజవాడ గార్డెన్, గోపాల్ నగర్, గాంధీ నగర్ ప్రాంతాల్లో మహిళలతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. రాత్రి మాజీ ఎమ్మెల్యే వెలగా రాజేశ్వరరావు, దళిత నాయకులు పొనుగుమట్ల విష్ణుమూర్తి తదితరులు కాంగ్రెసు అభ్యర్థి గొల్లపల్లికి మద్దతుగా రోడ్డు షో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించవలసిన అవసరాన్ని వివరించారు. అందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ రోడ్డు షో కు మంచి స్పందన లభించింది.

# మహిళల అందాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేదే జోయాలు క్కాస్

4 తేదీన వజ్రాభరణాల ప్రదర్శన...




**కాకినాడ (మనసులో మాట ) ఏప్రిల్ 4..** జోయాలుక్కాస్ షోరూములో శనివారం నుంచి వజ్రభారణాల ప్రదర్శన ప్రారంభమైంది. మహిళా కొనుగోలు దారులు ముఖ్యాతిథులుగా పాల్గొని షోరూమ్ యాజమాన్యం సమకూర్చిన బిలియన్స్ డైమండ్ జ్యువలరీ షో లో ఆభరణాలు ధరించి సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జోయ్ అలుక్కాస్ ఆంధ్రా రీజియన్ మేనేజర్ ఓఎస్. రాజేష్ మాట్లాడుతూ ఈ ప్రదర్శన ఈనెల19 తేది వరకు కొనసాగుతుందన్నారు. జువెలరీ షో అన్నది వజ్రాలు శాశ్వత ఆకర్షణకు ఆభరణాల రూపకల్పనలో పరిపూర్ణత పట్ల మాకున్న అభివృద్ధికి నివాళి. కాకినాడ మా ప్రయాణంలో ఒక ప్రత్యేక మేలు రాయి మరియు పండగ సీజన్లో ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం వ్యక్తిత్వం మరియు నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్లతో కొనుగోల దారుడికి ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. ఈ ప్రదర్శనలో పెళ్లి సెట్ల నుండి ఆధునిక రోజువారీ ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వినియోగదారుల అభిరుచి మేరకు వజ్రభారణాలు లభిస్తాయని తెలిపారు. ప్రతి లక్ష రూపాయల కొనుగోలుపై గోల్డ్ కాయిన్ ఉచితంగా అందిస్తామని అన్నారు. మా షోరూం విలాసానికి ,ప్రేమకు మరియు శాశ్వతమైన అందానికి చిహ్నంగా నిలిచే ఈ అద్భుతమైన వజ్రాల ప్రపంచాన్ని సందర్శించవలసిందిగా అందర్నీ ఆహ్వానిస్తున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ షోరూమ్ ఇంచార్జి జియో సెబాస్టియన్, సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
ఆదివారం 5 ఏప్రిల్ 2026




### ఆర్థిక విధ్వంసం నుంచి సంక్షేమం, అభివృద్ధి దిశగా సాగుతున్న కూటమి

## మహిళా సాధికారతతోనే

# అభివృద్ధి సాధ్యం

### ఇంటికో మహిళా పారాశ్రామిక వేత్తను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



పలమనేరు ఏప్రిల్ 4 (మనసులో మాట) :ఆర్థిక విధ్వంసం నుంచి సంక్షేమం, అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం సాగుతున్నదని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని గుడియాత్తం రోడ్డులో గల బయప్పగారి పల్లి సింగిల్ విండో కార్యాలయం ఆధ్వర్యంలో నూతన ఫర్టిలైజర్ షాపును ప్రారంభించి రైతులకు యూరియా బస్తాలను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పంపిణి చేశారు. అనంతరం పలమనేరు ఎంపీడివో కార్యాలయం వద్దనున్న వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక గ్రూప్ సభ్యులకు 80 మందికి ఈ - సైకిళ్లను ఆయన పంపిణి చేపట్టి, స్వచ్ఛ రథన్ని ప్రారంభించారు. అదేవిధంగా 499 స్వయం సహాయక సంఘాలకు రూ. 35 కోట్ల 39 లక్షల 59 వేల బ్యాంకు లింకేజీ మరియు శ్రీ నిధి రుణాలను ఆయన పంపిణి చేశారు.. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశంగించారు.

ఎన్టీ రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో (ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్) వారికి అవకాశాలు ఇచ్చి రాజకీయంగా ఎదిగేలా పునాది వేశారన్నారు.

రాబోయే 2029 ఎన్నికల నాటికి చట్టసభల్లో (అసెంబ్లీ, పార్లమెంట్) మహిళలకు కూడా తగిన స్థానం లభించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో రోడ్లు, విద్యుత్, పాఠశాలలు, సురక్షితమైన తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సూచించారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఆగిపోయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం,అమరావతిని రాష్ట్ర రాజధానిగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. సుమారు ₹2,700 కోట్లతో చిత్తూరు జిల్లాలోని పడమటి నియోజకవర్గాలకు (కుప్పం, పలమనేరు, పుంగనూరు, మదనపల్లి, తంబళ్లపల్లె) గండికోట రిజర్వాయర్ నుండి పైపుల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించే పథకాన్ని రెండేళ్లలో పూర్తి చేస్తారన్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారాన్ని తగ్గించామని

మహిళల ఆరోగ్యం కోసం గతంలో చంద్రబాబు గారు ప్రవేశపెట్టిన 'దీపం' పథకాన్ని కొనసాగిస్తూ, ఇప్పుడు సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు . ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా, ప్రతి బిడ్డకు ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి బ్యాంకుల ద్వారా లక్షల కోట్ల రూపాయల రుణాలను (తాకట్టు లేకుండా) అందిస్తున్నారన్నారు.

**ఈ-సైకిల్స్ :** మహిళల కోసం రాయితీపై (సుమారు ₹10,000 సబ్సిడీ) ఈ-సైకిళ్లను పంపిణీ చేస్తున్నామని ఇది పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా,ఇంట్లోని పిల్లలు లేదా పెద్దలు కూడా వాడుకోవడానికి వీలుగా ఉంటుందని తెలిపారు.

కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, సింగిల్ విండో చైర్మన్లు పెద్దబ్బ, వెంకట ముని రెడ్డి, టిడిపి నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్, జగదీష్ నాయుడు, సెల్వరాజ్,రామూర్తి నాయుడు, గిరి, కవీంద్ర నాయుడు, అనిల్, పలమనేరు గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్,ఎంపీడీవో కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



### పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు శాసనసభ్యుల ద్వారా

# వినతిపత్రం

**పలమనేరు ఏప్రిల్ 4( మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చిత్తూరు జిల్లా పలమనేరు తాలూకా శాఖ ఐదు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమరనాథరెడ్డికి అందజేసి సమస్యలలోముఖ్యంగా 70 సం" 75 సం" పూర్తి అయిన వారికి గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మంజూరు చేసిన విధంగా 10శాతం15 శాతంగా పునరుద్ధ రించాలని విజ్ఞప్తి చేశారు. చనిపోయిన రిటైర్డ్ ఉద్యోగులకు దహనం సంస్కారాలకు ఒక నెల పెన్షన్ ఇచ్చేవారని దానిని 25 వేలకు తగ్గించారని,ప్రస్తుత పరిస్థితుల్లో అది సరిపోదు కావున ఒక నెల పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని15సం"రాల నుండి 12సం' రాలకు తగ్గించాలని తెలిపారు 12 వ వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు ఈహెచ్ఎస్ కార్డులపై నగదు రహిత వైద్యాన్ని అందించాలని కోరారు. సమస్యలు పరిష్కారానికి శాసనసభ్యుల వారు సానుకూలంగా స్పందించారు.రాష్ట్ర ముఖ్యమంత్రికి మీరు అందజేసిన వినతి పత్రాన్ని పంపిస్తామని తెలిపారు. అమరావతిని మనరాష్ట్ర రాజధానిగా కేంద్ర ప్రభుత్వంతో ఆమోదింప చేసిన కూటమి ప్రభుత్వానికి పెన్షనర్ల సంఘ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు, పలమనేరు యూనిట్ నాయకులు గౌస్, క్రిష్ణమూర్తి,మోహన్, జ్ఞానాళ్వర్, ప్రకాష్,ఈశ్వరాచారి,మస్తాన్, తదితరులు పాల్గొన్నారు



### అనుమానాస్పద స్థితిలో

# జింక మృతి

**అనంతపురం జిల్లా, ఏప్రిల్ 4 (మనసులో మాట) :** అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ప్రాంగణంలో అనుమానాస్పద స్థితిలో జింక మృతి చెందింది. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో మృతి చెందిన జింకను ప్రభుత్వ పశు వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పశు వైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి జింకను పోస్టుమార్టం చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. చిరుతదాడితో జింక మృతి చెందినట్లు గుర్తించడం జరిగిందన్నారు. జింక మృతి చెంది దాదాపు 24 గంటలు అయిందన్నారు. అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

### - ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం అని స్పష్టం



**పలమనేరు ఏప్రిల్ 4 (మనసులో మాట) :** పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో శనివారం పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి మధ్యాహ్నం భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా భోజనం నాణ్యతతో పాటు పాఠశాలలో ఏదైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు విద్యార్థుల హాజరు శాతాన్ని సైతం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అన్ని సక్రమంగా అమలు జరుగుతున్నట్లు గుర్తించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.... నాణ్యమైన భోజనంతో పాటు విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నూతన సంస్కరణలతో విద్యా ప్రమాణాలలో మార్పులు తీసుకొచ్చి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయనున్నా మని స్పష్టం చేశారు. ఇందుకోసం పాఠశాలల తనిఖీతో పాటు సౌకర్యాల ఏర్పాటుకు చేపట్టాల్సిన అంశాలను గుర్తించడం జరుగుతుందని ఆయన వివరించారు. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్నతో పాటు పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు ఉన్నారు.

### ఫెర్టిలైజర్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



పలమనేరు ఏప్రిల్ 4( మనసులో మాట):పలమనేరు మండలంలోని బయ్యప్పగారి పల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ షాపును ప్రారంభించి రైతులకు యూరియాని పంపిణీ చేసిన శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.... ఈ కూటమి ప్రభుత్వం లో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సరిపడ్డ యూరియా ఉందని ఎవరు కూడా అదే అధైర్య పడకూడదు అని తెలిపారు. ప్రభుత్వం అందించే సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాజన్న, రూరల్ మండల అధ్యక్షులు నాగరాజు రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దబ్బ, రైతు సంఘం అధ్యక్షుడు జగదీష్ నాయుడు, రామ్మూర్తి నాయుడు తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడటంలో రాజీ లేదు

- అక్రమ వేట నిరోధానికి పటిష్ట చర్యలు
- సీఎం చంద్రబాబు నాయుడి ఆదేశాలతో కార్యాచరణ చేపట్టిన అధికారులు
- సముద్రంలో గస్తీకి నాలుగు హైస్పీడ్ బోట్ల కొనుగోలుకు ఆదేశం
- నేలటూరు పిషింగ్ జెట్టీ పనులు పూర్తి చేయడంతో పాటు పులికాట్ లో పూడికతీతకు చర్యలు

**వెంకటాచలం/సర్వేపల్లి (ఏప్రిల్ 4) మనసులో మాట..** మత్స్యకారులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు నాయుడితో పాటు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయంలో శనివారం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు.మన తీరప్రాంతంలో అక్రమ వేటను నిరోధించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందన్నారు. తమిళనాడు, పుదుచేరి, కారైకల్ బోట్లను అరికట్టి మన మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. మత్స్యకారులకు అండగా నిలవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మన జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల ద్వారా అన్ని విషయాలు తెలుసుకున్నారు. ఇటీవల ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ముగిశాక నేను కూడా సీఎం చంద్రబాబు నాయుడిని కలిసి మత్స్యకారుల సమస్యలను వివరించానని తెలిపారు.నేను ఇచ్చిన లేఖను సీఎంఓ అధికారి రాజమౌళికి ఇచ్చి అందులోని అంశాలను ప్రత్యేకంగా తీసుకోవాలని సూచించారు. మత్స్యశాఖ కమిషనర్, కలెక్టర్, పోలీసు అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. తమిళనాడు, పుదుచేరి అధికారులతో 10 రోజులుగా మన మత్స్యశాఖ అధికారులు చర్చలు జరుపుతున్నారు. నిబంధనలను ఉల్లంఘించి వేట సాగించే వారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. జువ్వలదిన్నె నుంచి తీసుకెళ్లిన నాలుగు బోట్లను పుదుచేరిలో అధికారులు సీజ్ చేశారు. మార్చి 24న తమిళనాడు ప్రభుత్వం అక్కడి మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది..ఆంధ్రా జలాల్లోకి వెళ్లొద్దని హెచ్చరించింది గతంలో శ్రీలంక తీరం వద్ద తరచూ సమస్యలు వస్తున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం రూ.400 కోట్ల ప్రత్యేక ప్యాకేజీతో ట్యూనా లాంగ్ లైన్(డీప్ సీ పిషింగ్) వేటను ప్రోత్సహించింది. ఆ ప్యాకేజీ ద్వారా పొందిన బోట్లతో తమిళనాడు, పుదుచేరి మత్స్యకారులు ఆంధ్రా తీరంలోకి వచ్చి విధ్వంసకర వేట సాగిస్తున్నారు. అక్రమ వేట నిరోధానికి సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నాలుగు హైస్పీడ్ డీప్ సీ బోట్లతో గస్తీ నిర్వహించాలని నిర్ణయించారు. తిరుపతి జిల్లా పరిధిలో ఒక హైస్పీడ్ స్టీల్ బోట్, నెల్లూరు పరిధిలో ఒక స్టీల్ బోటు, మరో ఎప్.ఆర్.పీ బోటు, బాపట్ల పరిధిలో మరో ఎఫ్.ఆర్.పీ బోటు కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇప్పటికే రెండు అద్దె బోట్లతో పెట్రోలింగ్ కొనసాగుతోంది... అక్రమ వేటకు వచ్చే వారికి కఠినశిక్షలు ఉంటాయని కూడా హెచ్చరిస్తున్నారు. ఇటీవలే రెండు తమిళనాడు బోట్లను అదుపులోకి తీసుకుని జువ్వలదిన్నెలో ఉంచారు. గస్తీ కోసం మత్స్యకారులు 600 హెచ్.పీ సామర్థ్యం కలిగిన బోట్లు కావాలని కోరుతున్నారు..ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నేలటూరులో అసంపూర్తిగా ఉన్న ఫిషింగ్ జెట్టీని పూర్తి చేసేందుకు కూడా సీఎం ఆదేశాలిచ్చారు..త్వరలో దానిని కూడా పూర్తి చేస్తా మన్నారు.

పులికాట్ లో సముద్రముఖ ద్వారాల పూడిక తీతకు ఇప్పటికే రూ.50 కోట్లు మంజూరు చేశారు..మరో రూ.100 కోట్ల మంజూరుకు సంబంధించి కూడా సీఎం డైరెక్షన్ ఇచ్చారు. త్వరలోనే పులికాట్ సరస్సులో పూడికతీత పనులు ప్రారంభమవుతాయి. అసంపూర్తిగా ఉన్న అన్ని ఫిషింగ్ హార్బర్ ల పనులు కూడా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. తీరంలో గస్తీ కోసం కేటాయించిన 18 పెట్రోలింగ్ బోట్లు మరమ్మతులకు గురై మూలనపడివున్నాయి..గత వైసీపీ ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు.అన్ని బోట్లను యుద్ధప్రాతిపదికన రిపేరు చేసి వినియోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది..బోట్లలో పనిచేసే సిబ్బంది పోస్టులను కూడా భర్తీ చేయబోతున్నారు. 2015-16లో మంజూరైన జువ్వలదిన్నె హార్బర్ ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పూర్తి చేసుకున్నాం. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెనీతో మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండబోవు..దాని విషయంలో ఎలాంటి అనుమానాలొద్దు న్నారు. జువ్వలదిన్నె హార్బర్ ను మత్స్యకారులే వాడుకుంటారు..సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెనీ వారికి అత్యాధునిక టెక్నాలజీని అందించడంలో సాయంగా మాత్రమే ఉంటుందన్నారు. 164 గ్రామాల మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు .మత్స్యకారులకు మాకు మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మత్స్యకారుల వేట విరామ భృతిని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచామని తెలిపారు.మత్స్యకారులు వేట కోసం డీప్ సీ బోటు కొనుగోలు చేయదలిస్తే మేం అండగా ఉంటాం..ప్రభుత్వం ఇచ్చే 40 శాతంసబ్సిడీకి అదనంగా సీఎస్ఆర్ నిధులతో మరో 20 శాతం సబ్సిడీ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాం మని తెలిపారు.

### టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడును

# రాజీనామా చేయాలి



**పలమనేరు ఏప్రిల్ 4( మనసులో మాట):** అనైతిక కార్యకలాపాలు చేస్తూ, వివాదాస్పద వ్యవహార శైలితో తిరుమల పవిత్రతను దెబ్బ తీస్తున్న బి.ఆర్. నాయుడుని వెంటనే ఛైర్మన్ పదవి నుండి తొలగించి, తిరుమల పవిత్రతని కాపాడాలని డిమాండ్ చేస్తూ పలమనేరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. నైతిక విలువలు లేని వ్యక్తి టీటీడీ వంటి పవిత్ర సంస్థలో చైర్మన్గా కొనసాగడం సిగ్గుచేటు. టీటీడీ చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు రాజీనామా చేసే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోరాటం ఆగదు, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తుల మనోభావాలతో ఆడుకుంటే సహించబోమని పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డప్ప, హేమంత్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రంగనాథం, మురళీకృష్ణ, ప్రహల్లాద, హైదర్, నాగరాజ్,చెంగారెడ్డి, రెడ్డప్ప రెడ్డి, విజయలక్ష్మి, నరేష్, రఘునాథ్, రవి,వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



# ప్రైవేటు టీచర్లకు 12 నెలల వేతనం ఇవ్వాలి

## - డి.వై.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్

**కడప, ఏప్రిల్ 4( మనసులో మాట):** జిల్లా లో ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు,అధ్యాపకులకు 12 నెలల తో కూడిన వేతనం ఇవ్వాలని డి.వై.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ప్రకటనలో డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థలలో యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద 12 నెలల స్కూల్ ఫీజులు వసూలు చేస్తూ అందులో పని చేసే ఉపాధ్యాయులకు మాత్రం 10 నెలల వేతనం ఇస్తూ వారి పొట్ట కొడుతున్నారని అన్నారు. చదివిన చదువుకు ఉద్యోగం రాక ప్రైవేటు టీచర్లుగా పని చేస్తే యాజమాన్యాలు వీరి పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారు అన్నారు.ఏప్రిల్ నెలాఖరు నుండి వేసవి సెలవులు ఇస్తున్నారని తీరుకి జూన్ నెలలో విద్యా సంస్థలు ప్రారంభం అవుతాయని మే నెల మాత్రం జీతం ఇవ్వరని జులై లో సగం నెల మాత్రం జీతం ఇస్తారని అన్నారు.ఈ సమయంలో ప్రైవేటు టీచర్లు జీతం రాక కట్టుకోవాల్సిన వాటివి కుటుంబం ఎలా గడవాలని అన్నారు.పిల్లల తల్లిదండ్రుల దగ్గర 13 నెలలు ఫీజు వసూలు చేస్తూ టీచర్లకు పది నెలల వేతనం ఏంటని ప్రశ్నించారు. అంతే కాకుండా వేసవిలో మండుటెండల్లో పాఠశాలలో అడ్మిషన్ల కోసం క్యానవాస్ చేస్తారని అన్నారు.ఇప్పటికే ఒంటిపూట బదులు నిర్వహణలో మధ్యాహ్నం నుండి టీచర్లకు సెలవు ఇవ్వకుండా అడ్మిషన్ల కోసం వీధుల వెంబడి తిప్పుతున్నారని అన్నారు.అధికారులు,ప్రభుత్వం వీటిపైన చర్యలు చేపట్టాలని లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# కడప ఎంఈఓ అవినీతి పై విచారణ జరపాలి

## - ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్




**కడప, ఏప్రిల్ 4( మనసులో మాట):** కడప ఎంఈఓ అవినీతి పై విచారణ జరపాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ ఎస్ యు) ఆధ్వర్యంలో ఆర్జెడి కార్యాలయం ఎదుట శనివారం ధర్నా అనంతరం సూపర్నెంట్ కిషోర్ కివినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్ మాట్లాడుతూ ఏప్రిల్ 1తేది నుంచి కడప నగరం లో అనుమతులు లేని ప్లే స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని దశలవారీగా కడప విద్యాశాఖ కార్యాలయం ఎదుట అనేక ఆందోళనలు చేసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఏమి ఫలితం లేదు ఎంఈఓ కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని అడ్డం పెట్టుకొని నగరంలో అనుమతి లేకుండా నడుస్తున్న పదికి పైగా ప్లే స్కూల్స్ దగ్గర నుంచి అక్రమంగా లంచాల రూపంలో డబ్బులు ఎంఈఓ 1 వసూలు చేశారని కాబట్టే ఆయన స్పందించడం లేదని వారు తెలిపారు. ఆయనపై విచారణ కమిటీ వేసి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే నగరంలో అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలను తక్షణమే మూత వేయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విజయవాడ కేంద్రంగా డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్, నాయకులు కిరణ్, రవి, సందీప్, భాష పాల్గొన్నారు.

# రాసలీలల బి,ఆర్ నాయుడు ను తొలగించాల్సిందే

## నైతిక విలువలు లేని బి ఆర్ నాయుడు కి పవిత్ర పదవి ఇవ్వడం సరికాదన్న కాకాణి



**వెంకటాచలం/ సర్వేపల్లి ఏప్రిల్ 4 (మనసులో మాట)..** రాసలీల బీఆర్ నాయుడును తొలగించే వరకు పోరాటం ఆగదని మాజీ మంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం,పొదలకూరు మండలం కేంద్రంలోని శ్రీలక్ష్మి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించన కాకాణి కి వేదమంత్రాల నడుమ, మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికిన, ఆలయ అర్చకులు, స్థానికులు బి ఆర్ నాయుడు టీటీడీ ఛైర్మన్ పదవికి వెంటనే రాజీనామా చేయాలని భక్తులు,మహిళలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి డిమాండ్ చేస్తూ, నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ పాలక మండలి ఛైర్మన్‌గా బి.ఆర్. నాయుడును నియమించడం, కొనసాగించడం, బాధాకరం అన్నారు.

బి.ఆర్. నాయుడు మహిళల పట్ల ప్రవర్తించిన తీరు, ఆయనపై ఉన్న ఆరోపణలు అత్యంత దుర్మార్గమైనవని తెలిపారు.

పవిత్ర పుణ్యక్షేత్రానికి సంబంధించి నిర్ణయాలు తీసుకునే అత్యున్నత పదవిలో ఇలాంటి వ్యక్తిని కూర్చోబెట్టడం గర్హనీయం. భక్తుల మనోభావాల కంటే తనకు మీడియా మద్దతు ముఖ్యం అనే ధోరణిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నాడు. బి.ఆర్. నాయుడు ఏం చేసినా, ప్రజలు ఏమనుకున్నా సరే.. టీవీ5 మీడియా సహకారం కోసం ఆయనను ఛైర్మన్‌గా కొనసాగిస్తున్నాడు బి.ఆర్. నాయుడుకి ఎటువంటి నైతిక విలువలు లేవు , ఆయన బెదిరింపు ధోరణి మరియు బ్లాక్ మెయిలింగ్ విధానాలు అందరికీ తెలిసినవే అన్నారు. బి. ఆర్ నాయుడు అరాచకాలపై గతంలోనే ఒక మహిళ, ముఖ్యమంత్రికి మొరపెట్టుకున్నా, ఆయన అనైతిక పనుల గురించి లేఖ రాసినప్పటికీ, చంద్రబాబు కనీసం విచారణ కూడా చేయకుండా టి టి డి చైర్మన్ పదవిని కట్టబెట్టాడు చంద్రబాబు న్యాయా, అన్యాయాలు, నిజా నిజాలు తెలుసుకోకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బి ఆర్ నాయుడుని నియమించాడు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దేవుడన్నా, భక్తులన్నా భయం, భక్తి రెండూ లేవు అన్నారు.

భక్తి ఉంటే, బి.ఆర్. నాయుడు వంటి వ్యక్తిని నియమించేవాడు కాదు, నియామకం తర్వాత ఆయనపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో వెంటనే తొలగించేవారు.

శ్రీరామనవమి వంటి పవిత్ర కార్యక్రమాల్లో కూడా బి.ఆర్. నాయుడు వంటి వ్యక్తులను చంద్రబాబు పక్కన కూర్చోబెట్టుకోవడం ద్వారా సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారో అర్థం కావడం లేదన్నారు . ఒంటిమిట్ట రామాలయ పూజల సమయంలోనూ, చంద్రబాబు మనవడి పుట్టినరోజు వేడుకల్లోనూ బి.ఆర్. నాయుడు పక్కనే ఉండటం గమనిస్తే, భగవంతుడి కంటే వ్యక్తిగత విధేయతకే చంద్రబాబు ప్రాముఖ్యత ఇస్తున్నాడని స్పష్టమవుతోందన్నారు. వేయి కాళ్ళ మండపం కూల్చివేత నుండి దేవాలయాలు,విగ్రహాల ధ్వంసం వరకు చంద్రబాబు హయాంలోనే జరిగాయన్నారు. రాష్ట్ర ప్రజలు మళ్ళీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను కోరుకుంటున్నారు .రాబోయే రోజుల్లో జగన్ మోహన్ రెడ్డికి భగవంతుని ఆశీస్సులతోపాటు, ప్రజల ఆశీస్సులు ఉండాలి, మళ్లీ ఆయన ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నా మన్నారు. చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించి బి.ఆర్. నాయుడును వెంటనే తొలగించాలని వేడుకున్నాం బి.ఆర్. నాయుడును వెంటనే పదవి నుండి తొలగించాలి , లేనిపక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డికి ఏదో జరిగింది.. అందుకే మావిగన్

## - పదవిలో ఉండగా మూడు రాజధానులు..ఇప్పుడేమో మావిగన్

## - అమరావతి అభివృద్ధి చెందకూడదు..రైతులు అన్యాయమైపోవాలి...ఇదే వైసీపీ విధానం

**వెంకటాచలం /సర్వేపల్లి ఏప్రిల్ 4 (మనసులో మాట)..** జగన్ రెడ్డికి ఏదో జరిగింది..అందుకే మావిగన్ అంటున్నారని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

నెల్లూరులోనీ కార్యాలయంలో శనివారం మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు మాట్లాడారు. దేశంలోని 11 పార్టీలు పార్లమెంటులో అమరావతికి మద్దతు పలికాయి 11 సీట్లున్న వైసీపీ మాత్రం లోక్ సభ, రాజ్యసభల నుంచి బాయ్ కాట్ చేయడం సిగ్గుచేటు అన్నారు. అప్పుడేమో అమరావతికి వ్యతిరేకం కాదని, జగన్ రెడ్డి కూడా అక్కడే ఇల్లు కట్టుకున్నారని వైసీపీ నేతలు చెప్పారు ఇప్పుడేమో మావిగన్ అంటున్నారు..జగన్ రెడ్డిలో ఏదో లోపం కనిపిస్తోంది...చాదస్తం కూడా పెరిగిపోయిందనీ



తెలిపారు. అధికారం కోల్పోయిన దగ్గర నుంచి ఆ బాధలో ఏదేదో మాట్లాడుతున్నారు పదవిలో ఉండగా మూడు రాజధానులన్నారు.. ఇప్పుడే మో మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు అంట అనంతపురం, శ్రీకాకుళం ప్రాంతాల ప్రజలకు కూడా సెంటర్ పాయింట్ గా అమరావతి ఉందన్నారు. గుంటూరు, విజయవాడలో రాజధాని పెట్టి రోడ్ల విస్తరణకు ఇళ్లు, భవనాలు పగలగొడుతారా... భూసేకరణకు ఎన్ని లక్షల కోట్లు ఖర్చుపెడుతారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారు .అమరావతిలో సాక్షాత్తు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు సార్లు అడుగుపెట్టారని తెలిపారు.పార్లమెంటు చట్టబద్ధం చేశాక అమరావతి అద్భుత రాజధానిగా మారబోతోందన్నారు. భూములు త్యాగం చేసిన రైతులకు మంచి జరగకూడదనే ధోరణిలో జగన్ రెడ్డి ఉన్నారన్నారు..

# ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి

## - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

## వెంకటగిరి పట్టణములో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ

**నెల్లూరు /వెంకటగిరి(మనసులో మాట ), ఏప్రిల్ 4:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించిన శుభ సందర్భంగా, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ సంబరాలలో భాగంగా, భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా "నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్... నా రాజధాని అమరావతి" అనే నినాదంతో



ప్లకార్డులు, జాతీయ జెండాలు, టీడీపీ, జనసేన మరియు బీజేపీ పార్టీల జెండాలు చేతబూని నాయకులు, కార్యకర్తలు భారీ ప్రదర్శన చేపట్టారు. ర్యాలీలో భాగంగా వెంకటగిరి పోలేరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం కొవ్వొత్తులు వెలిగించిన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అయిన అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఐటి శాఖ మంత్రి లోకేష్ బాబు కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, 32 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు, మహిళల ఉసురు పోసుకున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. నేడు ఎన్డీయే కూటమి ప్రభుత్వంతో అమరావతికి మళ్ళీ పూర్వవైభవం వచ్చిందని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పునాది రాయి అని అన్నారు.అమరావతి అభివృద్ధితో రాష్ట్రానికి మళ్ళీ పెట్టుబడులు వస్తాయని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ విజయం ప్రజలందరిదని, ప్రతి గ్రామంలో, పట్టణంలో పండుగ వాతావరణంలో సంబరాలు, స్వీట్ల పంపిణీ జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అందరం ఐక్యంగా ఉండి రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములవుదామని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్, పట్టణ, డక్కిలి మండల అధ్యక్షులు, ూవీజ చైర్మన్, మాజీ ూవీజ చైర్మన్, జనసేన, బీజేపీ అధ్యక్షులు, రాష్ట్ర, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ, రూరల్, బాలయపల్లి, డక్కిలి మండల టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఆఫ్కోస్ కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**కడప, ఏప్రిల్ 4( మనసులో మాట):** వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అఫ్కోస్, కాంట్రాక్టు ,ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం, టైం స్కేల్ కార్మికుల సమస్యలు పై తిరుపతిలో జరిగే ఎఐటియుసి 18 రాష్ట్ర మహాసభలలో తీర్మానాలు భవిష్యత్తు ఉద్యమం చేసే కార్యాచరణ ప్రణాళికలుకు వేదికగా నిలవనున్నాయని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసి.బాదుల్లా తెలిపారు. శనివారం స్థానిక హోచిమిన్ భవన్ యందు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ ఏడు సంవత్సరాల పైబడి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ వర్కర్లకు వేతనాలు పెరగలేదని వైసీపీ ప్రభుత్వంలో న్యాయం చేస్తానని జగన్ హామీ ఇచ్చి ఆప్కాస్‌ను ఏర్పాటు చేసినా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్స్ కార్మికులు 24 గంటలు విధులు నిర్వహిస్తున్నా వేతనం మాత్రం రూ.15వేలకు మించి ఇవ్వడం లేదనీ న్యాయం చేయాలని కోరారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు అనుగుణంగా కార్మికుల ఉండేటట్లు చూడాలని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని 12వ పిఆర్సి ప్రకటించి అమలు చేయాలన్నారు.సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం వర్తింపజేసి సంక్షేమ హాస్టల్ కార్మికులకు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ గ్రాజిటీ ఇవ్వాలన్నారు. ఏప్రిల్ 26న తిరుపతిలో జరిగే ఏఐటియుసి రాష్ట్ర మహాసభల ర్యాలీ బహిరంగ సభ జిల్లాలోనీ సంక్షేమ హాస్టల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి యు మద్దిలేటి హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజేష్ చంద్రాయుడు జాన్ భారతి మంజుల పాల్గొన్నారు.

# ఈ నెల 26 నుండి మే 6 వరకు వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



**నెల్లూరు ప్రతినిధి (మనసులో మాట )ఏప్రిల్ 04:** నరసింహకొండ వద్ద వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వాలు ఈనెల 26 వతేదీ నుండి మే 6 వతేదీ వరకు నిర్వహించనున్న నేపథ్యంలో బక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగా కుండా నిర్వహించాలని రెవిన్యూ డివిజినల్ అధికారి అనుషా సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం నరసింహ కొండలోని సమావేశ హాలులో బ్రహ్మోత్సవాలు నిర్వహణపై ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం బ్రహ్మోత్సవాలు నిర్వహణ సమయములో వచ్చిన లోటుపాట్లను పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎండా కాలం ద్రుష్ట్యా వేసవి తాపం తగలకుండా చలువ పందిళ్ళు, మంచినీరు, ఓ.ఆర్.యస్ ప్యాకెట్లు , మజ్జిగ అందచేశాల చర్యలు తీసుకోవాలాన్నారు. క్యూ లైన్లు క్రమ పద్ధతిలో భక్తులకు త్వరితగతిన దర్శనం కలిగేలా ఏర్పాటుచేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేసేలా అవసరమైన చోట ట్రాన్స్ ఫార్మర్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రథమ చికిత్సా కేంద్రాలు, అత్యవసర మందులు, అంబులెన్సు లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా పారిశుద్ధ్యపనులు చేపట్టాలని సంబంధిత పంచాయతి అధికారులకు సూచించారు. ఆలయ చైర్మన్ అచ్యుత శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ సిబ్బంది, ధర్మకర్తల మండలి సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలును విజయవంతం అందరు కృషి చేయాలన్నారు. క్యూ లైన్లు పకడ్బందిగా నిర్వహించాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. రాష్ట్ర నాయకులు గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ దేవాదాయ శాఖ సిబ్బంది, ధర్మ కర్తలు, సిబ్బంది పరస్పర సహకారంతో పనిచేయాలనారు. సిబ్బంది డ్యూటీల కేటాయింపు చార్ట్ ని సిద్దం చేయాలని, ఎవరి ఎవరికీ ఎక్కడ విధులు కేటాయించారో తెలియ చేయాలన్నారు. గత సంవత్సరం బ్రహ్మోత్సవాలు నిర్వహణను దృష్టిలో పెట్టుకొని అనందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి గోపి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు నిర్వహణకు తీసుకొన్న ఏర్పాట్ల గురించి వివరించారు. చలువ పందిళ్ళు, ప్రాసాదాలు విక్రయ కేంద్రాలు , క్యూ లైన్ల ఏర్పాటు తదితరములు గురించి వివరించారు. ఈ కార్యక్రమములో వివిధ శాఖ అధికారులు, ఆలయ ధర్మ కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీలే వైఎస్ఆర్‌సీపీకి వెన్నెముక!



**పలమనేరు ఏప్రిల్ 4 (మనసులో మాట):** పలమనేరు పట్టణంలోని విటిఎస్ కళ్యాణమండపం నందు పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ నాయకత్వంలో "నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ విస్తృత స్థాయి" సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ... పలమనేరు నియోజకవర్గంలో బూత్ కమిటీల ఏర్పాటుపై పార్టీ నాయకులతో సమావేశమై, భవిష్యత్ కార్యచరణపై దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానని తెలిపారు. మీ కష్టాన్ని నేనే గుర్తిస్తాని భరోసానిచ్చారు. పలమనేరు నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, ప్రతి కార్యకర్తను నా కుటుంబ సభ్యుడిగా భావిస్తానని తెలిపారు.మీ కష్టంలో, సుఖంలో నేను ఎప్పుడూ మీ వెంటే ఉంటానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మనమందరం కలిసి పలమనేరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ జెండాను రెపరెపలాడిద్దామని తెలిపారు. వైసిపి పార్టీని అంకితభావంతో నడిపించే సైనికులందరికీ నేనున్నానంటూ వెంకటే గౌడ, భరోసా ఇచ్చారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. 2029 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో విజయం సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ పరశీలకలు వెంకటరెడ్డి యాదవ్, పలమనేరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 05 ఏప్రిల్ 2026


# కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ మొదలైంది: కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠాలను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా.. చివరకు ఆ రెండు స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు తావులేదని ఈ మున్సిపల్ ఎన్నికల తీర్పు స్పష్టం చేసిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో కౌంట్ డౌన్ మొదలైందని ఈ ఫలితాలే నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని.. అధికార మదంతో విర్రవీగే వారికి తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన నాయకులకు కేటీఆర్ తన 'ఎక్స్' ఖాతా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎన్ని ఆటంకాలు సృష్టించినా పట్టుదలతో గెలిచిన కౌన్సిలర్లను అభినందించారు.

# బాసర సరస్వతి ఆలయానికి మహర్దశ!

## బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్

## రూ. 225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు



- ఈ నెల 6న పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన
- తిరుమల తరహాలో రాజకీయాలపై కఠిన ఆంక్షలు
- ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలకే అనుమతి

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** బాసర క్షేత్రానికి మహర్దశ పట్టనుంది. జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. సుమారు రూ. 225 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మాస్టర్ ప్లాన్ పనులకు ఈ నెల 6న ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. శనివారం అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆలయ పురోభివృద్ధిపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. బాసరను ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సిద్ధమైన సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### తిరుమల తరహాలో నిబంధనలు

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించాలని సీఎం అధికారులను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఆలయ పరిసరాల్లో కేవలం ఈవీ వాహనాలనే అనుమతించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో బాసర ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. శాస్త్ర ప్రకారం ఆలయ పనులు ఉండాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ నెల 6న చేపట్టబోయే శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి బీఆర్ఎస్ కైవసం



## ఇబ్రహీంపట్నం ఛైర్మన్ గా సుదర్శన్ రెడ్డి ఎన్నిక.. క్యాతన్ పల్లి పీఠం దక్కించుకున్న సంధ్యారాణి

- ఎన్నిక ప్రక్రియకు దూరంగా ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు
- బీఆర్ఎస్ కు మద్దతుగా నిలిచిన బీజేపీ, సీపీఐ

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (మనసులో మాట):** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్ గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్ పర్సన్ గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. గత కొన్ని రోజులుగా ఉత్కంఠ రేపిన ఈ ఎన్నిక కోర్టు ఆదేశాల మేరకు శనివారం జరిగింది. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ నుంచి సుదర్శన్ రెడ్డి పోటీ చేయగా, కాంగ్రెస్ నుంచి ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది.

### హస్తం పార్టీ ఆందోళన

ఎన్నిక సందర్భంగా ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు పెండింగ్ లో ఉన్నందున ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులుగా క్యాంపు నిర్వహించిందని ఆరోపించారు. అయితే ఎన్నికల అధికారులు కాంగ్రెస్ అభ్యంతరాలను తోసిపుచ్చారు. కోర్టు ఆదేశాల మేరకే ఎన్నిక నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేసి ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈ ఎన్నికకు దూరంగా ఉన్నారు.

### క్యాతన్ పల్లి పీఠంపై గులాబీ జెండా


మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీని సైతం బీఆర్ఎస్ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్ పర్సన్ గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె ఈ విజయం సాధించారు. వైస్ ఛైర్మన్ పదవిని సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత దక్కించుకున్నారు. క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకున్నాయి. మొత్తం 22 వార్డులకు గాను బీఆర్ఎస్ 10, సీపీఐ 4 వార్డుల్లో గెలుపొందగా, కాంగ్రెస్ 7 స్థానాలకే పరిమితమైంది.

### ముగిసిన ఉత్కంఠ

గతంలో కాంగ్రెస్ నేతల ఆందోళనల వల్ల క్యాతన్ పల్లి మున్సిపల్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు హాజరు కాలేదు. బీఆర్ఎస్, సీపీఐకి చెందిన 14 మంది కౌన్సిలర్లు హాజరు కావడంతో కోరం ఉన్నట్లు అధికారులు గుర్తించి ఎన్నిక పూర్తి చేశారు. దీంతో సంధ్యారాణి ఛైర్ పర్సన్ గా, సరిత వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ గెలుచుకోవడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.

# ఓటు వేయడానికి వెళ్లేవారికి స్పెషల్ లీవ్

- రాష్ట్రేతర ఓటర్లకు తెలంగాణ సర్కార్ శుభవార్త
- ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం
- ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు వర్తించేలా ఉత్తర్వులు
- పోలింగ్ రోజున పెయిడ్ హాలిడే ఇవ్వాలని స్పష్టీకరణ
- నిబంధనలు ఉల్లంఘిస్తే యాజమాన్యాలపై కఠిన చర్యలు



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (మనసులో మాట):** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక, ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అసోం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున.. అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి.. ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా

## రణరంగంగా మారిన కార్యాలయం

- చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం
- అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ నేతల ఘర్షణ
- మాజీ మంత్రి జోగు రామన్న హౌస్ అరెస్ట్
- మున్సిపల్ ఆఫీస్ ముందు బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల ఆందోళన

**నిర్మల్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా కౌన్సిలర్ల మధ్య చోటుచేసుకున్న తీవ్ర వాగ్వాదంతో ఎన్నిక ప్రక్రియ వాయిదా పడింది. ఓటింగ్ కోసం చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోయి గొడవకు దిగారు. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై స్పష్టత లేకపోవడంతో సందిగ్ధత నెలకొంది.

### ఎమ్మెల్యే వాకౌట్.. విపక్షాల నిరసన

మున్సిపల్ సమావేశం నుంచి ఎమ్మెల్యే బొజ్జు బయటకు వెళ్లిపోగా.. కార్యాలయం బయట బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే అధికారులను బెదిరిస్తున్నారని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగనివ్వడం లేదని నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే ఖానాపూర్ బీఆర్ఎస్ ఇన్ ఛార్జి, మాజీ మంత్రి జోగు రామన్నను పోలీసులు ఆదిలాబాద్ లో ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఎన్నిక ప్రభావితం కాకుండా ఉండేందుకు పోలీసులు ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. తన అరెస్ట్ పై జోగు రామన్న తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను అడ్డం పెట్టుకుని ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని విమర్శించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక బీఆర్ఎస్ కు అనుకూలంగా ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలకు తెరలేపిందని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. రాజ్యాంగ నియమాలను ఉల్లంఘిస్తూ పోలీసుల పహారా మధ్య ఎన్నికలు జరపాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు త్వరలోనే కాంగ్రెస్ కు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# కేసీఆర్ క్యాంప్ ఆఫీసుపై దాడి!



**గజ్వేల్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు పిరికిపంద దాడికి పాల్పడ్డారు. కార్యాలయంలోకి దౌర్జన్యంగా చొరబడిన దుండగులు పెద్ద ఎత్తున విధ్వంసం సృష్టించారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ దాడిని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలపై నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చేశారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే ఇలా దాడులు జరుగుతుంటే ఇక రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా లేనట్లా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. పట్టపగలు సాక్షాత్తూ మాజీ ముఖ్యమంత్రి ఆఫీసుపై ఇంతటి అరాచకానికి పాల్పడుతుంటే పాలకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గమని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. శాంతిభద్రతలను పర్యవేక్షించాల్సిన పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తూ అధికార పార్టీకి కొమ్ముకాయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఇలాంటి చిల్లర దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదని నేతలు స్పష్టం చేశారు. గ్రామ సభల్లో ఇప్పటికే ప్రజలు అధికార పార్టీని తిడుతున్నారని, వాళ్లను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని తేల్చిచెప్పారు. దాడులను ప్రోత్సహిస్తున్న సన్నాసులకు ప్రజలే త్వరలో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రజల దృష్టి మరల్చేందుకే దాడులు

**కేసీఆర్ క్యాంప్ ఆఫీసుపై దాడి హేయమైన చర్య**

**హామీలు నెరవేర్చలేక దారి మళ్లింపు కుట్ర..**

**నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి: మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. క్యాంపు కార్యాలయంలోకి చొరబడి విధ్వంసం సృష్టించడం అమానుషమని మండిపడ్డారు. కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి అని, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులనే నాశనం చేయడమేనని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక వారి దృష్టిని పక్కదారి పట్టించేందుకే కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కార్యాలయానికే రక్షణ లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను వెంటనే గుర్తించి కేసులు నమోదు చేయాలని, వారిని అరెస్టు చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమని, వారి అలసత్వం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.

# పొంగులేటి స్కామ్ ను కప్పిపుచ్చేందుకే నాపై విచారణ!

**సీఐడీ విచారణకు హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**రాజకీయంగా వేధించేందుకే తనపై తప్పుడు కేసులు**

**హుజూరాబాద్ లో డంపింగ్ యార్డ్ పెడితే ఊరుకోం**

**మత మార్పిడి వ్యాఖ్యలపై రాజీనామా సవాల్**

**ఏప్రిల్ 7న హుజూరాబాద్ లో భారీ దీక్ష**



**హైదరాబాద్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** పోలీసు విధులకు భంగం కలిగించడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న కేసులో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం సీఐడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. విచారణ అనంతరం ఆయన ప్రభుత్వం, పోలీసులపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తనను, తన కుటుంబాన్ని రాజకీయంగా వేధించడమే లక్ష్యంగా ఈ విచారణలు సాగుతున్నాయని ఆరోపించారు. తాను అనని మాటలను అన్నట్లుగా చిత్రీకరిస్తూ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి మైనింగ్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే తనపై ఎథిక్స్ కమిటీ వేశారని కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాడటానికి తాను దేనికైనా సిద్ధమని, ఇలాంటి విచారణలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలపై తన గళం వినిపిస్తూనే ఉంటానని తెలిపారు. హుజూరాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును కౌశిక్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. కరీంనగర్ జిల్లా చెత్తనంతా తెచ్చి హుజూరాబాద్ లో వేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదకరమని, ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. తన పోరాటాన్ని అణచివేయడానికే విచారణల పేరుతో అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీనికి నిరసనగా ఈ నెల 7వ తేదీన హుజూరాబాద్ లో దీక్ష చేపడతానని ప్రకటించారు. తాను మత మార్పిడిలపై వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే తక్షణమే పదవికి రాజీనామా చేస్తానని ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

# మేడారం గద్దెల వద్ద ఘటనకు మంత్రులే బాధ్యులు

**బాధిత బాలుడికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి**

**ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి**




**వరంగల్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** మేడారం గద్దెల వద్ద గత నెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించాలని ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి డిమాండ్ చేశారు. బాధ్యత వహిస్తూ వారు వెంటనే పదవులకు రాజీనామా చేయాలని కోరారు. హన్మకొండలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్ ను మధుసూదనాచారి, ములుగు ఇన్ ఛార్జ్ బడే నాగజ్యోతి శనివారం పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని, చికిత్స వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బాలుడికి ఈ పరిస్థితి వచ్చిందని మధుసూదనాచారి విమర్శించారు. మంత్రి సీతక్క వచ్చి కేవలం 10 వేల రూపాయలు ఇచ్చి వెళ్లారని, ఆ తర్వాత పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడం దారుణమన్నారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని స్పష్టం చేశారు. బాధ్యత గల పదవుల్లో ఉండి బాధితులను గాలికొదిలేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. బాధిత బాలుడి భవిష్యత్తు కోసం ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని మధుసూదనాచారి డిమాండ్ చేశారు. బాధితుడి తల్లిదండ్రులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి బాధితులకు న్యాయం చేసే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎట్టి జగదీష్, శ్రీనివాస్ రెడ్డి, రామ్మూర్తి,

# కేసీఆర్ క్యాంప్ ఆఫీసుపై దాడి.. రేవంత్ ఆదేశమే

- గజ్వేల్ ఎమ్మెల్యే కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల వీరంగం
- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు
- బీహార్ గ్యాంగ్ సంస్కృతిని తలపిస్తోందని మండిపాటు
- ఇందిరమ్మ రాజ్యమా.. గూండా రాజ్యమా అని నిలదీత
- నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డీజీపీకి డిమాండ్



**హైదరాబాద్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్ ను తలపిస్తోందని మండిపడ్డారు. ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా లేనట్లా అని ప్రశ్నించారు.

### ప్రైవేట్ సైన్యంలా పోలీసులు

శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా అని హరీష్ రావు నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటన్నారు. ఒకవైపు 'హేట్ స్పీచ్ బిల్' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ.. మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజాపాలన అని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు.

### పాలన గాలికి.. పర్యటనలే ముఖ్యం

ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేశారని హరీష్ రావు ఆరోపించారు. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా అని అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి.. ఇప్పుడు ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని దుయ్యబట్టారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్న ఈ అణచివేతలకు, నిర్బంధాలకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు.

### నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ను అడుగడుగునా నిలదీస్తామని, ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని వివరించారు.

# తెలంగాణ సంపద కాంగ్రెస్ పాలు

- ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫండ్ కోసం నిధుల మళ్లింపు
- ఆరు గ్యారంటీలు, 66 హామీల పేరుతో ప్రజలకు మోసం
- ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం
- ప్రజా సమస్యలు వదిలి వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యం
- ఎంపీ ఈటల రాజేందర్



**వరంగల్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** తెలంగాణ ప్రజల సంపదను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఖర్చుల కోసం ఇక్కడి నిధులను కాంగ్రెస్ పార్టీకి తరలిస్తున్నారని మండిపడ్డారు. శనివారం వరంగల్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డి తీరుపై నిప్పులు చెరిగారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 66 హామీల పేరుతో ప్రజలను నమ్మించి వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఈ రెండున్నరేళ్లలో కేవలం 600 కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేసిందని ఈటల ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల భవిష్యత్తుతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. చట్ట సభల్లో ప్రజా సమస్యల గురించి చర్చించకుండా కేవలం వ్యక్తిగత దూషణలతో సమయాన్ని వృథా చేస్తున్నారని విమర్శించారు. హామీల అమలు సాధ్యమా అని అడిగితే.. చేసి చూపిస్తానని ప్రగల్భాలు పలికిన రేవంత్, ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

### భూముల విక్రయాలపై సంచలన ఆరోపణలు

వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ వ్యక్తులతో చేతులు కలిపి అమ్ముకుంటున్నారని ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రజలు గంపెడు ఆశలతో అధికారం ఇస్తే.. రేవంత్ మాత్రం తెలంగాణ ఆస్తులను కొల్లగొడుతున్నారని దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తో పాటు ఇతర సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రేవంత్ రెడ్డి వెంటనే తన ధోరణిని మార్చుకోవాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని డిమాండ్ చేశారు.

# అస్సాం గడ్డపై సీతక్క హోరు

**నహర్కటియాలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం**

**ప్రణతీ ఫుకాన్ గెలుపు కోసం ఓటర్ల అభ్యర్థన**

**అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని స్పష్టీకరణ**

**మహిళలు, యువత మద్దతు ఇవ్వాలని పిలుపు**



**దిబ్రూ నగర్ (అస్సాం), ఏప్రిల్ 04 (మనసులో మాట):** అస్సాం ఎన్నికల పోరులో భాగంగా దిబ్రూగఢ్ జిల్లా నహర్కటియా నియోజకవర్గంలో తెలంగాణ మంత్రి సీతక్క శనివారం సుడిగాలి పర్యటన చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రణతీ ఫుకాన్ కు మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి ఆమె విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రణతీ ఫుకాన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### అభివృద్ధికి కాంగ్రెస్సే శ్రీరామరక్ష

నహర్కటియా ప్రాంతాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కట్టుబడి ఉందని సీతక్క పేర్కొన్నారు. గతంలో ప్రజలకు విశేష సేవలు అందించిన అనుభవం ఉన్న నాయకురాలు ప్రణతీ ఫుకాన్ గెలిస్తేనే ఈ నియోజకవర్గం బాగుపడుతుందని భరోసా ఇచ్చారు. ప్రజల కష్టాలను తీర్చే శక్తి కేవలం హస్తం పార్టీకే ఉందని వివరించారు. స్థానిక యువత, మహిళలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సందడి చేశారు.

# విద్యార్థులకు సర్కార్ కానుక.. సమగ్ర కిట్ల పంపిణీ!

**24 వస్తువులతో కూడిన ఎడ్యుకేషన్ కిట్లు**

**సుమారు 24 లక్షల మందికి చేకూరనున్న ప్రయోజనం**

**విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అందజేత**

**నిబంధనలు ఉల్లంఘిస్తే సరఫరాదారులపై వేటు**

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (మనసులో మాట):**

తెలంగాణలోని గురుకుల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థులకు అవసరమైన అన్ని వస్తువులను ఒకే కిట్ రూపంలో అందించాలని నిశ్చయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు, వసతి గృహాలు, మోడల్ స్కూల్స్, గిరిజన పాఠశాలల విద్యార్థులకు ఈ సమగ్ర ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేయనున్నారు.

### కిట్ లో ఏముంటాయి?

ప్రతి విద్యార్థికి అందించే ఈ కిట్ లో మొత్తం 24 రకాల వస్తువులు ఉంటాయి. యూనిఫాం నుంచి మొదలుకొని ట్రంక్ బాక్స్ వరకు విద్యార్థికి రోజువారీ అవసరమైన ప్రతి వస్తువును ఇందులో పొందుపరిచారు. ఈ పథకం ద్వారా దాదాపు 5 లక్షల మంది రెసిడెన్షియల్ విద్యార్థులకు నేరుగా లబ్ధి చేకూరుతుంది. వీరితో పాటు మరో 19 లక్షల మంది డే స్కాలర్ విద్యార్థులకు బూట్లు, సాక్సులు, బెల్టులు అందజేయనున్నారు. వెరసి సుమారు 24 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం అండగా నిలవనుంది.

### పకడ్బందీగా సరఫరా వ్యవస్థ

కిట్ల పంపిణీలో ఎక్కడా అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. ప్రతి వస్తువుకూ బార్ కోడ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా పారదర్శకతను పెంచుతోంది. ఇప్పటికే టెండర్ ప్రక్రియను ప్రారంభించిన అధికారులు.. 45 రోజుల్లోగా సరఫరా పూర్తి చేయాలని గుత్తేదారులకు గడువు విధించారు. ఒకవేళ నిర్ణీత సమయంలోగా వస్తువులను అందించకపోతే జరిమానాలు విధించడంతో పాటు ఆయా సంస్థలను బ్లాక్ లిస్ట్ లో ఉంచుతామని హెచ్చరించారు. పేద విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. విద్యా సంవత్సరం మొదలయ్యే నాటికే కిట్లు చేతికి అందడం వల్ల విద్యార్థులకు చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ వినూత్న చర్యతో రాష్ట్రంలోని విద్యా రంగంలో కీలక మార్పులు వస్తాయని ఆశిస్తున్నారు.

# ఇండియా స్కిల్స్ కాంపిటీషన్.. తెలంగాణకు స్వర్ణం

- లాజిస్టిక్స్ విభాగంలో మెహ్రూనిషా బేగం ఘనత
- నోయిడాలో జరిగిన జాతీయ పోటీల్లో సత్తా చాటిన వైనం
- వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్ కు ఎంపికైన తెలంగాణ యువతి
- బేగంపేట డిగ్రీ కాలేజీ పూర్వ విద్యార్థిని విజయం




**హైదరాబాద్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** భారత ప్రభుత్వ జాతీయ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నోయిడాలో జరిగిన ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ 2026 లో తెలంగాణకు చెందిన మెహ్రూనిషా బేగం బంగారు పతకాన్ని సాధించింది. లాజిస్టిక్స్, ఫ్రైట్ ఫార్వార్డింగ్ విభాగంలో ఆమె తన నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచింది. జాతీయ స్థాయి నైపుణ్యాల పోటీల్లో తెలంగాణ కీర్తిని మెహ్రూనిషా బేగం చాటిచెప్పింది.

### జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయికి

బేగంపేట డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థిని అయిన మెహ్రూనిషా బేగం ప్రస్తుతం కార్గోమెన్ లాజిస్టిక్స్ లో పనిచేస్తోంది. జిల్లా, రాష్ట్ర, ప్రాంతీయ స్థాయి పోటీల్లో వరుసగా విజయం సాధించి జాతీయ స్థాయికి చేరుకుంది. ప్రాక్టికల్ నైపుణ్యాలను, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నేర్పును ప్రోత్సహించేందుకు ఈ ఇండియా స్కిల్స్ పోటీలు గొప్ప వేదికగా నిలుస్తున్నాయి. 22 ఏళ్ల లోపు యువతకు నిర్వహించే ఈ పోటీల్లో గెలవడం ఆమె ప్రతిభకు నిదర్శనం.

### వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్ కు ఎంపిక

జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన మెహ్రూనిషా బేగంకు ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై తన సత్తా చాటే అవకాశం దక్కింది. అంతర్జాతీయ స్థాయిలో జరిగే వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్ లో ఆమె పాల్గొనబోతోంది. తెలంగాణ నుంచి ఈ స్థాయికి చేరుకున్నందుకు పలువురు ఆమెను అభినందించారు. నైపుణ్యం కలిగిన యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మక్క రైతులకు మద్దతు ధర

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- స్టేషన్ ఘనపూర్ లో తొలి కొనుగోలు కేంద్రం ప్రారంభం
- సబ్సిడీపై డ్రోన్లు, వ్యవసాయ పరికరాల పంపిణీ
- కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత
- మే నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు



**ఘనపూర్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్సిడీపై డ్రోన్లు, బేయిలర్లు వంటి ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేశారు. అదేవిధంగా 13 మందికి కళ్యాణ లక్ష్మి, 43 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.

### మక్కల రైతులకు ఊరట

మొక్కజొన్నలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2,400 రూపాయలు ఉన్నప్పటికీ.. వ్యాపారులు కుమ్మక్కై కేవలం 1,600 నుంచి 1,700 రూపాయలకే కొంటున్నారని శ్రీహరి ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రైతులు ఎకరానికి 20 వేల రూపాయల వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి, రాష్ట్రంలోనే మొట్టమొదటి కొనుగోలు కేంద్రాన్ని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రారంభించినట్లు వెల్లడించారు. ధర్మసాగర్ తో పాటు రఘునాథపల్లి మండలం కంచనపల్లి వద్ద కూడా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వాడుకుని మద్దతు ధరకు పంట అమ్ముకోవాలని, విక్రయించిన 10 రోజుల్లోనే నగదు ఖాతాల్లో జమ అవుతుందని భరోసా ఇచ్చారు.

### యాంత్రీకరణే మార్గం

ప్రస్తుతం వ్యవసాయ పనులకు కూలీల కొరత ఎక్కువగా ఉందని, అందుకే రైతులు యాంత్రీకరణ దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే సూచించారు. డ్రోన్లు వంటి యంత్రాల వల్ల పెట్టుబడి తగ్గి లాభాలు పెరుగుతాయని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం గృహ జ్యోతి, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని కొనియాడారు. మే నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉంటుందని, అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

### రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలని, అభివృద్ధి విషయంలో అందరూ కలిసికట్టుగా సాగాలని శ్రీహరి పిలుపునిచ్చారు. నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీగా నిధులు కేటాయిస్తున్నారని, ప్రతి గ్రామంలోనూ తన మార్కు అభివృద్ధి కనిపించాలన్నదే తన తాపత్రయమని చెప్పారు. గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని సర్పంచులకు సూచించారు. స్టేషన్ ఘనపూర్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు అందరి సహకారం కావాలని కోరారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి అమానుషం

- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి
- సోమవారం గజ్వేల్ బంద్ కు పిలుపు
- నిందితులను 24 గంటల్లో అరెస్ట్ చేయాలని డిమాండ్
- గజ్వేల్ నిధులను కొడంగల్ కు తరలించడమేనా మీ మార్పు?
- బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ.. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**గజ్వేల్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడిని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యాలయంపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని మండిపడ్డారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పోలీసు స్టేషన్ వరకు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా పాలన కాకుండా కాంగ్రెస్ గూండాల పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. దాడి చేసిన వారిని 24 గంటల్లోగా అరెస్ట్ చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము శాంతియుతంగా ఉండబోమని.. చర్యకు ప్రతిచర్య ఉంటుందని హెచ్చరించారు. ఈ దాడికి నిరసనగా సోమవారం గజ్వేల్ నియోజకవర్గ బంద్ కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. 95 వేల మంది సభ్యత్వం ఉన్న పార్టీ తమదని.. తాము ఒక్క పిలుపునిస్తే వేల సంఖ్యలో కార్యకర్తలు తరలివస్తారని.. చట్టంపై గౌరవంతోనే సంయమనం పాటిస్తున్నామని స్పష్టం చేశారు.

### గజ్వేల్ ఆత్మగౌరవంపై దాడి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గజ్వేల్ రూపురేఖలు మార్చారని వంటేరు గుర్తు చేశారు. మల్లన్న సాగర్.. కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టులతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనదేనని కొనియాడారు. "గజ్వేల్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే గజ్వేల్" అని వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో ఎటు చూసినా కేసీఆర్ చేసిన అభివృద్ధి కనిపిస్తుంటే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ 27 నెలల్లో ఒక్క రూపాయి అభివృద్ధి కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవంపై జరిగిన ఈ దాడిని ప్రజలు క్షమించబోరని మండిపడ్డారు.

### హామీలు అమలు చేయలేకనే దాడులు

గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం గతంలో మంజూరైన 180 కోట్ల రూపాయల పెండింగ్ నిధులను సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ కు తరలించారని వంటేరు ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను.. 6 గ్యారంటీలను అమలు చేయాలని తాము ప్రశ్నిస్తుంటే.. సమాధానం చెప్పలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలలో ఆదరణ కోల్పోవడం వల్లే కాంగ్రెస్ నాయకులు ఇలాంటి పిరికిపంద చర్యలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. వెంటనే నిందితులను జైలుకు పంపాలని.. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు.. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేగంగా పనులు పూర్తి చేయాలి

### అధికారులతో మేయర్ గుండు సుధారాణి సమీక్ష
### అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా
### నాణ్యతలో రాజీ పడొద్దని ఆదేశం
### బల్దియా కార్యాలయంలో కాంట్రాక్టర్లతో సమావేశం



**వరంగల్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** నగర మేయర్ గుండు సుధారాణి బల్దియా ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని ఆమె అడిగి తెలుసుకున్నారు. పనులను సమర్థవంతంగా చేపట్టేందుకు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చూడాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేయాలని మేయర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నిధులను సక్రమంగా వినియోగిస్తూ అభివృద్ధిలో నగరాన్ని ముందుంచాలని పిలుపునిచ్చారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి నగర ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని మేయర్ సుధారాణి దిశానిర్దేశం చేశారు.

# సీఎం రేవంత్ కు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పెళ్లి పిలుపు

### కుమార్తె వివాహానికి రావాలని కోరిన పరిగి ఎమ్మెల్యే
### హైదరాబాద్ లో ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేత
### వధూవరులను ఆశీర్వదించాలని విన్నపం



**పరిగి, ఏప్రిల్ 04 (మనసులో మాట):** వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి శనివారం హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తన నివాసంలో ఉన్న సీఎంకు తన కుమార్తె మేఘన రెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని రేవంత్ రెడ్డిని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఈ భేటీలో పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయం

### నిర్మల్ జిల్లాలో స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలి పర్యటన
### జగదాంబ తండా అంగన్వాడీ కేంద్రంలో రికార్డుల తనిఖీ
### బాలసదనంలో వసతులపై ఆరా
### పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచన



**నిర్మల్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు ప్రమీల అగర్వాల్ శనివారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ముందుగా మామడ మండలంలోని జగదాంబ తండాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అక్కడి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి.. పిల్లలతో ముచ్చటించి వారి ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నిర్దేశించిన సమయానికి పౌష్టికాహారం అందించాలని ప్రమీల అగర్వాల్ సూచించారు. పిల్లల పెరుగుదలకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. తర్వాతి క్రమంలో కొండాపూర్ లోని బాలసధనం (చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్) కు వెళ్లి అక్కడి వసతులను పరిశీలించారు. వసతి పొందుతున్న బాలల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలోని పిల్లల సంరక్షణ విషయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రమీల అగర్వాల్ పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి లేదంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. పిల్లలకు ఎలాంటి లోటు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, సీడబ్ల్యూసీ సభ్యురాలు శ్రీలత, జిల్లా బాలల సంరక్షణ అధికారి మురళి పాల్గొన్నారు. వారితో పాటు బాలసదనం సూపరింటెండెంట్ వైష్ణవి, సూపర్వైజర్ రజిని, ఇతర అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

మనసులో మాట – సంచలన తెలుగు దిన పత్రిక

# గోదావరిఖనిలో ఘోర ప్రమాదం.. ఒకరి మృతి

**అతివేగంతో వచ్చి కరెంటు స్తంభాన్ని ఢీకొన్న కారు**

**ముగ్గురు సింగరేణి కార్మికులకు తీవ్ర గాయాలు**

**రాజేశ్ థియేటర్ వద్ద తెల్లవారుజామున ఘటన**




**పెద్దపల్లి, ఏప్రిల్ 04 (మనసులో మాట):** గోదావరిఖనిలో శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగరేణి కార్మికులు ప్రయాణిస్తున్న కారు అతివేగంతో వచ్చి రాజేశ్ థియేటర్ వద్ద ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో ప్రయాణికులంతా లోపలే ఇరుక్కుపోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి కారులో ఇరుక్కున్న వారిని అతికష్టం మీద బయటకు తీశారు. గాయపడిన వారిని అంబులెన్సుల్లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ఘోరం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

# పాత కక్షలతో ఘాతుకం.. టిప్పర్ తో ఢీకొట్టి హత్య!

**వెల్దండలో భూ వివాదం నేపథ్యంలో దారుణం**

**ప్రమాదంగా నమ్మించేందుకు నిందితుల కుట్ర**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** పాత కక్షలు ఒక వ్యక్తి ప్రాణం తీశాయి. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తిని ప్రత్యర్థులు టిప్పర్ తో ఢీకొట్టి హతమార్చారు. ఈ దారుణ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. భూ వివాదాల విషయంలో మహేష్ కు ప్రత్యర్థులకు మధ్య పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహేష్ కారులో ప్రయాణిస్తుండగా ప్రత్యర్థులు టిప్పర్ తో బలంగా ఢీకొట్టారు. అతడిని హతమార్చిన అనంతరం ఈ ఘటనను కేవలం ఒక రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు నిందితులు ప్రయత్నించారు. భూ తగాదాలకు సంబంధించి తమకు అడ్డు వస్తున్నాడనే కారణంతోనే మహేష్ పై దాడి చేసి చంపారని మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. భూ వివాదమే ఈ హత్యకు ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు, నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు.

# ట్రాన్స్‌జెండర్ల సాధికారతకు తెలంగాణ బాట

## నైపుణ్య శిక్షణ ప్రారంభం!

**స్వయం ఉపాధితో ఆత్మగౌరవ జీవనం అందించడమే లక్ష్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**డ్రైవింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, డ్రోన్ పైలట్ కోర్సుల్లో శిక్షణ**

**91 మంది లబ్ధిదారుల కోసం రూ. 17.72 లక్షల కేటాయింపు**

**మారుతీ డ్రైవింగ్ స్కూల్, ఏవియేషన్ అకాడమీ సహకారంతో కార్యక్రమం**



**హైదరాబాద్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** ట్రాన్స్‌జెండర్ల సామాజిక, ఆర్థిక సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గల నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ లో ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రదమైన జీవనం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇప్పటికే ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద నియంత్రణకు, మెట్రోలో సెక్యూరిటీ గార్డులుగా వారిని నియమించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు స్వయం ఉపాధికి దోహదపడేలా కార్ డ్రైవింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, డ్రోన్ పైలట్ వంటి మూడు ముఖ్య రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. మారుతీ డ్రైవింగ్ స్కూల్ సహకారంతో డ్రైవింగ్ పాఠాలు నేర్పించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత కాలంలో డ్రోన్ టెక్నాలజీ ప్రాధాన్యం పెరుగుతోందని మంత్రి వివరించారు. ఫోటోలు, వీడియోల చిత్రీకరణతో పాటు వ్యవసాయంలో మందుల పిచికారీ, వివాహ వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో వీటి వినియోగం పెరిగిందన్నారు. ఈ శిక్షణతో ట్రాన్స్‌జెండర్లు భవిష్యత్ టెక్నాలజీ రంగంలో రాణించే అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మొత్తం కార్యక్రమం కోసం రూ. 17.72 లక్షలు ఖర్చు చేస్తున్నామని, 91 మంది లబ్ధి పొందనున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం కేవలం సహాయం చేయడం మాత్రమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి స్పష్టం చేశారు. వాగ్దానాలు కాకుండా అమలు ద్వారా నమ్మకం కల్పిస్తామని చెప్పారు. ట్రాన్స్‌జెండర్లను కేవలం ఓటర్లుగా కాకుండా సమాజంలో భాగస్వాములుగా గుర్తిస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, ఆర్థిక బలం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ శిక్షణను ఒక గొప్ప అవకాశంగా మలచుకుని ఆత్మగౌరవంతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజ, ఎన్ ఐ టీ హెచ్ ఎం డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వెంకట రమణ, ఏవియేషన్ అకాడమీ సీ ఈ ఓ కెప్టెన్ ఎస్. ఎన్. రెడ్డి, శేరిలింగంపల్లి డీ సీ పీ శ్రీనివాస్ ఐ పీ ఎస్ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా నిలవాలి

- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి
- మానవ సేవే మాధవ సేవగా కృషి చేయాలి
- వైభవంగా మేధో దివ్యాంగుల పాఠశాల 36వ వార్షికోత్సవం
- పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం
- సీఎం రేవంత్ రెడ్డిని పాఠశాలకు ఆహ్వానిస్తాం
- స్వయం ఉపాధితో రాణిస్తున్న విద్యార్థులు



**కరీంనగర్, ఏప్రిల్ 04 (మనసులో మాట):**

మానవ సేవే మాధవ సేవ అని, మానసిక శారీరక వైకల్యం కలిగిన విద్యార్థులకు సేవ చేయడం వల్ల గొప్ప ఆత్మ సంతృప్తి కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ ఎండీ కాలనీ మహాత్మా నగర్ లోని స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేధో దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల 36వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

### సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

జన్యు లోపాలతో మేధోపరమైన వెనుకబాటుతనం ఉన్న పిల్లల కోసం స్వాతంత్ర్య సమరయోధులు ముందుచూపుతో ఈ పాఠశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కేవీ నర్సింగరావు కృషితో వెలసిన ఈ పాఠశాల చుట్టుపక్కల ప్రాంతాలకు ఒక దేవాలయం వంటిదని కొనియాడారు. మానసిక వైకల్యం ఉన్న పిల్లలను కన్నబిడ్డల్లా చూసుకుంటున్న టీచర్లు, ఆయాలు, సిబ్బందిని దేవుళ్లుగా ఆయన అభివర్ణించారు. చాడ వెంకట్ రెడ్డి తనకున్న పరిచయాలతో ఈ సంస్థను మరింత అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ. 50 లక్షలు కేటాయించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ పాఠశాల సమస్యలను తీసుకెళ్లి ఆయన ఇక్కడికి వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్వయం ఉపాధితో రోజుకు రూ. 500 సంపాదిస్తున్న విద్యార్థిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

### అభివృద్ధి పథంలో పాఠశాల

ట్రస్ట్ చైర్మన్ చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. 1990లో 20 మందితో ప్రారంభమైన ఈ పాఠశాల నేడు 127 మందికి ఆశ్రయం కల్పిస్తోందని తెలిపారు. ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి రెండు ఎకరాల భూమి కేటాయించామని, తన ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 25 లక్షలతో భవనాలు నిర్మించామని గుర్తు చేశారు. ఐఏఎస్ అధికారిణి అనిత రామచంద్రన్ చొరవతో రూ. 26 లక్షల విలువైన బస్సు లభించిందని వివరించారు. నాప్కో సీఈఓ రాజు, ఎల్ వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వంటి దాతల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ కూడా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు.

### స్వయం ఉపాధిపై ప్రత్యేక దృష్టి

18 ఏళ్లు దాటిన విద్యార్థుల కోసం కొవ్వొత్తులు, విస్తరాకులు, సబ్బుల తయారీ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు వెంకట్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల స్థితిగతులను బట్టి స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, యోగా వంటి నైపుణ్యాలను నేర్పిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం పాఠశాలలో 77 మంది వసతిగృహంలో ఉండగా, 50 మంది డేస్కాలర్ విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సదానందం గౌడ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఇలాంటి పాఠశాల ఒకటి ఉండాలని కోరారు. ఆర్డీవో మహేశ్వర్ సిబ్బంది కృషిని అభినందించారు. చీఫ్ ఇంజనీర్ సుమతి దేవి ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందజేస్తానని ప్రకటించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సతీష్, సీనియర్ జర్నలిస్టులు మధుసూదన్ రెడ్డి, శేఖర్, ట్రస్ట్ సభ్యులు వెంకటయ్య, సత్యనారాయణ, అశోక్ పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా జరగాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై సీఈఓ సమీక్ష
- బూత్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశం
- పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను పరిష్కరించాలి
- రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచన
- ఎక్కడా బీ ఎల్ ఓ పోస్టులు ఖాళీగా ఉండకూడదని స్పష్టీకరణ




**నారాయణపేట, ఏప్రిల్ 04 (మనసులో మాట):**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల శిక్షణ, ఏజెంట్ల నియామకం వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### మ్యాపింగ్ లో వేగం పెంచాలి

ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి సాధించాలని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీ ఎల్ ఓ లు) ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి.. బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం జరిగేలా చూడాలన్నారు. బీ ఎల్ ఓ లకు అవసరమైన శిక్షణతో పాటు వారికి కావాల్సిన మెటీరియల్ ను కూడా సకాలంలో అందజేయాలని ఆదేశించారు.

### ఖాళీలు ఉండకూడదు.. దరఖాస్తులు పెండింగ్ పెట్టొద్దు

ఎక్కడా బీ ఎల్ ఓ పోస్టులు ఖాళీగా ఉండకూడదని.. ఒకవేళ ఎక్కడైనా ఖాళీలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను నియమించాలని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన ఫారం 6, 7, 8 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో క్షేత్రస్థాయి యంత్రాంగం అత్యంత కీలకంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 6 నుంచి ఆరోగ్య వారోత్సవాలు

- వారం రోజుల పాటు భారీ కార్యక్రమాలు!
- ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహనే లక్ష్యం: మంత్రి దామోదర రాజనర్సింహ
- 871 మంది డాక్టర్లకు నియామక పత్రాల అందజేత
- నిమ్స్ లో లీనాక్ సేవలు.. క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రారంభం
- ఆరు రోజుల పాటు రోజుకో ప్రత్యేక థీమ్ తో వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుంచి 11వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 'హెల్త్ వీక్' (ఆరోగ్య వారోత్సవాలు) నిర్వహించనున్నారు. ఈ వారోత్సవాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ఈ వేడుకలు ఉండాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ ఒక ప్రత్యేక అంశంపై కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 6న 'ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే' సందర్భంగా ఉదయం నెక్లెస్ రోడ్ లో 'ఈట్ రైట్ వాక్', మధ్యాహ్నం నేచురోపతి ఆస్పత్రిలో మిల్లెట్ మేళా ఏర్పాటు చేస్తారు. ఆహార నిపుణులకు శిక్షణతో పాటు వీధి వ్యాపారులకు సర్టిఫికేట్ల పంపిణీ చేపడతారు. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేళ నిమ్స్ లో అత్యాధునిక 'లీనాక్' యంత్రాన్ని మంత్రి ప్రారంభించనున్నారు. అదే రోజు రవీంద్రభారతిలో తెలంగాణ క్యాన్సర్ రిజిస్ట్రీ, ట్రామా కేర్ పాలసీని అందుబాటులోకి తెస్తూ.. కొత్తగా ఎంపికైన 871 మంది డాక్టర్లకు నియామక పత్రాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న 'సేఫ్ మదర్ డే' నిర్వహిస్తూ గర్భిణులకు ఏఎన్ సీ పరీక్షలు, ప్రసూతి సేవలపై గ్రామస్థాయిలో మహిళలకు అవగాహన కల్పిస్తారు. ఏప్రిల్ 9న ఎయిడ్స్ పై అవగాహన కోసం హైదరాబాద్ లో 'రెడ్ రన్', జైళ్లలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఉంటాయి. ఏప్రిల్ 10న 'హోమియోపతి, ఆయుష్ డే' సందర్భంగా ఉదయం యోగా ప్రదర్శనలు, హోమియోపతి కళాశాలలో రాష్ట్ర స్థాయి సెమినార్ నిర్వహిస్తారు.



వారోత్సవాల ముగింపు రోజైన ఏప్రిల్ 11న 'డ్రగ్ కంట్రోల్ డే' పాటిస్తూ మందుల సురక్షిత వాడకంపై అవగాహన, గాంధీ ఆస్పత్రిలో డీ అడిక్షన్ క్యాంప్ ఏర్పాటు చేస్తారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు కూడా నిర్వహిస్తారు. రాష్ట్ర ఆరోగ్య రంగ అభివృద్ధికి ఈ కార్యక్రమాలు దోహదపడాలని మంత్రి సూచించారు. విద్యార్థులు, మహిళలు, యువతను ఈ వారోత్సవాల్లో పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో హెల్త్ వీక్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, కమిషనర్ సంగీత సత్యనారాయణ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్

- మునుగనూరులో భారీ శాంతి ర్యాలీ
- జెండా ఊపిన ఎమ్మెల్యే మల్ రెడ్డి
- యేసుక్రీస్తు శాంతి సందేశం
- ప్రశాంతంగా ముగిసిన యాత్ర



**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 04 (మనసులో మాట):** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలకు మధ్యలో వచ్చే "పరిశుద్ధ శనివారం" పురస్కరించుకొని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ మునుగనూరు (సీ సీ ఎం), స్థానిక క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాడు "రన్ ఫర్ జీసస్" శాంతి ర్యాలీని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తొర్రూర్ – కోహెడ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన వందలాది మందిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. యేసు క్రీస్తు శాంతి సందేశంతో ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందని, సమాజంలోని ప్రజలందరికీ సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

### యేసుక్రీస్తు ప్రేమ తత్వం

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెవరెండ్ డాక్టర్ చింతల ఇషాకర్ మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం ప్రాణత్యాగం చేసిన యేసు క్రీస్తు చూపిన శాంతి, సహనం, ప్రేమ తత్వం ఎప్పటికీ ఆచరణ యోగ్యమేనని తెలిపారు. ఈ ర్యాలీ కోహెడ, పెద్ద అంబర్పేట్, హయత్నగర్ మీదుగా సాగి మునుగనూరుకు చేరుకుంది. తుర్కయంజాల్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గుత్తా వెంకట్ రెడ్డి, నాయకులు మధు, నక్క సువర్ణ రాజు గౌడ్ స్వాగతం పలికి ముగించారు.

### పోలీసుల పర్యవేక్షణలో బందోబస్తు

ఈ యాత్రకు హయత్నగర్, అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్, తెలంగాణ వై ఎం సీ ఏ అధ్యక్షులు టీ ఎస్ విలియమ్స్, సీ సీ ఎం చీఫ్ అడ్వైజర్ డాక్టర్ దేవరాజ్, కమిటీ సభ్యులు వై విజయ్, జే దెబోరా, కే నాగరాజు, వీ రమేష్ పాల్గొన్నారు. పాస్టర్లు గిడియోన్, క్రాంతి కుమార్, నక్క డేనియల్, పాల్, మేరీ, ప్రసన్న, దామెర జెకర్య, ఆడమ్, నాయకులు జే శాంసన్ రాయ్, సెభాస్టియన్ మేనోన్, రాక్సన్, కే నాగన్న, పీ శ్రీనివాస్, ఐ రవిపాల, ఎస్ శ్రీనివాస్ రావు, శ్యామ్ తో పాటు వందలాది క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం కేరళ పాలన

- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి
- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై సీపీఎం నేత ధ్వజం
- ఆరు గ్యారంటీల అమలుపై బహిరంగ సవాల్
- విజయన్ అనుభవం అంత రేవంత్ వయసు లేదని ఎద్దేవా

**ఎల్బీనగర్, ఏప్రిల్ 4 (మనసులో మాట):** వామపక్ష ప్రభుత్వం ఏలుతున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ గురించి తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు విమర్శించారు. శుక్రవారం మన్సూరాబాద్ సహారా ఎస్టేట్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేరళ పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన కేరళ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు రేవంత్ రెడ్డి నోరు అదుపులో ఉంచుకోవాలని హెచ్చరించారు.



### ఆరు గ్యారంటీలపై బహిరంగ సవాల్

కేరళ అఖిలపక్షాన్ని తెలంగాణకు తీసుకువచ్చి ఇక్కడ ఆరు గ్యారంటీల అమలు తీరుపై మాట్లాడే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని సీతారాములు సవాల్ విసిరారు. కేరళ ప్రభుత్వం విద్యా, వైద్య, ఆరోగ్య, సంక్షేమ రంగాలతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థలో దేశానికే రోల్ మోడల్ గా ఉందని తెలిపారు. కరోనా క్లిష్ట సమయంలో ప్రజలకు ఆ ప్రభుత్వం అండగా ఉండటం వల్లే రెండోసారి వామపక్షాలు అక్కడ అధికారంలోకి వచ్చాయని గుర్తు చేశారు. గతంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేరళను సందర్శించి అక్కడి వైద్య విధానాన్ని అధ్యయనం చేశాకే తెలంగాణలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి విజయన్ అనుభవం అంత వయసు కూడా రేవంత్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు.

### నిర్వీర్యమవుతున్న వృత్తి సంఘాలు

ఎన్నికల హామీలైన మహిళలకు 2500 రూపాయలు, వ్యవసాయ కూలీలకు 1200 రూపాయలు, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటివి నేటికీ అమలు కాలేదని సీతారాములు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనలో వృత్తి సంఘాలు నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలపై ప్రజలు నిలదీస్తారనే భయంతోనే కొత్త వాగ్దానాలతో మభ్యపెడుతున్నారని విమర్శించారు. కాంట్రాక్టు ఉద్యోగులను తొలగిస్తూ, మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలకే నిధులు పరిమితం చేసుకుంటున్నారని ఆరోపించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలే అసెంబ్లీలో నిధుల కేటాయింపుపై అసంతృప్తి వ్యక్తం చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

# మత తత్వం నుంచి విముక్తే లక్ష్యం

- సమ సమాజ స్థాపన కోసం సీపీఐ రాజీలేని పోరాటం
- కార్పొరేట్ శక్తుల నుంచి దేశాన్ని కాపాడాలి
- నిరుపేదల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయం
- సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, సరూర్ నగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ




**ఎల్ బీ నగర్, ఏప్రిల్ 04 (మనసులో మాట):** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ భగత్ సింగ్ నగర్ ఫేస్ టూ శాఖ కార్యదర్శి ఉషా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి కార్యక్రమానికి సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, సరూర్ నగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏప్రిల్ 1 నుంచి 10 వరకు సాగే ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన నివాసాల వద్దకు వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశాన్ని మత తత్వం, కార్పొరేట్ల కోరల నుంచి విముక్తి చేసి సమ సమాజాన్ని స్థాపించడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు.

### ఘనమైన పోరాట చరిత్ర

భారత గడ్డపై వంద ఏళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సీపీఐ అని నర్సింహ గుర్తు చేశారు. భగత్ సింగ్ నగర్ లో అజీజ్ పాషా నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి గుడిసెలు వేసి నిరుపేదలకు పట్టాలు ఇప్పించిన చరిత్ర ఈ పార్టీకి ఉంది. కార్మిక, రైతు, మహిళా, విద్యార్థి, యువజన సంఘాల ద్వారా వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేస్తోంది. నిరంకుశ నిజాంను కూలదోయడానికి జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4,500 మంది ప్రాణత్యాగంతో 3,000 గ్రామాలను విముక్తి చేసి, 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన ఘనత సీపీఐ కే దక్కుతుందన్నారు.

### కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిప్పులు

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని నర్సింహ మండిపడ్డారు. రైతుల హక్కులను కాలరాసేలా మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చారని విమర్శించారు. విద్యా ప్రైవేటీకరణ, ఉపాధి హామీ చట్టంలో మార్పులతో పాటు ఎల్ఐసీ, బ్యాంకులు, టెలికాం, రక్షణ రంగం వంటి ప్రభుత్వ సంస్థలను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్ట్ విధానాన్ని అమలు చేయడం శోచనీయమన్నారు.

### ఆగని భూ పోరాటాలు

రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్ మెట్, చేవెళ్ల ప్రాంతాల్లో భూ పోరాటాలు కొనసాగుతున్నాయని నర్సింహ తెలిపారు. గతంలో రాజేంద్రనగర్, కొండూర్గ్ మండలాల్లో ఇళ్ల స్థలాలను సాధించామని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నంలో భూ పోరాటాలను అణచివేయాలని చూసినా వెనకడుగు వేయలేదని స్పష్టం చేశారు. మహేశ్వరం, శంకర్ పల్లిలో హక్కు పత్రాలు ఇచ్చినా ప్లాట్లు కేటాయించలేదని, దీనిపై ప్రభుత్వానికి విన్నవించినా స్పందన లేదని విమర్శించారు. బాధితుల కోసం భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేస్తామని ప్రకటించారు.

### పార్టీకి మద్దతు ఇవ్వండి

దేశంలో ప్రగతిశీల, ప్రజాస్వామ్య శక్తులు బలపడాల్సిన అవసరం ఉందని, అందుకోసం ప్రజలు సహకరించాలని నర్సింహ కోరారు. వ్యాపారులు, ఉద్యోగులు, రైతులు ఉదారంగా విరాళాలు ఇచ్చి పోరాట పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ఎండీ ఫైమీద, ప్రవీణ్ కుమార్ గౌడ్, ఎండీ మహబూబ్, సక్రు నాయక్, కమలమ్మ, ఎండీ ఇస్మాయిల్, ఇస్తారు, విజయ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

# బడుగులకు వరం సీఎం సహాయనిధి

**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో లబ్ధి**

**30 మంది లబ్ధిదారులకు రూ. 9.97 లక్షల చెక్కుల పంపిణీ**

**చండూరులో ఆపదలో ఉన్న పేదలకు ఆర్థిక భరోసా**

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ పిలుపు**



**యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 4 (మనసులో మాట):** చండూరు మున్సిపాలిటీ గెస్ట్ హౌస్ వద్ద మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 30 మంది లబ్ధిదారులకు రూ. 9,97,000 విలువైన చెక్కులను చండూరు మున్సిపల్ చైర్మన్ అనంత చంద్రశేఖర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు సీఎం సహాయనిధి ఒక వరమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ దోతీ సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం, కారింగు రామ్మూర్తి, కొంపల్లి వెంకటేశం, దోతీ చంద్రశేఖర్, అహ్మద్ జెన్నీ పాల్గొన్నారు. పేద ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తోందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో అనేకమందికి ఈ సాయం అందుతోందని వారు తెలిపారు.

### లబ్ధిదారుల వివరాలు

చెక్కులు అందుకున్న వారిలో చండూరుకు చెందిన దోమల దానయ్య (రూ. 5,000), రావిరాల స్రవంతి (రూ. 22,000), దోమల దానయ్య (రూ. 60,000), కర్నాటి వెంకన్న (రూ. 44,000), షేక్ ఫాతిమా బీ (రూ. 16,000), మొగుడల చిన్న లక్ష్మయ్య (రూ. 12,000), బొమ్మకంటి వెంకటేశ్వర్లు (రూ. 60,000), తాడిశెట్టి రాజేశ్వరి (రూ. 45,000), ముదిగొండ సాయి (రూ. 54,000), దోతీ సాలమ్మ (రూ. 26,000), చెనగని ఇందిరమ్మ (రూ. 20,000), పంపటి శ్రీనివాసులు (రూ. 50,000), కనెగోని మల్లేష్ (రూ. 12,000), కల్లెట్ల కలమ్మ (రూ. 50,000), చిలుకూరి వెంకటేశం (రూ. 60,000), వనం మధుసూదన్ (రూ. 60,000), కొలుగురి మంగమ్మ (రూ. 11,500) ఉన్నారు. అంగడిపేట గ్రామానికి చెందిన పెదబోయిన పార్వతమ్మ (రూ. 32,000), గంజి వెంకటేశం (రూ. 31,500), మరగొని ఆండాళ్ (రూ. 24,000), పెదబోయిన శంకర్ (రూ. 23,000), గజం శ్రీనివాసులు (రూ. 12,000), ఆర్పుల యాదయ్య (రూ. 12,000), చింతకుంట్ల బుషమ్మ (రూ. 19,000), బైపాంగి మమత (రూ. 6,000), సామ సైది రెడ్డి (రూ. 60,000), సామ సత్యనారాయణ (రూ. 60,000), చిలుకూరి సుధాకర్ రెడ్డి (రూ. 27,000), నాతీ సత్తయ్య (రూ. 23,000), వినయ్ ప్రభాకర్ (రూ. 60,000) చెక్కులను అందుకున్నారు.

# గ్రామీణ క్రీడాకారుల కోసమే 'సంసద్ ఖేల్ మహోత్సవ్'

**ఎంపీ డీకే అరుణ**

**ఏప్రిల్ 9 నుంచి 24 వరకు క్రీడల పండుగ**

**నారాయణపేటలో ప్రారంభం.. ముగింపునకు గవర్నర్ హాజరు**

**కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, క్రికెట్ పోటీలు**

**ఏప్రిల్ 6 లోపు జట్లు నమోదు చేసుకోవాలి**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 04 (మనసులో మాట):**

మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా 'ప్రధాన్ మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్' నిర్వహిస్తున్నట్లు ఎంపీ డీకే అరుణ తెలిపారు. ఈ పోటీల ద్వారా క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని ఐడీఓసీ కలెక్టర్ సమావేశ మందిరంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### పోటీల షెడ్యూల్ వివరాలు

ఈ క్రీడా మహోత్సవం ఏప్రిల్ 9న నారాయణపేటలో ఘనంగా ప్రారంభం కానుంది. గ్రామ స్థాయి జట్లు ఏప్రిల్ 6వ తేదీలోపు ఆఫ్ లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీ సూచించారు.

**ఏప్రిల్ 9 నుంచి 15 వరకు: మండల స్థాయి పోటీలు**

**ఏప్రిల్ 15 నుంచి 20 వరకు: అసెంబ్లీ స్థాయి పోటీలు**

**ఏప్రిల్ 21, 22 తేదీల్లో: పార్లమెంటరీ స్థాయి పోటీలు**

**ఏప్రిల్ 23న: పరుగు పందాలు**

**ఏప్రిల్ 24న: బహుమతుల ప్రదానోత్సవంతో పాటు ముగింపు వేడుక (తెలంగాణ గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు).**

### నాలుగు ప్రధాన క్రీడలు

ఈ మహోత్సవంలో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, క్రికెట్ అనే నాలుగు ప్రధాన క్రీడలను ఎంపిక చేసినట్లు డీకే అరుణ వివరించారు. ప్రతి మండలంలో ప్రతి క్రీడకు ఒక కోఆర్డినేటర్ చొప్పున నలుగురిని నియమించి పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. క్రీడా వేదికల వద్ద మైదానాల మార్కింగ్, నీడ కోసం టెంట్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు పకడ్బందీగా ఉండాలని స్పష్టం చేశారు. గాయాల నివారణకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని, పోలీసు భద్రత కల్పించాలని సూచించారు. యువత శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని ఎంపీ పేర్కొన్నారు. డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంచడంలో, మొబైల్ ఫోన్ల వ్యసనం నుంచి బయటపడటంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# తీర ప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

భారత దేశంలో క్రి.పూ.2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్ట మొదటి నౌకాతీరం నిర్మించబడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధానమంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్ధ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది నిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు.

1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లోఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ - పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ - పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్ - రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి.

భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం.

భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి వ్యాయా మాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికాదళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ - విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ - ముంబాయి దక్షిణ కమాండ్ - కోచి, అండమాన్ నికోబార్ నావల్ - పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి.

1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది.

1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టార్పీడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ - ఐ ఎన్ ఏస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకాదళంలో ప్రవేశపెట్ట బడిన తొలి జలాంతర్గామి - ఐఎన్ఎస్ కల్వరి.



రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# మహోన్నత పార్లమెంటేరియన్ జగ్జీవన్ రామ్

భారత దేశ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందిన నేత జగ్జీవన్ రామ్. అతి చిన్న వయస్సులో (27 ఏళ్లకే) శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యి రికార్డు సృష్టించిన ప్రజానాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, బాబూ జగ్జీవన్ రాం. పొలిటికల్ కింగ్ మేకర్‌గా రాజకీయంలో రాణించి, అధికారం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసమే పనే చేసిన మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. యాభై ఏళ్ళు పార్లమెంట్‌లో సభ్యునిగా కొనసాగిన సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం, షాబాద్ జిల్లా, ఛాందా గ్రామంలో శిబిరం, బసంతి దేవి దంపతులకు జగ్జీవన్ జన్మించారు. ఆయన ఒక పేద దళిత కుటుంబంలో జన్మించడంతో ఎన్నో అవమానాలను, ఛీత్కారలను ఎదుర్కొన్నారు.

చిన్ననాడే తండ్రి చనిపోవడంతో సాంఘిక, ఆర్థిక ఇక్కట్ల మధ్య తల్లి వసంతీదేవి సంరక్షణలో తన చదువు కొనసాగించారు. రాత్రింబవళ్ళు భోజ్‌పురితో పాటు హిందీ, ఇంగ్లీషు, బెంగాలి, సంస్కృత భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఇంటర్, కలకత్తా విశ్వ విద్యాయం నుంచి డిస్టింక్షన్‌లో బిఎస్సీ డిగ్రీ పూర్తి చేసి పట్టభద్రు దయ్యారు. పీజీ చదువు పూర్తి చేశారు. కార్మికుల కోసం పోరాడి 35వేల మంది కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అనేకమంది జాతీయ నాయకుల దృష్టిలో పడ్డారు.

ఆయన జీవితకాలం 78 ఏళ్ళు అయితే అందులో 52 ఏళ్ళు రాజకీయ జీవితం గడిపారు. 1952లో భారత రిపబ్లిక్ తొలి లోక్‌సభ ప్రవేశించిన జగ్జీవన్‌రామ్ వరుసగా ఎనిమిది సార్లు గెలిచారు. ఏకధాటిగా 33 సంవత్సరాలు కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా ఆయన ప్రత్యేకత చాటుకున్నారు. మొదటి శ్రేణి పార్లమెంట్ రియన్‌గా నిలిచారు. మంత్రి మండలిలో అతి చిన్న వయసుడెన జగ్జీవన్‌రామ్‌ను అందరూ 'బేబి మినిస్టర్' అని పిలిచేవారు.



ప్రజలంతా ప్రేమతో 'బాబుజీ' అని పిలిచేవారు.

వ్యవసాయ శాఖ మంత్రిగా, ఆహార శాఖ మంత్రిగా, రైల్వే మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో సేవలనందించిన ప్రగతిశీలి ఆయన. దామోదరం సంజీవయ్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చెయ్యటంలో కీలకపాత్ర పోషించారు. 1942లో కాంగ్రెస్ లో చేరి, జగ్జీవన్ 1969లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 1977లో ఇందిరా గాంధీతో విభేదించి పార్టీ నుంచి బయటకు వచ్చి 'ప్రజాస్వామ్య కాంగ్రెస్' పార్టీ ఏర్పాటు చేశారు.

ఇంద్రాణిదేవితో బాబుజీకి 1935 జూన్ 1న వివాహం జరిగింది. ఇంద్రాణి కూడా స్వాతంత్ర్య సమరయోధురాలు. ఆయన కుమార్తె మీరాకుమార్ తండ్రి ఆదర్శాలతోనే పెరిగి, ఆయన బాటలోనే కేంద్రమంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా దేశానికి సేవలందించారు. బాబుజీ గొప్ప రచయిత అన్న సంగతి చాలా మందికి తెలియదు. ఆయన హిందీలో, ఇంగ్లీషులో రచనలు చేశారు. "భారత దేశంలో కులం సవాళ్ళు", " జీవన సరళి వ్యక్తిత్వ వికాసం" అను రెండు విశిష్ట గ్రంథాలను రాశారు.

ఆయన గొప్ప అధ్యయనశీలి. ఉజ్జయినిలోని విక్రమ విశ్వ విద్యాయం 1967లో జగ్జీవన్‌రామ్‌కి 'డాక్టర్ ఆఫ్ సైన్స్' గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆయన సేవను మెచ్చిన కాన్పూర్ విశ్వవిద్యాయం 1968లో డాక్టరేట్‌తో సత్కరించింది. జగ్జీవన్ రామ్ అమూల్యరత్నం" అని గాంధీ ఒక సందర్భంలో రాశారు. 1986 జూలె 6వ తేదీన బాబూజీ తన తుదిశ్వాస విడిచారు. బాబు జగ్జీవన్ రామ్ వరుసగా ప్రజాప్రతినిధిగా, భారత దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన క్యాబినెట్ మంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా 1946 నుండి 1952 సంవత్సరం వరకు ఉన్నారు. ఆయన 1952 నుండి 1956 సంవత్సరం వరకు కేంద్ర సమాచార శాఖ మంత్రిగా ఉన్నారు. 1956 నుండి 1962 వరకు కేంద్ర రవాణా, రైల్వే శాఖ మంత్రిగా పనిచేశారు. 1962 నుండి 1963 సంవత్సరం వరకు ఆయన కేంద్ర రవాణా మరియు సమాచార శాఖ మంత్రిగా ఉన్నారు. 1966 నుండి 1967 సంవత్సరం వరకు కేంద్ర కార్మిక, ఉపాధి మరియు పునరావాస శాఖ మంత్రిగా పని చేశారు. 1967 నుండి 1970 వరకు కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. 1970–1974, 1977 – 1979 కేంద్ర రక్షణ మంత్రిగా ఉన్నారు. 1974 నుండి 1977 వరకు కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. సెప్టెంబర్ 1976 నుండి 1983 ఏప్రిల్ వరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అధ్యక్షుడిగా పని చేశారు. భారత ఉప ప్రధానమంత్రిగా, 1977 మార్చి 24 నుండి 1979 జూలై 28 వరకు విధులు నిర్వర్తించారు.

**–రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# వామపక్ష కోట.. ప్రజాస్వామ్య బాట

- **సరిహద్దులు దాటిన సిద్ధాంతం - సామాన్యుడికి దక్కిన అధికారం:**
- **సామాజిక విప్లవం నుండి ఆధునిక అభివృద్ధి నమూనా వరకు**
- **కేరళ రాజకీయ ప్రస్థానంపై ప్రత్యేక విశ్లేషణ**



**1957 సంవత్సరంలో భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక విశిష్ట ఘట్టం ఆవిష్కృతమైంది. స్వాతంత్ర్యం అనంతరం తొలి దశలోనే దేశ రాజకీయాల్లో ప్రధానంగా జాతీయ కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగుతున్న సమయంలో, ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఒక కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి రావడం ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఆ చారిత్రక సంఘటన కేరళ రాష్ట్రంలో చోటుచేసుకుంది. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ రాజకీయ విప్లవానికి నాయకత్వం వహించినవారు ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రపంచంలోనే తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం ఇదేనని చరిత్రకారులు గుర్తిస్తారు. ఇది కేవలం ఒక పార్టీ విజయం మాత్రమే కాదు, శతాబ్దాల తరబడి పేరుకుపోయిన సామాజిక అసమానతలపై సామాన్యుడు సాధించిన సంచలనాత్మక విజయం.భారతదేశ రాజకీయ పటంలో కేరళ రాష్ట్రానిది ఒక ప్రత్యేకమైన గుర్తింపు. వైవిధ్య భరితమైన భౌగోళిక పరిస్థితులు, అత్యధిక అక్షరాస్యత, విలక్షణమైన సామాజిక చైతన్యం కేరళను దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే భిన్నంగా నిలబెట్టాయి.**

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్

1950వ దశకంలో కేరళ సామాజిక చిత్రం అత్యంత క్లిష్టంగా ఉండేది. భూస్వామ్య వ్యవస్థ వేళ్లూనుకుని ఉండటం వల్ల సామాన్య రైతాంగం తీవ్ర దోపిడీకి గురయ్యేది. కుల వివక్ష పరాకాష్టకు చేరుకుని, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలు సమాజాన్ని పీడిస్తున్న నేపథ్యంలో, అణగారిన వర్గాల్లో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఈ తరుణంలో కమ్యూనిస్టు సిద్ధాంతాలు శ్రామిక వర్గాల్లో ఆశలు రేకెత్తించాయి. ఎలమకుళం మనక్కల్ శంకరన్ నంబూద్రిపాద్ (ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్) వంటి మేధావి నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించింది. దీని ఫలితంగానే 1957లో జరిగిన తొలి శాసనసభ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ 126 స్థానాల్లో 60 స్థానాలను కైవసం చేసుకుని, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. తద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రపంచపు మొట్టమొదటి కమ్యూనిస్టు ప్రభుత్వంగా ఇది చరిత్ర పుటల్లోకెక్కింది.

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నంబూద్రిపాద్ అద్భుతమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా భూసంస్కరణల చట్టం ద్వారా భూస్వాముల గుప్పిట్లో ఉన్న వేల ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్న కౌలు రైతులకు, భూమి లేని పేదలకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పెనుమార్పులకు దారితీసింది. అదేవిధంగా, విద్యా రంగంలో ప్రైవేట్ యాజమాన్యాల గుత్తాధిపత్యాన్ని తగ్గించి, ప్రభుత్వ నియంత్రణను పెంచుతూ విద్యా సంస్కరణల బిల్లును ప్రవేశపెట్టారు. అయితే, ఈ విప్లవాత్మక మార్పులు సమాజంలోని పెత్తందారీ వర్గాలను, మతపరమైన సంస్థలను కలవరపెట్టాయి. చర్చిలు, నాయర్ సర్వీస్ సొసైటీ వంటి సంస్థలు ఏకమై ప్రభుత్వంపై 'విమోచన సమరం' పేరుతో ఆందోళనలు చేపట్టాయి. ఈ అశాంతిని సాకుగా చూపుతూ 1959లో అప్పటి కేంద్ర ప్రభుత్వం వివాదాస్పదమైన ఆర్టికల్ 356ను ప్రయోగించి, నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసింది. ఇది భారత ఫెడరల్ వ్యవస్థలో ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోయినప్పటికీ, ఆ ప్రభుత్వం వేసిన అభివృద్ధి పునాదులు మాత్రం చెక్కుచెదరలేదు.

1960వ దశకంలో కమ్యూనిస్టు పార్టీలో సంభవించిన చీలిక ఫలితంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆవిర్భవించింది. ఆ తర్వాతి కాలంలో కేరళ రాజకీయాలు రెండు ప్రధాన ధ్రువాల చుట్టూ తిరగడం ప్రారంభమైంది. ఒకటి సిపిఐ(ఎం) నాయకత్వంలోని లెఫ్ట్ డెమోక్రాటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్), రెండోది కాంగ్రెస్ నాయకత్వంలోని యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్. ఈ రెండు కూటముల మధ్య జరిగిన పోరు కేరళ ఓటర్లలో అద్భుతమైన చైతన్యాన్ని నింపింది. 1980 నుండి 2016 వరకు కేరళ ఓటర్లు ఒక విలక్షణమైన తీర్పును ఇస్తూ వచ్చారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వాన్ని మార్చడం అక్కడ ఒక అనవాయితీగా మారింది. ఒకసారి ఎల్.డి.ఎఫ్ గెలిస్తే, మరుసటి ఎన్నికల్లో యు.డి.ఎఫ్ గెలవడం ద్వారా ఏ పార్టీ కూడా అధికార మదంతో విర్రవీగకుండా ప్రజలు అదుపు చేస్తూ వచ్చారు. ఈ మార్పు కేవలం రాజకీయ మార్పు మాత్రమే కాదు, పాలనలో జవాబుదారీతనం కోరే ప్రజల ఆకాంక్షకు ప్రతీక.

ఈ సంప్రదాయాన్ని 2021 ఎన్నికలు సమూలంగా మార్చివేశాయి. 2016లో అధికారంలోకి వచ్చిన పినరయి విజయన్ ప్రభుత్వం, తన ఐదేళ్ల పాలనలో ఎదుర్కొన్న సవాళ్లను సమర్థవంతంగా తిప్పికొట్టింది. వరుసగా సంభవించిన ప్రళయకాల వరదలు, నిపా వైరస్ విజృంభణ, ఆపై కోవిడ్-19 మహమ్మారి వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రదర్శించిన చొరవ ప్రజల మనసు గెలుచుకుంది. ముఖ్యంగా 'కేరళ మోడల్' అభివృద్ధిలో భాగంగా ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం, సంక్షేమ పింఛన్లను ఇంటికే చేరవేయడం, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో ఆధునీకరించడం వంటి చర్యలు పినరయి విజయన్ కు భారీ ప్రజాదరణను తెచ్చిపెట్టాయి. ఫలితంగా 2021 ఎన్నికల్లో 140 స్థానాలకు గాను 99 స్థానాలు గెలుచుకుని, నాలుగు దశాబ్దాల 'ప్రత్యామ్నాయ పాలన' రికార్డును తిరగరాస్తూ వరుసగా రెండోసారి ఎల్డీఎఫ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

ప్రస్తుత కేరళ రాజకీయాల్లో మధ్య ప్రధాన పోటీ కొనసాగుతున్నప్పటికీ, భారతీయ జనతా పార్టీ తన ఉనికిని చాటుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది. శబరిమల వివాదం వంటి అంశాలను ఆధారం చేసుకుని హిందూ ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలని చూస్తున్నప్పటికీ, కేరళలో ఉన్న బలమైన లౌకిక వాదం మరియు సామాజిక చైతన్యం వల్ల బీజేపీ ఇప్పటికీ అక్కడ మూడవ స్థానానికే పరిమితమవుతోంది. అయితే ఆ పార్టీ ఓట్ల శాతం క్రమంగా పెరుగుతుండటం భవిష్యత్తులో త్రిముఖ పోటీకి దారితీసే సూచనలు కనిపిస్తున్నాయి.

కేరళ సాధించిన విజయాల వెనుక 'అధికార వికేంద్రీకరణ' అతిముఖ్యమైన పాత్ర పోషించింది. 1996లో ప్రవేశపెట్టిన 'పీపుల్స్ ప్లానింగ్ క్యాంపెయిన్' ద్వారా అభివృద్ధి నిధులను నేరుగా స్థానిక సంస్థలకు (పంచాయితీలకు) బదిలీ చేయడం వల్ల గ్రామీణ స్థాయిలోనే సమస్యలు పరిష్కారమయ్యే సంస్కృతి ఏర్పడింది. నేడు కేరళ మానవాభివృద్ధి సూచికలో నార్వే, స్వీడన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతోంది. నూటికి నూరు శాతం అక్షరాస్యత, తక్కువ శిశు మరణాల రేటు, మెరుగైన లింగ నిష్పత్తి కేరళను దేశానికే మార్గదర్శిగా నిలిపాయి.

అయితే, ఈ ప్రగతి పథంలో సవాళ్లు కూడా లేకపోలేదు. కేరళ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా విదేశీ వలసదారుల (ముఖ్యంగా గల్ఫ్ దేశాల నుండి) ఆదాయంపై ఆధారపడి ఉంది. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా వలసలు తగ్గితే తలెత్తే ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న నిరుద్యోగిత, మరియు రాష్ట్రం ఎదుర్కొంటున్న భారీ అప్పుల భారం ఆందోళన కలిగిస్తున్నాయి. పారిశ్రామికీకరణ ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల విద్యావంతులైన యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు లేదా దేశాలకు వలస పోవాల్సి వస్తోంది. అలాగే పర్యావరణపరంగా సున్నితమైన పశ్చిమ కనుమల రక్షణ మరియు తరచూ సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలు పాలనలో పెను సవాళ్లుగా మారాయి.

ముగింపుగా చెప్పాలంటే, 1957లో నంబూద్రిపాద్ వేసిన సామాజిక న్యాయ బీజం నేడు మహావృక్షమై కేరళకు రక్షణ కవచంలా నిలిచింది. కమ్యూనిస్టు భావజాలం మరియు ప్రజాస్వామ్య విలువలు సమ్మిళితమై సామాన్య మానవుడి జీవితంలో మార్పును ఎలా తీసుకురావచ్చో కేరళ నిరూపించింది. రాజకీయం అంటే కేవలం అధికార మార్పిడి మాత్రమే కాదు, అది సామాజిక పరివర్తనకు ఒక సాధనం అని కేరళ చరిత్ర చాటి చెబుతోంది. భవిష్యత్తులో ఎదురయ్యే ఆర్థిక, ఉపాధి సవాళ్లను ఈ రాష్ట్రం ఎలా అధిగమిస్తుందో చూడాలి గానీ, భారత ప్రజాస్వామ్య ప్రయోగశాలలో కేరళ ఎప్పటికీ ఒక ప్రకాశవంతమైన నక్షత్రంలానే ఉంటుంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందించే పాలన, పౌర చైతన్యం ఉన్నంత కాలం కేరళ తన విశిష్టతను కాపాడుకుంటూనే ఉంటుంది.




# నరాలు తెగే ఉత్కంఠ.. నెగ్గిన రాజస్థాన్!

## అహ్మదాబాద్‌లో పరుగుల వరద.. ఆఖర్లో ఆర్ఆర్ దే విజయం

### దంచికొట్టిన ధ్రువ్ జురెల్, జైస్వాల్

### నాలుగు వికెట్లతో జీటీని దెబ్బకొట్టిన రవి బిష్ణోయ్

### ఆఖరి వరకు పోరాడి ఓడిన గుజరాత్ టైటాన్స్

**అహ్మదాబాద్ :** ఐపీఎల్ టోర్నీలో భాగంగా అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా శనివారం జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ పై రాజస్థాన్ రాయల్స్ అద్భుత విజయం సాధించింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ హై స్కోరింగ్ పోరులో ఆఖరి వరకు పోరాడిన జీటీ కేవలం 6 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్ఆర్ భారీ స్కోరు సాధించగా.. లక్ష్య ఛేదనలో జీటీ తడబడింది.



### ఆకాశమే హద్దుగా ఆర్ఆర్ బ్యాటింగ్

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 210 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 36 బంతుల్లో 55 పరుగులతో శుభారంభం అందించగా.. ఆ తర్వాత వచ్చిన ధ్రువ్ జురెల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 42 బంతుల్లోనే 75 పరుగులు సాధించి జీటీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. చివర్లో వైభవ్ సూర్యవంశీ 18 బంతుల్లో 31 పరుగులతో రాణించాడు. గుజరాత్ బౌలర్లలో కగిసో రబడ 2 వికెట్లు తీయగా.. అశోక్ శర్మ, రషీద్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు.

### పోరాడి ఓడిన జీటీ

211 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ సాయి సుదర్శన్ అద్భుతమైన ఇన్నింగ్స్ తో ఆశలు రేపాడు. 44 బంతుల్లో 73 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేశాడు. అతనికి తోడుగా జోస్ బట్లర్ 14 బంతుల్లో 26 పరుగులు, రషీద్ ఖాన్ 16 బంతుల్లో 24 పరుగులతో రాణించినా లాభం దక్కలేదు. మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో నిర్ణీత 20 ఓవర్లలో జీటీ 8 వికెట్లు కోల్పోయి 204 పరుగులకే పరిమితమైంది.

### బిష్ణోయ్ స్పిన్ ఉచ్చు

ఆర్ఆర్ బౌలర్లలో స్పిన్నర్ రవి బిష్ణోయ్ అద్భుత ప్రదర్శన చేశాడు. కీలక సమయంలో వికెట్లు పడగొట్టి గుజరాత్ బ్యాటింగ్ లైనప్ ను దెబ్బతీశాడు. తన 4 ఓవర్ల కోటాలో 41 పరుగులిచ్చి ఏకంగా 4 వికెట్లు పడగొట్టి ఆర్ఆర్ విజయానికి బాటలు వేశాడు. తుషార్ దేశ్ పాండే, రియాన్ పరాగ్ చెరో వికెట్ తీసి అతనికి చక్కని సహకారం అందించారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన రాజస్థాన్ రాయల్స్ సూపర్ విక్టరీని తమ ఖాతాలో వేసుకుంది.

# సెమీస్‌కు నిఖత్..

## భారత్‌కు మూడు పతకాలు ఖాయం

### ప్రియా, ప్రీతి జోరు

**ఉలన్‌బాతర్ :** ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు అదరగొడుతున్నారు. టోర్నీ ఐదో రోజు తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్‌తో పాటు ప్రియా, ప్రీతి పవార్ సైతం సెమీస్‌కు చేరి దేశానికి మూడు పతకాలు ఖాయం చేశారు. మహిళల 51 కిలోల క్యాటగిరీ క్వార్టర్ బౌట్‌లో ఆదినుంచే పూర్తి నియంత్రణతో ఆడిన నిఖత్.. రిఫరీ స్టాప్ కాంటెస్ట్ (ఆర్ఎఫ్‌సీ)తో ఫిలిప్పీన్స్‌కు చెందిన జియాన్ బగుహిన్‌ను ఓడించి సెమీస్ చేరింది. సెమీస్‌లో ఈ తెలంగాణ అమ్మాయి.. 2024 ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ అయిన వు యు (చైనా)తో అమీతుమీ తేల్చుకోనుంది. మహిళల 60 కిలోల విభాగంలో ప్రియ.. 4–1తో చెంగ్యు యాంగ్ (చైనా)ను చిత్తుచేసింది. ఫైనల్ బెర్తు కోసం ఆమె సెమీస్‌లో నమున్ మొంఖోర్ (మంగోలియా)తో తలపడుతుంది. 54 కేజీల క్యాటగిరీలో వరల్డ్ బాక్సింగ్ కప్ స్వర్ణ విజేత ప్రీతి.. 5–0తో మంగున్ సెత్సెగ్ (మంగోలియా)ను మట్టికరిపించి సెమీస్‌కు అర్హత సాధించింది.



# రిజ్వీ రాంపేజ్.. ముంబై పల్టీ!



## ఢిల్లీ క్యాపిటల్స్ ఆరు వికెట్ల ఘన విజయం

### 51 బంతుల్లో 90 పరుగులతో చెలరేగిన సమీర్ రిజ్వీ

### వృథా అయిన సూర్యకుమార్, రోహిత్ శర్మ పోరాటం

### సొంత గడ్డపై సత్తా చాటిన ఢిల్లీ బౌలర్లు, బ్యాటర్లు

**ఢిల్లీ, ఏప్రిల్ 4:** ఐపీఎల్ టోర్నీలో భాగంగా శనివారం అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయం సాధించింది. ముంబై ఇండియన్స్ తో జరిగిన పోరులో ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఢిల్లీ బ్యాటర్ సమీర్ రిజ్వీ ఆకాశమే హద్దుగా చెలరేగడంతో ఆ జట్టు కేవలం 18.1 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసి లక్ష్యాన్ని ముద్దాడింది. మరో 11 బంతులు మిగిలి ఉండగానే ఢిల్లీ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది.



### సూర్యకుమార్ హాఫ్ సెంచరీ

అంతకుముందు టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్ కు దిగిన ముంబై ఇండియన్స్ కు శుభారంభం దక్కింది. స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ 36 బంతుల్లో 51 పరుగులతో అదరగొట్టాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 26 బంతుల్లో 35 పరుగులతో రాణించాడు. యువ ఆటగాడు నమన్ ధీర్ 21 బంతుల్లో 28 పరుగులు సాధించాడు. మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించకపోవడంతో ముంబై 162 పరుగులకే పరిమితమైంది. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్ మూడు ఓవర్లలో 26 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. అక్షర్ పటేల్ నాలుగు ఓవర్లలో 22 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. విప్రాజ్ నిగమ్ మూడు ఓవర్లలో 24 పరుగులిచ్చి ఒక వికెట్ దక్కించుకున్నాడు. కట్టుదిట్టమైన బౌలింగ్ తో ముంబై భారీ స్కోరు చేయకుండా ఢిల్లీ బౌలర్లు అడ్డుకున్నారు.



### తేలిపోయిన ముంబై బౌలర్లు

ఢిల్లీ బ్యాటర్ల ధాటికి ముంబై బౌలర్లు చేతులెత్తేశారు. దీపక్ చాహర్ మూడు ఓవర్లలో 20 పరుగులిచ్చి ఒక వికెట్, మిచెల్ శాంట్నర్ మూడు ఓవర్లలో 22 పరుగులిచ్చి ఒక వికెట్ మాత్రమే తీశారు. కార్బిన్ బాష్ 3.1 ఓవర్లలో ఏకంగా 39 పరుగులు సమర్పించుకుని ఒక వికెట్ పడగొట్టాడు. రిజ్వీ దెబ్బకు బౌలర్ల వ్యూహాలన్నీ బెడిసికొట్టాయి. అద్భుతమైన బ్యాటింగ్ తో ఒంటిచేత్తో ఢిల్లీకి విజయాన్ని అందించిన సమీర్ రిజ్వీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.



### సమీర్ రిజ్వీ విధ్వంసం

163 పరుగుల మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ కు సమీర్ రిజ్వీ అద్భుతమైన ఇన్నింగ్స్ తో విజయాన్ని కట్టబెట్టాడు. ముంబై బౌలర్లను ఊచకోత కోస్తూ కేవలం 51 బంతుల్లోనే 90 పరుగులు చేశాడు. సెంచరీకి చేరువలో అవుటైనప్పటికీ జట్టుకు సునాయాస విజయాన్ని అందించాడు. అతడికి జతగా ఓపెనర్ పాతుమ్ నిస్సాంక 30 బంతుల్లో 44 పరుగ్లులతో మంచి పునాది వేశాడు. చివర్లో డేవిడ్ మిల్లర్ 18 బంతులోగ 21 పరుగులతో అజేయంగా నిలిచి లాంఛనాన్ని పూర్తి చేశాడు.






# 10న డెకాయిట్ విడుదల

## ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం

అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.



# రాముడు, పరశురాముడు.. రణ్‌బీర్ కపూరే

## ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశు రాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశు రాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.

# ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

## క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు



'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉ ఒడటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం, భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.







# రామాయణం మూలకథ నుంచి తప్పుకోరాదు

## ఆదిపురుష్ తప్పలను రామాయణలో చేయరాదు

ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు అర్థమైపోయిందన్నారు.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861